శ్రీ

ఆంధ్రసాహిత్యపరిషత్పత్త్రిక

కాకినాడ.

రెండునెలల కొకసారి ప్రకటింపఁబడును.

(Journal of the Telugu Academy.)

సంపుటము ౧౩. | తారణ చైత్ర-శ్రావణములు. | సంచిక ౧-౨-౩

స్వవిషయము.

తారణసంవత్సరముతోఁ బరిషత్పత్త్రికకు పదుమూఁడవసంపుటము ప్రారంభింపఁబడుచున్నది. యుద్ధపరిస్థితులవలనను, పత్త్రికాప్రకటనమును గూర్చి ప్రభుత్వమువారు ప్రచురించుచున్న యుత్తరువులవలనను బత్త్రికను బూర్వమువలె హెచ్చుపుటలతోఁ బ్రకటించుటకు వీలు కలుగనందులకుఁ బాఠకులు క్షమింతురుగాక. ఆయుత్తరువులు మార్పు చేయఁబడినతోడనే యథాప్రకారముగఁ బత్త్రిక ప్రకటింపఁబడునని మనవి చేసికొనుచున్నాము.

ఇటీవల సారస్వతప్రపంచమునఁ గలుగుచున్న మార్పు లత్యధికముగ నున్నవి. నవలలు, చిన్నకథలు, ఖండకావ్యములు నెక్కువగఁ బ్రజాదరమును గాంచుచున్నవి. ప్రాచీనగ్రంథములరీతిని మునిత్రయచరిత్రము, అష్టావక్రచరిత్రము మొదలగు ప్రబంధములును విరళముగఁ బ్రకటింపఁబడుచున్నవి. నవలలయందును, కథలయందును నుపయోగింపఁబడుచున్న భాష నేఁటికిని నియమరహితముగ స్వేచ్ఛాందమార్గములఁ జనుచుండుట కడు శోచనీయము. కాలక్రమమున సుసంస్కృతము, సులభము,

జనాహ్లాదకరముగను భాషాశైలిని గన్పఱుప, పండితులు, కథారచయితలు ఉపయోగింతురని యాశించుచున్నాము.

సుప్రసిద్ధవైయాకరణపండితులును మహామహోపాధ్యాయ కళాప్రపూర్ణ బిరుదాంకితులు నగు బ్రహ్మశ్రీ తాతా సుబ్బరాయ శాస్త్రిగారు, విజయనగర కళాశాలాసంస్కృతోపన్యాసకులును నిరంతర భాషాసేవాపరాయణులు నగు శ్రీ మేడేపల్లి వేంకటరమణాచార్యులు వారు నిటీవలఁ గాలధర్మము నందుటచే నాంధ్రసారస్వతలోకమునకు గొప్ప లోటు వాటిల్లినది. వీరు మహామనీషులై తమ శిష్యపరంపర చేతను, అఖిలాంధ్రవిద్వజ్జనసంఘము చేతను బ్రశంసింపఁబడుచుఁ దమ ధన్యజీవితము గడపిరి. వీరి వాగ్ధోరణియు పాండిత్యము, భాషాసేవ నలవఱచుకొన్న మహనీయుల పరలోకప్రపంచమున నిరంతరతృప్తి నొసఁగుచుండుఁగాక.

నిఘంటు కార్యాలయమునందు నిఘంటురచనాదికములు యథాక్రమముగ సాగుచున్నవి. శ్రీ శ్రీ శ్రీ పీఠికాపురాధీశ్వరుల కార్యదీక్షచే నాల్గవసంపుటము (పవర్గాంతమువఱకు) వెలువడినది. అచిరకాలముననే మిగిలినదికూడ ముద్రితమై గ్రంథము సంపూర్తి నొందఁగలదు. గ్రంథముద్రణమునకు, బైండింగునకు వ్యయము మిక్కిలియైనను, భాషాభిమానుల కందుబాటులో నుండుటకై సంపుటములు పూర్వమువలె తక్కువ వెల కీయఁబడుచున్నవి. ముద్రితసంపుటములను పండితులు, గ్రంథాలయాధికారులు, భాషాభిమానులు నింకను అధికముగఁ గొని పరిషత్కార్యనిర్వాహణమునకుఁ దోడ్పడఁ గోరుచున్నాము.

కళాపూర్ణోదయము - పండితాభిప్రాయము.

శ్రీ శ్రీ శ్రీ సీతారామపురాధీశ్వరులు పింగళిసూరనార్యకవివరేణ్యుని కవితావిశేషమునకు సంతసించి మహాపండితాభిప్రాయములచే నిటీవల బ్రహ్మశ్రీ కాశీభట్ట సుబ్బయ్యశాస్త్రిగారి సంపాదకత్వమున ప్రచురింపించి సాదరముగ మా కొసంగిన కళాపూర్ణోదయప్రబంధరత్నము నామూలాగ్రముగఁ బఠించి యమితానంద మందితిమి.

ఈపుస్తకము పెక్కుమారు లీవరకే ముద్రితమై యున్నను శిథిలములగు స్ఖాలిత్యములతో నుండి పద్యతాత్పర్య గుణభావములను స్ఫుటముగా దెలుపకుండెను. ఈకొఱంత దీర్పఁ బూనిన శ్రీవారి ప్రయత్న మీ ముద్రణమున సర్వథా సఫలమైనది.

పూర్వముద్రణములందలి సందిగ్ధపాఠములు యతిభ్రంశములు మున్నగు నితరదోషము లీముద్రణమున మేటిపండితుల సహాయమున సరసముగ సంస్కరింపఁబడినవి. ఉదాహరణముగఁ గొన్ని లక్ష్యముల మాత్ర మీక్రిందఁ జూపుచున్నాము.

"కృతి దురాప మొదవుఁ గీర్తియుఁ బోలు నే

కంటగాదు హానియో హెచ్చఁజేయు" అని ముద్రితము లన్నిటను గలదు.

"కృతియుఁ దాఁపు మొదవుఁ గీర్తియుఁ బోలు ..." (౧. ౮) అని క్రొత్తప్రతిపాఠము. ఇది అన్వితము.

"వినరే యెవ్వరు పాపం

బనఁ బుణ్యంబన నిషేధమన విధియన గీ

డన మేలనఁ బరలోకం

బన ......" అని ముద్రితములన్నిటను గలదు.

"...క్రీడన మేలన నిహామనఁ బర, మనఁ దలఁపఁగ లేరుగాక..." (౨. ౧౦౭) అని సరసముగుపాఠము నః క్రొత్తప్రతి చేకొన్నది.

"అందముగాఁగనంతట ఘనాఘనకాలము చాలనొప్పె ని
ష్యందిత గంధబంధనవనీపవనీకమనీభవన్మిళిం
దిందిరబృందము క్తనళినీమలినీభవనాగతారసా
స్పందజగుప్సితద్యుసయశాయితయాయిమరాళజాలమై"

"యాయి మరాళజాలమై"

"మలినీభవనాగనాగనాస్పందజుగుప్సితద్యునయశాయితయాయిత మరాళజాలమై" అని ముద్రితప్రతులలోని పాఠములు.

"...ఘనాగమకాలము......

"భవనాగతారసా, స్పందజగుప్సితద్యుసయశాయితయాయిమరాళజాలమై (౭. ౧౭౮) అని క్రొత్త ప్రతిపాఠము.

"హేమంతం బంత నంతర్హిమతకమలజలోద్దీతవిస్ఫీతశీత
స్తోమా త్మస్వామిధామక్రమణకృశపిపూర్ష్ణప్రవిశ్రాణితాతి
క్షేమప్రేమప్రకామప్రశితరతముదితస్త్రీముఖవ్యూహా..."

"క్రమణ కృశవపుర్ష్ణప్రవిశ్రాణిత" అని ముద్రితపాఠములు సందిగ్ధముగా నున్నవి.

"స్తోమాత్మ స్వామిధామక్రమణకృశవపుర్ష్ణప్రవిశ్రాణితాతి... యామినల్ హెచ్చుపచ్చెన్" (౭-౧౭౪) అని నూతన ప్రతిపాఠము.

యతిభంగములు.

౪౦. జృంభిత తద్రోషభాష వినఁబడనంతన్. అని ముద్రితముల న్నిటను గలదు.

"జృంభితతద్రోషభాష చెవిఁబడ నంతన్ (౫-౫౭) క్రొత్తప్రతి.

చ. అసదృశభూషణాన్విత విలాస విచిత్రత...అని ముద్రితము లన్నిటను గలదు.

“లసదురుభూషణాన్వితవిలాసవిచిత్రత... అని నూతనప్రతి.

చ. చెదరుట లేక యైదుపదిసేయుక పోరి...” అని ముద్రితము లన్నిటను గలదు.

“చెదరుట లేక యైదుపదిసేయుకొ పోరి...”అని నూతనప్రతి పాఠము. ఇట్లే పెక్కులుగలవు.

ఇక్కవిసార్వభౌముని కవితాచమత్కృతులఁ జూపి శ్రీవారు విపులమగు పీఠికను గూర్చుట బంగారమునకుఁ బరిమళమబ్బినట్లు సమకూడినది.

ఇట్టి నిర్దుష్టములగు పాఠములను సంపాదించు సందర్భమున శ్రీ సుబ్బయ్యశాస్త్రిలవారు కావించిన ప్రయత్నము శ్లాఘాపాత్రము. ఆంధ్రభోజులగు శ్రీ మహారాజావారిట్టి యమూల్యప్రబంధ రత్నములఁ బ్రచురింపించి యాంధ్రసారస్వతమున కత్యధికాభ్యుదయము గలిగింతురుగాక.

ఇట్లు,

నిఘంటు కార్యాలయపండితులు.

గ్రంథస్వీకారము.

1 భార్గవీశతకము:- ఏలే యల్లయకవి ప్రణీతము-(నైజాం భువనగిరి తాలూకా శిరిపురము) గ్రంథమునకు కవి కష్టపుష్పములు అను నామాంతరమే యందలి విషయమును సూచించును-కవుల కష్టములు నేఁటివికావు-లక్ష్మీ సరస్వతులవిరోధ మనాదినుండి వచ్చుచున్నది-అయినను కవులు పరితాపమునొందక తమ కవితాప్రపంచమును స్వేచ్ఛావిహార మొనర్పవలసియున్నది.

2 విక్రమప్రకృతి:- భాషాప్రవీణ యామిజాల పద్మనాభస్వామి విరచితము-జయపురాధీశ్వర విక్రమదేవవర్మ మహారాజులుగారి కంకితము. జయపురాధీశ ప్రకృతిసౌందర్యములకు, ముగ్ధుఁడై కవి రచించి శ్రీవారికి కానుకగానొసఁగిన 116 పద్యముల సంపుటము గ్రంథకర్త శ్రీతిరుపతి వేంకటకవీశ్వరుల శిష్యుఁడు. జయపుర రాజ్య ప్రజలసత్ప్రవర్తనములు, భిల్లజాతుల ముగ్ధత్వసౌందర్యములు, ప్రకరణానుగుణముగ వర్ణితములు. బస్సు, డ్రైవరు, షికారు మున్నగు నవ్యదేశీయపదము లుపయోగింపఁబడినవి. కవిత్వము రమణీయమై సులభముగనున్నది.

3 పాణినీయము:- కావ్యవాఙ్మయము. బ్రహ్మశ్రీ ఉభయభాషాప్రవీణ వ్యాకరణ విద్యాప్రవీణ పోతుకుచ్చి సుబ్రహ్మణ్యశాస్త్రిగారిచే రచింపఁబడిన భాషావిమర్శ పరిశోధకవ్యాస సంపుటము.

ఇందలి వ్యాసములు మూఁడుభాగములుగ విభజింపబడినవి. (1) పాణినీయ పరిశోధనము (2) మహాకవి ప్రయోగసాధనము (3) అనుబంధ పరామర్శము. సుప్రసిద్ధవైయాకరణులగు శ్రీవజ్ఝల చినసీతారామ శాస్త్రిగారు తమ చింతామణివిషయపరిశోధనమును సంస్కృత వైయాకరణులనుగూర్చి వ్రాయుచు పాణిని కాలమునాఁటికి వ్యావహారికభాష, వేదభాష, శిష్టవ్యవహారభాషయని భాష మూఁడు తెఱఁగులుగ నుండె

ననియు నందు శిష్టవ్యవహారభాషకే మునిత్రయము వారు వ్యాకరణమును రచించిరనియు, భారత రామాయణాదికావ్యములఁగల భాషకు వారను శాసనముల రచింపలేదనియు, సూత్రములను వ్యవహారభాషలో రచించి రనియు నిత్యాదిగ వ్రాసియుండిరి. అవి శ్రీ గిడుగువారి సంప్రదాయానుగుణ్యముగ నుండునటుల వ్రాసిన విషయములుగాని భాషాస్వరూపమును, వ్యాకరణ రచనావిధానములను తిరస్కరించి వ్రాయఁబడినవిగావు. ఆ యావిషయములను తీవ్రముగ నక్రమముగ గ్రంథకర్తలు విమర్శించి యీ గ్రంథమునందలి వ్యాసముల రచించిరి. పాణిన్యాది వైయాకరణులు గ్రంథస్థమగు కావ్యభాషకే యనుశాసనము చేర్చి రనియు నందు శిష్టప్రయోగములఁగూడ సాధించిరనియు, మహాకవుల ప్రామాణిక ప్రయోగములని భ్రమించువారిని బెక్కిటని మహాభాష్యాది గ్రంథములందును వ్యాఖ్యానములందును సమర్థించి యుండిరనియు, భాషను శిష్టవ్యవహారము వ్యావహారిక మని విభజించుట పొరపాటనియు వీరు విమర్శించి యున్నారు. ఇందలివిషయములు భాషాశాస్త్రమున కత్యంతోపయోగములు. వ్యవహారము శిష్టవ్యవహార మనఁబడుభాష గ్రంథస్థమగు భాష కాదనియు, నట్టిభాషకు వైయాకరణు లనుశాసనముల రచింపలేదనియు నీగ్రంథమునందలి సారాంశము.

4 షడ్దర్శన సంగ్రహము: మధునాపంతుల సత్యనారాయణశాస్త్రి గారు, పల్లిపాలెము. కాకినాడ, తా.

ఇది హారిభద్ర సూరికృతమగు శ్లోకరూప గ్రంథమునకు మృదు మధుర మగువచనానువాదము. ఇందు బౌద్ధ నైయాయిక సాంఖ్య జైన వైశేషిక జైమినీయ చార్వాకము లనుదర్శనములపై సంగ్రహచర్చ కలదు. ఇదివఱకు నచ్చటచ్చటఁ బ్రత్యేకముగ దర్శనవిషయములు పలువురచేఁ బ్రకటింపఁబడినవి. కాని గ్రంథాకారములో నున్నవి విరళము. ఏకత్ర నిరూపించుటయే శాస్త్రిగారి యుద్దేశము. దార్శనికవిషయములు గాన నింతకంటె విపులీకరించిన నుపయోగముగ నుండును.

5 వేల్పుటూపు:- ప్రాప్తిస్థానము: జి. వెంకటేశ్వరరావుగారు, జాండ్రపేట, చీరాలపోస్టు, బాపట్లతాలూకా.

ఈచిన్నికావ్యము మధురకవి గొల్లబత్తుని వేంకటేశ్వరరావు గారిచే రచింపఁబడినది. కథావస్తువు భారతమరణ్యపర్వము ప్రథమా శ్వాసమునుండి గ్రైకొనఁబడినది. అఱువది పద్యములలో ముగించినారు. చక్కనిశైలిలో రచనము సాఁగినది. వెల. 6 అణాలు.

6 భాగ్యలక్ష్మి—ఇదియొక ఖండకావ్యము. ఇదియు మధురకవి గారి రచనమే. ఇందలి విశేషము ప్రాచీన నవీనములగు పద్ధతుల స్వీ యత్రీకృత మొనర్చుకొనుటయే. ఇందు నాయికానాయకుల సౌందర్య వర్ణనమున ప్రబంధశైలి కాననగుచున్నది. నాయికా నాయకుల ప్రేమా విష్కరణముల భావుకుల భంగిమ కాననగుచున్నది. అచ్చటచ్చట 'ఉమర్ ఖయ్యామ్' రుబాయతీలను తలఁపించు పద్యములు కూడఁగలవు. కవిత్వ మునుగూర్చియు శైలినిగూర్చియు పీఠికాకర్తలు వ్రాసిచ్చినది యతిశ యోక్తియనఁ జెల్లదు. వెల 13 అణాలు.

7 భారతీసాక్షాత్కారము:- వాజపేయయాజుల రామసుబ్బారా యఁడు. స్నేహలతాకవితాసంఘము, కొల్లాపురము.

ఇది భారతీదేవినిగూర్చి రెండువందల పద్యములలోఁ జేసిన స్తోత్ర గ్రంథము. కవిత ధారాళముగా నున్నది. ఆయాప్రాచీనాంధ్రకవులు చేసిన భారతీస్తోత్రపద్యములుకూడ నిందు పొందుపఱుపఁబడినవి. ఈ కృతి శ్రీసురభి వేంకటరత్నమాంబా మహారాజ్ఞీమణికి నంకిత మీయఁ బడినది. స్నేహలతాకవితాసంఘమును, ఈకవిగారిని బరిచయము చేయుట సిద్ధసాధనము.

8 గాయత్రీతారావళి:- గ్రంథకర్తలు పైవారే. ఇది ౨౭ పద్యము లలో రచింపఁబడిన గాయత్రీజప ప్రాముఖ్య ప్రకటనగ్రంథము.

విజయవిహారము

వ్యాకరణవిద్యాప్రవీణ, విద్వాన్, చిలుకూరి పాపయ్యశాస్త్రి.

ఉ. ద్వైతవనంబులో విబుధవంద్యులు పాండవు లాత్మనిష్ఠ ని
ర్ధూతకదర్థ్యఖేదులు వధూమణితో వసియించుచుండ, నా
పూతచరిత్రు లామునులపొందున పర్వశుభైకమూలముల్
వీతవికారబుద్ధిఁ గురువీరుఁడు గైకొనె ధర్మనిష్ఠతన్. ౧

ఉ. అంతట వార లావని నిరంతరశాంతి ఘటింపఁజూడ, వే
దాంతవిహారలాలసు మహాత్ముని సాత్త్వికతేజుఁ గాంచి, య
త్యంతము భక్తిఁ దన్మునిపదాంబుజహారి నఖాగ్రస్ఫుర
త్కాంతిలతాంతముల్ జడలఁ దత్పరతన్ ధరియించి రందఱున్ ౨

ఉ. తాపసయూథనాథుఁడు సుధారసపూర్ణకవిత్వయుక్తుఁ డా
ద్వీపజుఁ డాత్మజన్మపదవిన్ వెసఁ జేరఁ బరాభవోష్మసం
తాపితులైనవారలు నితాంతజలస్రుతి దాల్చి రక్షులన్
దీపితవృష్టిఁ దేలవొకో? దేశము సత్కవి స్వాతిఁ జేరినన్. 3

ఉ. మానివతంసుఁ డెంతొ బహుమానముతో నిజవిద్య నొంపు, స
న్మానితకీర్తి ధర్మజుఁడు మక్కువ మీఱఁ గవుంగిలించి, స
న్మానముతోడఁ బంప పరమం బగునస్త్రము పొందఁగా హిమా
నీనగయాత్ర సల్పె గుణనీరధి పార్థుఁడు నీశుఁ గొల్వఁగన్. ౪

చ. హిమము ఘనీభవించి చలి హెచ్చుగ దేహము నొంచుచుండ నా
హిమగిరిఁ గాఁపురంబు వెలయించెడియక్షనికాయ మెల్లయుం
గములు మనోజ్ఞమై తనరఁగాఁ దనుమధ్యలపెద్దవానుకో
జముల నకంపచోష్ణములఁ జక్కఁగ సేవ యొనర్తు రెప్పుడున్. ౫

శా. గోరూపంబును భూమి తాల్ప, పృథువున్ గోపాలుఁడై చూప, నే
పారం గోమలవత్సభావమున స్ఫాయన్నూత్నరత్నప్రభా

పూరక్షీరము చక్కఁ గ్రోలి. భర మై పొంగారఁగా నిస్సర
త్సారంబట్టు మనశ్శిలార్ఘురుల నా శైలంబు మించెం జగన్. ౭

గీ. బలిమిఁ బర్వత మెక్కు నా పార్థు నాన
నాబ్జమునఁ బొల్చు స్వేదకణాళిమధువు
పిల్లవాయువు గ్రోలి శోభిల్లఁ జేసె
భ్రమరభావము తన కెంతొ భాసురముగ.

చ. జగములతల్లిదండ్రులు సజప్రసము నొందొరు వీడ కుండఁగా
మగఁడును నాలి యై పొలుచుమంగళరూపము దాల్చినార లీ
యగమున సత్తపంబు చెలు వందఁగఁ జేసినకారణంబునన్
నగజెద మేమ నట్టు లవి నిత్యము మ్రొక్కడిమానాలం గనెన్. ౮

క. నగజాత మగనిఁ గోరుచు
నిగమాంతరచారిమానినికరము సతమున్
బెగడొందఁ దపము సల్పిన
నగమధ్యస్థితతపోవనంబుం జూచెన్. ౯

ఉ. మృగవృషభంబు డగ్గఱిన మేఁతను గానుక నీయనో యనన్
పిడికెఁడుదర్భఖండములు ప్రీతి భుజించుచు నెల్లవేళలన్
కడఁగి మనంబు నీళపదకంజములందుఁ థిరంబుచేసి య
ప్పుడు దొడఁగె న్మహామతి తపోనియమంబును బార్థుఁ డర్థిమై. ౧౦

చ. వివిధతపోవిశేషపదవీస్థితుఁ డాతఁ డరాతినిర్జితం
బవని యటంచు పాదయుగమంతయు మోపఁగఁ గొంకువాఁడునాన్
భువిని బదాగ్రమాత్రమునఁ బొల్చి, చలింపక యుంచుకేనియుం
బ్రవిమలనిష్ఠ పోర్పడఁ దపం బొనరించెను నిష్ఠురంబుగన్. ౧౧

ఉ. భానుఁడు తీవ్రతేజమున ఫాలతలంబు తపింపఁజేయు, స
మ్మానితతేజుఁ డాకిరణమధ్యమునం దనదృష్టి నిల్పె; వై
శ్వానరుఁడుం గిరీటి నలుపంకలఁ జుట్టఁగ నొప్పె; భక్తికై
కానన మొందు కోరి పదకంజములం బడి వేఁడువాఁడునాన్. ౧౨

ఉ. వాసవినామసామ్యమున బాంధవ మేర్పడియుంట నేమొ యు
ద్భాసితు నాధనంజయుని పార్శ్వములం దగఁ గూర్చె; నట్టు లా
రా! సృజియించి తంగవిషయాధిపు వైరిగ నా కటంచు జల్
కోపము దాల్చె నాన్ ఖరకరుం బరికించును తీక్ష్ణదృష్టిమైన్. ౧౩

ఉ. వ్యాసమునీంద్రుఁ డర్జునుఁ గృతార్థునిఁ జేయ మహోపదేశముం
జేసినమంత్రభాగములఁ జిన్మయు శంకరు నంతరంగమం
దాస భజించి, యానియతి నందఱ మానులఁ గ్రిందుసేయ సం
తోసముఁ బూనెనో యనఁగ దొంతర తాపసు లూని వాలిపై. ౧౪

గీ. ఓలి ఫలపర్ణవాయువు లోగిరముగ
సేకరించుట విడువ నాశీలధనుని
యత్నగుణ మెల్లవేళఁ గరాగ్రమందె
లోల మయ్యెను విషయముల్ గ్రోల దయ్యె. ౧౫

ఉ. అంతటినిష్ఠతో నతఁ డహర్నిశముం దపనోడుమౌళి న
త్యంతదయార్ద్రచిత్తు ననయంబును నాత్మవశం బొనర్ప నా
వంతయు భూతలంబునఁ బదాగ్రము మోపియు బాహులెత్తు చో
ప్పెంతయు వింతగూర్చె నిటు లీతఁడు మాఁదిఫలంబు లందునాన్. ౧౬

చ. అనిలనిరోధ మేర్పడఁగ నబ్బుర మాతప మాచరించు న
ర్జునుశిరమందుఁ బుట్టి మిను సోఁకఁగ నల్గడలంబుఁ బర్వ యే
చినవికటస్ఫులింగములఁ జిమ్మెడునూతనధూమరాజి యా
తనికి ధనంజయాభిధను తథ్యముగా నొనరించె నత్తఱిన్. ౧౭

ఉ. నారదమౌనివర్యవదనంబున వెల్వడువాక్కులన్ మహా
భారము గొన్నయర్జునతపంబు దయాంబుధి శంకరుండు సొం
పారఁగ వినుచు నుండ, జగదంబిక యాసభఁ గన్నుసన్న వా
వీరునిఁ జూడ నిచ్చ ప్రభవించెను నంచు నెఱుంగఁజేసినన్. ౧౮

గీ. సర్వమంగళ కెంతయుసంతసంబు
కలుఁగఁజేయఁగ మనమునఁ దలఁచి శివుఁడు

ఈయ నెంచియు ఫల్గుణాభీష్ట మవ్విధ
వేడ్క ధరియించె లుబ్ధునివేషంబు ౧౯

సీ. ధరియించి రాదిమదంపతుల్ మాయాకి
రాతవేషంబులు ప్రీతితోడ
తిలకంబు దిద్దిరి ద్విపవదనాంచిత
గణనాథకరబహుకంబుతోడ
జడకుచ్చుగట్టిరి స్కందవాహనశిఖి
పింఛంబు నించుక ప్రియులఁ జేసి
తాల్చిరి కటిని మందాకినీనిమ్నగా
తీరవృక్షచ్ఛదచీరములను

గీ. ఎఱుకసానియు మఱియు వాయెఱుకఱేఁడు
విల్లు నమ్ములఁ దాల్చిరి వెరవు మిగుల
పూని ధరియించి రమ్ములపొదులఁ గటిని
స్వీయపరికరబంధంబు సిద్ధి నొంద. ౨౧

గీ. పరపురుషుఁ డిట్లు శబరత్వధరుఁడు గాఁగ
మొదటివర్ణంబు శశిఖండపదముఁ దొలఁగి
చయ్య నోరుఁ జేరఁ బరుఁ డంత శబరుఁ డయ్యెఁ
బాలిచెను శిఖండ మ్మై శిరోభూషణంబు ౨౧

ఉ. తోడనె రాజతాచలము తోయ్యలితోడ హరుండు వీడ, వీ
రేడకుఁ బోవువారో యిటు లెక్కటి నందుఁడు సంశయించియున్
వేడుక మీఱఁగా శబరవేషములన్ ధరియించి గ్రక్కునన్
గూడిరి వారలన్ బ్రమథకూటము లొండొరు మీఱ సందడిన్. ౨౨

సీ. తోఁకల నిట్టటు త్రుళ్లింపఁజేయుచుఁ
బలు తెఱంగులఁ గానఁ బరుగులిడుచు
దూరచారశ్రమ తోర మ్మై పొడమిన
నలసట మేనెల్ల నలయఁ జేయ

ప్రేలెడు నాల్కల లాలాజలంబులు
జాలువాఱఁగ వనసరణి నెంతొ
స్వేచ్ఛాతరంబుగా సలుపుచు; ధృఢతర
శ్వాసంబులను దేహచలన మొప్పఁ
గీ. బొదలఁ జొచ్చియు మృగముల వెదకి వెదకి
హుంకరించుచు భీరంబు పొంక మమర
విశ్వవిగమము లనియెడి వేఁటకుక్క
లిరుగెలంకులఁ దవులుచుఁ దెరలె నపుడు. ౨౩

క. కరభూషణముగఁ దాల్చిన
హరిణకిశోరంబె మృగసమాకర్షణకై
వెర వగుదీపకమృగగతిఁ
గర మొప్పఁగ వెంట నంటి కానఁగవచ్చెన్. ౨౪

చ. జననియు శంకరుండు హిమశైలదరీపథ మంటి రాఁగ, ప్ర
క్కన వనదేవతాసమితి కోమలకల్పకపల్లవంబులన్
ననలను జల్లి, ఘోరతుహినంబున వారల కించుకేని వే
దన గలుగంగ నీక ప్రమదంబునఁ గొల్చెను మార్గమెల్లెడన్. ౨౫

ఉ. ఎక్కడివార లీయెఱుక లెన్నఁడు పూర్వ మెఱుంగరారు; వీ
రక్కట మాయరణ్య మిటు లాక్రమణం బొనరింప నేకత
మ్మెక్కొ యటంచు నాయడవినొప్పు కిరాతులు రోస మెక్కఁగా
నొక్కమొగిన్ సమాగతుల నుక్కడఁగింపఁ గడంగి రత్తఱిన్. ౨౬

గీ. శంకరునిదివ్య తేజఃప్రసారకలన
శబరయువకులయుత్సాహసరణి యంత
చల్లనయ్యెను; గుండెలు జల్లు రనఁగఁ
జూచుచుండిరి వారలు చోద్య మంది. ౨౭

సీ. మానివరేణ్యు లామాయాకిరాతుల

మార్గమధ్యమున విమానవేగము నాఁపి
భక్త్యతిరేకంబు పల్లవింప
ప్రీతి జటావల్లరీమూలపల్లవం
బుల నంజలిపుటంబు లలవరించి
హర్షాశ్రుసమ్మిశ్రితానిలంబులతోడ
జయజయశబ్దముల్ జడిగొనంగ
గీ. తలరి యాజగదాదిమదంపతులును
నిరతము మేర్పడఁ దపమును నిర్వహించు
నాసునాశీరసుతతపోవాసభూమి
నడుగు లిడఁగఁ దొడంగి రత్యంతప్రీతి ౨౮
చ. శ్రవణమునందు వ్రేలఁబడుసారతరంబగు నక్షమాలికన్
దవ్వులుట తెక్కలూడినవిధంబునఁ బొల్చెడి బాణపంక్తి నా
శివునిశరీరమం దడరఁజేసెను; లింగమయస్వరూపుపై
నవసుమపుంజముం గురిసెనా? యనుభాతి దలిర్ప నత్తఱిన్. ౨౯
శా. పాదాగ్రంబుల నంటి వ్రేలెడుజటాభారంబు శోభించి, స
మ్మోదం బొప్పఁగ నాతపమ్మె యశనమ్ముంగాఁ దపోవృత్తిని
ష్ఠాదక్షత్వము నూని యుంట గతదోషున్ బృథాసూనుఁ బ్రే
మాదార్యంబులఁ జూచునాయుమకుఁ బుత్రౌత్సుక్యమొప్పెం గడున్.
ఉ. అంతట భూమిభాగము ఖురాగ్రములం జదియంగ మెట్టుచున్
వింత దలిర్పు రోసమున వేమఱు ఘుంకృతి సల్పుచున్, మహో
ద్ధాంతశరీరవైకృతిని దాల్చినకోలము ఫల్గునాశ్రమో
పాంతమునన్ భయంకరవిహారము సల్పఁ గడంగె నత్తఱిన్. ౩౧
చ. భయదవిహారముం గొని విభాసిలునాకిటిఁ జూచునంతనే
రయమునఁ గృష్ణశాబనికరం బటు వల్కలమందు డాఁగ, వ్రేఁ
గయినగళస్వనంబుల విహంగమపంక్తి భయంబు దెల్పినన్
నియమము నుజ్జగించి వెస నించెను జేతఁ గిరీటి చాపమున్. ౩౨

గీ. ముఖర మహానట్టు గుణమును మొరయఁజేసి
వీరమానియుఁ గిటి నేయు వెడలునంత
ప్రమథచయులు వెంట నంటఁగా శబరుఁ డొకఁడు
ధనువు నెక్కిడి తటుముచుఁ గనఁగ వచ్చె. 33

చ. "విడువకు బాణ మోరి కిటి వెంబడి నే నిటు చాలఁ బ్రొద్దుగా
నడుగక వచ్చుచుంటి" నని యుద్ధతిఁ బల్కు కిరాతు పల్కులన్
వెడచెవిఁ బెట్టుచుం బరిభవించినగర్వము మీఱ నాకిటిన్
వడిఁ దెగనేసె నస్త్రముల ఫల్గునుఁ డంత నఫల్గుసారుఁడై. 3౪

ఉ. అసమసాహసుఁ డందె శివుఁ డస్త్రము నేసె శివార్జునాస్త్రవి
న్యాసము నేకకాలమున నక్కిటిదేహము నొవ్వఁదుప్పి పే
రాసను దానిమాంసము సమాంశముగా భుజియించె; సోదరుల్
కాసుత వీస మైన జనకద్రవిణంబు భుజించుకైవడిన్. 3౫

క. శబరునివచనములను వినఁ
బ్రబలం బగురోష మంతరంగము గలఁపన్
దబిసి యగువిజయుఁ డెదలో
నిబిడం బగుశాంతిఁ బూని నేర్పునఁ బలికెన్. 3౬

సీ. నాయధికారంబు నాఁటి యున్నట్టిదా
యాశ్రమంబునఁ గోల మనుగఁబెట్టె
కాంచినయంతనే శకలకమైఁ జేసితి
శరపాతమునకు లక్ష్యంబు గాఁగ
వీరుఁడ నైనన్ వీఱిఁడిగా నెంచి
యవహేలనము సేయ నడరి తీవు
అమ్మ వమ్మటకు నమ్మి నీ వుద్ధతి
బాణముల్ దీనిపైఁ బఱపినావు
గీ. శాపదానముననొ లేక చాపముననొ
నీమిత్రు లెంత యడఁగింప నేర్పు గలదు

అయిన నోర్చితిఁ దపమున నణఁగియుంట
నలవి మీఱిననిజభుజోష్మలతఁ దలఁచి. ౩౭

క. ఈరీతిఁ పల్కు నామఱని
వీరుని దర్పప్రవాహవేశిన్ వాణిన్
మురుధనుర్ధారియు విని
స్మేరముఖాబ్జమున సొగసు చిందఁగఁ బలికెన్. ౩౮

చ. తెలుపుచునుండె నీపలుకె తేటగ నీదగుబుద్ధిమార్దవం
బెలమి నరణ్యసీమఁ బశుహింసన మిట్టలు చేయఁగొంట కే
వలము స్వధర్మ మాశబరవర్యుల కౌనొ? తపఃక్రియావ్రత
స్థలకగునో? యెఱుంగు మది సూక్ష్మముగాఁబరికించి నెమ్మదిన్ ౩౯

క. స్వకులాచారంబును విడు
వక మెలఁగెడినాకు నీతపంబుసవలెనే
వికటాచారము సల్పియుఁ
బ్రకటించెద వౌర! నీవరాక్రమకీర్తుల్. ౪౦

చ. విపినమునందు జంతువుల వేఁటలఁ జంపఁగఁ గచ్చఁగట్టు నీ
తపమున శుద్ధి యెంతో విశద మ్మగు;దాని నటుండనిమ్ము; నే
రుపు వెలయంగ నీమృగము రూపఱఁ జేసెడివేళ నాశర
ప్రపతన మూఁత గొన్ననిజబాహుబలంబును దెల్ల మెల్లెడన్. ౪౧

చ. పరుషవచఃప్రసారమున భర్గుఁడు నాతనిఁ జేరఁ బిల్చి, యో
మిర! శరణమ్ము వేఁడు నను, మీఱఁగఁ బోకుము; నాదుపేర్మి కీ
వరయఁగ నెంతవాఁడ;వపురా! నయనమ్మున నే నొకింత నేఁ
డరుణిమ దాల్తునేని భయమందెదుఁ జువ్వె కృతాంతుఁడేనియున్ ౪౨

క. శంకరుఁ డీగతిఁ బలికె న
హంకారము మీఱ; నంత నర్జునుఁ డెద సా
తంకత నిష్ఠురవచనం
బంకురితముఁ జేసి సాహసాంకత మెఱయన్. ౪౩

ఉ. ఓరి వనేచరాపసద! యుద్ధతి చూపెదు నాసమక్షమం
దార! యిటుల్ త్వదీయులకు హర్షము సంధిలఁ బల్కుచుంటి వీ
వారయ నైతివే మగఁడొ? యక్కట మక్కువ నీకిరాతి సొం
పారఁగ మక్కనత్తుఁ జెవియాకులుఁ దాల్పఁదలంపు లేదొకో? ౨౪

ఉ. వీనులఁ గాల్చువట్టి కురువీరుని వాక్కులు విన్నయంత లో
నూని సుహర్షమం బ్రమథయోధులు చంపఁగఁ బూని రాకసిం
గాని, దయార్ద్రచిత్త యగుగౌరిముఖంబునఁ జింతలాడునా
తేనగవుం గనంగఁ బెకలించినయమ్ములఁ దాల్చె రత్నులన్. ౨౫

గీ. భిల్లమల్లుఁడు కురువంశవల్లభుండు
ఫుల్లభల్లంబులను శల్యపల్లవముల
దేవతలదృష్టి ప్రసరింపఁ దెరువు నిడని
సమర మతిభయంకరముగ జరిపి రపుడు. ౨౬

ఉ. రోసమెకింత దాల్చినటు రుద్రుఁడు కానఁగ వచ్చి, వేగని
ష్వాసము మట్టి, గొంమనమం దొకయించుక శంకఁ బూని, యా
వాసవసూతి కయ్యెడ నభంగురమంగళవృద్ధిఁ గోరి, వే
గాసఁ బఠించె నామమయము 'యాతఇషు'శ్రుతి నెమ్మనంబునన్. ౨౭

చ. సరగ ధనుర్గుణంబు దృఢసారతఁ గర్ణముదాఁక లాగి శం
కరుఁడు దయామయాంబునిధి గావున నింద్రతనూజు మేనిపై
శరములు కొన్ని వైచె; సరసం జని తాఁకియుఁ దాఁకనట్టి వా
వెరవున, కొన్ని లక్ష్యమును వీడియుఁ జన్నవిధంబు తోఁపగన్. ౨౮

ఉ. అమ్ములు వమ్ముపోవ నెద నర్జునుఁ డబ్బుర మందుచు న్నిషం
గమ్ము రిత్తమ్ము గోల్పడినఁ గ్రచ్చఱ నీసున నాయగాత్మజా
సమ్ముఖమందె శంకరుని జాపముతోఁ శిరమందు వ్రేసె వే
గమ్మున నావ్రణమ్ము శశిఖండసఖిత్వము దాల్చినట్టుగాన్. ౨౯

గీ. చాపమున మోఁదఁబడిన యీశ్వరునిమౌళి
తలమునుండి తొలంగురక్తాంబుకణము

[illegible] భూముల [illegible] సర్వాంగ [illegible]
ఫణఫణామణు [illegible] బడెను [illegible] ౫౦

ఉ. అజగ [illegible] ఉద్ధత [illegible] క్రోధము [illegible]
[illegible]
[illegible]
[illegible] ౫౧

సీ. గాండీవ [illegible] ఖాండవం [illegible]
సహాయ [illegible] దగ్ధ [illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
పెద్దకాలమునుండి [illegible] రంబు
[illegible]

గీ. [illegible]
జడలగుబురు [illegible]
[illegible]
సనఁగ గాండీవదండంబు [illegible] ౫౨

సీ. దైవవిపర్యయం బీవిధిఁ గల్గెనా
యటుగాక వీ[illegible] బంధంబొ
భావింపఁగా రాసవథ [illegible] యేదియో
తెలియకున్నది నాకుఁ దెలుపవన్న
యంచు నడుగ నొక్కింతుక [illegible]
ధైర్యంబు నంతలోఁ దాల్చి క్రీడి
యుత్సాహశక్తితో సుజ్వలస్ఫూర్తి పొంగ
నీశ్వరు గద్దించి యిట్టు లనియె

శ్రీ

ఆంధ్రసాహిత్యపరిషత్పత్రిక.

కాకినాడ.

రెండునెలలకొకసారి ప్రకటింపఁబడును.

(Journal of the Telugu Academy.)

సంపుటము ౩౩. { తారణ
చైత్ర-కార్తికములు. } సంచిక ౧—౪



కాకినాడ:

పరిషత్కార్యాలయమునఁ బ్రకటింపఁబడినది.

చందా, పోష్టువ్యయములతో సంవత్సరమునకు రు 3-౦-౦.

1944

విషయసూచిక.

గీ. ఎఱుకలె [illegible] [illegible] [illegible]
అర్జునుండుఁ [illegible] [illegible] [illegible]
[illegible] [illegible] [illegible]
[illegible] [illegible] [illegible] ౫౦

గీ. [illegible] [illegible]
[illegible] [illegible]
[illegible] [illegible]
[illegible] [illegible] ౫౧

ఉ. [illegible] [illegible]
[illegible] [illegible] చేసి [illegible]
[illegible] [illegible]
[illegible] [illegible] ౫౨

సీ. మూర్తి ప్రహారముల్ ముమ్మార [illegible] చన
నొండొరు [illegible] [illegible]
పెనఁకువల్ వెలుగఁగ [illegible]
[illegible] రాగ తేజములు [illegible]
[illegible] [illegible] నొప్పఁగా సాధించి
జగతి నొండొరు నొంచఁ [illegible] రక్తము
[illegible] భుజములఁ [illegible]
గ [illegible] చుట్టి గడలు [illegible]

గీ. శబరపతి భుజుఁడు తపోధన సత్త్వముగను
నొండొరులు మీఱ పద్ధతి నొనరఁ దాల్చి
[illegible] బలత్వము చెల్ల నాహవమునఁ గంబు
పెద్దవడిఁ [illegible] గూలిరి పెలుచ నపుడు. ౫౩

చ. శబరు నధోముఖంబు గొనఁ జండముగన్ ధరఁ గూలనేసియున్
ప్రబలి వివాహ మేర్పడఁగఁ బార్థుఁడు నిష్ఠుర ప్రవస్త్రరస్థలిన్

నిబిడమ్ముగాఁ గవుంగిటను గ్రించినచో వృషకేతు స్నగంబుతోఁ
దబిసిని నన్నుఁ గాచెడికతమ్మున నల్లునిఁ దెల్పెఁ గోదువాన్. ౫౭

ఉ. సంగరమందుఁ బార్థునిభుజంబుల నొప్పెడివీర్యరేఖ నో
ర్వం గని శంకరుండు బహుభంగుల విస్మయ మంది మౌళిపైఁ
బొంగెడుజాహ్నవీవిమలపూరకణంబులఁ గంటిమీఁదఁ జే
రం గడు పీడ నందియు శిరశ్చలనంబు వహించువేడ్కమై. ౫౮

గీ. ఈగతిఁ దడవుగ భూమి న
ధోగతుఁ డై యుండి కల్కి దొఱఁగిన సంజ్ఞా
స్వాగతసముదాచారన
మాగమమున నింద్రసూనుఁ డల్లన లేచెన్. ౫౯

ఉ. కన్నుల విప్పిచో నెదుటఁ గానఁగ వచ్చెఁ గిరాతుఁడే ప్రభా
భ్యున్నతదివ్యతేజమున నొప్పెడిశంకరుఁ, డాకిరాతియే
యన్నులమిన్న సర్వజగదంబిక యాగిరిరాజకన్య, యిం
కెన్నఁగ శక్యమే సాటి గదెట్టిగుణజ్ఞుల కైన నయ్యెడన్. ౬౦

ఉ. వీనులవిందుగా నమృతవృష్టిని జిల్కెడుభంగిఁ గంఠగ
ర్జానినదంబుతోఁ బటుతరం బగుఘంటలఠాంకృతుల్ మృదు
ధ్వానము లీన లోకదురితంబులఁ జెండుమహోక్ష మెక్కి శ
ర్వాణిఁ గూడి శంకరుఁడు వచ్చె నలంకృతసర్పహారుఁ డై. ౬౧

క. పారిషదగణము లంజలి
సారసవన మొదవఁ జేయ సరసత నతుమన్
గౌరీకాంతుఁడు దివ్యని
హారముతోఁ బొలుచు రాజహంసం బయ్యెన్. ౬౨

సీ. మార్దవసముపేతశార్దూలచర్మంబు
పల్యయనంబుగా పఱుప, మీఁద
నర్ఘంబుగాఁ జరణాంబుజయుగ్మము
ప్రసరింపఁజేయుఁగఁ బ్రక్కఁ జేరి

గూఢతటనిగాఢ శిలాదర్భముగా నుండు
సంవాహనము ప్రీతిఁ జలుపుచుండ
దర్పము నిగుడ నుల్లపవనంబు చేసెడి
తతి యానమును వాఁడఁ దగినచేతి

గీ. గళము పై వ్రేలుకనకశృంఖలను జేతఁ
బూసి యత్యంతమృదుకరపుటము తోడ
నికుదశృంగంబులను మెల్లఁగా విసరుచుఁ
జెంత మెలఁగెడిశృంగితో నెంతొ యొప్పె. ౬౩

ఉ. శంకరమౌళిసీమ ననిశంబు విభూషణ మై తనర్చునే
ణాంకుఁడు గాండివాతికఠినాహతి నుక్కఱె నంచుఁ దారకల్
కింక దొలంగ నాప్రియునికిం దగ నూఱటఁ గూర్ప వ్రాలెన
న్నంక దలిర్పఁ గల్పసుమసంహతివృష్టి దలిర్చె శయ్యపైన్. ౬౪

చ. కడుకొని సారమేయములకందువ నొప్పెడినాల్గువేదముల్
వెడఁగు దలిర్పఁగా నపుడె విశ్రుతపూరుషరూప మేర్పడన్
జడలను భస్మముల్ మృదుకుశంబులఁ జీరలఁ జేతఁ దాల్చి యా
మృదువిరుదంబులన్ స్వరము మించఁగ గానము చేసె నింపుగన్.

ఉ. అంబరవీథి డగ్గఱుచు నబ్బుర మేర్పడఁ జూచి వేడ్కతో
తుంబురముఖ్యవైణికులు తోరముగాఁ దమకీర్తిరీతియో
గంబున నామహేశు ననుకంపను భక్తజనౌఘరక్షణా
లంబనసత్కథల్ మృదుకలంబుగఁ బాడిరి భక్తిపెంపునన్. ౬౬

గీ. భూతనాథుఁడు తనశ్రవఃపూరముగను
పొసగఁ దాల్చినతాపింఛకుసుమగుచ్ఛ
మునఁ దొలంగెడితేనియసోననెపమున
మించుచూపులఁ గృపను వర్షింప నడరె. ౬౭

గీ. అర్జునోన్ముక్తబాణప్రహారజాత
వ్రణము లిట్లంగ మెల్లెడ వఱలె ననఁగ

విమలదీప్తివితానంబు వెల్లివిరియ
ఫణిఫణారత్నభూషలు పరిఢవించె. ౧౮

క. అవతంసచంద్రరేఖా
ద్రవవిగళితమయూఖపంక్తిపాతజశైత్యం
బు వహింపనియటు విభుతన
గవున హృదంతఃప్రసాదగతి సూచించెన్. ౧౯

ఉ. వాసవి యాదిదేవు మునివంద్యుని శంకరుఁ జూచునంతఁ బ
ర్మావరణంబు ద్రోయఁ బటుభారము దాల్చినసమ్మదాశ్రురే
ఖావళి దేహమందుఁ బులకాంకురముల్ వెలయింపఁ బాదప
ద్మావనతుండునై నతుల నర్పనచేసెను వేనవేలుగన్. ౨౦

శా. స్వామీ! నే నిటు మూఢబుద్ధి నయి నీసామర్థ్యముం గాన కి
ట్లేమేమో వచియించినాఁడ; మనమం దీ సొప్ప వాగ్బాణచా
పామోక్షంబులు, ముష్టిపాత మన నా గైచెల్లు నేరంబు ల
త్యామోదం బొలయన్ క్షమించి కనుమయ్యా నన్ దయాంభోనిధీ

ఉ ఈవిధి విన్నవించి తనయొగ్గున కెంతయు వేఁగునర్జునిన్
దీవన లొప్పఁగాఁ దెలఁచి దేహము నెల్లెడఁ గల్పపల్లవ
శ్రీ వెలయించుహస్తమును జేర్చి వ్రణంబుల మాయఁజేసి, యా
శావసనుండు సజ్జనవశంవదుఁ డిట్టులు పల్కె వానితోన్. ౨౧

గీ. ఆహవోద్ధుర నీదుమూఁడవదియైన
యింతయపరాధమున నెంత సంతసంబు
గలిగెనో యంతహర్షంబు గలుగ దయ్య
భక్తిఁ దపమునఁ బూజాప్రసక్తినైన ౨3

ఉ. ఆక్షణమందె శంకరుఁడు నమ్ములు చాపము మున్నుగాఁగఁ దాఁ
గుక్షినిగొన్నవానిఁ, దపుఁ గోరినపాశుపతాస్త్ర మష్టప్ర
త్యక్షముగాఁ గిరీటివశ మందఁగఁజేసెను హర్ష మొప్ప, నా
దక్షునిగాండివాహతివిధంబున కిచ్చుబహూకృతిం బలెన్. ౨౪

పాలకురికి సోమనాథకవి జన్మస్థలము

బండారు తమ్మయ్య

పాలకురికి సోమనాథుఁడు నన్నయ తిక్కనల నడిమికాలమున వెలసిన ప్రఖ్యాతాంధ్రకవి. ఈతఁడు సంస్కృతభాషలో వేదవేదాంగాది సకలవిద్యాపారంగతుం డగునఖండపండితుఁ డయ్యు గౌతమబుద్ధుఁడు ప్రాకృతమును బలెమతవాఙ్మయరచనమునకు మాతృభాషయగు తెలుఁ గునే ప్రధానసాధనముగ గ్రహించి నిర్వహించినమహనీయుఁడు. తెలుఁ గుఁబలుకులను వేదములకొలఁదిగఁ దలఁపోయుఁ డని తెలుంగు సోద రుల హెచ్చరించి యసదృశనైపుణ్యముతో వేదార్థముల విరివిగ వెదఁ జల్లుకృతులను దేటతెనుఁగున రచించి తెలుంగుఁదల్లిదీవనల వర్ధిల్లిన మురిపెంపుఁగొడుకుఁగుఱ్ఱ. "ఉరుతరగద్యపద్యోక్తులకంటె, సరసమై పరగినజాను తెనుంగు, చర్చింపఁగా సర్వసామాన్య మగుటఁ గూర్చెద ద్విపదలు గోర్కి దైవార" అనియు, "ఆరూఢగద్యపద్యాదిప్రబంధ, పూరితసంస్కృతభూయిష్ఠరచన, మానుగా సర్వసామాన్యంబుగామి, జాను తెనుఁగు విశేషము ప్రసన్నతకు" అనియు లోకమునకుఁ జాటి తాను జానుతెనుఁగురచనమునకు వలచి యితరుల వలపింపఁ జేసి జాతీ యచ్ఛందమగు ద్విపదలోఁ దనప్రధానకావ్యములను వెలయించిన సిద్ధం పుఁ దెలుంగుఁగవి యీతఁడు. ఆంధ్రత్వము నాంధ్రతేజము నాతనిదివ్య శరీరమున మూర్తీభవించి కవితాప్రవాహరూపమున నాతని కృతుల యం దెల్ల వెల్లివిరిసినది.

పాలసంద్రమునఁ జంద్రుఁడువోలె నీసుకవిసోముఁడు పాలకురికి యను జనపదమున నుదయ మందెను అది యాంధ్రచక్రవర్తుల రాజధా నియై యాంధ్రనగరము, ఏకశిలానగరము నని వ్యవహరింపఁబడిన యోరు గంటికిఁ (Modern Warrangal) బంద్రెండుక్రోసుల దూరమున

నేఁటినిజామురాష్ట్రమున నల్లగొండజిల్లా జనగామతాలూకాలో నున్నది. పేరిలోఁ గొంత వికృతిని జెంది కొన్నిశతాబ్దులనుండి యిది పాలకురితి (పాలకుర్తి) యని కూడ వ్యవహరింపఁబడుచున్నను సోమనాథునికాలమున దీనికిఁ బాలకురికి యనియే వ్యవహారముండినట్లు సోమనాథుని కృతులవలననే విశదముకాఁగలదు. బసవపురాణ, పండితారాధ్యచరిత్రగద్యలలో "సుకృతాత్మపాలకురికిసోమనాథ । సుకవిప్రణీత —" అని యాతఁడు ప్రాసస్థానమునఁ బాలకురికి యనియే వ్రాసి యున్నాఁడు. తన కృతులలోని తక్కినతావులఁ గూడఁ దనయింటిపేరిని బేర్కొనుటలోఁ బాలకురికి లేక పాల్కురికి యనియే యుదాహరించినాఁడు. ఈతని శిష్యప్రశిష్యుఁడు పిడుపర్తి సోమనాథుఁ డీతని కంకితముగా రచించిన తన పద్యబసవపురాణావతారికలో

వ. అనదృశతన్మహామహిమ మారవితారకమై చెలంగ శ్రీ
బసవపురాణము౯ సకల భక్తకథామణి సూత్రభాతిగా
వెన రచియింపు మీవు పృథివీస్థలికిం జని నాఁగ భృంగి సం
తసమునఁ బుట్టెఁ బాల్కురికి నామపురీవరసోమనాథుఁడై.

అని యీతనిజన్మస్థలమును బాల్కురికి యనియే పేర్కొనినాఁడు. మనసోమనాథుని మఱియొక శిష్యప్రశిష్యుఁడు (నామము సరిగాఁ దెలియకున్నను నీతఁడుగూడ బహుశః పిడుపర్తివంశ్యుఁడే కాఁదగును) సోమనాథుని కంకితముగా రచించిన యన్యవాదకోలాహలమను సీసశతకములో సోమనాథునినెలవు పాలకురికి యనియే యుదాహరించినాఁడు.

సీ. భవదీయసంబంధ బంధురం బయ్యె నే
భాగ్యంబుచేసెనో పాలకురికి
భవదంఘ్రిపూజనా పరుల కిమ్మయ్యె నే
భాగ్యంబుచేసెనో పాలకురికి

యుష్మద్విహార సంయుక్తమై వెలసె నే
భాగ్యంబుచేసెనో పాలకురికి
యుష్మదీయాశ్రమాభ్యున్నతిం జెందె నే
భాగ్యంబుచేసెనో పాలకురికి
గీ. పాలకురికి మెట్టి భాగ్యంబుచేసెనో
నీస్వనామపూర్వనిహిత మయ్యె
నిహితానుషంగ! యేకాగ్రమగురుచిత్త
నలినభృంగ! సోమనాథలింగ!

క్రీ॥ శ॥ 1560 ప్రాంతమునుండి పిడుపర్తి సోమనాథున కించుక సమకాలీనుఁడయిన తోంటద సిద్ధలింగకవి (విరక్తతోంటదార్యుఁడు) కన్నడమున మనసోమనాథుని చరిత్రమును గూర్చి లిఖించినపాల్కురికి సోమేశ్వరపురాణమను కృతిలో ఆంధ్రదేశమున, శ్రీశైలమున కీశాన్య ప్రదేశమునఁ గొలనుపాకకు సమీపముననున్న పాలకురికిలో సోమనాథుఁడు జన్మించెనని, కొలనుపాకయందు వెలసినశ్రీ సోమేశ్వరస్వామి సేవనమునఁ దలిదండ్రుల కాతఁ డుదయించెనని స్పష్టముగ వ్రాసినాఁడు. ఇట్లు వర్ణింపబడినయీపాలకురికిలోఁ గొండపయి నొక శివాలయ మున్నది. అందలి శివలింగమునకు సోమేశ్వరుఁ డనిపేరు. సోమనాథుని పూర్వులాస్వామికిఁ బారంపర్యముగ వచ్చెడి యర్చకులని తెలియుచున్నది. ఆస్వామివరప్రసాదముననే సోమనాథుఁడు తలిదండ్రుల కుదయించెనని గూడఁ బాలకురికిప్రాంతమున వాడుకలో నున్నది. కావునఁ బాలకురికి సోమేశ్వరస్వామి పేరినిబట్టియో, కొలనుపాక సోమేశ్వరస్వామినామమును బట్టియో మనకవిజనకుఁ డాతనికి సోమనాథుఁడని పేరు పెట్టియుండును. ఆంధ్రులలో గ్రామనామములఁబట్టి గృహనామము లేర్పడుట చాలఁ బరిపాటి. కావునఁ బూర్వోక్తమగు పాలకురికియను గ్రామమునుబట్టి యింటిపేరును బయినిజెప్పిన సోమేశ్వరస్వామినిబట్టి నామమును మనకవివరున కేర్పడెనని తలంప నగును. పలువురు పరిశోధకు లీ

నిర్ణయము నంగీకరించి యున్నారు. కర్ణాటకవిచరిత్రకారులు శ్రీ నరసింహాచార్యులుగారు నిజామురాష్ట్రమందలి పాల్కుఱికియే సోమనాథుని నెలవని సంభావించిరి. "Kanarese Literature" అను గ్రంథములో E. P. Rice దొరవారు సోమనాథుఁడు గోదావరీప్రాంతము వాఁడను నుద్దేశముతో గోదావరిజిల్లాయందలి పాఁకురికినివాసి యని వ్రాసి యున్నారు. నిజాముమండలమున విశేషసంచార మొనర్చి పరిశోధనలు సలిపిన శ్రీ శేషాద్రిరమణకవులుగూడ రౌద్రిసంవత్సరమున ఆంధ్రపత్రిక సారస్వతానుబంధములో సోమనాథునిఁగూర్చి వ్రాసిన యొక చిన్నవ్యాసములో నాతని నెల వచ్చటిపాలకురికి యనియే వ్రాసిరి. ఆంధ్రపత్రిక దుందుభి సంవత్సరాదిసంచికలో వ్రాసిన "పాలకురికి సోమనాథకవి" అను వ్యాసములో నేనుకూడఁ బయినిర్ణయమునే చేసి యున్నాను. తరువాత నాంధ్రగ్రంథమాలికలోఁ బ్రకటితమయిన బసవపురాణము పీఠికలో శ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రిగారు కూడ దీని నంగీకరించిరి. ఆంధ్రులచరిత్ర వ్రాసిన శ్రీ చిలుకూరి వీరభద్రరావుగారు కూడ దీని నామోదించిరి.

ఇట్టి సందర్భములలో శ్రీ డాక్టరు చిలుకూరి నారాయణరావుగారు పయి నిర్ణయములఁ బాగుగ నెఱింగియుండియు, ఆంధ్రగ్రంథమాలికలోఁ బ్రకటితమయిన పండితారాధ్యచరిత్రము (నూత్నముద్రణము) నకుఁ దాము వ్రాసినపీఠికలో నొక వింతపుంతను ద్రొక్కి మైసూరురాష్ట్రమునందలి తుముకూరుజిల్లా తిప్టూరుతాలూకాలోని "హాల్‌కురికె" యను ఎకారాంతనామగ్రామమును "హాలకురికి" యని యికారాంతముగా గ్రహించి యదియే సోమనాథుని జన్మస్థల మయియుండుననను విపరీతవాదమును వెలువరించినారు. దీనికి ముఖ్యకారణములు పూర్వోక్తమయిన పాలకురికికి నేఁటికాలమున నిజాముప్రభుత్వమువారు ప్రకటించిన గ్రామనామములపట్టికలలో "పాలకుర్తి" యనుపేరేగాని "పాలకురికి" యనుపేరు

ప్రకటితము గాకుండుటయు, మైసూరు ప్రభుత్వము వారు ప్రకటించిన పట్టికలలో "హాల్కురికె" యను పేరు గానవచ్చుటయు, తెలుఁగునందలి 'ప'వర్ణము కన్నడములో 'హ'వర్ణముగా నుచ్చరింపఁబడుటచే నదియే సోమనాథుఁడు జననమందిన "పాలకురికి" యయియుండుననీ, "కురికి (కురికె)" ప్రత్యయాంతములగు గ్రామములు కన్నడదేశమునను నాంధ్ర కర్ణాటదేశముల సరిహద్దులనుగాని యాంధ్రదేశమున లేవని, సోమనాథుఁడు కర్ణాటదేశమున జనించినవాఁడగుటచేతనే కర్ణాటకవులు కూడఁ గొంద ఱాతని నుతించుటకుఁ గారణ మని శ్రీ నారాయణరావుగారు భ్రమించి తలంచుటయు నయియున్నవి. గ్రామనామములు ప్రకటితము లయిన పట్టిపట్టికలుమాత్రము తిరుగవేసి తక్కిన స్థలసన్నివేశములు, సంగతిసందర్భము లేమియు విచారింపకయే యొకశుద్ధాంధ్రకవి నెలవును గర్ణాటదేశమున నిరూపించుటయందలి యసామంజస్యము శ్రీ నారాయణరావుగారిబుద్ధికిఁ దోఁపకుండుట మిక్కిలి యక్కజ మని వేఱ చెప్ప నక్కఱలేదు. నిజాముప్రభుత్వమువారి పట్టికలోని "పాలకుర్తి" నేఁడు గూడ నాప్రాంతమునఁ గొందఱచే "పాలకురికి" యనియే వ్యవహరింపఁ బడుచున్నది. అచ్చటి సోమేశ్వరస్వామియాలయమునందలి ధ్వజస్తంభము పయి "శ్రీపాల్కురికి సోమేశ్వరస్వామి" యని ప్రాచీనలిపిలోఁ జెక్కిన యక్షరములు గానవచ్చును. సోమేశ్వరస్వామియాలయమే గాక సోమనాథుని సమాధిపయిని బ్రతిష్ఠిత మయినసోమనాథలింగము తదాలయము గూడ నీపాలకురికియందుండి పూజ లొందుచున్నవి. పాలకురికి సోమనాథునిబంధువులు వంశ్యులు నని చెప్పికొనెడివారు, పాలకుర్తియందును దత్పరిసరములందును నిప్పుడు కూడ నివసించుచున్నారు. అచ్చటి సోమేశ్వర, సోమనాథలింగములకు వారే యర్చకత్వము నెఱపుచున్నారు. బసవపురాణావతారికలో "ఖ్యాతిమై సద్భక్తిగల కట్టకూరి, పోతిదేవర పదాంబుజషట్పదుండ" నని సోమనాథుఁడు కట్టకూరి పోతిదేవర యనునాతనిఁ దన గురువులలో నొకనిగాఁ బేర్కొనినాఁడు. ఈ పోతిదేవర

నివాసస్థలమగు కట్టకూరు పాలకురికి సమీపముననే యున్నది. సోమనాథుఁడు తన శిష్యులకు నగ్రహారముగా నిప్పించినట్లు పిడుపర్తి సోమనాథుఁడు పద్యబసవపురాణావతారికలోఁ జెప్పిన దోగిపర్తికూడ నీప్రాంతముననే యున్నది. జనుల వాడుకయందు నేఁడు "కుర్తి" యని యేర్పడిన రూపము పూర్వము "కురికి" యను రూపముతోఁ గూడ నుండినట్లు శాసనప్రమాణములుకూడఁ గలవు. పాలకుర్తి సమీపముననే నేఁడు ఎలకుర్తి ఊఊకుర్తి యను పేళ్లతో వ్యవహరింపఁబడు గ్రామములు పదిరెండు, పదిమూఁడు శతాబ్దులనాఁటి శాసనములలో "ఎలకురికి" ఊఊకురికి యను రూపములతోనే వాడఁబడి యున్నవి.

కాకతిరుద్రదేవునినాఁటి ధర్మసాగరము శాసనము (నాలుగవవైపు ౧౨, ౧౩, ౧౪ పంక్తులు).

"రెండుపాడ్లు ఎలుకుర్కి ప్రసన్నవిశ్వేశ్వరదేవరకు సమర్పించిసంకల వినియోగము భోగము వారు"

కాకతి గణపతిదేవునినాఁటి కొండిపర్తిశాసనము (శా. శ. ౧౧౩౮) తూర్పువయిపు 38-40 పంక్తులు.

"శ్రీ చౌండ సైన్యపతిరారపింఛ తారం గ్రామం సమగ్రమప ... ...న్నఉకుర్కిసంజ్ఞం ... ..."

(తెలంగాణా శాసనములు)

ఈవిషయముల నెల్ల శ్రీ నారాయణరావుగారు పండితారాధ్య చరిత్రపీఠిక వ్రాయునప్పటికి బాగుగా గుర్తించియున్నచో నారీవింతనిర్ణయమునకుఁ బూనుకొనియుండరనియే విశ్వసించెదను.

పిడుపర్తి సోమనాథుఁడు పద్యబసవపురాణావతారికలో నొకనాఁడోరుగంటిలో స్వయంభూదేవుని యాలయమున భక్తులు పాలకురికి సోమనాథుని బసవపురాణమును జదువుచుండఁగాఁ గాకతిప్రతాపరుద్రుఁడచ్చటికి వచ్చె ననియు నాతఁ డది యేమని ప్రశ్నింపఁగా ధూర్తవిప్రుఁ

డొకఁడు పాలకురికి సోమపతితుఁడు ప్రాఁతవళ్లు వెట్టి యప్రమాణముగా నూతనముగ రచించిన ద్విపదబసవపురాణమని చెప్పి నిందింప భక్తులీవార్త సోమనాథునియొద్ద కేఁగి విన్నవింపఁగా నతఁడు ప్రతివాదుల జయింప నోరుగంటి కేతెంచి మహిమలు ప్రదర్శించి శత్రులకుఁ దలవంపులు ఘటించి ప్రతాపరుద్రుని పూజల గ్రహించెనని వ్రాసియున్నాఁడు ఏకామ్రనాథుని ప్రతాపచరిత్రము, తుమ్మలపల్లి నాగభూషణకవి బసవవిజయమునందుఁగూడ నీకథ యుగ్గడింపఁబడినది. సోమనాథుని నెలవు పాలకురికి యోరుగంటిప్రాంతమున నున్నప్పుడే యిట్టికార్య మాదినములలో జరిగియుండుట కనువుగా నుండునుగాని మైసూరురాష్ట్రస్థమగు "హాల్కురికె" యందు సోమనాథుఁ డున్నచో నట్టిది జరగియుండదు. కావున నెన్నివిధములఁ జూచినను నిజామురాష్ట్రమునందలి పాలకురికియే సోమనాథుని జన్మస్థల మని నిస్సంశయముగ నిర్ణయింపనగును.

మైసూరురాజ్యమందలి హాల్కురికెయందు సోమనాథసంబంధికములగు సన్నివేశము లొక్కటియుఁ గానరావు. ఉన్నట్లు శ్రీనారాయణరావుగారైనను జెప్పనేరరు. అది శుద్ధకర్ణాటదేశము. పూర్వము వర్తకమునకయి వలసవచ్చినకొన్ని వైశ్యకుటుంబములవారు మాత్రము వచ్చియురాని వికృతపుఁదెలుఁగు మాటాడుట గాని యచ్చట నేఁడు తెలుఁగుబాస మాటాడువారే లేరని తెలియుచున్నది. ఇప్పుడు లేకున్నను బూర్వ మచ్చటఁ దెనుఁగువా రుండిరని తెలుగుబాస ప్రచారముం దుండెనని శ్రీనారాయణరావుగారు తలంచెడిచో నదివట్టిభ్రమయే యని చెప్పఁ దగును. ఆంధ్రదేశపుఁ బొలిమేర యచ్చటి కఱువదిమైళ్లదూరమునఁ గాని లేదు. సోమనాథునిఁ గర్ణాటకవులు కొందఱు నుతించుటకుఁ గల వాస్తవకారణమును శ్రీ నారాయణరావుగారు గుర్తింపకుండుట శోచనీయము. ఉపలబ్ధములయిన సోమనాథునికృతులలోఁ గేవలము కర్ణాటకృతియని చెప్పఁదగిన సుప్రసిద్ధకావ్య మొకటియుఁ గానరాదు. కర్ణాటకవులయినను నట్టికృతిని దేనిని బేర్కొని యుండలేదు. సోమనాథుని వారు

సమ్మతించుటకుఁ గలప్రధానకారణ మాతఁడు పుట్టుకచేఁ గర్ణాటుఁడగుచు కర్ణాటకావ్యకర్తయై ప్రసిద్ధి నొందియుండుటగాదు. మఱి కర్ణాట దేశీయుఁడు వీరశైవమతోద్ధారకుఁడునగు బసవేశ్వరుని చరిత్రమును మహిమాదికములను దొలుదొలుతఁ దనమాతృభాషయగు తెలుఁగున వెలయించి తెలుఁగువారికిఁ గన్నడులకుఁ గూడ నేకరీతిగ నుపకరించు బసవస్తోత్రము లనేకములు రచించి, సోమనాథుఁడు బసవపురాణమును బసవస్తవములను గన్నడమునఁ గూడ వెలయించుటకుఁ దమకు మార్గ దర్శకుఁడయిన మహాసియుఁ డనియే యాతనియెడ భక్తిని బ్రదర్శించి కర్ణాటకవులు కొంద అందునను ముఖ్యముగ వీరశైవులుమాత్రమే యాతనిఁ దమకృతులలోఁ బ్రశంసించిరి.

శ్రీ నారాయణరావుగారి యీపైనూత్నవాదము విభూతిపత్త్రికాధిపతులు శ్రీ చిదిరెమఠము వీరభద్రశర్మగారు విభూతి సం 2 సం 1 యందును, "బసవపురాణము; తత్కృతివిశేషములు" (విభూతి సం 4 సం 1) అనువ్యాసమున శ్రీ శేషాద్రి రమణకవులును విమర్శించి యున్నారు. ఇతరత్ర మఱికొందఱుగూడ దానిని నిరసించిరి. శ్రీనారాయణ రావుగారిందులో వేనికిఁ దగుసమాధానము లొసంగక శ్రీవీరభద్రశర్మ గారికి నివేదనపూర్వకముగ భారతి సం 20 సం 7 లో "పాల్కురికి" యను శీర్షికతో నొకచిన్నలేఖమాత్రము ప్రకటించిరి. దానిలోఁ దమ "హాలకురికి" వాదము కేవలము నూత్న మనియు, పాల్కురికి గ్రామనామవిచారమే క్రొత్తదనియు సత్యమని తోఁచుటచేతనే దానిని బ్రకటించితిమనియు, హాల్కురికియందు జనించినను సోమనాథుని శైవ మతప్రచారము శ్రీశైలము, ఓరుగల్లుప్రాంతముల జరిగిన దని తాము కూడ నంగీకరించితి మనియు, హాలకురికిప్రాంతమున నిప్పుడు తెలుఁగు భాష విశేషవ్యవహారములో లేకున్నను బూర్వ ముండియుండు ననియు, హాలకురికిప్రాంతకన్నడశాసనములలో "పాల్కురికె" యని తెలుఁగు

శాసనములలోఁ బాల్కూరికి యని పేర్కొనఁబడిన దనియు వ్రాసి యట్టి శాసనప్రమాణముమాత్ర మొకటియు నుదాహరింపరయిరి. ఇంతతో నూరకొనక పాలకుర్తియే పాలకురికి యను నిశ్చితవాదమును మొదటఁ బ్రవేశ పెట్టినది నే ననియు నామాటలందలి విశ్వాసముచే వానిని సమర్థించుటకయి శ్రీవీరభద్రశర్మగారు తమ పాలకురికెవాదమును ఖండించుటకయి ప్రయత్నించి రనియుఁగూడ శ్రీ నారాయణరావుగారు వ్రాసి యున్నారు. ఇవి కేవలము సాహసవాక్యము లని తెలుపుటకు విచారమగుచున్నది. ఓరుగంటి ప్రాంతముననున్న సోమనాథుని పాలకురికి నేఁడు పాలకుర్తియని నిజాము రాష్ట్రమున వ్యవహరింపఁబడుచున్నట్లు ఆంధ్రపత్రిక దుందుభిసంవత్సరాదిసంచికలో సోమనాథునిఁగూర్చి వ్యాసము వ్రాయునప్పటికి నాకుఁ దెలియనే తెలియదు. అటుతరువాతనే దాని నే నెఱింగితిని. ఏకామ్రనాథుని ప్రతాపచరిత్రములో "పాలకుర్తి" "పాలకుర్తి సోమనాథుఁ" డనియే యున్నది. కావునఁ బాలకురికికి "పాలకుర్తి" యను వ్యవహారము నూతనముగఁ గాక కొన్నిశతాబ్దులక్రిందటనే యేర్పడి యున్నట్లు తలంప నగును.

క్రీ. శ. 1500 ప్రాంతముననున్న తోంటదార్యుఁడు, పిడుపర్తి సోమనాథుఁడు మొదలుకొని నేఁటిదనుక నాంధ్రకర్ణాటకవులు నాధునిక విమర్శకులు ఓరుగంటిప్రాంతమందలి పాలకురికి (పాలకుర్తి) నే సోమనాథుని నెలవుగా సంభావించి యున్నట్టు లింతకుముందే వివరించియుంటిని. ఇట్టి పరిస్థితులలో సత్యమును గప్పిపుచ్చి శ్రీ నారాయణరావుగారు పాలకుర్తియే పాలకురికియను నిశ్చితవాదమును లేవనెత్తినది నేనే యని వ్రాయుట యెంతఘోరసాహసమో విజ్ఞులకుఁ జెప్ప నవసరము లేదు. ఇప్పటివఱకుఁ దామొక్కరు దక్క మఱెవ్వరయిన పాల్కురికెను సోమనాథుని జన్మస్థలముగా నెంచినట్లు శ్రీనారాయణరావుగారు చూపఁగల్గినచో జోహారులు. తమది కేవలము నూత్నవాద మని తామే చెప్పికొనుచు నిట్టి యసంగతవాక్యములు వ్రాయుటలోఁ బ్రయోజనమేమి? తృతీయపంథగా నొక నూత్నవాదమును బ్రకటించు నభిలాషముతోడనే నామిత్రులు శ్రీ నారాయణరావుగారు ఏకారాంతరూపము నికారాంత

ముగా మార్చి క్రొత్తగా హాల్కురికి వాదమును వెలువరించినట్లు విజ్ఞులు గ్రహింపకపోరు.

హాల్కురికె యేశాసనమందయినను పాల్కురికె యనిగాని పాల్కురికి యనిగాని వ్యవహరింపఁబడినను నది శ్రీనారాయణరావుగారి వాదమున కుపకరింపఁజాలదు. ఏకనామముగల గ్రామములు భిన్నభిన్న దేశములలో మండలములలో నిప్పుడుగూడ ననేకములు గానవగును. కొన్నియెడల నొక్క జిల్లాలో నొక్క తాలూకాలోనేకూడ నిట్టి యేకనామక గ్రామములు గానవచ్చును. కావునపాలకురికియను గ్రామములు వేర్వేఱుతావులఁ గానవచ్చినను వాస్తవముగా వానిలో నేది సోమనాథుని జన్మస్థలమో శృంగగ్రాహికాన్యాయమున నిర్ణయించి నిరూపించుటయే చరిత్రజ్ఞుల కర్తవ్యము స్థలసన్నివేశాదిసామగ్రిచే నోరుగంటి ప్రాంతమందలి పాలకురికి (పాలకుర్తి) నే యట్లు నిరూపించుటకు వలసినన్ని యవకాశము లున్నవి.

శ్రీ వీరభద్రశర్మగారు పూర్వోక్తమయిన "హాల్కురికె"ను 22-3-43 తేదిని స్వయముగా సందర్శించి యచ్చటి విశేషములఁగూర్చి వారి పూర్వోక్తవిమర్శనానంతరము విభూతి సం. 4 సం. 7-8-9 లో "హాల్కురికె" యను శీర్షికతో మఱియొక వ్యాసమును బ్రకటించియున్నారు. దానిని జదివినవారికి శ్రీ నారాయణరావుగారి వాదమందలి యసామంజస్యము మఱింత వ్యక్తము కాఁగలదు. ఈ గ్రామము తాలూకా గ్రామమగు తిపటూరునకుఁ దొమ్మిదిమైళ్లదూరమున నున్నది. అచ్చట రమారమి నాలుగునూఱులు గృహములును వేయిమంది జనులును గలరు. జనసంఖ్యలో ముప్పాలువీరశైవులు. వారి యందఱభాషయుఁ గన్నడమే. అచ్చటి జనులలో వీరశైవులకుఁగూడ నెవరికిఁ హాల్కురికి సోమనాథునిపేరైన నెఱుంగరాదఁట. గ్రామమున రెండువందలయేండ్ల క్రిందట నిర్మింపఁబడిన శివాలయ మొక్కటియే కలదు. ఫలహారేశ్వర, రుద్రదేవర, భైరవేశ్వర యనునామములఁగల మూవురుమూర్తులా దేవళమునఁ గలరు. అనఁగా సోమనాథుని కాలమునాఁటి కచ్చట శివాలయమైనను లేదు.

ఈగ్రామము శా. శ. ౧౪౬౭ సంవత్సరములో వీరసదాశివరాయలవారిపక్షమున రామరాయలచే మాధ్వసంప్రదాయాచార్యులగు సోసలేవ్యాసరాయస్వాములవారి కగ్రహారముగా నీయఁబడినట్లు లోకమాధ్వమఠమున కెదురుగానున్న కన్నడశిలాశాసనములో నున్నది. అందు గ్రామనామము పాల్కురికె యనియే యున్నట్లు తెలియుచున్నది. కురికె యను ఎకారాంతరూపములు కన్నడదేశమునను, కురికి యను ఇకారాంతరూపము లాంధ్రదేశమునను వ్యవహృతము లయినట్లు దీనినిబట్టి గ్రహింపనగును.

పరమపూజ్యుఁడగు సోమనాథుని జన్మస్థానమగు పాలకురికి యాంధ్రభాషాభిమానుల కెల్లఁ బూజ్యపద మగునొక దివ్యక్షేత్రమై యలరారుచున్నది. హైదరాబాదు వైపునుండి వచ్చువారు జనగాంస్టేషనువద్దను బెజవాడవైపునుండి వచ్చువారు ఘనపురము (Ghanpur) స్టేషను వద్దను దిగి యిరువదిమైళ్లు మోటారుమీఁదను, దరువాత రమారమి పదునేను మైళ్లు రెండెడ్లబండిమీఁదను ప్రయాణము చేసి పాలకురికిని జేరవచ్చును. నేఁడిది చిన్నగ్రామ మైనను "కొంచెమైన నదియుఁ గొదవగాదు" అను వేమనసూక్తికిఁ దావలమై క్షేత్రమహత్త్వమున గొప్పదిగనే గణింపఁ బడుచున్నది. అచ్చటి కొండపైనున్న సోమేశ్వరస్వామి యాలయమునుండి చూచినచో రెండుమైళ్లదూరములో మహాకవి పోతనామాత్యుని జన్మస్థానమగు బమ్మెరగ్రామముగూడఁ గానవచ్చును. సోమేశ్వరస్వామియెదుట శిల్పకళాసంపదమెఱయు ప్రాచీన నీలనందీశ్వరవిగ్రహము గూడఁగలదు. మహాశివరాత్రి కేఁటేఁట నచ్చట గొప్పయుత్సవము జరుగును. అప్పుడాయుత్సవములో యాత్రికులు "పాలకుర్తి నిలయా! సోమయలింగా! పాదములకు శరణు! ఉరవుగ బమ్మెర పోతరాజుకు మీరు కోరినవరములు కృపచేసినారఁట! పాలకుర్తి నిలయా" అను పాటను బాడుచుందురు. దీనినిబట్టి సోమేశ్వరస్వామి పోతనామాత్యునకుఁ గూడ నిష్టదైవముగా నుండె నని మనము గ్రహింపనగును. ఆంధ్రదేశమునెల్ల భక్తిరసప్రవాహమున నోలలాడించు నిరువురు సుప్రసిద్ధమహాకవులను బ్రసాదించిన యీసోమేశ్వరస్వామిని సందర్శించి సంసేవించుట యాంధ్రమహాశయుల కత్యంతావశ్యకము.

సోమేశ్వరాలయమున్నకొండకుఁ దూర్పునఁ గొంతసమీపమున నే సోమనాథకవి సమాధిగలదు. దానిపై సోమనాథలింగము ప్రతిష్ఠింపఁబడి చిన్నగుడి యొకటి నిర్మింపఁబడి యున్నది. దీనిని సోమనాథాలయమనియు సోమనారాధ్యాలయమనియు వ్యవహరింతురు. ఈయాలయమున ధ్వజస్తంభమునొద్ద జడలు, రుద్రాక్షలు, హృదయభాగమున హస్తాంబుజద్వయముతోఁ బూజించు శివలింగము గలశిలావిగ్రహ మొకటి కలదు. దాని దిగువను ప్రాఁత లిపిలోఁ బేరువ్రాసి లిఖింపఁబడి మిక్కిలి యరిగిపోవుటచే సరిగాఁ దెలియక "సో, నా," అను రెండక్షరములు మాత్రము పోల్పఁదగి యున్నవి. ఇది సోమనాథకవి విగ్రహమే యని గుర్తింపఁదగును. సోమనాథలింగము విశేషమహిమాన్వితమై భక్తులకు, విపన్నులకు, రోగగ్రస్తులకుఁ గామ్యార్థులకు యాత్రారంగమై యొప్పుచున్నది. చుట్టుప్రక్కలఁ బది యిరువదామడల దూరము నుండి నిప్పులు నిచ్చుటకి యాత్రికు లరుదెంచుచుందురు. వారియుపయోగమునకై యాలయసమీపమున పది, పదునేను ధర్మశాలలుగూడ నిర్మింపఁబడి యున్నవి. ఇచ్చటిరోగనివారణాదిక మహిమలకు సోమనాథుని యంత్రపురశ్చరణ, అష్టదిగ్బంధము మొదలగు క్రియాసిద్ధులు కారణము లని చెప్పుదురు.

సోమేశ్వరస్వామి యాలయమున్న కొండక్రింది సానువులలో పెద్ద తేనెపట్టులు మున్నదియూఁసు నిత్యము ప్రత్యక్షమగుచుండును. ఆలయమున కెవరైన నశుచిగా వచ్చినచో నచ్చటి తేనెటీఁగలు వారిపై దాడివెడలి కొంతదూరము పరుగిడినను విడిచిపెట్టవు. కాని సోమనాథాలయము సన్నిధికిమాత్రము వెళ్లుచో నచ్చటికవి ప్రవేశింపఁ జాలవు. ఇట్లు పెక్కు మహిమలతోఁ గూడిన సోమేశ్వర, సోమనాథలింగముల సందర్శించుటకయి యాంధ్రభాషాభిమానులు జన్మమున నొకపరియైనఁ బాలకురికియాత్ర గావించి ధన్యులయ్యెదరుగాక !

సరియైన పరిశోధనము నన్వేషణము జరిగినచో నీపాలకురికియం దుమఱి దత్ప్రాంతమునను నలభ్యములగు సోమనాథుని కృతులును నితర చారిత్రక సామగ్రియుఁ గూడ లభింపఁ గల వని తలంపఁదగును.

దర్శనసమీక్ష.

సాహిత్యశిరోమణి, భాషాప్రవీణ, చిలుకూరి వీరభద్రశాస్త్రి.

'దర్శన' శబ్దమున కనేక ప్రకరణవశమున నానార్థస్థలముల భిన్నార్థము లున్నను నీప్రస్తావమునఁ 'దృశ్యతే జ్ఞాయతే ఆత్మా అనేన' యను వ్యుత్పత్తిచేఁ జేతనవస్తువులవిషయమగు విమర్శనమే ప్రధానముగాఁగల యాగమము (శాస్త్రము) అను నర్థమును గ్రహింపవలయును.

దర్శనముల సంఖ్యానిర్ణయమునుగుఱించి పెద్దలు పలువిధము లగు నభిప్రాయభేదములను ప్రకటించియున్నారు. కొందఱు ౧. పూర్వమీమాంస ౨. ఉత్తరమీమాంస, 3. సేశ్వరసాంఖ్యము ౪. నిరీశ్వరసాంఖ్యము, ౫. సప్తపదార్థాభిధాయిన్యాయము (వైశేషికము) ౬. షోడశపదార్థాభిధాయిన్యాయము (నైయాయికము) అను నీయాఱిటిని షడ్దర్శనములుగా నంగీకరించిరి. ఈక్రిందిశ్లోకము దాని కుపష్టంభకము.

శ్లో. కపిలస్య కణాదస్య గౌతమస్య పతంజలేః,
వ్యాసస్య జైమినే శ్చాపి శాస్త్రాణ్యాహుః షడేవహి.

ఇఁక గొందఱు 1. మీమాంసాదర్శనము, 2. సాంఖ్యదర్శనము, 3. న్యాయదర్శనము, 4. బౌద్ధదర్శనము, 5. జైనదర్శనము, 6. చార్వాకదర్శనము, అనువానిని షడ్దర్శనములుగా నంగీకరించిరి.

మఱికొందఱు (బౌద్ధాంతర్గత) 1. సౌత్రాంతిక, 2. వైభాషిక, 3. యోగాచార, 4. మాధ్యమిక, 5. జైన, 6. లౌకాయతికము, లనెడి యాఱుదర్శనములును, 1. పూర్వమీమాంస, 2. ఉత్తరమీమాంస, 3. సేశ్వరశాంఖ్య, 4. నిరీశ్వరశాంఖ్య, 5. న్యాయ, 6. వైశేషికము లనియెడి యాఱుదర్శనములును గలిపి ద్వాదశదర్శనములుగా నంగీకరించిరి.

౧ చార్వాకము ౨ జైనము 3. వైభాషికము ౪. సౌత్రాంతికము ౫. యోగాచారము ౬. మాధ్యమికము ౭. నైయాయికము ౮. వైశేషికము ౯. పాశుపతము ౧౦ సాంఖ్యము ౧౧. యోగము ౧౨. భాట్టము. ౧3. ప్రాభాకరము ౧౪. మాయావాదము ౧౫. భాస్కరీయము ౧౬. యాదవము ౧౭. ఏకాయన (మాధ్వము) ౧౮. విశిష్టాద్వైతము, అని దర్శనములను పదునెనిమిదిగా నుగ్గడించువారును గలరు.

శ్రీసాయణ మాధవాచార్యులు, 1 చార్వాకదర్శనము, 2. బౌద్ధదర్శనము, 3. అర్హతదర్శనము, 4 రామానుజదర్శనము, 5. పూర్ణప్రజ్ఞదర్శనము, 6 నకులీశపాశుపతదర్శనము, 7. శైవదర్శనము, 8. ప్రత్యభిజ్ఞాదర్శనము, 9 రశేశ్వరదర్శనము, 10. ఔలూక్యదర్శనము, 11. అక్షపాదదర్శనము, 12. జైమినిదర్శనము, 13. పాణినిదర్శనము, 14 సాంఖ్యదర్శనము, 15. పాతంజలదర్శనము, 16. శాంకరదర్శనము, నని దర్శనసంఖ్యావిషయమై పదునారుగా నిరూపించియున్నారు. వీనితోపాటు బౌద్ధమునందుగల 1. మాధ్యమిక, 2. యోగాచార 3. సౌత్రాంతిక, 4 వైభాషిక, మను భేదచతుష్టయమును గ్రహించి మేని పందొమ్మిది దర్శనము లగును

సాధారణముగ దర్శనములు రెండు తెఱఁగులుగాఁ గన్పట్టుచున్నవి. (జీవునకు నీశ్వరునకు) అభేదమును దెల్పునవియు, భేదమును దెల్పునవియు నని. వీనిలో నభేదప్రతిపాదకత్వమున నగ్రస్థానమును వహించినది శాంకరదర్శనము పాణినిదర్శనమును, అభేదప్రతిపాదక మనియే పెద్దలయుద్ఘోషము

శ్లో. వాచ్యా సా సర్వశబ్దానాం శబ్దాచ్చ నపృథక్తతః
అపృథక్త్వేఽపి సంబంధస్తయో ర్జీవాత్మనోరివ.

వాచ్యవాచకముల (పదపదార్థముల) కభేదము నిత్యమయినను వానికిసంబంధము (భేదము) కేవలము కల్పింపఁబడినదగుటచే నది జీవా

త్మపరమాత్మల కభేదము సత్యమైయున్నను వ్యవహార కాలమునం గల్పనావశమునం గలిగిన సంబంధము (భేదము) వితె స్థిరము కానేరదు.

శ్లో. తస్మాచ్ఛక్తివిభాగేన సత్యః సర్వః సదాత్మకః
ఏకోఽర్థః శబ్దవాచ్యత్వే బహురూపః ప్రకాశతే.
శబ్దబ్రహ్మణి నిష్ణాతః పరం బ్రహ్మాధిగచ్ఛతి.

ఇటు లీదర్శన మభేదప్రతిపాదక మయినటులనే మీమాంసా (పూర్వమీమాంసా) దర్శనముగూడ నభేదమును దెలుపును. కావునం బైనం జెప్పినరీతిని శాంకర పాణినీయ మీమాంసా దర్శనములు మూండు నభేదప్రతిపాదకములు. మిగిలిన దర్శనము లన్నియు (జీవేశ్వరులకు) భేదమును దెలుపునవి.

ఏదర్శనము లభేదమును జెప్పునో యయ్యవి 'శ్రౌత'ములని చెప్పనగును. శ్రుతులనే ప్రధానప్రమాణముగాం గొని వస్తుయథార్థస్వరూపమును బ్రతిపాదించునవి 'శ్రౌతములు'. ఏదర్శనములు భేదమును దెలుపునో యయ్యవి 'తార్కికములు'. ప్రధానముగాం దర్కము (ఊహా= అనుమానము)నే యాధారముగాంగొని వస్తుస్వరూపమును వెదకునవి 'తార్కికములు'.

వేఱొకరీతిని 'నాస్తికము'లనియు 'ఆస్తికము'లనియు దర్శనములు రెండువిధములు. దైవము, పరలోకము, మున్నగునవి లేవనియెడివాదమును దెలుపునవి 'నాస్తికములు'. అవి యున్నవని తెలుపునవి 'ఆస్తికములు'. దర్శనములలో చార్వాకము, భేదచతుష్టయముతోంగూడిన బౌద్ధము, ఆర్హతము (జైనము) ననునవి నాస్తికదర్శనములు. మిగిలిన వనుమూండును ఆస్తికములు.

బ్రహ్మ మొదలిడి స్తంబపర్యంతముగల సమస్తప్రాణిజాతము సహజముగా ననిష్టమును దొలంగి యిష్టమును బొందుట కిచ్ఛగించు ననుట యెల్ల రెఱింగినదియే. ఇయ్యదిదర్శనకర్తల కెల్లరకుసమ్మతిపాత్రము.

అం దిష్టతమ మాత్యంతికసుఖము. అయ్యదియె మోక్షము. అదిజ్ఞానము చేతనే సాధింపఁదగినది. 'జ్ఞానాదేవహి కైవల్య'మ్మనియభియుక్తోక్తిగదా 'నహి జ్ఞానేన సదృశం పవిత్ర మిహ విద్యతే' యనిగీతలో జ్ఞానమాహాత్మ్యము ను కృష్ణభగవానుఁ డుద్ఘోషించియున్నాఁడు. లోకమునం దొక్కొకతఱి జ్ఞాని పెక్కుయత్నములు సల్పియు సాధింపఁజాలని ప్రయోజనమును మందుఁడు సైతము ధనముకలిమి ననాయాసమున సాధింపఁగల్గును. అంతమాత్రమున కాఁడు జ్ఞానికంటె నధికుఁ డనఁజెల్లదు. ద్రవ్యము నేదియో యొకయుపాయముచే మనుజుఁడు సాధింపఁ గలుగును జ్ఞానము మాత్ర మట్టిది కానేరదు.

కావుననే కరదీకృతసకలసామంతమండలుఁడును, ఐశ్వర్యశిఖరారూఢుఁడును, ఏకాదశాక్షౌహిణీయుతుఁడును నగుదుర్యోధనుఁడు పరాభూతుఁ డగుటయు, రాజ్యభ్రష్టులయ్యుఁ బదుమూఁడువత్సరము లీవనము నుండి యేవనముకుఁ గ్రుమ్మఱుచు నవయు పాండవులు తమజ్ఞానముచే సంతోషితకృష్ణులయి తత్సాహాయ్యముకల్మిఁ దుదిగెలుపు గొనుటయుఁ బైవిషయమునకు దృష్టాంతము. ద్రవ్య మున్నచో బుద్ధికి సాహాయ్యకారి యగునుగాని జ్ఞానముకంటె దానికిఁ బ్రాధాన్యము లేదనువిషయము సార్వజనీనము. తత్త్వవిషయకమగు ఆత్మానాత్మ విషయకమగు తెలివియే 'జ్ఞాన' మనఁబడును, 'తస్య భావ స్తత్త్వ' మనువ్యుత్పత్తిచే వస్తువునకుఁ గలయథార్థస్వరూపమే 'తత్త్వ' మనఁ బడును. వస్తుతత్త్వజ్ఞానమే మోక్షోపయోగి. కావున దేనిని దెలియుట మోక్షము (ఆత్యంతిక సుఖము) న కుపయుక్తమో యయ్యది 'తత్త్వ'మని మన కొకలక్షణము తెలియుచున్నది. అట్టి తత్త్వములను దెలిసికొనుటవలనఁ గలిగెడు దుఃఖాసంవలితసుఖము (మోక్షము) ఆయాయిదర్శనకర్తలప్రతిభావిశేషముల నాశ్రయించి ప్రతిదర్శనమునందు భిన్నముగాఁ జూపట్టుచున్నది. దర్శనకర్తలు వేఱగుటవలన, వారు చూపెడిసుఖావస్థ, దానికి సాధన

మగుజ్ఞానము, జ్ఞానమూలమగు తత్త్వములు వేఱుగాఁ గన్పట్టుచున్నవి. అందుచే దర్శనములుగూడ భిన్నముగా నేర్పడినవి.

ఇట నా యూనసర్వదర్శనములందుఁ గలవిషయము, స్వరూపము, మొదలగునవి సంక్షేపముగా నాతోఁచినకొలఁది వివరించుచుంటిని.

చార్వాకదర్శనము.

నాస్తికాగ్రేసరుఁడగు చార్వాకునిచే రచింపఁబడిన దర్శనము చార్వాకదర్శనము. వీరిమతమున- స్పర్శేంద్రియముచే మృదుత్వ, కఠినము, శీతము, ఉష్ణము మొదలగు ననుభవములు పొందుట; జిహ్వచే కారము, పులుసు, తీపి మొదలగు రసములానుట; ఘ్రాణేంద్రియముచే కస్తూరి, కుంకుమ మొదలగు పరిమళద్రవ్యములకుఁ గల సౌరభ మాఘ్రాణించుట; నేత్రములచే ఘటము, పటము, స్తంభము, అంభోరుహము మొదలగు స్థావరాదిజంగమాంతపదార్థములను జూచుట; శ్రవణేంద్రియముచే వీణానాదము, స్త్రీగీతము మున్నగుమధురధ్వనులు వినుట; దేనివలనఁ గలుగునో యట్టి ప్రత్యక్ష మొక్కఁడే ప్రమాణము. అనుమానము, శబ్దము మొదలగు ప్రమాణము లనభిమతములు. అప్రత్యక్షమగు పరలోకము వీరి కక్కఱలేదు. వేదచోదితధర్మ మసమ్మతము. పుణ్యమగణ్యము. పాపము శూన్యము. అనుమానప్రమాణముచే సాధింపఁదగిన యీశ్వరుఁడును లేఁడు. లోకమునఁ గన్నుల కెదురుగఁ గన్పడు మేదినీశ్వరుఁడే యీశ్వరుఁడు. దేహమే యాత్మ. దేహపాతమే మోక్షము. లలితకాంతాలింగనాది విషయోపభోగమే పురుషార్థము. ముల్లుగ్రుచ్చుకొనుట మున్నగువానివలనఁ గలుగు దుఃఖమే నరకము.

కావున నెల్లరు ఖాద్యాఖాద్య, గమ్యాగమ్య, సేవ్యాసేవ్య వివేకము లుజ్జగించి తమకుఁ దగినరీతిని యథేచ్ఛముగా విషయసుఖము సంపాదించుకొనవలయు ననునది యీమతమందలి సారాంశము.

శ్లో. యావ జ్జీవే త్సుఖం జీవేత్ ఋణం కృత్వా ఘృతం పిబేత్,
భస్మీభూతస్య దేహస్య పునరాగమనం కుతః.

ఈమతమున నెట్టి ప్రత్యక్షమును ... సంప్రదాయసిద్ధమైనను ఏదికిని బూదమానుసారముచేతను, ప్రత్యక్షముచే నంగీకరింపబడనిదగుటచేతను ప్రామాణ్యము కాదు.

శ్లో. న స్వర్గో నైవ జన్మాన్తరమపి న నరకో నాత్మతత్త్వం న ధర్మః
కర్తా నైవాస్య కశ్చిత్ ప్రభవతి జగతో నైవ భర్తా న హర్తా
ప్రత్యక్షం మాన మస్తి ప్రమాణం న సకలఫలభుక్ దేహభిన్నోఽస్తి కశ్చిత్
ఇంద్రియార్థాత్తే సమస్తే ష్వనుభవతి జనః సర్వ మస్తి ప్రమాదాత్

బౌద్ధదర్శనము.

బుద్ధదేవు ననుసరించువారలు బౌద్ధులు. వారు రచించిన దర్శనము బౌద్ధదర్శనము. వీరు 1 మాధ్యమికులు, 2 యోగాచారులు, 3 సౌత్రాంతికులు, 4 వైభాషికులు, అని నాలుగు తెగలుగ నున్నారు. అందు—

మాధ్యమికులు.

మొదట బుద్ధదేవుఁడు తనశిష్యులకు 'సర్వము శూన్యము' అని యుపదేశము చేయ నెవరు గురూపదిష్టమగు సర్వశూన్యత్వమును సత్యముగా నమ్మి యికనేమియు నడుగరైరో వారు మధ్యమబుద్ధి కలవారగుటచే 'మాధ్యమికులు' అనఁ బరగిరి. వీరిది క్షణికవాదము. ప్రతివస్తువు క్షణమాత్రమే యుండును. కావున చిరస్థాయి కాదు. ప్రతివస్తువు దుఃఖము నిచ్చునదియే కావున సుఖరూప (వేదనీయ)ము కాదు. ప్రతివస్తువునకు జాతి కన్న రూపమే లక్షణము. కావున సామాన్యముగా నుండు (అనఁగా బ్రాహ్మణుఁడని తెలిసికొనఁబడుచున్న శిఖాయజ్ఞోపవీతములు బ్రాహ్మణుని నెఱిఁగించును. అగ్నిహోత్రుని తెలిసికొనఁబడుచున్న కాల్చువాఁడు, వేఁడిగా నుండువాఁ డగ్నిహోత్రుఁ డను గుర్తుచేఁ దెలియనగును) లక్షణ ముండనేరదు. ప్రపంచమంతయు శూన్యము. (ఏమియు లేదు.) కావున నేవస్తువు సత్యము కాదు. ఇటులు బుద్ధోపదిష్టమగు శూన్యత్వము నవలంబించినవారగుటచే వీరలు 'సర్వశూన్యవాదులు'.

ఆంధ్రసాహిత్యపరిషత్తు - ప్రతిష్ఠాపకులు.

శ్రీ శ్రీ మహారాజా రావు వేంకటకుమారమహీపతి సూర్యారావుబహద్దరువారు
పిఠాపురంమహారాజావారు, పరిషద్యావజ్జీవాధ్యక్షులు.

శ్రీ శ్రీ వేంకటగిరి మహారాజావారు.

శ్రీ శ్రీ బొబ్బిలి మహారాజావారు.

ఉద్ధారకులు.

శ్రీ రాజా వేంకటాద్రి అప్పారావుబహద్దరువారు - ఉయ్యూరు జమీందారువారు.

అధ్యక్షులు.

సాహిత్యవిశారద, కాశీభట్ట సుబ్బయ్యశాస్త్రిగారు.

కార్యదర్శులు.

కిడాంబి రాఘవాచార్యులుగారు, ఎం. ఏ., బి. ఎల్.

వింజమూరి వెంకన్నపంతులుగారు, ఎం. ఏ., (సహాయకోశాధ్యక్షులు.)

కార్యనిర్వాహకసభాసభ్యులు.

శ్రీ దివాన్ బహద్దర్ కొమ్మిరెడ్డి సూర్యనారాయణమూర్తినాయుఁడుగారు,
(కోశాధ్యక్షులు.)

" పిల్లారిశెట్టి రంగబ్రహ్మరావునాయుఁడుగారు.

" కోకా శివనాథశాస్త్రిగారు.

" కొమ్మిరెడ్డి కేశవరామమూర్తినాయుఁడుగారు, బి. ఏ.

" అడ్డాల రామమూర్తిగారు, బి. ఏ., బి. ఎల్.

" చిలకమర్తి లక్ష్మీనరసింహముగారు.

" నిడుదవోలు వేంకటరావుగారు, ఎం. ఏ.

" విశ్వేశ్వరపు వెంకటరమణసుబ్బారావుగారు, బి. ఏ., బి. ఎల్.

" ప్రతివాదిభయంకరం పార్థసారథిగారు, బి. ఏ., ఎల్. ఎల్. బి.

" ముందూరి ఈశ్వరదత్తుగారు, బి. ఏ.

" కేశవరపు కామరాజుగారు.

" వేదుల శ్రీరామచంద్రకీర్తిగారు, ఎమ్. ఏ.

శ్రీ సూర్యరాయాంధ్ర నిఘంటువు.

చతుర్థ సంపుటము.

శ్రీ పిఠాపురము మహారాజా వారి ధనసహాయముచే రచియింపఁబడుచున్న పెద్దనిఘంటువులోని రాయల్ సైజు 1000 పుటలుగల ప్రథమ సంపుటమును, 955 పుటలుగల రెండవసంపుటమును, 980 పుటలుగల మూఁడవసంపుటమున్ను, 975 పుటలుగల చతుర్థసంపుటమును, ముద్రితములై విక్రయమునకు సిద్ధముగానున్నవి. ఇందు ప్రథమసంపుటమున అకారము మొదలు, ఔకారమువఱకుఁగల యచ్చులాదియందుఁగల సంస్కృతాంధ్రశబ్దము లన్నియుఁగలవు. రెండవసంపుటమున 'క' మొదలు 'జ' వఱకుఁగల శబ్దములును, తృతీయసంపుటమున 'చ' మొదలు 'తృ' వఱకుఁగల శబ్దములును, చతుర్థసంపుటమున 'తె' మొదలు 'న్ర' వఱకుఁగల శబ్దములును గలవు. ఇదివఱకున్న నిఘంటువు లన్నిటికంటె నిది సర్వవిధముల నుత్తమమయినది. ఈపుస్తకమును రచియించుటకు ముద్రించుటకు విశేషద్రవ్యముపట్టినను ధనవంతులకేగాక జనసామాన్యమునకుఁ గూడ లభ్యముగా నుండవలయు ననుతలంపుతో నీక్రిందివెలలు నిర్ణయింపఁబడినవి. ప్రథమసంపుటము సాదాప్రతి వెల రు 5 లు, మేలుప్రతి (Art Paper) రు 7 లు, ద్వితీయసంపుటము సాదాప్రతి రు 4 లు, మేలుప్రతి రు 5 లు, తృతీయసంపుటము సాదాప్రతి రు 4 లు, మేలుప్రతి రు 5 లు, చతుర్థసంపుటము సాదాప్రతి రు 4 లు, మేలుప్రతి రు 5 లు.

Printed by N. Achutaramiah at the Cocanada Printing Works, Cocanada, and Published by K. Raghavacharyulu, Secretary, Telugu Academy, Cocanada.

విషయసూచిక.

శ్రీ

ఆంధ్రసాహిత్యపరిషత్పత్రిక

కాకినాడ.

రెండునెలల కొకసారి ప్రకటింపఁబడును.

(Journal of the Telugu Academy.)

సంపుటము ౩౩. { తారణ మార్గశిర-ఫాల్గుణములు. } సంచిక ౫—౬

కళాపూర్ణోదయము.

దువ్వూరిసూర్యనారాయణశాస్త్రి

ప్రబంధములందు సూరనార్యునికళాపూర్ణోదయము కళాపూర్ణోదయమే. ఈకృతిని రచించి కవి తనజీవితమున కమృతత్వము నమరత్వమును జేకూర్చుకొన్నాఁడు. కృతియందలి మహాప్రబంధసామగ్రియు నుత్తమకవిత్వతత్వమును, వస్తువైచిత్రియుఁ గావ్యమునకు వ్యాపకత్వస్థిరత్వముల నొసంగినవి. వాగీశ్వరి చేసేత వజ్రకిరీటము సూరనార్యునౌదల నిలిపి కవితాసామ్రాజ్యమున నభిషిక్తుఁ జేసి సార్వభౌమత్వ మొసంగినది. సాటివారు తల లూఁచినారు. రారాజులు బరాబరు లొనర్చినారు. అపూర్వకృతికన్య నొక్కపరి బుజ్జగించి కవి లోలో మురిసినాఁడు. ధన్యుఁడైనాఁడు. ఎప్పటికి నీతఁడు చిరంజీవులలో నొకఁడు.

ఈకృతిసువర్ణమును హేమాహేమీలు పలువురు నాణె మొనర్చినారు. కొందఱు పెదవి విఱిచి హేళన మొనర్చియున్నారు. కొందఱు దీనివలన స్వార్థసిద్ధి వడసి తనిసియున్నారు. మఱికొందఱు రసికులు దీని

సహజసౌందర్యసామగ్రి బయలుపడలేదని దానికై యత్నించినారు యత్నించుచున్నారు. కాని దీని కట్టికలంత యెంతవఱకుఁ దీఱినదో విజ్ఞలోకమే నిర్ణయింపవలసియున్నది.

ఈకళాపూర్ణోదయము నేఁటివఱకు బరూరువారును, సరస్వతీముద్రాక్షరశాలవారును, వావిళ్ల వారును, మల్లాదివారును దగుశ్రద్ధపూని యచ్చు వేయించియున్నారు. వీనిలో వావిళ్లమల్లాదివారలముద్రణములకు శ్రీశ్రీ పీఠికాపురప్రభువరులు ఘనముగా ధనసహాయ మొనర్చియున్నారు. కాని రావలసినంతవసదన మీరెండుముద్రణములకుందును జేకూరలే దనుపండితసంవాదమును బురస్కరించికొని శ్రీశ్రీ మహారాజులు తిరిగి దీనిని సంస్కరింపఁజేయఁ బూనుకొన్నారు. దానికై సాహిత్యవిశారదులు నడుము కట్టినారు. వీరికిఁ బ్రభుత్వభాండాగారమునను, తంజనగర సరస్వతీభవనమునను లభించినప్రతులుగాక, ఏలూరునివాసులు శ్రీమాన్ నల్లానిచక్రవర్తుల కృష్ణమాచార్యులు బి. ఏ. బి ఎల్ గారి కడ నొక వ్రాఁతప్రతి పెన్నిధివలె లభించినది. మఱియుఁ జిన్నయసూరి యెత్తివ్రాసికొన్న కొన్ని పాఠములు, శబ్దరత్నాకరపాఠములు, శ్రీ సూర్యరాయాంధ్రనిఘంటుకర్త లెత్తియుంచినపాఠములు లభ్యములైనవి. పైసాధనసామగ్రిని బట్టి సరస్వతీ వావిళ్ల ప్రతులను మూలముగాఁ దీసికొని శ్రీ సుబ్బయ్యశాస్త్రిగారు కళాపూర్ణోదయమును బ్రచురించి కృతకృత్యులైరి. "ఏగతి రచియించిరేని సమకాలమువారలు మెచ్చరే గదా" అన్నట్లు లోకులనెల్ల నొక్కత్రాటిపై నడచునట్లు చేయుట దుష్కరము. ఎవరిరుచుల ననుసరించి వారు వారుందురు. ప్రకృత మీ గ్రంథమువిషయమై నేను గొంత కృషి చేసియుండుటచే పూర్వముద్రితప్రతులందుకన్న నీనూతనముద్రణమునందుఁ గలకొన్నివిశేషాంశములను బాఠకుల కెఱింగింపఁ దలఁచితి. మున్ముందు పూర్వముద్రితములందుకన్న నింపు రసవత్తరములును నన్వితములు నగుపాఠముల నీక్రిందఁ గొన్నిటిని జూపెదను.

(1) ఈ గ్రంథపీఠికయందు 8 వ పద్యమున కవి కవిత్వపద్ధతులఁ దెలిపి యట్టిపద్ధతులు గలకృతి కీర్తి నిచ్చునుగాని తద్విరుద్ధలక్షణలక్షిత మైనకావ్యము కవిని బరిహాసపాత్రునిగాఁ జేయు ననుసందర్భమున, కృతిని గోవుతోఁ బోల్చి క్రమాన్వయముగ నొకపద్యము చెప్పినాఁడు. అట ముద్రితము లన్నిటను.

"కృతి దురావమొదవుఁ గీర్తియుఁ బాలు నీ
కుంట కాదు హాసయోగ్యఁ జేయు." కళా. ౧. ౮.

అని యున్నది. 'ఈ దురావమొదవు' పద్యక్రమమును బట్టి చూడఁ దృప్తిగ నెట్లును సమన్వయింపదు. ఇచ్చట "కృతియుఁ దాఁపుమొదవు" అని చక్కని పాఠము లబ్ధ మైనది. క్రమాన్వయమును సరిపడినది. అర్థము పరిపుష్ట మైనది. చిరకాలమునుండి కుదురనియీపద్యము నేఁటికి చక్కఁగ సరిపడినది.

2. మొదటి యాశ్వాసమునఁ గలభాషిణిని వర్ణించుసందర్భమున,

"అరవనామెత బాలకికై విటావళిన్. బయూరుప్రతి.
అఱవనామెత బాలికకై విటావళిన్. సరస్వతిప్రతి.
అరవనామెతబాలికకై విటావళిః. మల్లాదివారిప్రతులు.
అరవనామెళబాలికకై ... ..." ప్రాఁతప్రతి.

మున్నగుపాఠములు ప్రతులం దున్నవి. ఇంతేకాక యిప్పట్టున నెవరికిఁ దోఁచినట్లు వా రనేకపాఠములు కల్పించి, యిచ్చవచ్చిన ట్లర్థము చెప్పి క్రిందుమీఁదులఁ బడియున్నారు. కాని సూరనార్యునిహృదయము శోధించి చూచిన వా రెవ్వరు లేరుగాని యీక్లిష్టతకు తావులేనిపాఠము మాత్రము "అఱవ నావెలబాలికకై" అని వచ్చినది. ఇం దేబాధయు లేదు. అర్థము స్పష్ట మైనది. (చూ. ౧-౧33 శ్లో).

3. రెండవయాశ్వాసమున నారదమణికంధరులప్రసంగమున.

"వినరే యెవ్వరు పాపం
బనఁ బుణ్యం బన నిషేధ మన విధి యనఁ గీ

డన మేలనఁ బరలోకం
బనఁ దలఁపఁగ లేదు గాక..." ౨. ౧౦౭ క్రో.

అను నొకపద్య మున్నది. ఇందు జంటలై పాపపుణ్యములు, విధినిషేధములు, కీడుమేళ్లు, ఇముడ్పఁబడినవి. కాని యిహము లేక పరలోక మొకటియే కానవచ్చుచున్నది. ముద్రితప్రతులన్నిటను నిదే పాఠము. నిజముగా నిట నిహపరము లనువానిని కవి యిముడుపలేక పోయెనా? అని సందేహము కలుగును. కాని యట్టిలోటు లేకుండ,

"...కీ, డన మేలన నిహ మనఁ బర
మనఁ దలఁపఁగ లేరుగాక ... ..."

అనుపాఠము నూతనప్రతి చేకొన్నది. ఇది చిన్నయసూరి పాఠముల దొరకినది.

4. నారదుఁడు మణికంధరునితో సంభాషించుసందర్భమున,

"చ... ... ... వెఱ్ఱి దీక్ష రోఁ,
కలి దలఁ జుట్టుమన్నక్రియగా నొకకొందఱు దల్తు రప్పటిం,
గలుషపథప్రవర్తనమె కర్మపువాసన నన్యుఁ గొల్వఁగన్"
(౨-౧౦౮ క్రో. ౧౦౧ వా.)

కొందఱు వేదశాస్త్రాభ్యాసము కలవా రనిపించికొనియుఁ గలుషమార్గము నే యవలంబింతు రని దీనిభావము. ఇందు 'తలఁచు, అనురూపమున అర్థలోపము వచ్చుట కవకాశము లేదు. భాషాస్వభావమునుబట్టి పదమధ్యమందలిరలలలోనియక్షరమునకు లోపముచాలవిరళముగా నున్నది. వెలఁగకువెల్గ, మొలకకు, మొల్క, అనురూపములు లక్షణసమ్మతములు కావని యప్పకవిగూడ వచించియున్నాఁడు. (చూ. అప్ప. ౫. ౧౧౨) కాఁగా తలఁచును తల్చు, అనుట యస్వాభావికము. శైవకవులలో నొకరుమాత్ర మొక్కచో నీరూపము వాడిరి.

ఇట నకారము పాదపూరణ మని ప్రౌఢవ్యాకరణకారు లన్నారు. అది యెట్లు ?

'అన్యుఁ గొల్వఁగన్,' అను దాని కన్వయము లేదు. ఇట్టిరీతిలో నీపాఠము సందిగ్ధబహుళము గా నున్నది. మల్లాదివారి ప్రతి తొల్తురు, అన్ను గొల్వఁగన్, అను పాఠములను జూపినది. ఇట.

"......తొల్తు రెవ్వఁడున్,

గలుష కథప్రవర్తనము కర్మపువాసన లన్నుఁ గొల్వఁగన్"

అని క్రొత్తప్రతి గ్రహించినది. కర్మపువాసన మత్తిలఁ జేయఁగా నట్టివా రెవ్వఁడును గలుషవర్తనమె, తొల్తురు = అవలంబింతురు అని యన్వయము సరిపడినది.

5. మణిస్తంభుఁడు కలభాషిణితో "మణికంధరుఁడు నారదునికడ సెలవు నంది తీర్థయాత్ర లొనర్చుచుఁ గా వేరీసడిని సమీపించుచుండె నను సందర్భమున-

"నీరాటి రేవున తీవి నెఱపు ద్రావిడయువతుల......వచనరచనల రుచులు గొనవలసి తెలిసియుఁ దెరువడుగు తెరువరులం గూడుకొని పురంబు ప్రవేశించి... (౨. ౧౫౦ క్రొ.) అని ముద్రితములం దున్నట నున్నపాఠము. అనఁగా వైరాగ్యముతోఁ దీర్థయాత్రానిమగ్నుఁడై యున్న మణికంధరుఁ డచ్చటి ద్రావిడయువతులతో భాషింపఁ జూచు పాంథులతోఁ గలిసి పురము చేరె నని భావము. ఇట మల్లాదివారు:—

"తెలిసియుఁ దెరువడుగు తెరువరునం గూడుకొని (౨. ౧౮౬ మ. ప్ర)" అను పాఠము స్వీకరించి మీఁదిబహుగ్రంథస్థపాఠము చు జిత్తులోఁ జేర్చిరి. ఇది సరికాదు. వీరిపాఠమున మణికంధరుఁడే ద్రావిడాంగనల వచన రచనల రుచులు గొను నూహగలవాఁ డనియు; దానిఁ దెలిసియు వారి నెట్లో పలుకరింపవలె నని తాను వారిని గలిసినట్లును నర్థము వచ్చుచున్నది. మఱియు నిటఁ గర్మఠుడ మధ్యాహార మొనర్చుకొనవలయును. ఇది యతని శీలమునకు విరుద్ధవిషయము. స్త్రీలమాటల నాలింపఁదలఁచినవారును; తెలిసియుఁ దెరువడుగువారును బాంధవులుగాని మణికంధరుఁడు కాఁడు. ఈ యనుపపత్తి లేదనియే పూర్వపాఠమును నూతనప్రతి చేకొన్నది.

మఱియు నీయనుపపత్తి శంకించుకొనియు శ్రీశాస్త్రిగారు మూలమున నప పాఠము చేర్చుటకుఁ గారణమేమో ?

6. సిద్ధుఁడు కలభాషిణిని మృగేంద్ర వాహనాలయమునకుఁ గొంపోవు సందర్భమున.

"అల్లన తనభల్లూకచర్మకోశంబుతోడిఖడ్గంబు పుచ్చుకొని సింగపుబల్లనపుఁబోక యుక్కడన యొక్కమఱుంగున డాఁచి..." బహూరుప్రతి

"సింగపుఁ బల్లనపుఁబోక ... ... వావిళ్ల ప్రతి.
సింగపుఁబల్లముసఁబోక ... ... సరస్వతీప్రతి.
సింగంపు బల్లనసమజోక ... ..." మల్లాదిప్రతి.

అను పాఠము లున్నవి. మఱియు మల్లాదివారిటఁ బేజీక్రిందఁ జిత్తులోఁ బెక్కు ప్రతులపాఠము లిచ్చితిని. శబ్దార్థములు విచారణీయము లన్నారు. దీనినిబట్టి యర్థ మిచ్చుటకు కుదరలేదని వీరియాశయము. ఇచట నూతన ముద్రణమున.

"సింగంపుఁబల్లంబు సంజోకలతోడన" (3. ౯౦. శ్లో.) అనుపాఠము గ్రహింపఁబడినది. అనఁగా సింగపుజీనును దానికెపను వెడను ప్రేలునట్టి తోలుపట్టాలతోఁగూడఁ జుట్టఁబెట్టి దాఁచి, అని శబ్దార్థము లర్థవంతము లైనవి. ఇందలి పదములు పల్లము—సంజోక. అనునవి.

8. ఆఱవయాశ్వాసమున నలఘుప్రతునిభార్యలు సముద్రమునఁ బడ నొకజలజంతువు వారిని లోనికిఁ బీల్చుకొని యుమిసినది. ఉమియుజలములోఁ గలిసి వారు పైకిఁ బోవుచుండ వారిని కవి వర్ణించినాఁడు. అచ్చట:-

"నదులకుఁ గూర్మి యన్నపిఁడిమే ద్దెలుపువారిధి
నిల్పు తెఱగంటిరేఖ లనఁగ. (వా. సర. బ. పా.)

"వారిధి నిల్వుటారగంటిరేఖ లనఁగ" మల్లా. ౬. ౧౧౧. ఈపాఠములం దన్నిటను నన్వయము కుదరలేదు. భావమును స్పష్టపడలేదు. ఇట నూతన ముద్రణప్రతికి.

"నదులకుఁ గూర్మియన్ పసిఁడిమేల్దెలుఁగ వారిధినిల్పునొరగంటి రేఖ లనఁగ" (౬. ౧౧౨ శ్లో.) అను పాఠము లభించినది. సముద్రుఁడు నదులపైఁ దన కున్నబంగరువంటిప్రేమయొక్క ప్రాశస్త్యమును నదుల కెఱిఁగించుటకై గీటు గీసి చూపినట్లుగా సీపై కెగయుస్త్రీ లున్నా రని భావము సరిపడినది.

9. మధురలాలసశైశవావస్థ వర్ణించు సందర్భమున.

'క్షితిమీఁద లేఁతకెంగే లిడి తడవుచో మొనరెడియొండొక ముద్దుచెలువు.' (౬. ౧౯౭ శ్లో. శ. ర. పా.)
"మొనలిడి" వావిళ్ళవారి సరస్వతీపాఠములు. మొనరు=ఒప్పు దీనికిఁ బ్రయోగాంతరము కనఁబడదు. గ్రంథాంతరమందు 'మొనలిడి' అని చూపట్టెడి. ఇది యప్రయుక్తపూర్వము. అని శబ్దరత్నాకర మన్నది ప్రాఁతప్రతులలో 'మొనలిడి' మొనరిడి, పొలుపర, మున్నగు పాఠము లున్నవి. నూతనముద్రితమున 'మొనలిడు' అను పాఠము గ్రహింపఁబడినది. ఇదిసుసంగతము. మొనలిడు=అంకురించు అని యర్థము.

మఱియు నీపద్యమందే "నిద్దంపుఁబసపరముద్దుఁజెలువు" అని ముద్రితము లన్నిట నున్నది. ఇవన్నియు సందిగ్ధార్థములుగానే యున్నవి. 'పసపఱ' అని శకటరేఫముతో మల్లాదివారిపాఠము.

"నిద్దంపుఁబస లూఱుముద్దుఁజెలువు" అను పాఠముచు నూతనప్రతి చేకొన్నది. ఇది ముద్దుగానున్నది.

10. ఏడవ యాశ్వాసమున నలంకరించికొన్నమధురలాలసను వర్ణించు సందర్భమున.

"అసదృశభూషణాన్వితవిలాసవిచిత్రత నొప్పి..." ౭-౧౦౪. శ్లో. అన్నచోట యతి తప్పినపాఠమే ముద్రితములం దన్నిటఁగలదు. ఇట తంజనూరపాఠము యతిదుష్టత లేక "అసదృశభూషణాశితశిలాదివిచిత్రత నొప్పి..." అని లభించినది. ఇదియు నర్థపరిపుష్టి కలదిగ లేదు. ఇట "లస

దురుభూషణాన్వితవిలాసవిచిత్రత..." (౭. ౧౦౩ శ్లో.) అను పాఠము నూతనముద్రణమునఁ జేర్పఁబడినది. యతియు నర్థమునుగూడ సరిపడినవి.

11. కళాపూర్ణుని వర్ణించుసందర్భమున:

"తరుణీశాతకటాక్షవీక్షలకొనల్ దార్కొన్న చోట్లుంబలె,
న్నరుశోభావిభవాకరంబు లగుచున్..."

అను పాఠము ముద్రితము లన్నిటఁ గలదు. దీనిని ద్రుతమున కచ్చుతోడి సంశ్లేషమునకు లక్ష్యముగా శబ్దరత్నాకరకర్త ప్రమాణీకరించినాఁడు. మల్లాదివారి పాఠము నిదియే. అప్పుడు యతి యేమగునో? అఖండయతియా? నూతన ముద్రణమున నీబాధ యేమియు లేకుండ.

"చోట్లుంబలె, న్గురుశోభావిభవాకరంబు లగుచున్ రోమాంకుర ..." ౭. ౧౧౧. శ్లో. అను పాఠము చేకొనఁబడినది. ద్రుతద్విత్వబాధయుఁ దొలఁగినది.

12. కళాపూర్ణుఁడు ప్రేయసీవిలోకనోత్కంఠతో నామె నాపాదమస్తకంబును బరికించి వర్ణించుసందర్భమున.

"శిరసందం బరయన్ బరాత్ములకు నీశీతాంశుబింబాస్య..."

(౭. ౧౩౦ శ్లో.) అను నొకపద్యము శ్లేషముతో నున్నది. ముద్రితము లన్నిట నిది యిట్లుగానే యున్నది. వ్యాకృతి కర్త లీశిరసందమును షష్ఠీసమాసమునుగాగమాభావమున కుదాహరించి యున్నారు. కాని వర్ణ్యమును బట్టి చూడఁగా నిచట వాతెఱకే ప్రాధాన్యము గానవచ్చునుగాని శిరసునకుఁ బ్రసక్తియే లేదు. ఇచ్చట నూతన ముద్రితమున "సిరిచందం బరయన్, ౭. ౧౮౦" అను మంచిపాఠము చేకొనఁబడినది. ఇప్పుడు 'శోభయొక్కరీతి పరిశీలింపఁగా' అనునర్థము సందర్భానుసారముగాఁ జక్కఁబడినది. ఇందలి శ్లేషార్థము వెన్నెలలో స్పష్టము చేయఁబడినది. నుగాగమాభావరూపదోషమును దొలఁగినది.

13. నూతనదంపతుల క్రీడావర్ణన సందర్భమున:-

"చనుకట్టుంటనీ. మోహంబు మిక్కిస్పష్టంబు గానక తా
ఘనయంబుఁ గ్రహియింపనీక..." ౭. ౧౩౦ మల్లా.

అని ముద్రితము లన్నిట నున్నది. ఇందు "ఘనయంబు" అనుదానికర్థముగాని, పదస్వరూపముగాని చక్కఁగ స్ఫురింపదు. ఇట నూతనముద్రితమున "గనయంబుఁ గ్రహియింపనీక" ౭. ౧౬౫. అనుపాఠము చేర్పఁబడినది. అనఁగా పోఁకముడి నంటనీయక, అనునర్థము సరిపడినది. (గనయము=పోఁకముడి. భార. స్త్రీ ౨ ౧౩౩ చూ సూ. ని)

14. ఏడవయాశ్వాసమున గ్రీష్మర్తువర్ణనసందర్భమున.

"పాటిలెఁ గృష్ణధర్మ మొకపాటిగ నంత..." అనుపద్యము ముద్రితప్రతు లన్నిటఁ గలదు. కృష్ణశబ్దమునకు గ్రీష్మార్థము కానరాదు. కడపి రాదం తతులు గ్రీష్మకాలమెల్ల" అని వర్ణ్యము దీక్షితులవారిపద్యమందే యున్నది. ఇచ్చట నూతనముద్రణమున "పాటిలె గ్రీష్మధర్మము..." ౭. ౧౭౫. అను సమంజసమైనపాఠము చేర్పఁబడినది.

15. వర్షకాలవర్ణనసందర్భమున :-

"అందము గాఁగ నంతట ఘనాఘనకాలము చాలనొప్పె ని
గ్రైందిలగంధబంధనవనీపవనీకమనీభవన్నిజేం
దిందిరబృందముక్తనళినీమలినీభవనాగతారసా
స్పందజగుచ్ఛదద్ఘనయశా యితయాయిమరాళజాలమై."

(సరస్వతీ వావిళ్ల ప్రతుల పా.)

"యాయిమరాళజాలమై" బహారిప్రతి
"గంధబంధురవనీ...భవనామనాగణ...మరాళలోలమై" అను భేదములతో నేలూరిప్రతిపాఠము.

"మలినీభవనాగనాగనా, స్పందజగుచ్ఛతద్ఘనయశాయితయా యితదూశజాలమై" అని మల్లాది ప్రతిపా. ఇంతేకాక శ్రీమల్లాదివారు పేజీక్రిందఁ గొంత చిత్తు వ్రాసి "రెండును సందిగ్ధార్థములే" అన్నారు.

అనఁగా దీని కర్థము సరిపడలే దని వారియాశయము. అట్టిలోటు లేకుండ మూతనముద్రితమున.

"అందముగాఁగ నంతట ఘనాగమకాలము చాలనొప్పె ని
ర్నిందితగంధబంధనవనీపవనీకమనీభవన్ని జేం
దిందిరబృందముక్తనళినీమలినీభవనాగతారసా
స్పందజుగుప్సితధ్వనయశాయితయాయిమరాళజాల మై."

౭. ౧౭౮. ప్ర.

అను నిర్దుష్టపాఠము చెప్పఁబడినది. ప్రతిపదార్థభావాములను వెన్నెలలో వివరించి చూపియున్నారు.

16. హేమంతవర్ణన సందర్భమున:-

"హేమంతం బంత నంతర్హితకమలబలోద్దీపవిప్ఫీతశీత
స్తోమాత్మస్వామిధామక్రమణకృశపి పూర్ణప్రవిశ్రాణితాతి
క్షేమప్రేమప్రకామశ్రితరతియిదితస్త్రీసుఖవ్యూహసాహా
ద్దామందానందవిస్ఫూరదయకలన బలెక్ యామికుల్ మెచ్చవచ్చెన్."

(సరస్వతీ వారి వ్రాఁతప్రతులపా)

"క్రమణ కృశవపుర్వప్రవిశ్రాణిత ..." బహూరిప్రతిపా.

"ధామాక్రమసిమక్షకకపుష్ఖప్రవిశ్రోణిత ... యామినుల్ హెచ్చవచ్చెన్" ఏలూరి వ్రాఁతప్రతిపా.

మల్లాదివారిందు బహూరివారిప్రతిలోనిపాఠము చుమాత్రము గ్రహించి పేజీక్రిందఁ జిత్తులో "కృశవపుష్ప. క. ఖ. గ. పిపూర్ణ. వ. ఫ. బ. రెండును సందిగ్ధార్థములే" అన్నారు.

అనఁగా నిదియును సర్థసందర్భము కుమరని దనియే తేల్చిరి. దీనికిఁ గ్రొత్తప్రతిపా:-

"కృశవపుర్ఘప్రవ... యామినుల్ హెచ్చ వచ్చెన్" ౭. ౧౮౪. ప్ర.

అను నన్వితము లైనపాఠములు చెప్పఁబడినవి. వెన్నెలలో దీనిభావార్థములు వివరించిరి. చిరకాలమునుండి సందిగ్ధము లై యున్ననీయుదాహృపద్యములు నేఁటి కరవాతము లైనవి. అన్వితపాఠములు దొరకినవి.

17. వసంతఋతువర్ణనసందర్భమున:-

"వికసితఘనసూనోద్వేలజాలప్రవాళ

ప్రకటకవటయూథ ..."

అనుపాఠమే ముద్రితప్రతు లన్నింటం గలదు. ఈపద్యమందలిసమాస మర్థవంతముగా లేక యేవో పొడిమాటలతికినట్లున్నది. ఇందలి, ఘన, జాల, శబ్దములు వ్యర్థములుగాఁ గాననగుచున్నవి. ఇట నూతనముద్ర ణమున.

"వికసితసితసూనోద్వేల బాలప్రవాళ ..." ౭. ౧౯౦. శ్రా.

అనుపాఠము చేర్పఁబడినది అర్థమును సరిపడినది. సమాసమునకు సొం పును వాటిల్లినది.

18 కళాపూర్ణుఁడభినవకౌముదికిఁ గలిగినప్రణయకోపము తీర్చు సందర్భమున:-

"నానెమ్మనమును మానీ

మానని మానమున మనను..." వావిళ్ల. ప.

అనునొక పద్యమున్నది. ఇందలి 'మానీమానని' అనునది వ్యాకరణ విరుద్ధ రూపము. ఇది "చెప్పీచెప్పని, వినీవినని" వంటిది. పద్యమున కర్థ ముగూడ సరిపడలేదు. ఇట నూతనముద్రితమున,

"నానెమ్మన మినుమా, నీ

మాననిమానమున" ౭. ౨౨౬. శ్రా.

అను సాధుపాఠము గ్రహింపఁబడినది. వెన్నెలలో దీనియర్థముగూడ వివరింపఁబడినది మల్లాదివారిపాఠము గూడ నిదియే.

19. ఎనిమిదవయాశ్వాసమున సూర్యాస్తమయవర్ణన సందర్భ మున:-

"కాలకలాపుఁ డింతయును గాంచనరేణువు..."

అను పద్యము గలదు. ఇది వావిళ్ల, సరస్వతీ, బహారు ప్రతులలోఁ బైరీ తినే గలదు. మల్లాదివారిప్రతిలో "కాలకలాపుఁ డెంతయును" అనిమా

క్రమము మార్చిరి. కాని యీముద్రితములు అన్నిఁటను బద్యమందలి యితర వర్ణ్యపదార్థారోపమునుబట్టి కాంచనరేణువుగా రూపించిన దేదియో కానరాదు. నూతనముద్రణమున,

"కాఁకలాడుఁ జెండ యను కాంచనరేణువు..." ౧. ౯.

అనుపాఠము చూపఁబడినది. సమగ్రముగాఁ బద్యార్థ మిపుడు సరిపడినది. రూపకములు సరిపడినవి.

20. కళాపూర్ణుని యుద్ధమును వర్ణించుసందర్భమున:-

"అతని యింట వెడలు నమ్ముల వేగమై
చిత్రి యేమి సెప్ప సేవలసిన
మురువు బిరుసుగ్రోవి ముట్టించి తెలుఁగు
చెఱువుకట్ట తెగినబిరుసు దోఁచె" బహూరి పా.

"(చేవలసిన... (చెఱువుకట్ట... బిరుసుఁగ్రోవి" సరస్వతీ వారి పాఠములు.
"చే మిచెప్పఁ జేవలసిన... తెగినబిరుదు" మల్లాది పా.

అనిపాఠము లున్నవి. మఱియు మల్లాదివా రాపేజీక్రిందఁ జిత్తుతో "అన్నిప్రతుల నిట్లే యున్నది. ఇది సందిగ్ధార్థము" అని వ్రాసియున్నారు. దీనికడ నూతనప్రతి.

"బిరుసుఁగ్రోవి... తెగినబిరుసుఁ దోఁచె" ౧. ౩౭.

అని గ్రహించినది. అట్లగా నతని యమ్ముల వేగమై చిత్రి బిరుసుఁగ్రోవి ముట్టించినట్లును, చెఱువుకట్ట తెగినరీతియును గలిగియున్న దని యన్వయము. ఈవాక్యమునకు నడుమ "ఆహా! చేవలసినమురువు=చేతిలోని పాంకమ, కరలాఘవము, ఏమిచెప్పఁగలను" అనువాక్యాంతర మున్నదని కొన్నిఁ బద్యములు సరిపడును. కాని యిటీవలఁ జిన్నయసూరిపాఠభేదములఁ బరిశీలించుచుండ నిట,

"అతని యింట వెడలు నమ్ముల వేగమై
చిత్రి యేమి చెప్ప సెల యువిసిన
మురువు... ..." చి. సూ. పా.

అనుపాఠము లభించినది. పైపాఠముకన్న నియ్యది చక్కఁగ నున్నది. అమ్మలవేగవైచిత్రి సెలయేరు పొంగినవిధమును, బిసుమ్రాగ్గోవి పొట్టించినతీరును, చెఱువుకట్ట తెగిఁబిఱుసుకు, బోలియున్న దని యర్థము సరిపడినది. ఇట సందిగ్ధము తొలఁగినది. ఇది ముద్రితములకు లభ్యము కాలేదు.

21. మధురలాలస సత్వదాత్మనిరీథ కళాపూర్ణునితోఁ జెప్పు సందర్భమున:-

"ఆయతీశ్వరుఁ డంత నతిరమ్య మైనయా
మెప్పుఁబూఁబోఁడి యొప్పుఁజూచి" నాఁ. ళ్ళ. ప.

అను నొకపద్య మున్నది. ఇట 'మెప్పు, అనునది విశేష్యము, మెప్పు అను నర్థమున 'మెప్పము' అనురూపము కానరాదు. 'మెప్పుంపు, పదస్వరూప మేమో ? ఇట నూతనముద్రణమున

"తెప్పంపుఁబూఁబోఁడి యొప్పు... ౧౭౩.

అనిగ్రహింపఁబడినది. తెప్పము అనునది శబ్దరత్నవళి. తెప్పము=పూఁత. తెప్పంపుఁబూఁబోఁడి=పూఁతగల స్త్రీప్రతిమ. అని యర్థము. దేవాలయము లందలి ప్రతిమలకు వివిధవర్ణము లలఁదుట యాచారము. ఆయోగి కాంచిన ప్రతిమయు నిట్టిదియై యుండవచ్చును.

తెప్పము=లక్ష్యము, గుఱి. అని శ. ర. అప్పుడు ఆయోగికి లక్ష్యమైన, అని యర్థము. ఇక్కడ పూఁబోఁడి పదము స్త్రీ ప్రతిమ యను నర్థమున వాడఁబడినది. పల్లాది ప్రతిపాఠము నిదియే.

22. అష్టమాశ్వాసమున మణిహారప్రభావమును దెల్పుసందర్భమున:-

"భూతలవిభుఁ డగ్రతం దనరి తద్దయు గానకళాప్రవీణగన్."

అనుపాఠము ముద్రితము లన్నిటను గలదు. ఇందుఁ బ్రకరణమును బట్టి కర్మపదము తోఁచుచున్నను నీపద్యమం దది లోపించినది. 'అగ్రతం దనరి, అనుదానికి నర్థము సరసముగ లేదు. ఇట నూతనముద్రణము,

"...పాటవ మెంతయు మీఱ దిద్దె భూ
తలవిభుఁ డప్పు డగ్రసతిఁ దద్దయు గానకళాప్రవీణగన్." ర. ౨౦౮.

అను సుసంగతపాఠమును గైకొన్నది. గానకళాప్రవీణ యగునటు లగ్రభార్యను తీర్చి దిద్దెనని యన్వయము.

౭౩. వైకుంఠపురవర్ణన సందర్భమున:-

"మృష యంచు నిష యంచు విమతోక్తిఁ గలహించు
నద్వైతపథుల కప్రాప్యమగుచు" సర. బహు. పా.

"అద్వైతపథుల కసాధ్యమగుచు" అని యతి పోయినపాఠము వావిళ్ళప్రతి గ్రహించినది.

"మృష యంచు గిష యంచు విమతోక్తిఁ గలహించు"

అని మల్లాదివారిపాఠము. ఇటుఁ బద్యశేషమును గాంచ నిందలి యనుకరణస్థపదము లాయాశాస్త్రసంప్రదాయసిద్ధము లై యుండవలెను. 'ఘటము, పటము, తార్కికులవి. 'శ్రుతి, స్మృతి, మీమాంసకులవి, డుకృ, ఖచ్, వైయాకరణులవి. అట్లే మృష, గిష, అనునవి యద్వైతప్రసిద్ధము లై యుండవలెను. కాని యట్టిపాఠము ముద్రితములకు లభ్యము కాలేదు. ఇట నూతనముద్రణము,

"మృష యంచు మిష యంచు" ర. ౨౨౩ క్రొ.

అను పాఠమును జూపినది. ఇది పూర్వపాఠములకన్నఁ గొంత సంగతము. మృష=అబద్ధము, మిష=ఛద్మము, అని యనుకొనవలెను. మిషయను పద మద్వైతపరిభాషగా వాడఁబడుచున్నట్లు ప్రసిద్ధికలదా?

ఇంకను నిట్టి వెన్నేని కలవు వాని నన్నిటిని వివరించుచో విస్తృత మగును. కాన ముద్రితములలో నెన్నఁదగు మల్లాదివారిప్రతియందలి పాఠసంఖ్యను జూపుచు, ఆకడ వెంబడినే క్రొత్తప్రతిలోని నూతనపాఠసంఖ్య జూపెదను. ఏ పాఠము పరిపుష్టిగ నున్నదియోఁ ప్రకరణమును గాంచి సహృదయులు గ్రహింతురుగాక. ఇందుఁ గొన్ని పూర్వముద్రితములలో నివియు నుండి యుండవచ్చును.

ఆయన శత్రుగర్వము ... ౧. ౮౧. మ.

... ... శత్రువర్గము ... ౧. ౮౧. క్రొ.

ప్రవచ్చామరోర్జిత ... ... ౧. ౮౨. మ.

శ్రవచ్చామరోర్జిత ... ... ౧ ౮౨. క్రొ.

ఎలమి రహింపు నందనసమృద్ధికి. ౧. ౧౨ మ.

ఎలమిఁ దలిర్చునందన ... ౧. ౧౧౫. క్రొ.

ఉద్ధులై యుద్దిఁ బెంచు ౨ ౧౪౭. మ.

... ... యుద్దీపించు ... ౨. ౧౬౦. క్రొ.

ప్రస్ఫుట మగు దాని పంపు. ౩. ౧౪౧. మ.

ప్రస్ఫుటముగ దాని పంపు. ౩. ౧౪౨. క్రొ.

పంచశరమున వైచినగతి ... ౩. ౧౬౨ మ.

పంచశరమున ... ౩. ౧౬౩. క్రొ

తనకు మిక్కిలిన విల్చినసుద్ది యుది చెప్పు నీవు వింటకద యా పధూటి. ౪. ౮. మ.

ఎదురుగా వచ్చుట కెంతయు శంకించి యట ముందు పోవక యు చట నిల్చె. ౪. ౬ క్రొ.

ఇంపుబోధఁ జనియెన్ బ్రియుఁ డున్నవనంబునకు నిలిచె. ౪. ౭౯ మ.

ఇంపుతోడ ... ... ౪. ౭౯. క్రొ.

అన్యమహిమ విమర్శించి చూడవు విన వన్యసాబఁగు. ౪. ౧౩౪ మ.

అన్యమహిమ విమర్శింపఁజూడవు కన వన్యసాబఁగు. ౪. ౧౩౬ క్రొ.

వయస్తంభమన్ మణి చేతఁ గాంచుట. ౪. ౧౬౯. మ.

వయస్తంభంబున్ మణిచేత ... ౪. ౧౬౭. క్రొ.

వీడఁబూన గ్రుచ్చివరీతిని ... చెప్పినది. ౪. ౧౭౬. మ.

విడక ... చెప్పినది ... ౪ ౧౭౯. క్రొ.

అత్తఱినతదీక్షుల ... ౬ ౩. మ.

... ... నతవీక్షుల ... ౬ ౩. క్రొ.

కళాపూర్ణభేదనసామ్రాజ్య... చెప్పితిరేని. ౫. ౧౯ మ.

... భేదనసహా సాదితమదనసామ్రాజ్య ... ... చెప్పెద రేని.

౫. ౨౦ ఒ.

మత్ప్రతిబింబంబున ... ౫. ౪౬ మ.

మన్ముఖప్రతిబింబంబున ... ౫. ౪౬ ఒ.

ఈవికారములు బ్రాంతె? యవిష్కృతంబాగి లంబవై. ౫. ౫౬ మ.

... ...భ్రాంతి...చాగ లంజెవై. ౫ ౫౬. ఒ.

పొమ్మనియనిపిన ... ౬. ౫౯. మ.

పొమ్మని యమ్మహాసిచేతికిచ్చియనిపిన ... ౬. ౬౦ ఒ.

నాపుత్రకు లగుట యెల్లు నగియెవో ... ౬. ౭౩ మ.

... ...నవ్వక చెపుమా ... ౬. ౭౪. ఒ.

వేగశోకంబునన్. ౬. ౧౦౩ మ.

శోకవేగంబునన్. ౬. ౧౦౪ ఒ.

... ఆకలితలుగన్ ... ౬. ౧౦౫ మ.

ఆకలితులు గాన్ ... ౬. ౧౦౬ ఒ.

అవలు కరంబునం జూపుచు ౬ ౧౩౨ మ.

... వస్త్రప్రకరంబులు కరంబున ... ౬. ౧౩౩ ఒ.

తదతిమాహాత్మ్యంబు ... ౬. ౧౮౫, మ.

తగిలి ... ౬. ౧౮౬. ఒ.

ఉంచుచో ... అలయుచు (4. పా) ౬. ౧౯౫ మ.

ఊంపుచున్ ... అలుకుచు ౬. ౧౯౬. ఒ.

చిగురుకొను చీరలనంటెన. ౬. ౨౨౪. మ.

జిగురుం గొనల చేయులును. ౬. ౨౨౫ ఒ.

దుర్జాతుల చిలుక తెలిసిన్. ౬ ౨౭౦. మ.

... తెలిచిన్. ౬. ౨౭౧. ఒ.

సముదారస్ఫూర్తినయ ... ౭ ౧. మ.

నముదారస్ఫుటవినయ... ౨. ౧. క్రొ.

సొజ్జెబూరెలు తాగులు సేవలు. ౨. ౫౧. మ.

...జౌగులు సేవలు... ౨. ౫౨. క్రొ.

న్యాసాత్రవచ్యుతభిత్యర్ధోఘటిత ౨. ౧౦౦. మ.

న్యాసప్రచ్యుతిభీత్యర్ధోఘటిత... ౨. ౧౦౯. క్రొ.

మెఱుంగుంగుఱుగబ్బోయన... ౨, ౧౩౪. మ

...చిఱుబుగ్గలోయన... ౨ ౧౩౫. క్రొ.

పిలిచెదరా నన్నేమనో... ౨. ౧౪౫. మ.

...నన్నేమొ? ౨. ౧౯౩. క్రొ.

తెలియుం బతికించితిరె? ౨. ౧౯౫. మ.

తెలియం బలికించితిని... ౨. ౨౦౪. క్రొ.

అనిబోధించిన నాయుంచుకోండి... ౨. ౨౦౯. మ.

...యుష్మ్యంతులు బుద్ధిమరలించిన నాయుంచుకోండి.
౨ ౨౧౪. క్రొ.

సామదాన పివర్తనంబున నిజవశులఁజేసి. ౫. ౪. మ.

సామదానాదివర్తనంబుల వశంవదుల... ౫. ౪. క్రొ.

నిజేశ్వరుమహిమత్వముం జరుగనడపి. ౫. ౪. మ

...మహిమధ్వశల్ జరగ... ౫. ౪. క్రొ.

నా కవ్వి డాఁచిన... ౫. ౧౯. మ

ఆకప్పి డాఁచినగుచ్ఛకముతె ౫. ౧౯. క్రొ.

గుణస్ఫురణము నొదవ... ౫. ౪౧ మ.

...వణఁప... ౫. ౪౧. క్రొ.

తురగారోహణమును భీ, కరతరఖడ్గంబు నొప్పఁగాఁ దిరిగి.
౫. ౬౬. మ.

తురగారోహణమున భీకరఖడ్గము కేలనొప్పఁగా సేఁగి౫. ౬౨. క్రొ.

గర్వశ్వేతునకు...ప. ౧౧౭. మ.

గర్వక్షితునకు...ప ౧౧౯ ప్రా.

ధనుర్ధరుండైన స్వభావసిద్ధుని. ప ౧౨౬ మ.

ధనుర్ధరుండైన...ప ౧౩౨. ప్రా.

ముట్టు పాలగూటఁ జేసికలంక నెఱిఁగి మొఱంగింప...ప ౧౫౭. మ.

ముట్టు పాటగూట... నేసికి నెఱిఁగింప...ప. ౧౬౩ ప్రా.

ఆసింధూత్తము...శ్రీసంపాదితమూర్తముక్తి పదలక్ష్మీమండలీ
కర్తయై...ప. ౨౦౨. మ.

ఆసింధూత్తమ...మూర్తిముక్తిపద...మండలీతర్కృమై
ప ౨౧౯. ప్రా

దశాకృతిప్రకృతికాసూత్రధారత. ప. ౨౩౨ మ.

...ప్రకరణసూత్రధారతి...ప. ౨౪౦ ప్రా

భక్తవితానవాత్సల్య...ప ౨౩౨. మ

భర్తృభక్తవాత్సల్య...ప. ౨౪౦ ప్రా.

...రణము లించుక...ప ౨౫౪. మ.

...ప్రణము లించుక...ప ౨౬౨. ప్రా.

యోగాచారులు.

కొందఱు శిష్యులు 'సర్వము శూన్య'మని గురూపదిష్టమయినను వార లిట్లు వితర్కించిరి. సర్వము శూన్యమగుచో జ్ఞానముకూడ శూన్యమే. అటులయిన జగత్తునకంతకును గర్తవ్య మెద్దియు లేక గ్రుడ్డితనము వచ్చు ననని బాహ్యవస్తువులకే శూన్యత్వ మంగీకరించిరి. శిష్యుఁడు తనకు దెలియనివిషయములను దెలిసికొనుటకై పూర్వపక్షమును గురువు చెప్పినదాని కంగీకారము చేయవలయును. వీని నే యోగాచారము లందురు. కావున నశిష్యులు బుద్ధోపదిష్టమగుసర్వము క్షణికము, సర్వము దుఃఖము, సర్వము స్వలక్షణము, సర్వము శూన్యము, అనునాలుగు విధములగు భావనల నంగీకరించి బాహ్యార్థమునకే శూన్యత్వ మంగీకరించి'సర్వశూన్య' మను దానికై పూర్వపక్షమును జేసిరో వారలు 'యోగాచారులు'.

వీరిమతమున ననేకజన్మలనుండి యనుస్యూతమై వచ్చెడికర్మ వాసనాబలమువలన బుద్ధియే బాహ్యవస్తురూపముగా భాసించును. వెనుకఁ జెప్పిన భావనాచతుష్టయమును నిరంతరము భావించుటచే వాసనలన్నియు నశింప బాహ్యాకారముగాఁ బరిణమింపకుండుటచే బుద్ధిని విశుద్ధమగు జ్ఞానము చేకూరును. దానిచే మోక్షము కలుగును.

సౌత్రాంతికులు.

ప్రపంచమున నల్లనివి, తెల్లనివి వస్తువు లేమియు లేనిచో బుద్ధియే యటుల మార్పుచెందె ననుట కొంటుబను జెప్పఁబోనఁగదు. అందువలన బాహ్యవస్తువు లన్నియు నున్నవి యంగీకరింపవలయును. అని మఱికొందఱు శిష్యు లన 'అటులైన బాహ్యార్థ ముండిన నుండుఁగాక. అది ప్రత్యక్షము కాదు. అనుమేయమే యని గురువుచెప్పు నటులైన 'సూత్ర మెంత వఱకు' నని సూత్రాంతము సూత్రముయొక్క తుదిని, రహస్యమును, నడిగియుండుటచే వీరలు 'సౌత్రాంతికులు'.

వీరిమతమునం బైనిం జెప్పిన విషయము లన్నిటితో సామరస్య మున్నను బాహ్యవస్తు వనుమాన ప్రమాణముచే సాధింపవలయుననుట యధికము. కావున వీరిని 'బాహ్యార్థానుమేయత్వవాదు' లనియుం జెప్పుదురు.

వైభాషికులు.

మఱికొందఱు 'అనుభవబలముచే బాహ్యమగు పదార్థములస్థితి యంగీకరించినట్లు ప్రత్యక్షబలముచే వానియాయిపదార్థముల ప్రత్యక్షతయు నంగీకరింపవలసియున్న' దని యందురు. ఇటులు బాహ్యవస్తుజాతము, (బుద్ధిపరికల్పిత) ఆంతరవస్తుజాతముం, బ్రత్యక్షమై యుండ నీగురువు తొలుతం గొందఱకు 'సర్వశూన్యత్వ, ముపదేశించెను. ఆవెనుక "విజ్ఞానమే సత్య"మని మఱికొందఱ కుపదేశించెను. పదపడి బాహ్యము నాభ్యంతరముంగూడ సత్యమనువారలకు "విజ్ఞేయ మనుమేయ" మని చెప్పెను. ఇట్టి గురువాక్యము విరుద్ధమయిన భావయని చాటుశిష్యులు 'వైభాషికులు'.

కావున వీరలు బాహ్యవస్తువు ప్రత్యక్షమే యని వాదించుటయే కాక అంతయు సత్యమే యని చెప్పు 'సర్వాస్తిక్యవాదులు'.

శ్లో. ముఖ్యోమాధ్యమికో వివర్తమఖిలం శూన్యస్య మేనే జగత్

సర్వశూన్యత్వవాదులు

యోగాచార మతేహి సంతిహి ధియ స్తాసాం వివర్తోఽఖిలం

బాహ్యశూన్యత్వవాదులు

అర్థోఽస్తి క్షణభంగుర స్త్వనుమితో బుద్ధ్యేతి సౌత్రాంతికః

బాహ్యార్థానుమేయ వాదులు

ప్రత్యక్షం క్షణభంగురం చ సకలం వైభాషికో భాషతే

సర్వాస్తిక్యవాదులు

బౌద్ధమతసాధారణధర్మములు.

వీరలు జగత్తునకు మూలకారణముగ 'పృథివి, ఉదకము, అగ్ని, వాయువు, లను' జెందినపరమాణువులను గల్పించి వానికిఁ గొంచెము కాలము సుఖమిచ్చు సామాన్యలక్షణమునుగాని, సత్యత్వమునుగాని యంగీకరింపక 'సర్వము క్షణికము, సర్వము దుఃఖము, సర్వము స్వలక్షణము, సర్వముశూన్యము' ననెడి భావనాచతుష్టయము నంగీకరింతురు.

మఱియు నీమతమున దుఃఖము, మార్గము, సముదాయము, నిరోధము, ననెడినాలుగు భేదములు గల 'ఆర్యసత్య' మనెడుతత్త్వ మంగీకృతము. ౧. ఈయార్యతత్త్వమునందు మొదలిటిదగు దుఃఖతత్త్వము—1 విజ్ఞానస్కంధము. 2 వేదనాస్కంధము. 3 సంజ్ఞాస్కంధము. 4 సంస్కారస్కంధము. 5 రూపస్కంధము అని యైదువిధముల నొప్పును. దీనినే పంచస్కంధ యని చెప్పుదురు. చిత్తముచే నిరూపింపఁబడు శబ్దము, స్పర్శ, మొదలగునవియే రూపస్కంధము. వానిస్ఫుటతయే విజ్ఞానస్కంధము. ఆశబ్దస్పర్శాదులవలనఁ గలిగెడుదుఃఖము వేదనాస్కంధము. రాముఁడు కృష్ణుఁడు మున్నగుపేరులు సంజ్ఞాస్కంధము. వీనియన్నిటివాసనయే సంస్కారస్కంధము. ౨ దుఃఖమునకుఁ గారణ మగుపదార్థజాతము స్థిర మనుభ్రాంతి సముదాయతత్త్వము. 3. దుఃఖము, దుఃఖకారణము, నీరెండిటిని దొలఁగించుటకు నుపాయ మగు సర్వము క్షణిక మనియెడి భావనయే మార్గతత్త్వము. ౪ సర్వ మనాత్మ యనువాసనయే నిరోధతత్త్వము, అదియే వీరిమతమున మోక్షము. వీరు ప్రత్యక్షానుమానముల నేప్రమాణములనుగాఁ గైకొందురు.

అర్హాత (జైన) దర్శనము.

అర్హాతుని బరమేశ్వరునిగాఁ దలఁచునార లార్హాతులు. వారి దర్శన మార్హాతదర్శనము. వీరిమతమున ౧. జీవము ౨. అజీవము 3. పుణ్యము ౪. పాపము, ౫. ఆస్రవము ౬. సంస్రవము ౭. బంధము ౮ నిర్జరము ౯. మోక్షము నను తొమ్మిది తత్త్వము లంగీకృతములు.

౧. జీవుఁడన శరీరపరిమాణముతోఁ గూడి, అవయవములు కలవాఁడయి, చేతనుఁ డగువాడు.

౨ అజీవము- జడమగుపర్వతము మున్నగునది.

3. పుణ్యమన పుణ్యకర్మ. దానికి నామాంతరము 'అఘాతికర్మ' ఇది నాల్గువిధములు. 1 వేదనీయము (నాకుఁ దెలిసికొనవలసిన తత్త్వము కలదనెడి యభిమానము) 2 నామికము (ఈపేరు నేను-ఇది నేను అనెడి యభిమానము) 3 గాత్రికము (నేను పూజ్యపాదులు, గురువులు, నగు నర్హాతులశిష్యవంశమునఁ బ్రవేశించితిని యనెడి యభిమానము) 4 ఆయుష్యము (శుక్రశోణితసమ్మిశ్రణము, లేదా-శరీరధారణార్థముగు క్రియ) అని.

౪. పాపమన పాపక్రియ. దీనికి నామాంతరము 'ఘాతికర్మ. ఇది 1 జ్ఞానావరణీయము, 2 దర్శనీయావరణము, 3 మోహనీయము, 4 అంతర్యము, అని నాల్గుతెఱఁగులు. తత్త్వజ్ఞానమువలన ముక్తిలేదని తలఁచుట 'జ్ఞానావరణీయము'. ఆర్హతతంత్రములు (శాస్త్రములు) వినుటవలన ముక్తి కలుగదని తలంచుట 'దర్శనావరణీయము'. సిద్ధహస్తులు చూపించినమోక్షమార్గములందు నేవిషయమును గ్రహింపఁజాలక పోవుట 'మోహనీయము'. మోక్షమార్గమునం దెవరేని చేరినవారి ప్రవృత్తికి విఘ్నము సేయఁజూచుటఁ 'అంతర్యము'.

౫. 'ఆస్రవతి జీవోఽనేన విషయేషు' జీవుఁడు దేనిని సాధనముగాఁ గొని భోగములయందుఁ బ్రవర్తిల్లునో యది 'ఆస్రవము' ఇంద్రియసంఘము.

౬. "సంవృణోతి వివేకం" వివేకమును గప్పవేయునది. అవేకము సం. స్రవము, నాఁబడు.

౭. "నిశ్శేషేణ జీర్యత్యనేన కామక్రోధాది" దేనివలనఁ గామము, క్రోధము, మొదలగునవి మొదలంట నశించునో యట్టి కేశములను

గొఱగించుకొనుట, వేఁడియగురాయి యెక్కుట మొదలగు కృచ్ఛ్ర తపము 'నిర్జరము'

౮. ఘాత్యాఘాతిరూపమగు నెనిమిదికర్మలచేఁ జేయఁబడినజన్మ మరణపరంపర 'బంధము'.

౯. అష్టకర్మల బంధమువలన విముక్తుఁడగు జీవుఁడు నెల్లపుడు మీఁదుగాఁ బోవుటయే 'మోక్షము'.

యోగ్యమగు దర్శనము, యోగ్యమగు జ్ఞానము, యోగ్యమగు చారిత్రము, లచేతను మోక్షములభించునని వీరలయభిమతము.

చేతనాచేతనాత్మకమగు నీజగత్తు అనైకాంతికము (నియతము కాదు) అనైకాంతిక మన ఉన్నదనియు లేదనియుఁదెలియరానిది. అయ్యది యే స్యాద్వాదమని పిలువఁబడును. అది యేడు తెఱఁగులది. స్యాదస్తి, స్యాన్నాస్తి, స్యాదవక్తవ్యం, స్యాదస్తిచనాస్తిచ, స్యాదస్తి చావక్తవ్యంచ, స్యాన్నాస్తి చాప్యవక్తవ్యంచ, స్యాదస్తిచ నాస్తిచావకవ్యంచ. అని.

శ్లో. స్యాద్వాదః సర్వదైకాంతత్యాగాత్ కింవృత్తచిద్విధేః
సప్తభంగీనయాపేక్షః తత్త్వజ్ఞానాయ కల్పతే.

1 స్యాదస్తిః-జన్మ యున్నది గాన స్థిరముగా నున్నదని నిశ్చయింపరానిది.

2 స్యాన్నాస్తి :-ప్రపంచ మనుభూయమానమగుచున్నది గాన లేదని నిశ్చయించుటకు వీలుకానిది.

3 స్యాదవక్తవ్యం :-నల్లనిది, తెల్లనిది అని నీలాదిశబ్దములచే వ్యవహరింపఁబడుచున్నదగుటచే'వక్తవ్యముకానిది' అనుటకు వీలుకానిది.

4 స్యాదస్తి చనాస్తిచ :-ఉంచుట లేకపోవుట విరుద్ధములు కాన నొకపదార్థమునందుం బొసఁగవు. కాన ఉన్నదనియు లేదనియుఁ జెప్పుటకువీలుకానిది.

5 స్యాదస్తిచావక్తవ్యంచ :- లేదనికూడ చెప్పుటకు వీలగునది గాన ఉన్న దేయని అవక్తవ్యము (చెప్పుటకు వీలుకానిది) అని నిర్ధరించుటకు వీలుకానిది.

6 స్యాన్నాస్తిచావక్తవ్యంచ:- ఉన్నదనియుఁ జెప్పుటకు వీలయి నదగుటవలన లేనేలేదు, అవ్యక్తవ్యము (చెప్పరానిది) అని నిశ్చయించుటకు వీలుకానిది

7 స్యాదస్తిచనాస్తిచావక్తవ్యంచ:- ఉన్నదనియు లేదనియు చెప్పుట కుచితముకావున ఉన్నదనియు, లేదనియు, నవక్తవ్యమనియు నిశ్చయము లేనిది.

ఈవిధమున ప్రపంచమును నియతస్థితిశూన్యముగాఁ నిర్ధరించి నిర్వేదమును బొంది (క్రియనుండి మఱలి) పురుషుఁడు యోగబలముచే నెప్పుడును నియతముగా నిండుకొనుఁ బొందుట ముక్తియని వీరిసిద్ధాంతము.

చార్వాకమతము మొదలిడి బౌద్ధమతమునకుఁగల 'మాధ్యమిక' యోగాచార, సౌత్రాంతిక, వైభాషిక, మను నాలుగుమతములతోఁ గూడి యార్హతాంతమువఱకుఁ జెప్పఁబడిన యాఱుమతముల వారు వేద విరోధు లగుటచే 'నాస్తికు'లని చెప్పఁబడుదురు. వారికిఁ జెందిన పై యాఱుదర్శనములు 'నాస్తికదర్శనములు'.

సశేషము.

గ్రంథస్వీకారము.

---

1. ఆంధ్రరచయితలు - మధునాపంతుల సత్యనారాయణశాస్త్రి గారిచే రచింపఁబడినది. వెల రు. 2—8—0.

గ్రంథకర్తలు పందొమ్మిదవ శతాబ్దమున నాంధ్రవాఙ్మయ ప్రపంచమున సుప్రసిద్ధులగు కవులయొక్కయుఁ బండితులయొక్కయు సంగ్రహచరిత్రములను రచించి శ్రీ గురజాడ శ్రీరామమూర్తిగారు, శ్రీ వీరేశలింగముగార్ల కవులచరిత్రముల కాధునికయుగమును గూడఁ జేర్పఁగలిగిరి. ఇందలి వ్యాసములు కొన్ని వారిదివరకుఁ బ్రకటించుచుండిన ఆంధ్రి యను పత్రికయందు వెలువడినవి. పెక్కువిషయములను ముద్రితాముద్రితగ్రంథములనుండియు, కర్ణాకర్ణికను గ్రహించి రచింపఁబడినయీగ్రంథ మాంధ్రలోకమునఁ బ్రశంస నొందుననుట నిస్సంశయము. ఇంకను విపులముగ నుండిన బాగుండునని పాఠకులకుఁ దోఁపక మానదు. గ్రంథకర్తలు పిన్నలయ్యును, గద్యపద్యరచనావిశారదులై పెక్కుగ్రంథముల రచించియున్నారు. ఈగ్రంథమునకు ద్వితీయభాగము ప్రకటింపఁబడునని సూచింపఁబడినది. ఆంధ్రు లీగ్రంథమును సాదరముగఁ బఠింతురుగాక.

2. కారుణ్యము - (శరణాలయాంతరస్త్రీయజీవితగాథ) శ్రీ చేబ్రోలు సూరన్నగారిచే రచింపఁబడి బ్రహ్మర్షి కంకితమీయఁబడినది. ఈగ్రంథము శ్రీ శ్రీ పీఠికాపురాధీశ్వరుల యాచార్యసహకారబాలకల్లవగ్రాసముచేఁ బరితుష్టిగాంచిన పరభృతగానము. ఇందలి రసానుగుణ్యము ఔచిత్యము మొదలగు విషయములు పీఠికయం దుదాహృతములు. మూల్యము 0-6-0

3. శంకరసద్గురు ప్రబోధసుధాకరము - కీ. శే. కాళ్లకూరి మహాలక్ష్మీసుందరాంబ విరచితము. బెజవాడయందలి శ్రీ తిరుమల శ్రీని

వాసత్రిలింగ మహావిద్యాపీఠమువారిచేఁ బ్రకటింపఁబడినది. ఇందు గ్రంథకర్త లిచ్చిన ప్రశంసాపద్యములు, వ్యాసములును గాక శ్రీ శంకరభగవత్పాదుల ప్రబోధసుధాకరము మూలమును సంపుల కాంధ్రీకరణమును బ్రకటితము లైనవి. మూలమునందలి విషయములు సులభగ్రాహ్య మగురీతిని తేటతెనుఁగుమాటలతో భాషాంతరీకరణ మొనర్పఁబడినవి. ఇంకను బ్రకటింపవలసిన స్వాత్మప్రకాశిక, అద్వైతాను భూతి- సదాచారానుసంధానమును గలవని ప్రకాశకులు వ్రాసియున్నారు. వానిని గూడఁ బ్రకటించి కృతకృత్యు లగుదురుగాక.

4. సంస్కృతనాటక కథాసారము- కీ. శే. శ్రీ పొత్తపల్లి సూర్యారావుగారు. ఆర్యపుస్తకాలయము- రాజమండ్రి. వెల రు 2-0-0.

ఆంధ్రవాఙ్మయలోకమున గ్రంథకర్త నెఱుంగనివా రరుదు. వీరు తమజీవిత మంతయు నాంధ్రభాషాభ్యుదయమునకు, సాహిత్యపరిషత్కార్యనిర్వహణమునకు ధారవోసి యుండిరి. ఈగ్రంథము పూర్వప్రకటితమే. ఇందును బ్రసిద్ధములగు మృచ్ఛకటికము, ముద్రారాక్షసము, మాళవికాగ్నిమిత్రము, మాలతీమాధవము, రత్నావళి, నాగానందము అను నాఱు నాటకకథలు గలవు. సులభమగు నాంధ్రభాషను రచితములై మూలగ్రంథముల కథానైపుణిని విశదీకరించుచున్నవి.

5 గద్యరత్నమంజూష- చీరాలవాస్తవ్యులు శ్రీ తేళ్ల సాంబశివరావు కవిగారిచే రచింపఁబడిన వ్యాససంపుటము. నెల్లూరు సంస్కృతకళాశాలాధ్యాపకులగు శ్రీ జమ్మలమడక మాధవరాయశర్మగారి ప్రశంసావాక్యము లిందుఁ గలవు. ఇందలి వ్యాసములు సాహిత్యము, విద్య, ఆత్మతత్త్వము, అహింస మొదలగు వివిధవిషయములను గూర్చినవై యాయాభావములను విస్పష్టముగఁ దెలుపుచున్నవి. గ్రంథకర్తలు దీనికిఁ బూర్వము కళారాధనము, చైతన్యప్రభువు, శివమహిమ మొదలగు గ్రంథములను బెక్కింటిని రచించియున్నారు.

విషయసూచిక.

6 చిత్రాంగద-శ్రీ పీఠికాపుర కళాశాలలోఁ జారిత్రోపన్యాసకులగు ఎండమూరి శ్రీవెంకటరమణ, ఎమ్. ఏ. గారిచే రచింపఁబడిన నాటిక సుప్రసిద్ధ భారతకవులగు రవీంద్రనాథ టాగూరు గ్రంథమున కిది, స్వేచ్ఛానువాదము. రవీంద్రుని గ్రంథముల నితరభాషలలో ని కనువదించుట సులభము కాదు. అయిన నతని గ్రంథములఁగల యాదరణముచేఁ బలువురు భాషాంతరీకరణ మొనర్చిరి. ఇంకను జేయుచున్నారు. మూలమునందలి మృదుభావములు, మనోజ్ఞమగు భాషను దమశక్తి కొలఁది యాంధ్రమునఁ దెచ్చుటకుఁ బాటుపడిన గ్రంథకర్తల ప్రయత్నములు ప్రశంసనీయములు, అనువాదము సులభమై మూలములోని భావముల విశదీకరించుచున్నది. వెల రు ౧-౦-౦.

విషయసూచిక

పత్రికాస్వీకారము.

---

1. తెలుఁగుతల్లి- లక్ష్మణరాయవర్ధంతి సంచిక. సంపుటము 4. సంచిక 2. సికింద్రాబాదు.

ఆంధ్రదేశమున సారస్వతచారిత్రక విమర్శనమును జేర్కొన వలసినచో కీ. శే. లక్ష్మణరావుగారి నగ్రగణ్యులుగ నెంచుట తప్పదు. విమర్శనాప్రపంచమున నిది లక్ష్మణరాయ యుగ మని పేర్కొనవలసి యున్నది. సంస్కృతాంధ్రభాషలయందే కాక పెక్కు ద్రవిడభాషల యందును, మహారాష్ట్రమునందును పండితులై, వీరు తమ సునిశిత దృష్టితో రచించిన గ్రంథములు, విమర్శనవ్యాసములు సర్వతోముఖములై విరాజిల్లుచున్నవి. చారిత్రరచనమున నిష్పక్షపాతదృష్టియు, మిత వాదమును గలిగి వీరి హిందూమహమ్మదీయ మహాయుగములు నేటికిని జరిత్రకారులకు మూలాధారము లయి యున్నవి. విజ్ఞానచంద్రికా మండలిని స్థాపించి వీరు ప్రకటించిన వివిధవిజ్ఞానాదిగ్రంథములు వీరి కృషిని, పాండితిని విశదీకరించుచున్నవి. అమూల్యమగు నాంధ్రవిజ్ఞాన సర్వస్వమునఁ గొన్ని సంపుటములు మాత్రమే వెలువడినవి. వీరి ముఖ్య వ్యాసములు వ్యాసావళియను గ్రంథరూపమును దాల్చినవి. వీరినాదర్శ ప్రాయముగఁ గైకొని శ్రీ చిలుకూరి వీరభద్రరావుగారు తమ యాంధ్రుల చరిత్రమును రచించి యాంధ్రలోకమునఁ జిరస్మరణీయు లయిరి. వీరి శిష్యులైన శ్రీ మల్లంపల్లి సోమశేఖరశర్మగారును దమ యమూల్య చారిత్రకవ్యాసములను బ్రకటించుచు నాంధ్రవిశ్వకళాపరిషత్తునఁ బని చేయుచున్నారు. శ్రీ లక్ష్మణరావుగారు దివంగతులైనను, వారి జీవితాదర్శములు, వారిభాషాసేవ, పట్టుదలయు నాంధ్రసారస్వతప్రపంచమున నిమిడి యువకుల కుత్సాహము కలిగించుచున్నవి. తెలుఁగుతల్లి కార్యాలయమువారు ప్రకటించిన వర్ధంతిసంచిక వీరిపైనఁ బెక్కువ్యాసముల తోఁగూడి వీరి జీవితమును గూర్చియు, వీరి గ్రంథములను వ్యాసములను

కూర్చియు నూతనవిషయములఁ దెలుపుచున్నది. వీరిని గౌరవించుట కిట్టి సంచిక చాలదు. వీ రొనర్చిన భాషాసేవయు, ప్రారంభించిన మహాకార్యములను నాంధ్రులందఱును గొనసాగింపవలసియున్నది. విజ్ఞానసర్వస్వమును వీరిపద్ధతులను బూర్తి చేసి, మండలిని దిరిగి పునరుద్ధరణము గావింపవలయును. హిందూ మహమ్మదీయమహాయుగములను నూతనవిమర్శనాఫలితములఁ గై కొని పునర్ముద్రణముగావింపవలసియున్నది. మఱియు వీరి ముద్రితాముద్రితవ్యాసములను గ్రంథరూపమున వెలువఱించి వీరి స్మారకసంచికను విపులముగఁ బ్రకటింపవలయును. వీరివలె నిరాడంబరజీవితులై, సత్యాన్వేషణ తత్పరులై, సద్విమర్శనములఁ జేయుచు, దూషణకావ్యములను బరిహరించి, యువకులు చారిత్రక సారస్వత సేవ నొనర్చినచో, నాంధ్రలోకమున మహోత్కృష్టమగు విజ్ఞానాభివృద్ధి కలుగఁ గలదు.

తెలుఁగుతల్లి కార్యాలయమువారు ప్రకటించిన లక్ష్మణరాయ వర్ధంతి సంచిక యాంధ్రులవిధ్యుక్తధర్మమును స్మరింపఁజేయుచు, నాంధ్రలోకమును వారిపవిత్రచరిత్రసంగ్రహములచే మేల్కొలుపుచున్నది. (వెల 14 అణాలు.)

2 ఆంధ్రమహిళ- చెన్నపురి యాంధ్రమహిళాసంఘమునకు కార్యదర్శినియైన శ్రీమతి గుమ్మిడిదల దుర్గాబాయమ్మ ఎం. ఏ. బియల్. గారిచే నీపత్త్రిక స్థాపింపబడి నిర్విఘ్నముగ నడుపఁబడుచున్నది. ఇందు చెన్నపురి మహిళాసంఘ వృత్తాంతము లేగాక, వ్యాసములు, కథలుఁ గూడఁ బ్రకటింపఁ బడుచున్నవి. నేఁటివఱకు నాంధ్రమహిళలపక్షమునఁ బత్త్రికలు విరళము లను కొఱంత నీ పత్త్రిక నివారించుచు వారియభ్యుదయమునకు మార్గదర్శక మైయున్నది. ఇరువదియవశతాబ్దమున సాంఘికరాజకీయనైతిక రంగములఁ బెక్కుమార్పులు గలిగినను, ప్రాచీనహైందవాదర్శములు, నీతి, పవిత్రజీవితములను స్త్రీపురుషుల స్మరణము

నమఁ దెస్యము నాంధ్రమహిళ యితోధికముగ భాషాసేవ యొనర్పఁ గల దని విశ్వసించుచున్నాము.

౩ ఆంధ్రశ్రీ- సికింద్రాబాదు. ఆంధ్రసారస్వత మహాసభవారిచేఁ బ్రకటింపఁబడిన యనుబంధము- విద్యార్థులకు, గ్రంథరచయితలకు సాహిత్యాభిమానమును గలిగించి, యాంధ్రసంస్కృతికై యాంధ్రసారస్వత మహాసభ యొకటి సికింద్రాబాదులో నెలకొలుపఁబడినది. ప్రస్తుతము త్రైమాసికముగను, తరువాత మాసపత్రికగను నీసంచిక వెలువడు నని కార్యదర్శులు వ్రాయుచున్నారు, భాషావిషయమున నెన్ని సంస్థలు పాటుపడిన నది శ్రేయోదాయక మనియే చెప్ప నగును. ఈసంచికయందున గద్యపద్యవ్యాసములు పెక్కులు గలవు. అవి వివిధవిషయకములు. కాగితమునకు గవర్నుమెంటు కంట్రోలుగల యీదినములలో నిట్టి పత్రికలు వెలువడుట సంపాదకుల యుత్సాహమును దెలుపుచున్నవి. కావ్యవిమర్శనము, చరిత్రమును, విజ్ఞానమునకు సంబంధించిన వ్యాసములిందుఁ జాలఁ గలవు. సికింద్రాబాదు సారస్వతసంఘమువారి యుత్సాహాదరణములచే నీపత్రిక వృద్ధినొంది భాషాసేవ నొనర్పుఁ గాక యని యాశించుచున్నాము.

శ్రీ

ఆంధ్రసాహిత్యపరిషత్పత్రిక

రెండు నెలల కొకసారి ప్రకటింపఁబడును.

(Journal of the Telugu Academy.)



కాకినాడ:

తారణనామ సంవత్సరము.

సంపుటము 33

1944—45.

తా ర ణ నా మ సం వ త్స ర ము

వి ష య సూ చి క.

ఆంధ్రసాహిత్యపరిషత్తు - ప్రతిష్ఠాపకులు.

శ్రీ శ్రీ మహారాజా రావు వేంకటకుమారమహీపతి సూర్యారావుబహద్దరువారు
పిఠాపురంమహారాజావారు, పరిషద్యావజ్జీవాధ్యక్షులు.

శ్రీ శ్రీ వేంకటగిరి మహారాజావారు.

శ్రీ శ్రీ బొబ్బిలి మహారాజావారు.

ఉద్ధారకులు.

శ్రీ రాజా వేంకటాద్రి అప్పారావుబహద్దరువారు - ఉయ్యూరు జమీందారువారు.

అధ్యక్షులు.

సాహిత్యవిశారద, కాశీభట్ట సుబ్బయ్యశాస్త్రిగారు.

కార్యదర్శులు.

కిడాంబి రాఘవాచార్యులుగారు, ఎం. ఏ., బి. ఎల్.

వింజమూరి వెంకన్నపంతులుగారు, ఎం. ఏ., (సహాయకోశాధ్యక్షులు.)

కార్యనిర్వాహకసభాసభ్యులు.

శ్రీ దివాన్ బహద్దర్ కొమ్మిరెడ్డి సూర్యనారాయణమూర్తినాయుఁడుగారు,
(కోశాధ్యక్షులు.)

,, పిల్లారిశెట్టి రంగబ్రహ్మరావునాయుఁడుగారు.

,, కోరా శివనాథశాస్త్రిగారు.

,, కొమ్మిరెడ్డి కేశవరామమూర్తినాయుఁడుగారు, బి. ఏ.

,, చిలకమర్తి లక్ష్మీనరసింహముగారు.

,, నిడుదవోలు వేంకటరావుగారు, ఎం. ఏ.

,, ఏలేశ్వరపు వెంకటరమణసుబ్బారావుగారు, బి. ఏ., బి. ఎల్.

,, ప్రతివాదిభయంకరం పార్థసారధిగారు, బి. ఏ., ఎల్. ఎల్. బి.

,, కుందూరి ఈశ్వరదత్తుగారు, బి. ఏ.

,, కేశవరపు కామరాజుగారు.

,, వేదుల శ్రీరామచంద్రకీర్తిగారు, ఎమ్. ఏ. (ఆనర్సు)

శ్రీ సూర్యరాయాంధ్ర నిఘంటువు.

చతుర్థసంపుటము.

శ్రీ పిఠాపురము మహారాజావారి ధనసహాయముచే రచియింపఁబడుచున్న పెద్దనిఘంటువులోని రాయల్ సైజు 1000 పుటలుగల ప్రథమసంపుటమును, 955 పుటలుగల రెండవసంపుటమును, 980 పుటలుగల మూఁడవసంపుటమున్ను, 975 పుటలుగల చతుర్థసంపుటమును, ముద్రితములై విక్రయమునకు సిద్ధముగానున్నవి. ఇందు ప్రథమసంపుటమున అకారము మొదలు, ఔకారమువఱకునుగల యచ్చు లాదియందుఁగల సంస్కృతాంధ్రశబ్దము లన్నియుఁ గలవు. రెండవసంపుటమున 'క' మొదలు 'జ' వఱకుఁగల శబ్దములును, తృతీయసంపుటమున 'చ' మొదలు 'తృ' వఱకుఁగల శబ్దములును, చతుర్థసంపుటమున 'తె' మొదలు 'న్ర' వఱకుఁగల శబ్దములును గలవు ఇదివఱకున్న నిఘంటువు లన్నిటికంటె నిది సర్వవిధముల నుత్తమమయినది ఈపుస్తకమును రచియించుటకు ముద్రించుటకు విశేషద్రవ్యముపట్టినను ధనవంతులకేగాక జనసామాన్యమునకుఁ గూడ లభ్యముగా నుండవలయు ననుతలంపుతో నీక్రిందివెలలు నిర్ణయింపఁబడినవి ప్రథమసంపుటము సాదాప్రతి వెల రు 5 లు, మేలుప్రతి (Art Paper) రు 7 లు, ద్వితీయసంపుటము సాదాప్రతి రు 4 లు, మేలుప్రతి రు 5 లు, తృతీయసంపుటము సాదాప్రతి రు 4 లు, మేలుప్రతి రు 5 లు, చతుర్థసంపుటము సాదాప్రతి రు 4 లు, మేలుప్రతి రు 5 లు.

Printed by N. Achutaramiah at the Cocanada Printing Works, Cocanada, and Published by K. Raghavacharyulu, Secretary, Telugu Academy, Cocanada.

శ్రీ

ఆంధ్రసాహిత్యపరిషత్పత్త్రిక

కాకినాడ.

రెండునెలలకొకసారి ప్రకటింపఁబడును.

(Journal of the Telugu Academy.)

సంపుటము ౩౪ { పార్థివ శ్రావణ-ఫాల్గునములు } సంచిక ౩-౬



కాకినాడ:
పరిషత్కార్యాలయమునఁ బ్రకటింపఁబడినది.

చందా, పోష్టువ్యయములతో సంవత్సరమునకు రు 3-౦-౦.

1945-46

విషయసూచిక.

శ్రీ

ఆంధ్రసాహిత్యపరిషత్పత్రిక

కాకినాడ.

రెండు నెలల కొకసారి ప్రకటింపఁబడును.

(Journal of the Telugu Academy.)

సంపుటము ౩౪ { పార్థివ శ్రావణ-ఫాల్గునములు } సంచిక ౩-౬

శ్రీనాథుఁడు—బంగారు మొలక.

కుండూరి ఈశ్వరదత్తు, బి. ఏ.

శ్రీనాథుఁడు హరవిలాస పీఠికలో నవఁచి తిప్పయ్య సోదరుని ద్వీపాంతర వాణిజ్య వర్ణనా సందర్భమున, జలనోంగినుండి యాతఁడు బంగారు మొలకను దెచ్చినట్లు వర్ణించెను.

సీ. పంజారఁ గప్పురపాదపంబులఁ దెచ్చె
జలనోంగి బంగారు మొలక దెచ్చె

ఈ బంగారు మొలక కర్థము శ్రీ ప్రభాకరశాస్త్రిగారు తాము నూతనముగా సంస్కరించి ప్రకటించిన హరవిలాసపీఠికలో గులాబిచెట్టన పన్నీరు మొలక యని సెలవిచ్చినారు. కాని వీరిచ్చిన యర్థము సరికాదని తలఁచుట కాధారములు గలవు. బంగారు మొలకను గూర్చి ప్రశంసించిన వాఁడొక సుప్రసిద్ధాంధ్రకవి గలఁడు. చెళ్లపిళ్ల వరకవి యామినీపూర్ణతిలకావిలాసములో యామినీపూర్ణతిలక సౌందర్యమును వర్ణించు సందర్భమున నామెను బంగారు మొలకతోఁ బోల్చినాఁడు. ఆపద్యము నిందుదాహరించెదను.

ఉ. కందని మోముచందము గసుగందని జాబిలినిగ్గు తేటమై
క్రొందనిపూలగుత్తి మరుగందని తళ్కుమెఱుంగుజిల్గు వా
గందని ముద్దుపల్కు తలఁ గందని బంగరుమొల్క పూలుఁ దా
గందని మారుపాటి వెరగందని క్రొన్నెలజంకకూన నా
గందని తమ్మిమొగ్గ పులుఁగందని ముత్తెముసొమ్ము కొమ్మకున్

సీ. కళలు దేరెడు నిండు జిలుఁగువన్నెలగుత్తి
గమగమవలచు బంగారుమొలక
కొదమతుమ్మెద పాదుకొనని క్రొన్ననదండ
సదువసేర్చిన రతసంపుబొమ్మ
కవలకనిబ్బు తొల్కారిమించుఁదీఁగె దె
మ్మెర సోఁకని కప్పురంపుఁబావి
తొడరి కోయిల సుంక ముడుఁగని యెలమావి
వెలలేని జిలుఁగువన్నెలకొటారు

గీ. కాంత రతికాంతకాంతుఁ బూజించు నసమ
సంతసము సెంత సంతసల్ దొంతరిలఁగ
సంతరించిన చింతచామంతిబాతి
సంతుకెక్కిన వలరాజుదంతి యింతి.

ద్వితీయాశ్వాసము, 70-71 ప.

పై పద్యములలోఁ గవి యుక్తవయస్సులోనున్న యామినీపూర్ణతిలకను వర్ణించు రూపకాతిశయోక్త్యలంకారమును నిరూపించెను. గమగమవలచు బంగారుమొలక యనఁగాఁ దావి యబ్బిన బంగారమని యర్థము.

ఈ బంగారుమొలక కర్థము బ్రౌణ్యనిఘంటువునఁ గలదు.

మొలక : ఈ పడుచు బంగారుమొలకవలె నున్నది. (She is a perfect beauty)

బ్రౌణ్యనిఘంటువు, పుట 818. 1852 సం ముద్రణము.

ఈ బంగారుమొలకకు ఆంగ్లమున నగ్గెట్ (Nugget) అని యర్థము. పూర్వకాలమున దక్షిణాపథమునుండి సార్థవాహులు సువర్ణద్వీపము (Java) నుండి, యీ బంగారుమొలకలను దెచ్చుచుండెడివారట. జలనొంగి యనునది ఇప్పుడు, జావా, సుమత్రా, బోర్నియో ద్వీపములలో నొక రేవుపట్టణమై యుండనోపు. పూర్వము బర్మాలోని కొంతభాగమునకు రామన్నదేశ మనియు, సువర్ణభూమి యనియుం బేర్లుండెను *

శ్రీనాథుఁడు తిగ్పయ తరుణా, చీని తవాయి, గోవ, రమణా స్థానంబులనుండి సామాన్లఁ దెప్పించుచుండెనని చెప్పినాఁడు. కాఁబట్టి శ్రీనాథుఁడు వర్ణించిన బంగారుమొలక కర్థము గులాబీదట్టని కాదని స్పష్టముగాఁ జెప్పవచ్చును. గొజ్జంగినీ రనఁగాఁ బన్నీరు. గులాబీనీ రని యభిప్రాయపడి, సీసపద్యము మొదటిపాదములో కవి కర్పూరపాదకములను దెచ్చినట్లు చెప్పుటచే బంగారుమొలక యనఁగాఁ బన్నీరుమొలకయై యుండునని ప్రభాకరశాస్త్రిగారు తలంచిరి. గొజ్జంగి పదమునకుఁ బూర్వనిఘంటువులలో గులాబీ యని యర్థము లేదు. కిట్టెలుదొర కన్నడనిఘంటువులలో గొజ్జఁగి పదమున కొకవిధమైన మల్లె లేక చామంతి యని యర్థము వ్రాసియున్నాఁడు. అట్లే మద్రాసు విశ్వవిద్యాలయమువారు ప్రచురించిన తమిళనిఘంటువునందుఁ గలదు.

గుజ్జెగె : గుజ్జిగె; గుజ్జుగె; గొజ్జగె A kind of Jasmine
సేవన్తిగె, తెలుగు, గుజరి, తమిళము గొజ్జంగి.

Kittel Dicionery.

ఈ విషయము శోధింపఁదగినది. మఱియొక వ్యాసమున నీ ప్రసంగమును జేసెదను.

---

* Now, we have definite evidence that a portion of Burma was known in latter ages as Suvarnabhumi. According to Kalyani inscriptions(1476 A.D), Ramannadesa was also called Suvarnabhumi.
Suvanadvipa Vol II. Page 46.

ఆవటి తిక్కయ 'చీని, సింహళ, తవాయి, హురుమంజి, జోణంగి ప్రభృతి నానాద్వీపనగరాకరములకు ధనకనకవస్తువాహనమాణిక్య గాణిక్యములను దెప్పించి యిప్పించువాఁడఁట. ఈజోణఁగిదేశ మిప్పటి తురుష్క (Turkey) పారశీక (Persia) దేశ భూభాగము. ఆనాఁటి వణిజులు పూర్వ పశ్చిమదేశములలో వాణిజ్యము సాగించు చుండినటుల శ్రీనాథుఁడు స్పష్టపఱచినాఁడు. కిట్టెల్ నిఘంటువులో జోణంగి పదమున కర్థ మిట్లు గలదు.

జోనంగ—Tbh of యవన, An Ionian, a sunk, An Arab (తురుక, తురుష్కయవన Mr. 382. తెలుగు జోణంగి తమిళ మళయాళము జోనగ. జోనగవట—A Turkish Arab)

జోణంగిదేశ మనఁగా నిప్పటి యారేబియా, టర్కీప్రాంతభూమి యని విశదము కాఁగలదు. ప్రభాకరశాస్త్రిగా రభిప్రాయపడినట్లు మలబారుప్రాంతవిషయము కాదనవచ్చును.



శ్రీః

కుమారసంభవ విమర్శము.

విద్వాన్ శ్రీ భక్తవత్సలము, బి. ఏ

1

కుమారసంభవ మనుపేర నిప్పుడు మనకు లభ్యమై యుండు నది పదునేడు సర్గల గ్రంథము. తారకాసుర సంహారమువఱకు నందు కథ గలదు. ఇవే కాకయుం దొలుత దానిని సప్తదశసర్గవదిరెం డనియు, నేకాదశము ననో కడపటి తొమ్మిదిసర్గలును నష్టములై పోఁగా మిగిలినవి పదునేడు వనియుం జెప్పుచున్నారు. అందుం గూర్చి కలుపు ప్రామాణికుల యభిప్రాయ మే మనఁగా పార్వతీపరమేశ్వరుల పెండ్లిదనుక నుండు నెనిమిదిసర్గల గ్రంథభాగమే కాళిదాసు వ్రాసినట్టి దనియు, తరువాతి సర్గలు నెవరో వ్రాసి కాళిదాసు గ్రంథముతోఁ జేర్పఁగా నవి యతనిపేర వ్యాప్తికి వచ్చిన వనియు.

పెండ్లితోనే కథ ముగియు నేని యప్పుడు గ్రంథమునకుం బార్వతీపరిణయ మనియో గిరిజాకల్యాణ మనియో పేరు పెట్టవలయునే కాని కుమారసంభవ మను నామ మెట్లు పరిపడును? కాళిదాసు తగినపేరు పెట్టనేఱనివాఁడా? మహాకవి యగు నతని రచనలలోఁ బ్రత్యక్షరమును భావగర్భమును నర్థపూర్ణములునై యుండునే కాని వ్యర్థమై యుండదే? ఇంకను గ్రంథమున కతఁడు పెట్టినపేరే తగక యుండునా? ప్రమాణబుద్ధితో మహాకవిహృదయము నారయుదు మేని అతఁడుంచిన కుమారసంభవ మను పేరే గ్రంథమునకుఁ దగిన దనియు, మఱి యెవరు పెట్టు నేపేరును అంత యనురూపము గా దనియుఁ దెలిసికొనఁగలవార మగుదుము. మహాకవి యగు నతని రచన యందుఁ గాని యొక్క పదమునందొలగించి తిమేని యందుల మహాంతరమును మనము

పూర్తిచాలియుండ మిఁగా, నిఁక మహాకవికులగురు వగు కాళిదాసు వాడిన మాటను దొలఁగఁజేసి సమాంతరమును గాదుగదా, ఉపన్యాసాంతరమునేని యోజించి పట్టి పూర్తిఁగలవాఁ డెం దుండును?

రాక్షసబాధితు లగు దేవతలు కోరు ప్రయోజనము కుమారస్వామి పుట్టుట అదే కుమారసంభవము (II 51-2) ఆప్రయోజనము సిద్ధించుట కుపాయము ఉమామహేశ్వరుల వివాహము ఘటిల్లఁజేయుటయే యని బ్రహ్మ యుపదేశించెను. (II 57-61). మన్మథుని బూది (III) దేవతలు కావించిన యత్నము కొనసాగకపోయినను వివాహమెట్లో పార్వతీతపఃఫలముగా జరిగియే తీఱును. (V, VI, VII). కుమారసంభవమునకు అద్వితీయోపాయముగా నుపదేశింపఁబడిన వివాహము నెఱవేఱుటయే కథకు ముగింపు. ఉపాయ మమోఘమైనందునం దన్నిర్వర్తనముచేతనే వ్యంజితమైన ఫలసిద్ధిని మరల వాచ్యముగఁ 'కుమారుఁడు గల్గె' నని చెప్పుట చప్పగా నుండును కావుననే వ్యంగ్యకవనమునకుం బేరెన్నికఁగన్న కాళిదాసమహాకవి యట్లు చెప్పఁడాయెను. 'కుమారసంభవము'నకు 'గిరిజాకల్యాణ'మను పేర నొసరిన యాంధ్రగద్యానువాదగ్రంథమునకుఁ బీఠిక వ్రాయుచు శ్రీయుతులు ఒంగోలు వేంకటరంగయ్య B. A., B. L. గారిట్లు వ్రాయుచున్నారు:

The theme of this composition as conceived by the great master-poet starts from a combined request of all the Devas addressed to Brahma, the Creator, for a leader and commander of the angelic forces to war against and destroy the Titan Tarakasura and his hosts. The artistic consummation of the conception of such a plot may well be achieved and perfected by the wedding of the Divine Pair, the world-parents, Parvati and Parameswara and need not go down to the narration of the physical embodiment of the Devine Spirit into a son." సిద్ధించిన దని చెప్పుటతో నక్కఱలేకయే సిద్ధించిన ప్రయోజనము కుమారసంభవము ప్రధానముం గాఁగా తత్సాధకోపాయమగు పరిణయమునకుఁ బ్రాధాన్యము లేదు. ప్రధాన మేదో దానినే కాళిదాసు గ్రంథమునకు పేరుచేసెను. పూర్వోక్తానువాదగ్రంథమునఁ గడపటి

వాక్యము గదా. “కొంతకాలమునకు గౌరీశంకరులకుఁ గుమారుఁడు జన్మించి తారకుని వధించి దేవతల దుఃఖమును బాపెను” అను కుమారసంభవకథను నిట్లు వాక్యముగఁ జెప్పినయెడ పదవాదములు ఆపేరు నేల తొలంగించిరో ! మెఱుఁగు అనువాక్యంబునకే కాని శ్రోత్రంబునకుఁ గాదుగదా !

II

రక్షకుని కోలుపోయిన లోకముల తహతహ నిరూపించుటకు సాధనముగాఁ గాళిదాసు తారకాసురుని దురధికారప్రాభవమును వర్ణించిన తెఱఁగు వర్ణనీయము. (a) అతఁడు ఋతుసాత్త్వ నపహరించెను. మేరు శృంగముల నాత్మాలయములఁ గ్రీడాశైలములుగా సంతరించుకొనెను. మిన్నేటిపసిఁడితామరల నూడఁబెఱికి తనదిగ్గియలలోఁ బాఁతుకొల్పుకొనెను. విమానమార్గముల నొరులం దలచూపనీయక వానిని తనసంచారమునకే యుంచుకొనెను. దేవతల హవిర్భాగముల నడిచి తీసికొనెను. ఇంద్రుని యుచ్చైశ్శ్రవమును హరించెను. రత్నాకరముల రత్నముల నన్నిటిని నాఁచికొనెను. పుష్కలావర్తకాది మేఘములం దన దంతావళముల వప్రక్రీడకు లోఁబఱచెను. (b) తనకు లేని కల్పవృక్షములు దేవతల కేలయని వానిని తెగనఱకించెను. (c) లోకక్షేమమునకై పాటుపడు సూర్యచంద్రవాయ్వాదులం దనసేవకే కట్టువఱచెను. తన కొలఁకుల కమలములను విరియించుటయే సూర్యునకును, తనవిశాలిహారములకు వెన్నెలం గూర్చుటయే చంద్రునకును, తనకు పుష్పములం జేర్చిపెట్టుటయే ఋతువులకును, తనకుఁ జామరములు వీచుటయే అచ్చరలకును వారి శిరోరత్నముల వెలుఁగునం దననగరమునుం బ్రకాశింపఁజేయుటయే వాసుకిప్రముఖసర్పరాజులకును-పనులుగాఁ గల్పించెను. (d) లోకములం దాఱుమాఱు గావించెను. సూర్యున కెండకాలమున సైతము వేఁడిమి లేకుండునట్లును, వెన్నెలకు పెరుగుట, తరుగుటలు లేకుండునట్లును, వాయువునకు విశృంఖలసంచారము మానునట్లును, ఋతువులకుం గ్రమప్రాప్తిలేక యెండ వాన చలి మున్నగు ధర్మములు దప్పునట్లును

చేసిరి. తారకాసురుని దురధికారంపుం బ్రాభవము సహింప నెవరికిని సాధ్యపడదయ్యెను. కానుకలు వెట్టి సుముఖుం జేసికొందమా యన్న, దుర్జనుం డగుటచే నతండు ప్రత్యపకారముతో నణంగునే కాని ఉపకారములకు లొంగండు పోరి జయింతమా యన్న విష్ణువునంతటి దేవునకుం గూడ నది యసాధ్యమాయెను. కావుననే కుమారస్వామి యవతరింప వలసివచ్చెను. అదే ఏతత్కావ్యప్రతిపాద్యప్రయోజనము.

తారకాసురసంహారసమర్థుఁడగు చమూపతి నొకనిం బ్రసాదింపుమని దేవతలు బ్రహ్మదేవుం బ్రార్థింప నాతండు పెద్ద యుమాశంకరుల కుమారుఁడే యట్టిం డగునని చెప్పి, ఉమాసౌందర్య మీశుని చిత్తము నాకర్షించునట్లు చేయుటయే వారి వివాహమును ఘటిల్లఁజేయు నుపాయమనియు నుపదేశించెను. ఆయుపాయము సాహాయ్యమగుటకు హేతువైన యందలి లోప మేమనఁగా, ఈశుని యుమాశక్తిం గూర్చిన విస్మృతి. ఇది బ్రహ్మదేవునకే క్రమ్మెనన నింక దేవత లితరు లందుకు లోనగుటలో వింత లేదు. దేవతలు మన్మథుం బూన్చిరి. మన్మథోద్యోగము

(సశేషము)

దర్శన సమీక్ష.

సాహిత్యశిరోమణి, భాషాప్రవీణ.
చిలుకూరి వీరభద్రశాస్త్రి
(అనువృత్తము)

నకులీశపాశుపతదర్శనము.

ఈ దర్శనమున నీశ్వరుని జీవుల సంసారము దొలఁగించుటకయి కార్య, కారణ, యోగ, విధి, దుఃఖాంతము లను నైదు తత్త్వములు ప్రతిపాదింపఁబడినవి. పశుపతిశాస్త్ర మిందులకు ప్రమాణము. వీని నభియుక్తులు నిర్వచించిరి.

శ్లో. బ్రహ్మాద్యాస్స్థావరాంతాశ్చ పశవః పరికీర్తితాః.
తేషాంపతి ర్మహాదేవో యస్మాచ్ఛంభుః పశుపతిః స్మృతః.

పశువులు జీవులు. పశుపతి యీశ్వరుఁడు. చేతనాచేతనరూప మగు ప్రపంచమునఁ గల పదార్థజాత మంతయు కార్యము. ఈశ్వరుఁడు కారణము. ఇతఁడు స్వతంత్రుఁడు. జపము, ధ్యానము, మున్నగునది యోగము. మూఁడుకాలములయందు స్నానము, భస్మస్నానము మొదలగునది వ్రతము. పాశముల వీడి యీశ్వరుఁ డగుటయే దుఃఖాంతము. వీరిమతమున మోక్ష మనఁగా దుఃఖాంతమే. ఈ పంచతత్త్వాత్మక మగు పాశుపతతంత్రమువలననే ముక్తి కలుగు నని వీరినమ్మిక. కావున నే—

శ్లో. జ్ఞానమాత్రే పృథాశాస్త్రం సాధూ దృష్టిస్తు దుర్లభా,
పంచార్థా దన్యతో నాస్తి యథావ త్తత్త్వనిశ్చయః.

అని యభియుక్తవాక్యము.

శైవదర్శనము.

కర్మాదినిరపేక్షుఁ డీశ్వరుఁడు కారణ మగునచో వైషమ్యము, నైర్ఘృణ్యము ననెడి దోషము లీశ్వరునకుఁ దటస్థించును. అని యాగమత

మతవారు ఈశ్వరుఁడు కర్మసాపేక్షుఁడయి కారణ మగు నని యంగీక రించుటయేకాక తత్త్వముల నొకరీతిగా నంగీకరించిరి. ౧ పతి. ౨ విద్య. ౩ అవిద్య. ౪ పశువు. ౫ పాశము. ౬ కారణము. వానిలో పతి శివుఁడు. తత్త్వజ్ఞానము విద్య. మిథ్యాజ్ఞానము అవిద్య. అనుజీవ్యము మలము. మాయా రోధనము, కర్మ శక్తి, యను భేదములతోఁ గూడినది పాశము. (జీవబంధము) జీవుఁడు పశువు. పాశనివృత్తికయి జపధ్యానాచరణము కారణము.

శ్లో. పతివిద్యే తథా౽విద్యా పశుః పాశశ్చ కారణం,
తన్నివృత్తావితి ప్రోక్తాః పదార్థాః షట్ సమాసతః.

ఈ తత్త్వములను సాకల్యముగఁ దెలియుటవలనఁ బాశవిమోచన మగును. దానిచే నీశ్వరప్రసాదమూలమయిన మోక్షము లభించు నని యీ దర్శనకారుల సిద్ధాంతసంక్షేపము.

ప్రత్యభిజ్ఞాదర్శనము.

ఈ మతావలంబులు మాహేశ్వరులు. వీరు మోక్షప్రాప్తికై ప్రత్యభిజ్ఞయె (అతఁడే నేను, నాఁడే వీఁడు, అదే యిది యను తెలియుట) ప్రధాన మగు సాధన మని చెప్పెదరు. ఈశ్వరుఁడు పూర్ణుఁడు, స్వతంత్రుఁడు. కావున జగత్తును నిర్మించుటకయి కర్మాదిసాధనమును దేని నపేక్షింపఁడు. తన యిచ్ఛచేతనే యంతయు నిర్మించును.

చైతన్యము జీవేశ్వరులకు సమానము. కావున జీవులు పరస్పరము భిన్ను లయినను నీశ్వరునికంటె భిన్నులు కానేరరు. పరమేశ్వరునిలో జీవతాదాత్మ్య మనుభవసిద్ధము. కావున జీవునిచే నీశ్వరునితోఁ దాదాత్మ్యమును బొందుటకై ప్రత్యభిజ్ఞ యాశ్రయింపఁదగును.

ప్రత్యభిజ్ఞ యనఁగ 'నేను ఈశ్వరుఁడను. ఈశ్వరునికంటె భిన్నుఁడను గాను.' అను సాక్షాత్కారము. కేవల మట్టి సాక్షాత్కారము చేతనే శ్రేయస్సు, మోక్షముఁ గూడ లభించును. మోక్షమునకయి

ప్రాణాయామాదులయపేక్ష లేనిమతమున లేదు. శరీరము నొందింపఁ జేయుట, భస్మస్నానము, జపము, పరిచర్య చేయుట మొదలగునవి గనవసరము.

ఈశ్వరునివలెనే జీవుఁడును చైతన్యస్వరూపుఁడయినను మాయావశుఁడగుటచే నీశ్వరుఁడుగా భాసించుటలేదు. ఈశ్వరుఁడవని పూర్వాచార్యోక్త స్వరూపుఁడై భాసించుటకు ప్రత్యభిజ్ఞ యొక్కటియే అపేక్షితము. ప్రత్యభిజ్ఞాబలముచే "ఈశ్వరోఽహమస్మి" అని ప్రత్యభిజ్ఞాదర్శనకారుల యభిప్రాయము. ఈవిషయమై పెద్దల యభిప్రాయ మిట్లు క్రిందివిధి—

శ్లో. తైస్తైరప్యుపయాచితైరుపనతః తన్వ్యాః స్థితోఽప్యన్తికే
కాన్తో లోకసమాన ఏవమపరిజ్ఞాతో న రన్తుం యథా,
లోకస్యైష తథానపేక్షితగుణః స్వాత్మాపి విశ్వేశ్వరో
నైవాలం నిజవైభవాయ తదియం తత్ప్రత్యభిజ్ఞోదితా.

రసేశ్వరదర్శనము

పారదము (పాదరసము) మున్నగు శబ్దములచే వ్యవహరింపఁబడెడు నేరసము కలదో యారూపుఁడగు నీశ్వరుఁడు రసేశ్వరుఁడు. ఆరసేశ్వరుఁడు శరీరమునకు దృఢత (బలము) నొసంగి ముక్తికి హేతువగునని తలంచుమహేశ్వరులు రసేశ్వరులనఁబడుదురు. వారలచే రచింపఁబడిన దర్శనము రసేశ్వరదర్శనము.

పిండపతనమునను జీవాత్మలు చైతన్యస్వరూపులగుటచే నీశ్వరస్వరూపులే. పాదరసమును సేవించువారివలన నశ్వరశరీరమాద్యముచే నీశ్వరత్వప్రాప్తికాదమను జీవన్ముక్తియనుదురు. అదియె ముక్తియని వారిచ్చగ నంగీకరింతురు. జీవించియుండఁగా నగుముక్తి జీవన్ముక్తి. ముక్తియన మూలాజ్ఞానము నశించుటచేత స్వస్వరూపావాప్తి. అది జ్ఞానముచే సాధింపవలయును. 'తపసా విదితాన్; అపి ముక్తిః అస్మత్తత్త్వ నుండుమగు

తెలిసికొనే జ్ఞానము. 'తత్త్వమసి,' మొదలగువాక్యములవలనఁ గలుగు జ్ఞానమే మోక్షసాధనము. ఆజ్ఞాన మభ్యాసాతిశయమువలన లభించును. అభ్యాసము చేయవలయు నన్నచో శరీరబల మత్యంతావశ్యకము.

శ్లో. ఇతి ధనశరీరభోగా న్మత్వాऽనిత్యా న్సదైవ యతనీయం,
ముక్తౌ సా చ జ్ఞానాత్ తచ్చాభ్యాసాత్ సచ స్థిరే దేహే.

శరీరస్థైర్యము పారదాదిశబ్దవాచ్య మగురసాసేవనముచే లభించును. ఆరసమునకు పారద మనుపేరు 'పారం దదాతి పారదః' అను వ్యుత్పత్తిచే సంసారముయొక్క యావలియొడ్డును బొందించుటచేఁ గలిగినది. దీనివిషయమునఁ బెద్దలు —

శ్లో. సంసారస్య పరం పారం దత్తేऽసౌ పారదః స్మృతః
పారదో గదితో యస్మా త్పరార్థం సాధకోత్తమైః.

అని చెప్పిరి. ఈ పాదరసము సాక్షాత్తు మోక్షము నొసంగఁజాల దనియు మోక్షసాధనాభ్యాసమునకుఁ గావలసినశరీరపాటవము నొసంగి మోక్ష మీయఁగల దని వీరియాశయము.

కావున జీవన్ముక్తి కోరు ప్రతిమానవుఁడు మొట్టమొదట పాదరసమును సేవించి శరీరపుష్టిని సంపాదింపవలయును. అనంతర మాత్మతత్త్వ మభ్యసింపవలయును. ఆయభ్యాసమువలన మిథ్యాజ్ఞానము సమూలముగ నశించిన జీవన్ముక్తి యగు నందురు.

ఇతరదర్శనకర్తలు శ్రవణము, మననము, నిదిధ్యాసనము, మున్నగుసాధనములచే జీవన్ముక్తి యగు నందురు వార లంగీకరించిరి. కాని జీవన్ముక్తి నొప్పుకొనరు. పతిము "శ్రు. తస్య తావదేవ చిరం యావన్న విమోక్ష్యే అథ సంపత్స్యే; శ్లో. పద్మస్యోऽపి ముక్తిస్తు దగ్ధితా పిండపాతనే, కరామలకవత్సాऽపి ప్రత్యక్షా నోపలభ్యతే" అని శ్రుతిస్మృతు లందు దేహపాతానంతరమే ముక్తి చెప్పఁబడినది. ఉపరిదృశ్యమాన మగు దేహ మాఱుకోశముల (ధాతువుల)చే నిర్మిత మని ప్రసిద్ధము. వానిలో చర్మము, రక్తము మాంసము, అను మూఁడుకోశములు తల్లి

శరీరము వలన వచ్చును. మేదస్సు, ఎముకలు, మజ్జ యనెడి మూఁడు కోశములు తండ్రివలనఁ బొందఁబడును. ఇట్టియాఱుకోశములు వలన నిర్మింపఁబడిన బాహ్యశరీరము నాశమునొందుట యెల్లరకుఁ బ్రత్యక్షము. ఇట్టిదగుటవలన శరీరముండియుండఁగా జీవన్ముక్తి (శాశ్వతకైవల్యము) గాంచుట యెట్లు పొసఁగు నని యడుగుదురు.

దాని కుత్తరమిట్లు. ఈ షాట్కౌశికదేహమున స్థిరత (నాశము) అగుఁగాక. పారద, అభ్రక రసములచే వ్యాపింపఁబడు హర గౌరీసృష్టివలన నయినశరీరము నిత్యము (అవినాశము.) అందు హర సృష్టి పారదము, గౌరీసృష్టి అభ్రకము ఇట్టి విషయము ప్రతిపాదితము.

శ్లో. అభ్రకస్తవ బీజంతు మమ బీజంతు పారదః

ఈశ్వరుని శరీరమువలనఁ గలిగినదగుటచేఁ బాదరసమునకు 'రసేశ్వరం' మనెడిపేరు. ఇట్టిరసేశ్వరమును (పారదమును) సేవించుటచే దాని సంపర్కము వలన ననపాయ మగుశరీరము లభించు. షాట్కౌశికదేహముఁ గూడ ననపాయి యగుచున్నది. మఱియు నీషాట్కౌశిక దేహము గౌరీసృష్టితోడ నగుశరీరసంపర్కముచే దివ్యము, దృఢతరము, కూడ నగును. లోహము పారదభేద మగుకరూపవేధిసంబంధమువలన సువర్ణ మగుట యనుభూతము. రసార్ణవమున నీవిషయ మిట్లు చర్చింపఁబడినది.

శ్లో. యేచాత్యక్తశరీరా హరగౌరీసృష్టిజాం తనుం ప్రాప్తాః
ముక్తాస్తే రససిద్ధాః మంత్రగణః కింకరో యేషాం.

అట్టివారికి జీవించియుండఁగనే ముక్తియగుటలో విప్రతిపత్తి యేమియు లేదని వీరి రాద్ధాంతము.

కావున దర్శనకారులచే నంగీకరింపఁబడిన జీవన్ముక్తి కరతలామలకమువలె రసేశ్వరసేవనముచేఁ బ్రత్యక్ష మగుటలో సందేహ మేమియు లేదు. జీవన్ముక్తియే లేదను రామానుజాదు లుపేక్షార్హు లని వీరియభిప్రాయము.

శ్లో. యః స్యాత్ ప్రాకరణాని మోచనధియాం పాథ్యః ప్రకృత్యా పునః
సంపన్నః పహతే న దీవ్యతి పరం వైశ్వానరే జాగ్రతి
జ్ఞాతో యద్యక్షరం నవేదయతి చ స్వాస్మా త్స్వయం ద్యోతతే
సోయా బ్రహ్మైవ న ద్వైతసంకృతిభయా త్సాసూ దసా పారదః.

ఈవిధముగ రసమునకుం బరబ్రహ్మ సామ్యాంగీకారమునకు 'రసో వై సః రసం హ్యేవాయం లబ్ధ్వా నందీ భవతి' అను మూర్ధన్యప్రమాణమగు శ్రుతి యున్న దని వీరి గర్జనము.

పాణినీ దర్శనము.

పాణినిచే రచింపఁబడిన సూత్రములు, వానిననుసరించి రచించిన వార్త్తికములు, భాష్యమునుం గలసి 'పాణిని దర్శన' మనఁబడును.

వీరలు జగత్తునంతకుం గారణముగ నద్వైతులు బ్రహ్మము నొకం డేతత్త్వముగ నంగీకరించినటుల 'స్ఫోట' యను పేరుకల, నిరవయవము, నిత్యము నగు 'శబ్ద' మను తత్త్వము నంగీకరింతురు దానినే బ్రహ్మ మం దురు. వాచకమగు స్ఫోటశబ్దమునకు వాచ్యమగు బ్రహ్మకు నభేదమగుటచే 'స్ఫోట' యే శబ్దబ్రహ్మ మగుటకు సందియము లేదందురు.

మఱియును శబ్దములన్నియు నర్థము చెప్పునపుడు నాయా వస్తులను (స్థితులు) జెప్పినను నాయా సత్త యంతయు బ్రహ్మసత్త యగుటచే బ్రహ్మమే యన్నిశబ్దముల కర్థమయి యుండును. కావుననే శబ్దము నుచ్చరించినను బర బ్రహ్మోపాసనవలనం గలుగు ఫలితము (పుణ్యము) లభించును. 'యోర్థ స్స శబ్దః యశ్శబ్ద స్సోఽర్థః' యను తాదాత్మ్యము వీరి కభిమతముగదా. ఇట్టి శబ్దబ్రహ్మోపాసన ముఖ్యముగాఁ జేసిన బ్రహ్మము నొందుటయందు సందియము లేదని వీరలయభిప్రాయము. స్మృతి. శ్రుతి.

"శబ్దబ్రహ్మణి నిష్ణాతః పరం బ్రహ్మాధిగచ్ఛతి".

"ఏకశబ్దః ...... కామధుగ్భవతి ...... అని. జీవుఁ డనియు నీశ్వరుఁ డనియు భేదము లేనియద్వయతత్త్వమునకు భేద మెటుల కల్పిం

మీ పదమునే వాచకమనియు, వాచ్యమనియు, దానికి సంబంధమనియు, విభియుంతయుఁ గల్పితమే. కావున నట్టి స్ఫోట బ్రహ్మమునకుఁ గలవాస్తవికైక్యము గాంచుచోఁ బ్రత్యగభిన్నము, స్వయంజ్యోతిరూపము నగు బ్రహ్మ మభివ్యక్త మగును. అదియే మోక్షము. స్ఫోటరూపమగు నీబ్రహ్మమునందు రజ్జువునందు సర్పమువలె నీప్రపంచ మంతయు వివర్తభావము నొందును. కావుననే యీ దృశ్యసృష్టి యంతయు శబ్దపూర్వ మయినది. ఈవిషయమును శ్రుతిస్మృతులైకకంఠ్యముతో నిట్లు నుడివెనవి.

శ్రు. "ఋఙ్మయో యజుర్మయః సామమయో వైరాజః పురుషో వై యజ్ఞః
తస్యైతా లోకం పృణాస్తిస్ర ఇమాస్తన్వస్తా వై త్రయో లోకాః"

శ్రు. "ఏష వై ఛందస్యః సామమయః ప్రథమో వైరాజః పురుషో యోఽన్న మసృజత, తస్మాత్పశవోఽజాయంత పశుభ్యో వనస్పతయో వనస్పతిభ్యోఽన్నః"

శ్రు. వర్ణేన విశ్వా భువనాని జజ్ఞే తాని ఇత్సర్వ మమృతం యచ్చ మర్త్యం." అని

స్మృ. సూత్రభాష్యమున "శబ్ద ఇతిచేన్నాతః" అను సూత్రముచే శబ్దపూర్వకమగు సృష్టి చెప్పఁబడినది. దీనిని నాచార్యులవా రిట్లు నిర్ణయించి యున్నారు. "కథంపున రవగమ్యతే శబ్దాత్ప్రభవతి జగదితి?" "ప్రత్యక్షానుమానాభ్యాం" ప్రత్యక్షం శ్రుతిః ప్రామాణ్యం ప్రత్యనపేక్షత్వాత్. అనుమానం స్మృతిః. ప్రామాణ్యం ప్రతి సాపేక్షత్వాత్.

శ్రుతి. "స మనసా వాచా మిథునం సమభవత్."

స్మృతి. అనాదినిధనా నిత్యా వాగుత్సృష్టా స్వయంభువా
ఆదౌ వేదమయీ దివ్యా యతః సర్వాః ప్రవృత్తయః
నామరూపం చ భూతానాం కర్మణాం చ ప్రవర్తనం
వేదశబ్దేభ్య ఏవాదౌ నిర్మమే స మహేశ్వరః

సర్వేషాం తు ప్రవామాని కర్మణాం చ ప్రవర్తనం
వేదశబ్దేభ్య ఏవాదౌ పృథక్సంస్థాశ్చ నిర్మమే.

అని పరబ్రహ్మము శుద్ధస్వరూప మయినచో నీస్ఫోటశబ్దము వ్యక్త మగుపరబ్రహ్మస్వరూపముగా నుండును. ఎప్పుడు పరబ్రహ్మమునకు శక్తితో సంబంధము కలుగునో యప్పు డాఘాతము (దెబ్బ) కలుగుటచే సూక్ష్మధ్వని కలుగ స్ఫోటశబ్దము వ్యక్త మగును. దానినుండి 'బహుస్యాం ప్రజాయేయ' అను ప్రాథమికేచ్ఛారూప మగుకార్యము జనించును. ఆ యిచ్ఛానంతర మనేకములగు పదార్థము లుత్పన్నము లగును. పదార్థము లన్నియు నవిద్యాకల్పితము లగుటచే వాస్తవికములు కానేరవు. కావున స్ఫోటరూపమగుపరబ్రహ్మనకాశమునుండి వివర్తరూపముగ మాయికము లగు నీసర్వసృష్టియు నగుటచే నాస్ఫోటబ్రహ్మమునకు శుద్ధముగ దెలియుటవలన మోక్షము కలుగునని వీరి నిశ్చయము. ఈవిషయమునకయి పెద్దల యభిప్రాయములు.

'అనాదినిధనం బ్రహ్మ...'
'స్వరూపజ్యోతిరేవాంతః సూక్ష్మా వాగనపాయినీ
తస్యాం దృష్టస్వరూపాయాం అధికారో నివర్తతే'
"ఇద మాద్యం పదస్థానం సిద్ధిసోపానపర్వణాం
ఇయం సా మోక్షమాణానా మజిహ్మా రాజపద్ధతిః
'అక్షరాణా మకారస్త్వం స్ఫోట స్త్వం వర్ణసంశ్రయః' అని.

స్ఫుటత్యర్థోఽస్మాదితి స్ఫోటః అను వ్యుత్పత్తిచే స్ఫోట యన శబ్దము. వాక్కు శబ్దము నాలుగు తెఱఁగులది. పర - పశ్యంతి మధ్యమ - వైఖరి యని. అందు మూలాధారచక్రమునఁ గలవాయువునకు సంస్కారకము మూలాధారస్థము, శబ్దబ్రహ్మరూపము, స్పంద శూన్యము, బిందురూప మయినది 'పరావాక్కు.' నాభిపర్యంతము వచ్చిన వాయువుచే నభివ్యక్తమయిన మనస్సునకుగోచరించునది 'పశ్యంతీవాక్కు.'

(సశేషము)

కళాపూర్ణోదయము.

దువ్వూరి సూర్యనారాయణశాస్త్రి

(అనువృత్తము)

9. మధురలాలసను వర్ణించు సందర్భమున

"సంజ గెంపారుచున్నపు జలదరేఖ
యందు నొక్కింత మినుమినుమనుచుఁ దోఁచు
చిన్నితారలగతిఁ రాజిల్లుచున్న
చెలువ పలు మోవిమెఱుఁగునఁ బలుకుఁబడిని"

ఈ పద్యము వ్రాఁతప్రతులలో నెందును లేదఁట. బహుశః వావిళ్ల సరస్వతీప్రతులలో మాత్రమున్నది. ఉన్నను శ్రీ శాస్త్రిగారికిఁ ప్రక్షిప్తమని తోఁచినదఁట. దీనిని మూలమునఁ జేర్పలేదు. పరిశీలింప నీపద్యము ప్రకరణవిరోధము గల్పింపదు. మఱియు నెల్లూరి వ్రాఁత ప్రతిలోఁ గించిద్భేదముగ నుండుటంబట్టి నూతన ముద్రితమున గ్రహింపఁ బడినది. ఆపాఠము సక్రమముగాఁ గూడ నున్నది.

"సంజ గెంపారుచున్నంపు జలదరేఖ
యందు నొక్కింత మినుమినుక్కు మనుచుఁ దోఁచు
చిన్నితారలగతిఁ రాజిలెడుఁ జెలువ
పలువరుస మోవిమెఱుఁగునఁ బలుకుఁబడిని"

(౭. ౧౩౧. ప్ర.)

మాటలాడుతఱి మోవిమెఱుఁగునమున్న యామె పలువరుస సంధ్యారాగాంకితమగు జలదరేఖయందున్న చిన్నితారలరీతి విరాజిల్లెనని యభిప్రాయము. మఱియు నియ్యది ప్రక్షిప్తము కాదనుటకును పింగళి సూరనార్యునిదే యనుటకును ప్రభావతీప్రద్యుమ్నమందలి యీ క్రింది పద్యము గూడ నొక్క సాక్ష్యమీయఁగలదు. ఈపద్యచ్ఛాయయు, పదములును గూడ నద్దానియందున్నవి.

"మృదులపవనాహతి నొకింత గదలియాడు
పల్లవము మాటునను దోఁచుమొల్లమొగ్గ
చాలుగతిఁ బల్కుబడి మోవిచాటునఁ గనఁ
బడుచు నింతి పల్వరుస కనుఁ గాంతిఁ జిలుకుచు." (ప్రభా. ౩. ౭౮.)

10. మఱియు [illegible] శాసనమునందే

"అరుదుగ దక్షిణాపథ [illegible] కీర్త్యంగనలు

దీఁడ [illegible] పంపి [illegible] [illegible]

[illegible]

[illegible] సేయు"

(౭ ౧౩౭. [illegible] ౧౮౧ క్రీ.)

ఇట "[illegible] మొరయు [illegible] [illegible] [illegible] [illegible] వెలువడు [illegible] అను పత్త్రులో వ్రాయించి [illegible] వెలువడు [illegible] [illegible]" అని మూలమున దిద్దిరి. ఇట నీ దిద్దుపాటక్కఱ లేకయే పద్యార్థము సరిపడఁగలదు.

ఈ [illegible] పైభాగమున [illegible] [illegible] మదనుని [illegible] కీర్త్యంగనలు [illegible] పైభాగమున [illegible] [illegible] [illegible] [illegible] వని [illegible] [illegible] [illegible] వ్రేళ్లు [illegible] బీజభాగముల [illegible] [illegible] [illegible] ఫలించును.

1[illegible] (౭ ౧౮౮ క్రీ.) [illegible] మధురలా[illegible] క్రీ.గంట [illegible] [illegible] [illegible] [illegible] రతిస్మరుల [illegible] లయులవలె [illegible] [illegible] [illegible] [illegible] పద్యమునందు [illegible] [illegible] 'త్రిష్ణఁ బొలిచ' అన్నది ముద్రణ ప్రమాదము. '[illegible] దర్ప' అని [illegible] సర్వత్రపాఠములు. '[illegible] దర్ప' అని [illegible] ప్రతి. [illegible] 'దృష్ట' [illegible] పాఠము 146 నంబరు గల [illegible] ప్రతిలో దొరకినది. '[illegible] దర్ప' అను పాఠము శ్రీ సూర్యరాయాంధ్రనిఘంటు వెత్తినది. మఱియు నిందలి 'కడవళ్లు' అన్నచోట 'కడపట్లు' అని చిన్నయసూరి పాఠము. 'పట్టువడాల' అన్నచోట 'పట్టువడాం[illegible]' అనియు '[illegible] దర్ప' అనియు నేలూరుప్రతి పాఠము. వీనినుండి యుచితమగు పాఠము గ్రహింపఁబడినది. మఱియు నిపద్యమందలి 'అబ్బురపుదండెలు' అను ముద్రిత

మూలంలోని పదమును (శ్రీ) వల్లాదివారు [illegible] (అంబరపురం [illegible] అని మార్చినారు. [illegible] [illegible] జత్తులోఁ జేర్చిరి. [illegible] లో వివరింపఁబడినది.

(12) కళాపూర్ణోదయ మూలములోని [illegible] పాఠము సందర్భమున :—

“[illegible]
[illegible]
[illegible] ... ...”

([illegible])

ఈ పద్యమందలి 'పత్తు' అను [illegible] తము అన్నిట నిల్లే యున్నది. [illegible] 'పత్తు' [illegible] వల్లాదివారి 'నాసవరణ' యున్నది.

“...ధరణీశ్వర యింక వినుండు...” అని వేలూరివారి ప్రతి పాఠము. వీరికి మాతృకయందు [illegible] గ్రహించినది [illegible] బడలేదు. [illegible] వేలూరిప్రతి [illegible].

(13) కళాపూర్ణోదయ [illegible] సందర్భమున :—

“శ్రీ [illegible] దంతురము
మొగల [illegible]”

అని పూర్వముద్రిత ప్రతులపాఠము.

“మొగ లగపఱచుచు [illegible]” 30 వ ప్రతి అని వల్లాదివారి పాఠము. ఇది వీరి “మొగలు [illegible], వ ఫ బ. 'గల్వరము' క. గ. సవరించిరి” అని [illegible] 'గబ్బి[illegible]' 'గప్పఱచు' గా మూలప్రతి [illegible] 'మొగలవేఁప[illegible]' అని వేలూరివారి [illegible]. ఇది 'సవరణ' [illegible].

(14) లక్ష్మీనారాయణులకథ నడుపుసందర్భమున :—

"అరము శరణ్యము ననఁగా
శరధు లమృతమయము లచట శతకోర్మి ఘను
త్క రశీకరశీతలతల..." ప. ౨౧౦ మల్లా.

ముద్రితము లన్నిట నీపాఠ మిట్లే యున్నది. ఇట మల్లాదిప్రతి "శతవోర్మి, ఖ. గ. లలో వ్రాఁత సందిగ్ధముగా నున్నది" అని చిత్తులో సూచించినది. ఇట నూతనముద్రితమున :—

"శరధు లమృతమయము లచటఁ జటులోర్మిఘను
త్కరశీకరశీతలతర..." ప. ౨౧౭ ప్రె.

అను పాఠమును గ్రహించినది. ఇది 'శతవోర్మి, శతకోర్మి' అను వానికన్న సుందరముగా నున్నది. అర్థము సరిపడినది.

(15) అచ్యుతవర్ణనావసరమున :—

"చెలువొందు మాణిక్యసింహాసనమున ప
హస్రదళాఖ్యపద్మంబునందు" ప. ౨౨౫ వా.

"...స,హస్రదళాఖ్యపద్మాంతరమున" ప. ౨౨౮ మల్లా.

ఇట పీరు "పద్మంబునందు, అన్నిట యతి పోయినది. సవరించితి." అని పేజీక్రిందఁ జిత్తులో వ్రాయించియున్నారు. ఇట నేలూరు వ్రాఁతప్రతిలో "స, హస్రదళాబ్జమధ్యంబునందు" అని నిర్దుష్టమైన పాఠము లభించినది. యతియు సరిపడినది. ఈపాఠమే నూతనప్రతి చేకొన్నది. (చూ. ప. ౨౩౪ ప్రె.) కాన నిట సవరించుట కవసరము లేదు.

ఇంకను పెక్కుస్థలముల శ్రీ మల్లాది సూర్యనారాయణశాస్త్రిగారు పాఠములను 'నాసవరణ' అనుచు సవరించిరి. మఱియు వారు తాళపత్త్రప్రతులు గాంచినపుడు కొన్నిచోట్ల విధిగా నుండితీరవలసిన పాఠములు వానిలో లభ్యములు గామి వానిని దప్పునిసరిగా దిద్దియుందురు. దిద్దకున్న వాని కన్వయమును లేదు. అట్టిదిద్దుపాటులు నూతనప్రతి "తిరుపతి, ఏలూరు, తంజనగర" ప్రతులయందు లభించినట్లు చివర

'నూతనపాఠము' లలోఁ జూపినది. బహూరు, సరస్వతీ, వావిళ్ళప్రతులం దాయాతావు లర్థవంతములుగాఁ గానరావు. వానిని విస్తరభీతిని బ్రత్యేకముగా వివరింపక పద్యసంఖ్యలను మాత్ర మిచ్చుచున్నాను. చివరి నూతనపాఠములలోఁ జూచి శ్రీశాస్త్రిగారి మిగిలిన "సవరణలు" ఏయే ప్రతులయందు దొరకినవో పాఠకులు సరముగ గ్రహింతురుగాక.

ఆశ్వాసము.	మల్లాదిప్రతిపద్యసంఖ్య.	నూతనప్రతిపద్యసంఖ్య.
3	58	60
3	157	158
4	20	21
4	181	182
4	203	205
5	64	64
5	69	69
7	78	78
7	100	102

ఇట్లు శ్రీసూర్యనారాయణశాస్త్రిగారు చేసిన 'నాసవరణ' లలోఁ గొన్ని చేయనవసరము లేనివియుఁ, గొన్ని ప్రతులలో నున్నవియు నై యున్నవి.

యతిభంగములు.

మఱియు నీకళాపూర్ణోదయముద్రితప్రతులలోఁ బెక్కుతావుల యతిభంగములు గానవచ్చుచున్నవి. వ్రాఁతప్రతులు గాంచుచో నీయతిభంగము లేగాక పలురకము లగుఛందోభంగములుగూడ కుప్పతిప్పలుగ నున్నవి. ప్రకృతము వాని నంటక వావిళ్ళమల్లాదివారిప్రతులందు గోచరించినయతిభంగములను, వానికడ నూతనప్రతి గ్రహించిన సాధుపాఠములను జూపెదను.

(1) ప్రః త్రైలోక్యస్తుత్యులి స్పందనల సరయూశోభన్యనోబా హ్వయ......, ౧. ౪౬ మల్లా. ప్రకరణ మూఁడు యతిస్థానములు. అందు మొదటిసంయుక్తాక్షరమున కేకాక్షరము గ్రహింపఁబడి యతి నిలుపఁబడినచో చివరిపలుకుల కద్దానినే నిలుపవలె నని నియమము గలదు. పై పాదమున మూఁడవచోట జరూరు సరస్వతీ వావిళ్ళ మల్లాది వారల ప్రతులలో యతి చెడి యున్నది "త్రైలోక్యస్తుత్యుల స్పందనుల సరయూశోభన్య......" ౧. ౪౬ ప్రా. అని నూతనప్రతికి లభించిన పాఠము. ఇందు దోషము తొలఁగినది.

(2) "వలలు సేనికదిండివారువపు దొంతర" 3. ౬౬ మ. ఇది గీతపాదము. మల్లాదివారిట "వావరమ. క. గ. వారవము. ఖ." అని చిత్తులో వ్రాయించిరి. యతి పోయినసందర్భమును గమనింపరైరి. ఇట.

"వలలు సేనికదిండివార్వమ్ము దొంతర" అని వావిళ్ళసరస్వతీ బరూరిప్రతులపాఠము. ఇందు యతి పోలేదు. ఈపాఠమే నూతనప్రతి గ్రహించినది. (చూ. 3. ౬౭ ప్రా.)

(3) "అనంగ దనూలత ల్మెఱయ నన్వరహంబున కోర్వలేక వెం" అని మల్లాదివారిప్రతి. ఇది చంపకపాదము. శ్రీశాస్త్రిగారిట "సన్వరహం. క. ఖ. బ" అని చిత్తులోఁ జూపిరి ఇదియే సరియైనపాఠము. మూలమున నున్నపాఠము యతి తప్పినది. ముద్రితములన్నిటను మంచిపాఠమే గ్రహింపఁబడినది.

"...అనంగ దనూలత ల్మెఱయ సన్వరహంబున కోర్వలేక..."

(3. ౬ ప్రా. తత్ప్రతి.)

(4) "సదయుత్వంబున నొవ్వకత్వరపడు నిచ్చో నెవ్వరున్ లేర" అని (3. ౧౫౭ మల్లాదిప్రతి.) ముద్రితప్రతు లన్నిటను యతి తప్పిన పాఠమే యున్నది ఇది మత్తేభపాదము. పై పాదమున స్వరమైత్రి లేదు.

"సుదయ............ఇచ్చో నెవ్వరున్ లేరె, యూ" అని యు బరూరిప్రతి. దీనినే నూతనప్రతి చేకొన్నది. (చూ. 3. ౧౫౮. ప్రా.)

(5) "నాకు మరుఁడు నిన్ను నేలు మనగా కుసికిన్" అని ౩. ౨౮౩. మల్లాది ప్రతి యట యతి తప్పినది. ఇది కందపద్యపాదము. శ్రీయుత ⊙ వే. శా. గారు "నిలుసుకొనవన్ గా, వ. ఫ. బ. అని చిత్తులోఁ గూడ వ్రాసిరి. కాని యిట వ ద్రిగము లన్నిటను "నాకు మరుఁడు నిన్ను నేలు మనగన్ గాఢుఁగన్" అను నిర్దుష్టపాఠ మున్నది. నూతన ముద్రణముకూడ నీపాఠమే గ్రహించినది. (చూ ౩. ౨౮౫. గ్రం.)

(6) "...నాకు నధిపతి వై నీకుఁ దగ నన్నుఁ దలంపుమ..." అని వావిళ్ల ప్రతిపాఠము యతి తప్పినది. ఇది "నీపాదము నా కిష్టము గావా? తప్పక నన్నుఁ దలంచుమీ" అని మణికంధరుడు నతోఁ గలభాషిణి వచించు సందర్భమున నున్నది. చంపకపాదము, కాబట్టి భావము చెడకుండ యతిని సవరించికొన్న [illegible],

"నా, కనధిపుఁడంబె నీకుఁ దగ నన్న...", అని నూతన ప్రతి గ్రహించినది. (చూ ౪. ౧౫ గ్రం.)

7, "జృంభితశరకోదండ భాష వినఁబడనంతన్", (౯. ౯౭ మల్లా) మల్లాదివారి ప్రతిలో పై చోట యతి పోయినది. ఇది కందపద్యపాదము. ఇతరముద్రితములఁ గూడ నీపాఠ మిట్లే యున్నది. ఏలూరిప్రతి యందిట:—

"జృంభితశరకోదండభాష చెవిఁ బడునంతన్" అని యున్నది. నూతనముద్రిత మీపాఠమునే గ్రహించి యతి సవరించికొన్నది. (చూ ౯. ౯౭ గ్రం.)

8, "అనఁగనఁ దనర్మాల మెట్టిదియో [illegible] యనఁగ, (౯. ౯౫. అని వావిళ్ల సరస్వతీప్రతుల పాఠము.) దీనిని మల్లాది వారిప్రతి

"అనఁగనఁ దనర్మాల మెట్యాకియో యనఁగ", (౯. ౬౮ మ. గ్రం) అని సవరించినది. ఈపాఠము తిరుపతి యేలూరిప్రతులందున్నదే. దీనినే నూతన ప్రతియు గ్రహించినది. ఇది సీసపాదము,

9, "తెలినవ్వుడాలుము త్రియపుంజౌకట్లఁ బెంపుఁగ నర్మసచివు తో సరస మాడు. గీ ౧౧౩ వావి. అని వావిళ్ళబయారిపాఠములు. ఇది సీసపద్యపాదము దీని రెండవభాగమున యతి చెడినది.

"పెం, చఁగ నర్మసచివుతో సరస మాడు, అని సరస్వతీ ప్రతి పాఠము. ఇటపల్వము చేయుట యతిసరిపడినది. మల్లాదివారిపాఠమును గూడ నిదే (చూ గీ ౧౨౧ మ) కొత్తప్రతియు పై పాఠమునే గ్రహించినది (చూ గీ ౧౨౧ కొ) ఇట్లు పత్వము చేయుకుండుట నీకావ్యమునఁ బలుతావులఁ గలదు.

10 "ఉ,య్యాల నిడి యూఁపుచోఁ గువలయాధిపుపాటలు ..." ౬. ౧౯ గీ. వావి. సరస్వతీపాఠములు స్వరమైత్రి లేక యున్నవి. ఇది యచ్యుత ప్ర యనుకొన్నను సరిపడును. చంపకవృత్తపాద మిది.

"ఉ,య్యాల నిడి ... ...కువలయాధిపుపాటలు" అని నూతనప్రతి సవరించుకొన్నది. మల్లాదివారిప్రతిగూడ నిట్లే యున్నది. (చూ. ౬. ౧౯౬ క్రొ. ప్రతి)

11. గు జ్జనగూళ్ల చ్చవగండ్లు పింపిళులు కుచ్చెళ్ ... ..." (౬. ౨౦౨ మల్లా.) ఇట స్వరమైత్రి లేమి యతి చెడినది. ముద్రణ ప్రమాద మనిన ననవచ్చును. బయారు సరస్వతీప్రతులు "గు జ్జనగూళ్లచ్చవగండ్లు... ...కుచ్చిల్ ..." అని గ్రహించినవి ఇందును స్వరమైత్రి చెడినది ఇది మత్తేభపాదము.

"గు,జ్జనగూళ్ల చ్చవగండ్లు... ...కుచ్చిళ్ ..." ౬. ౨౦౨. అని వావిళ్లపాఠము. ఈపాఠమే నూతనప్రతి గ్రహించినది. (చూ. ౬. ౨౦౩ క్రొ.) ఇందు యతి సరిపడినది.

12 "అసదృశభూషణాన్విత విలాసవిచిత్రప నొప్పు..." పూర్వ ముద్రితములందును మల్లాదివారిప్రతియందును నీపద్యము యతి లేక యిట్లే యున్నది. ఇది చంపకపాదము. విలాస,శబ్దమందలియచ్చు విరుగునది కాదు. కొందఱు దీనిని "ఘుష్ యతి" యని యందురు గాని,

అది యొక్క "కలాప" శబ్దమునకు కూర్పినదే చెప్పగా. ఇటుగొన్ని వ్రాత ప్రతులలో "అనవద్యకభూషణాసితకేలాపిరిచిత్రత... ..." అను పాఠ మున్నది. ఇందు యతి సరిపడినది, అర్థపుష్టిమాత్రము లేదు. దీనికడ నేలూరిప్రతిలో,

"అనదయభూషణాన్వితవిలాసవిచిత్రత... ..."

అని యతి సరిపడినపాఠ ముపలబ్ధమైనది దీనినే నూతనప్రతి గ్రహించినది. (చూ. ౭. ౧౦౩ ప్రా.)

(13) "... ... పైనిడిన యుగ్మ, జరపువందెబోలోక బొమలు దనర" ౭. ౧౮౮ మా. ప్ర. ఇది సీసము. దీనికిందయున మల్లాదివారి ప్రతిలో నీయతి లేనిపాఠ మున్నది. వీరు పేజీక్రింద జిత్తులో "అబ్బురపు వ. ఫ. బ." అని యతితప్పనిపాఠము నుంచిరి. బరూరుప్రతియు నిట్లే గ్రహించినది,

"అ, బ్బురపువందెబోలోక బొమ్మలు దనర" అని వావిళ్ళ సరస్వతీప్రతులపాఠము. ఇందు యతి సరిపడినది. నూతనముద్రణ మీపాఠమే గ్రహించినది (చూ. ౭. ౧౮౮ ప్రా.)

(14) "కోరి చంద్రుడు వడిమట వ్రాలుజొచ్చె" ౮. ౨౩ అని బరూరువావిళ్ళప్రతులు. ఇది గీతపాదము. ఇందు యతిగాని ప్రాసయతి గాని లేదు. దీనికడ సరస్వతీప్రతి "కోరి చంద్రుడు వడమటికేగు జొచ్చె" అని గ్రహించి ప్రాసయతిగా సవరించుకొన్నది.

"అంతికంత, కోలచంద్రుడు వడమట వ్రాలుజొచ్చె" ౮. ౨౮. అని యతితప్పనిపాఠ మెలూరిప్రతియందున్నది. నూతనప్రతి యీపాఠమే గ్రహించినది. మల్లాదిప్రతియు నిట్లే యున్నది,

(15) "బిరుదావళులు వందిజనులు చదువ" ౮. ౩౧. మా. ప్ర. మల్లాదివారి యతిలేనిపాఠము గ్రహించిరి. మరియు వీరట జిత్తులో "వందిజనులు వ. ఫ. బ" అని సర్దుబాటుపాఠము నప్రధానముగ నిచ్చి యతి తప్పినవాటిని మూలములన జేర్చిరి. మిగిలిన ముద్రితములందు "బిరు

దావళులు వంచివరులు చదువ" అని ప్రాసయతి గలపాఠ మున్నది. నూతనప్రతియు నీపాఠమునే గ్రహించినది (చూ. ప. ౩౧ శ్రీ.)

(16) "బెదరుట లేక మైదువడిసేయక పోరి..." ప. ౧౦౦. వా. ఈపాఠమున యతి పోయినది ఇది చంపకవృత్తపాదము. ముద్రితము లన్నిట నీపాఠ మిట్లే యున్నది.

"కన్, చెదరుట లేక మైదువడిసేయక..." అని యేలూరిప్రతి పాఠము, ఇందు యతి సరిపడినది. నూతనప్రతియు నిద్దానినే గ్రహించినది. (చూ. ప. ౧౦౨ శ్రీ.) మల్లాదివారిపాఠము నిదియే

(17) "అద్వైతపరుల కసాధ్య మగుచు" (ప. ౨౨౦ వావి.) పై రీతి యతిలేనిపాఠము వావిళ్లప్రతి గ్రహించినది. ఇది సీసపాదశకలము. "అద్వైతపరుల కప్రాప్య మగుచు" అని బయూరిసరస్వతీప్రతులు గ్రహించినవి. దీనినే నూతనప్రతి గ్రహించినది. (చూ. ప. ౨౨౬. శ్రీ.) మల్లాదిప్రతియు నిట్లే యున్నది.

(18) "...న, హంసదళాఖ్యపద్మంబునందు. (ప. ౨౨౧. వావి) ముద్రితప్రతు లన్నిట నీరీతి యతితప్పినపాఠమే యున్నది.

"న, హంసదళాఖ్యపద్మాంతరమున" (ప. ౨౨౬ మల్లా.) అని మల్లాదివారిపాఠము, ఇట యతి సరిపడినది.

"...న, హంసదళాబ్జమధ్యంబునందు" అని యేలూరిప్రతిపాఠము. ఈపాఠమున నిర్దుష్ట మగుటచే నూతనప్రతి దీనినే గ్రహించినది (చూ. ప. ౨౩౪ శ్రీ.)

"కేలం గలభాషిణిని విడకే చనంగ." ౩. ౧౩౨. శ్రీ.

"కేలం గైదువు గీదు వేయియును లేకే యిమ్మయి స్వత్తురే?" ౩. ౧౨౭. శ్రీ,

ఈపై పాదములలో నియతులం దొకచోట నవధారణార్థకస్వరము విరుగుచున్నది. రెండవకడ నఖండముగా నున్నది. ఇవి యఖండయతు లని కొందరిమతము కాని యవధారణార్థకస్వరముతోం గలసినట్లు

అఖండముగానే భావించి యఖండాక్షరముతో యతిని గూర్చుట భారతాదిప్రసిద్ధము.

"దక్షిణ తెగటార్చినట్టిదయ యగుఁ జుమ్మీ."

భార. ఉద్యో. ౨ ౧౯౬.

"ధర్మమిత్రం, గదహనకర్మ మొల్ల మదిగాదిగా మన నిశ్చయించి... " భార. విరా. ౧ ౧౯౯

కాఁగా నిట్టి నఖండయతు లిచట కవిగాళము లేదు. ఇట్టి ఘట్టములందన్నింటిలో యతి నిలిపినవి ప్రామాణికులంగాన రావు. పూర్వయతియా దర్శకవి చెప్పి మాపినవానిలోఁ గూడ నిట్టివి కానరావేని కాఁబట్టి యియ్యవి ప్రామాదికములే యనఁదగును.

నన్నెచోడుని వర్ణనానైపుణి.

చిలుకూరి పాపయ్యశాస్త్రి.

సంస్కృతకవులు రసపరతంత్రులు. వారు తమకావ్యములలో నితివృత్తము నితిహాసపురాణాదుల నుండి స్వీకరించియు రసానుగుణముగ నటలేని యంశములను గొన్ని క్రొత్తగఁ గూర్చియు, నటనున్నవానిఁ గొన్ని వదలియుఁ గావ్యమున నూతనవిలాసమును జేకూర్తురు. రసపరిపుష్టి కనుగుణములగు భావములు భావశైలి యున్నను సామగ్రులు చేకూర్చుకొని రచన సాగింతురు. తెలుఁగుకవులు వర్ణనాపరతంత్రులు. కథానుగతికముగ నష్టాదశవర్ణనలు తమప్రబంధములందు నిడుకొని పొదిగింతురు. అందును నన్నెచోడుఁడు మిక్కిలి ప్రాచీనుఁడే యైనచో నిట్టి వర్ణనల కాతఁడే శ్రీకారము చుట్టినవాఁ డనవచ్చును. అంతకుముందు వెలసిన పురాణానువాదములు నిట్టి వర్ణనలు లేనే లేవనుట మాత్రము గాదు, ఉన్నను ప్రాధాన్య మింతగ వహించియుండలేదు.

ఈప్రసంగమున మన మొక్కమాట యోచింపవలసి యున్నది. ఆర్వాచీనప్రబంధకవుల కృతులన్నిటిలోను పురవర్ణనము సూర్యోదయ సూర్యాస్తమయవర్ణనములు, చంద్రోదయ చంద్రాస్తమయ విరహవర్ణనములు, మృగయావర్ణనము, నాయికానాయకుల పాదాదికేశాంతవర్ణనము మున్నగునవి తప్పక చూపట్టుచుండును. ఈక్రమకవుల కృతులలో మాత్రము వర్ణన లొకదానికంటె మఱియొకటి వేఱ్వేఱ చూపట్టుచుండును. అట్టి వేర్పాటు నొనరించునవి ఆయాకవులవారికవు లుపయోగించిన భావసమష్టి కదనుగుణమగు భాషాసృష్టియును.

ప్రబంధకవులు ప్రకృతిదృశ్యములఁ జిత్రించుటలో సిద్ధహస్తులే కాని ప్రకృతికాంత నలంకారభరితగా నొనర్చి కలకలలాడు నామెసౌభాగ్యము మనకన్నులకుఁ గాన్పించఁజేయుదురు. అంతియకాని యామెనగ్న సౌందర్యమును ప్రదర్శించునలవాటు వారి కెవ్వరికిని లేదు. వేయేల?

భారతీయసంస్కృతిలో సన్నివేశరూపమును బలికించుటగాని, దానిని గొండంతగాఁ జేసి వర్ణించుటగాని నాఁటికి నేఁటి కవులకిని గాన్పింపదు. సమున్నతాంతరార్థభరితమై నిగూఢమైన ప్రకృతిశోభను తాము కనులా రంగాంచి యానందించి, భావనానమున్నేమకును దాని వివరులకుఁ గా న్పింపఁజేసి సహృదయహృదయములను నానందింపఁ జేయుటయే భారతీయకవుల యాదర్శము.

ఇఁక మహాకవిరాజశిఖామణి యట్టి ప్రకృతివర్ణనము నెట్లు గావిం చియున్నాఁడో కాంచుదము గాక. పార్వతి హిమవత్పర్వతముపైఁ దపము నతితీవ్రతతో సాఁగించుచుండ షడృతువులు క్రమముగఁ బ్రవే శించి వానివాని వికాసమును బ్రదర్శించినవఁట. ఆయావర్ణనా ప్రస్తా వమునందలి యారంభపద్యము లన్నియు నించుమించుగ నొక్కతీరుగ నున్నవి. ఇది యీతని కవితాశిల్పమునం దొకవైలక్షణ్య మనవచ్చును.

మ. గతసంతాపము శీతలీకృతమహీకాంతాంగమై ... ...ర
మ్యతరంబై కుతలం బనం బరగె వర్షారంభ మత్యున్నతిన్.

కు. సం. ౬. ౨౫౧.

మ. దళితాంభోరుహషండప్రతతి సుమహాకల్హారనానాంబు... శ్రీ
గ్గళమై శర్వా జగంబులం దనరె శరత్కాలంబు రమ్యాకృతిన్.

కు. సం. ౬. ౨౬౫.

ఉ. శాంతదినాధికప్రకరచండతరత్వము... దేశములం దుఁ బర్వె హే
మంతము సంతతోచితమారవికార మనం గ్రమంబునన్.

కు. సం. ౬. ౨౭౩.

చ. పొలుపుగ నేచి చెల్వడరఁ బూచి బెడంగుగఁ గాచి... పద్మా న
త్యలఘువసంత మొప్పర వసంతవిభూతి నిరంతరంబుగాన్.

కు. సం. ౬. ౨౮౫.

మ. స్ఫురదురుదావపావకము శోషితసింధుచయోదకంబు...
... ...కటునిదాఘము పర్వె భయంకరాకృతిన్.

కు. సం. ౬. ౨౯౧.

వర్షారంభము నీకవి కడువిచిత్రముగఁ జిత్రించియున్నాఁడు. ఈ ప్రకరణమున ఋతువులన్నిటిని సీఋతువులు చిక్కుపద్యములలో వర్ణించియున్నాఁడు. నల్లని మేఘములు క్రమ్మి వానకాఱుచుం ప్రేలాడ నవి, భూమి గ్రీష్మవాతాహతిచే బద్దలుకాకుండ దైవముచే నిర్మింపఁ బడిన తాపింఛమంటపమువలె విలసిల్లె. నామంటపము నిలుచుటకై యన్ని వైపుల సమర్చిన గుంజలవోలె నున్నవని యుత్ప్రేక్షించినాఁడు

గీ. ధర నిదాఘవాతాహతి నెఱియకుండ
విధి తమాలమంటపము గావించె ననఁగ
నొప్పె నీలాభ్రపటల, మచ్చపురమునఁ
గాఱు లన నల్లదెన వానకాఱు లమరె.

కా. సం. ౬ ౭౫౬.

వర్షములు కురియ నారంభించి మంచుపట్టినతఱి భూమియం దెల్లెడల చిప్పగడ్డి యలముకొన నది, చలిగాలితోఁ గూడినమంచుపలు మానుకొని వణఁకెడు భూమి యను సాధ్వి ఆకుపచ్చని కంబళము కప్పుకొనెనో యన్నట్లు భాసించినాఁడు. ఈకల్పనము ప్రకృతిచిత్రము నతి విచిత్రముగఁ గాన్పింపఁజేయుచు హృద్యతర మనఁదగియున్నది. చిప్పగడ్డి మొలచినచోట వానయుండు భూమి యనుమంతయుఁ గాన రాకుండ నలుకొనినగాని నీముక్తఁ గ్రొత్త యొంతయు నాదితిని వహించి యున్నది.

క. చలిగాడ్పుల మంచులమొయి
వలిగొని ధాత్రిపురంధ్రి పచ్చని కం
బళిఁ గప్పికొన్నవిధమున
బొలుపుగఁ జిప్పరువు గప్పె భూతల మెల్లన్.

కా. సం. ౬ ౭౫౭.

వానలయాలజనిత ఇంద్రగోపములు (ఆరుద్రపురుగులు) నలుగడల వ్యాపించె నవి వానకారనువీరుఁడు మెఱుఁగనుతన చేతిఖడ్గముచే

పాంథు లనుశత్రువులను ఖండింపఁగా వారిదేహములనుండి కాఱిన రక్త బిందువులు జాఱెనో యనున ట్లున్నవఁట.

క. కాంతుఁడు వీడఁడు మెఱుఁగను
దొరసి బాంధవుల రిపులఁ దునిమినఁ దద్దే
హోరుణబిందువులు దొరఁగెనొ
ధారుణి నన నింద్రగోపతతి పొలసిల్లెన్.

కు. సం. ౬. ౧౫౮.

కవిరాజశిఖామణి కొలువుకూటమునఁ దఱచుగ నృత్తగీతవాద్యముల సమ్మేళనముఁ గలుగు నానందమును స్వయముగ ననుభవించువాఁడు గావునఁ దనకావ్యమునఁ గూడఁ బలుతావుల నాట్యభంగిమలఁ గూర్చియున్నాఁడు.

వానకా రను రాజు కొలువుండఁగా నటుల నెమిళ్లను నటకులు పింఛాగ్రములనెత్తి భావము చిప్పిల నాఁడినవి. అట్టినాట్యమునకుఁ దమ కేకారవము లనంతగేయములైనవి. మేఘగర్జితములు త్రివిధమైన వాద్యధ్వనులైనవి. ఇంద్రగోపములయు, పద్మములయు గడ్డిపరకలయుఁ గాంతులు గలిసినచోటులు పద్మరాగములు పచ్చలుఁ గూర్చిన రంగస్థలములై యొప్పినవి.

శా. అక్రౌకార్యరసరాజుమ్రోల నిజకాంతానంతగేయాశ్రితా
ద్వైకాత్తోద్యముఁ గూర్చి మ్రోయ సురగోపాంభోజరాగతృణా
నీకోద్యద్ద్యుతిరత్నకస్థల మనన్ నృత్యోర్వరంగస్థలిం
గేకిపాత్రము లాడె భావముగ నృత్తిప్రాగ్రపింఛంబులై.

కు. సం. ౬. ౧౬౦.

ఈకవి వేఱొకచోఁ బ్రదర్శించిన నాట్యభంగిమనుగూడ ప్రేక్షింతము.

మ. గళనాదంబులు మంజుగానములుగాఁ గాంచీలసత్కింకిణీ
కలనాదంబులు హృద్యవాద్యములుగాఁ గాంతోరుపీఠోన్నత

స్థలరంగమ్ములఁ గాముఁడన్నటకుఁ దొజ్జగూడ నాడింపఁగా
లలనాపాత్రము లాడె రొప్ప రతిలీలాలాస్యలోలాస్యలై.

కు. సం. ౮ ౧౮౦.

అట్టివర్షాగమసమయంబున దంభోవాసినియై గౌరి ఘోరతపంబు సేయునవసరంబున నంత మైనయామె జడలపై గ్రొత్తవగు జలకణములు దగిలి మిక్కిలి వన్నెయిడెను, యామె యా దేవి యాచరించుతపమునకు సాదరముల మెచ్చి దేవతలు నృత్యములు సేయుచు కుసిపించిన ట్లొప్పెనవి.

క. అమరె నటిజడలపై ను
త్తమరుచినవజలకణములు దగిలి బెడంగై
యుమతపమున కెద మెచ్చి త
దమరులు నృత్యములసేయ లలితభంగిన్.

కు. సం. ౬ ౨౬౬.

తదనంతరమున శరత్కాల మగ్గలమై జగములఁ బర్వెను ఆశారదవేళ వికసించిన పద్మములను గాంచు, ఆవటికు జలమునఁ బవ్వళించిన హరియామపుటక్కిలిమూను వర్షరాత్రులతుదిని మేలుకొని కన్నులు విప్పినారోయనున ట్లొప్పెనవి. హరి యరవిందాక్షుఁడు, నిందిర యుత్పలాక్షియుఁ గాన నీయుత్ప్రేక్ష యొప్పియున్నది.

క. జలశాయులైన హరిల
క్ష్ములు వర్షనిశావసానమున మేల్కాంచి క
న్నులు విచ్చి చూచినట్టులు
జలజోత్పలరుచులు వెలసె శారదవేళన్.

కు. సం. ౬. ౨౭౦.

ఉ. చారునిశీథినీవిపులసాంద్రసుధాకరభాతి రోదసీ
పూరితమై దినంబుల నభోమణిదీప్తిఁ దలంక కిమ్ముగాఁ
జేరి ఘనీభవించె ననఁ బెల్లెగసె న్విమలమేఘహంసవం
శీరుహకాళసంహతులు గిక్కిరిసె న్శరదాగమంబునన్.

కు. సం. ౬. ౨౭౩.

ఆశరత్కాలవేళ రాత్రులం దతిస్వచ్ఛమై దట్టమైన చంద్రికాంతి భూమ్యాకాశముల నిండినదై కప్పి యున్న తెలిమి దిక్కుల నిండి వ్యాపించఁ జాలక పేరుగా ఘనీభవించెనో యనునట్లు తెల్లని మేఘములు వాంఛ లు కదల్చుచు తెల్లపూవులు గ్రీష్మము పోయిన శరత్కాలము ను త్ప్రేక్షించి నాఁడు.

అంతియగాక అవిమన తామరపూవులతో నాశ్రయించుచుట్ల పండి శాలిసస్యములు నొప్పుచుండినాఁడు

క. శరదాగమమున శోభా
కరమయ్యెఁ గైరవాలఁ జూపె కలమ సస్యంబుల్
గరుసూన నేలఁ జాలఁ గామర
విరిపుష్పితాపకేతుఁ గుసుమ ధూసరఁ బొలిచెన్.

కు. సం. ౬. ౭౭౬.

ఈకల్పనకు సరియగు మూలము కిరాతార్జునీయములోని యీక్రింది శ్లోకము.

శ్లో. అపూర్వ్యదుస్తంభభృతః పిశంగతాం
గతా విపాకేన ఫలస్య శాలయః
వికాసివప్రాంభసి గంధసూచితం
నమన్తి నిఘ్రాతుమివాసితోత్పలం.

సం. కిరా. ౪. ౨౬.

సన్నెచోడుఁడు కృత్యాదిని కవిస్తుతిలో భారవిని,

క. భారవియును వస్తుకవితను
భారవియును బరగి యనయమవ్వతశిఖయా
గ్రారోహణమొనరించిన
గారోహణవర్ణనలు జనార్దాధిపులై

కు. సం. ౧. ౨౦.

అని పేర్కొని అర్జునుఁ డింద్రకీలపర్వతము నెక్కప్రస్తావమున నం దలి శరత్సమయవర్ణనమును దాని గొంతవఱకు ననుకరించినాఁడు. ఈక్రింది పద్యమును కొంచెము మార్పులతోఁ గూడినది యట్టిదే.

ఉత్సా. అరుణశాలికణిశములఁ దుశాలి గఱచుకొనుచు నం
బరతలమున నోలి నెగసి పాఱు శుకవ్యూహముం
బరఁగఁ జెలువ మెసఁగు శారదాగమంబున నుత్సవో
త్కర విభాతిఁ దోరణములు గట్టినట్టు లందమై.

కు. సం ౭. ౨౨౨.

చిలుకలనెడి స్త్రీల యందముతోఁ దులతూఁగెడు నాశరత్సమయమున నుత్సవములపాటునఁ దోరణములు కట్టినట్టులు చెలువ మెసఁగ తుశాళులు నోట నెఱ్ఱనైన పతివెన్నులు గఱచుకొని యాకసమున బారులుగట్టి పఱుగెత్తినవి. కిరాతార్జునీయములో నీభంగి యున్నది.

శ్లో. ముఖైరసౌ విద్రుమభఙ్గలోహితైః
శిఖాః పిశఙ్గీః కలమస్య బిభ్రతీ
శుకావలి ర్వ్యక్తశిరీషకోమలా
ధనుశ్శ్రియం గోత్రభిదోఽనుగచ్ఛతి.

సం. కిరా. ౪. ౩౬

వికసించిన దిరిసెనపువ్వువోలె మృదువైన యీశుకాళి పగడపుఁ దునకవోలె నెఱ్ఱనైన ముఖములచే పచ్చనగు కలమాగ్రములఁ గఱచి కొనుచు నాకసమున నింద్రధనుశ్శోభ ననుకరించుచున్నది. ఆశుకాళి నూఁతగఁ గొనియే మన నన్నెచోడుఁడు తోరణములఁ గట్టించినాఁడు.

శరత్కాలము తన కూఁతునకు భరింపరాని తాపము గలిగించుచుండుట గాంచి హిమభూధరాధిపతి శరదృతువుపై దండు వెడలెనో యనునట్లు మంచు తెల తెల్లెడల వ్యాపించెను.

క. శరదాగమంబు తనసుత
కడుభరితాపంబు సేయుచుండుట హిమభూ

ధరకతి గని వాకిటయుం
బిగిఁగొని నొనొ వాఁగఁ దుహినపటలము దర్పాన.

కు. సం. ౬. ౧౮౦.

అట్టి హేమంతసమయంబునఁ బద్మంబులన్నియు నఁగి పోయెను. పోఁగా గొలను విత్తనమునకై తన కొక పువ్వుమాత్రము దాఁచుకొనిన ట్లుదకమందుండి తప మాచరించుచున్న పార్వతి ముఖ మలరారెను. మఱియు మంచు వ్యాపించి పద్మము లన్నియు వాఁడి పోఁగాఁ గొలనులో నీయొక్క పూవే నిల్చినది; దీనికిఁ గూడఁ జేటు వాటిల్లునేమో యను భయముచేఁ దమ్మిద లన్నియు గుమిగూడి యడ్డు నిల్చెనోయనునట్టు లాయుమాదేవియంబుజాననముపై జడలగుంపు పెనవేసికొని యొప్పెను

గీ. తనరి హేమంత మునఁ బద్మములడంగి
పోవఁ బోవుచుఁ గొలఁ నొక్కపువ్వు తనకు
విత్తుగా దాఁచుకొని యున్నవిధముపోలె
శైలసుతవదన ముదకవాసమున నొప్పె.

కు. సం. ౬. ౧౮౪.

చ. వనజము లెల్ల మంచుఁగొని వాడినచో నొకపువ్వు నిల్చినన్
గని యళులన్నియు న్నెఱవుగాఁ గొని దీనికి ముప్పు వచ్చునో
యనుకతగ మీఁదఁ బిండుకొని యడ్డము నిల్చెనొ నాఁగ నంబుజా
ననము పయిం జటావలి పెనంగి నగాత్మజ కొప్పె నత్తఱిన్.

కు. సం. ౬. ౧౮౯.

ఇట్లతిదుస్సహశీతోపేతంబగు హేమంతశిశిరంబులందు నిరంతరోదకవాసనిరాహారాది ఘోరతపోవృత్తిం బ్రవర్తించుచుండునంత— అని హేమంతముతోపాటు శిశిరమును గూర్చినాఁడేగాని ప్రత్యేకముగ వర్ణించియుండలేదు. అటులనే ప్రకరణాంతరమున వసంతమును విపులముగ వర్ణించియుండుటచే నీప్రకరణమున నావసంతశోభ నంతగఁ జిత్రించియుండలేదు. కాని వసంతమును వర్ణించినపట్టున భావసామ్రా

శ్యము నధిష్ఠించి నీలాభ్రశ్రేణులై తిరుగఁబడినాఁడు. ప్రకరణాంతరమున నా ప్రసంగము లిఁక గాంచెదము.

అంతఁ బార్వతి వసంతానంతరలతాంతసంతతి సంతాపకారింత పూర్ణాత్మకంబగు గ్రీష్మాదిత్యకిరణంబు లుబ్బట్టించుచుండు నంత నిదాఘము భయంకరాకృతితోఁ బర్వెను. అగ్నివృష్టిఁ దలఁచినఁ గుండము గండును. బలికిన నోరంతయుఁ బొక్కి పోవును. అగస్త్యభ్రష్ట మాడినచో రెప్పలు కమలి పోవును. ఇట్టులా వేసవిని ప్రళయానలబు రీతి నెండ గాచెను.

క. తలఁచినఁ గుండము గండును
బలికిన నోరెల్లఁ బొక్కుఁ బ్రభ నూడిన రె
ప్పలు గమరు నవఁగఁ బటుతర
విలయానలభాతి నెండ వేసఁగఁ గాచెన్.

కు. సం. ౬. ౨౯౨.

ఇట్టి తీవ్రమైనట్టి గ్రీష్మసంతాపాతిచే నేనుఁగులగుంపులు నగిలి క్రమముగ లోపలి యుష్ణముల చిటికి సంగతములో నైచిన పేలిన రీతిని మూలిజయున్నట్లుగా భీకరెండ గాసెను

గీ. ఉరునిదాఘనాతాపాతిఁ గాలితలలు
వ్రిస్సి లోఁగ మూత్రములు లోఁ గరుగ విరిసి
మంగళములోని ప్రేలుభంగిఁ బ్రేలి
పేలిపడఁ గాసెఁ గట్టెండ పిడుపవిరించి.

కు. సం. ౬. ౨౯౧.

ఎండవలని భయమువలన నీడలు చెట్లక్రింద దూరెనో, లేక యూష్ణతమాలు దప్పికచే పీడింపఁబడి తమనీడలు తామే త్రాగెనో, యను నట్లాగ్రీష్మ సమయమున మధ్యాహ్న వేళల నెండలు చలింపకయుండ నీడలు పెద్ద పెద్ద చెట్లమొదళ్లయందే యడఁగియుండెను.

ఉ. ఆతపభీతి నీడలు రయంబున మ్రాఁకుల క్రిందఁ దూరెనో
యాతరులుం దృష్టాభిహతులై తమనీడల దార త్రాగెనో

ఛాతి నసంగ సీద లుఠిపాదప మాలమాలిం దడంగ గ్రి
ష్మాతతమత్స్యనాగరజలంబుల జగింపక చెందు కుంటలన్.

కు. సం. ౬. ౭౮.

క. ఖరకరకరహతి ముఖవర
సిరుహము కను నల్లి కాంతి సెడ నడఁగొందిన్
వరమున కలరె గిరిజా
స్థిరశక్తి బగలు రేయి చేసెనొ యనఁగాన్

కు. సం. ౬. ౮౦౧.

తీక్ష్ణమైన సూర్యకిరణకాంతిచే పార్వతి ముఖపద్మము తక్కి లి కృశించి కాంతి సెడఁగా కన్నులనేకలువలు, పార్వతి ద్విగుణతరతరశక్తి చేఁ బగటిని రాత్రిగాఁ జేసెనోయనున ట్లొప్పెను.

ఈశ్వరునిఁ గాముకునిఁ జేయుటకై మదనుఁడు కండెత్తుకొన్న దు వసంతుని గూడివచ్చెను. ఆ ప్రకరణమున వసంతర్తు వర్ణము విరివిగఁ గావింపఁబడినది. వసంతోదయమునఁ బాలిసామాన్యహృదయ ములకించు కవిహృదయముల కందళించి యపూర్వభావనల సంపును. వారలానవయున భావడోలికల నూయాలూఁగి ప్రేక్షకులనైత మూఁ గులాడింతురు కవిరాజశేఖరుఁడగు నన్నెచోడుని మాట యన్న నేల?

వసంతుఁ డీశ్వరుఁడు తప మాచరించువనమున ప్రాత్రెంగినంతనే శిశిర విముక్తమగు దక్షిణదిక్పవనము బయలు వెడలెను. దాని రాక తపశు శత్రువగు నుత్తరదిక్కను స్త్రీతోఁ దనప్రియుఁడగు సూర్యుఁడు కవయఁ బోవుట గని దక్షిణదిగంగన దుఃఖమున నోర్చుకొని వెచ్చని నిట్టూర్పు విడిచెనో యనున ట్లుండెను.

క. తనసూడగు ధనదదిశాం
గన నిచుఁ బొడఁగూడఁబోక గని యామ్యదిశాం
గన నొచ్చి వెచ్చ నూర్చెనొ
యన శిశిరవిముక్త దక్షిణానిల మెసఁగెన్.

కు. సం. ౪. ౪౪.

ఈకవి ప్రభు వగుటచే భావప్రదర్శనమున నై తము తన ప్రాభవము కాన్పించఁజేసినాఁడు. మన్మథప్రభువు తుమ్మెదలు చిలుకలు కోకిలలు అను తన సేవకవర్గమునకు ప్రతిదినముగ వేతనము సీయ వైటఁబోసిన బంగారుప్రోగులో యనఁ జమ్మ్రము లందమై పూచెను.

క. భావజవిభుఁ డలిశుకపిక
సేవకతతి కెదురు దీలు జీతము సీయం
గా వెలఁబోసిన పసిఁడుల
ప్రోవులనాఁ జమ్మి తెలమిఁ బూచె బెడంగై.

కు. సం. ౪. ౪౪౮.

ఆవసంతసమయమునఁ గంకేళి పూచి తుమ్మెదలచే మూఁగఁబడిన పాంథవర్గమునకయి మన్మథుఁ డభిచారక్రియ సల్పుకుండమధ్యమున దగిలి పొగఁతో నై కాగయు నగ్ని పోలె నొప్పెను. కంకేళిపూ లెఱ్ఱఁగను నలులు నల్లగను వ్యాపించ నాభిచారికాగ్నితోఁ బోలిక యేర్పడెను.

గీ. పొలిచె మధువేళఁ గంకేళి పూచి భృంగ
వరివృతమ్మై మనోజుండు పాంథతతికి
నాభిచారంబు వేల్పు కుండాంతరమునఁ
దగిలి కామాగ్ని పొగఁతో నెగయునట్లు.

కు. సం. ౪. ౪౧౦.

విరహులహృదయములను శిథిలము చేసి మన్మథుఁడు రాక్షసవృత్తితో నాయుధములు నూడఁ బెఱికి చేతఁబూనెనో యనునట్లు ఎఱ్ఱకరవీరము లొప్పెను. పూవు లెఱ్ఱగ నుండుటచే నవి రక్తసిక్తాగ్రములవలెను, వానికి నెదుర నున్న యాకులు ఆయుధములకు నెదుర నుండెడి తొక్కు అగపడి యుండుటచే గట్టి కల్పన కూర్చియున్నాఁడు కవి.

క. విరహులహృదయంబులు జ
ర్జరితంబులు చేసి మరుఁడు శరశస్త్రములా

సురవృత్తిఁ జెట్టెక్కి తట్టిన
కిరణిం గర మొప్పె నరుణకరవిరంబుల్.

కు. సం. ౪. ౭౫గ.

క. వనవగు నలిగానము విని
వనదేవత కరము మెచ్చి వానికి నొసఁగం
జనఁ బైఁ బలపీకములు వ్ర
చ్ఛాదికములనఁ బొన్న తెలుమిఁ జెలువుగఁ జూచెన్.

కు. సం. ౪. ౭౫౧.

ఈరీతిగా తుమ్మెదపాటలు విని చొక్కిలి మెచ్చుకొని వనదేవతలాయువులను గానఁగుటకై బంగారు నాణెములు ప్రోగులుగఁబోసెనోయనునట్లు పొన్నలు చెన్నుగఁ జూచినవి.

ఇఁక నీస్మృతులకే ముత్యాల వంకిపటలు మణిమయహారమ్ములు నిర్మించినాఁడు. సురపొన్నచెట్లపైఁ బ్రాఁకిన గురువిందతీఁగలు పూవులతోఁగూడి పెరిగిన మన్మథుఁడును వసంతుఁడును విలాసితయారు చేసిన ముత్యముల వంకీరులవోలె నందముగ విలసిల్లినవి. సురపొన్నలు వంకీరులవలెను, వానిపై నల్లుకొనిన గురువిందతీఁగలు జాలరులవలెను, తెల్లని పూవులు ముత్యములవలెను శోభిల్లినవి.

క. సురపొన్నలపైఁ బ్రాకిన
గురివిందలు ననలఁ బెనఁగి కొమరమరె రతీ
శ్వరునకు వసంతుఁ డనునొక
చరి చేసిన ముత్తియములవంకీవోలెన్.

కు. సం. ౪. ౭౫౩.

ఆమని నామమును జూచినంతనే అళులతోఁబాటు కోకిలములు వానితోఁబాటు కవికోకిలములు మధురగానాలాపము లొనరించుచు.

చ. మొగడలు వజ్రముల్ చిగురు ముత్తెము లింతగు సున్నఁ గెంపులేఁ
జిగురులు పద్మరాగములు చిల్కలు పైఁజిరాల తుమ్మెదల్

నగరిపుష్పితజాలములు నా॰ దనరారె వసంతపల్లభుం
డతివల రాజు కంచపతిని ... లో సూన జాలభూజములో.

ఈ సం. ౪ ౪౧౬

చూతవృక్షము ... సి వి ... రాజు వసించుటచే నిర్మింపఁబడిన యాయినవిధములగు ... చే భవిష్యత్తుం గూడలవని నొప్పారఁజేసి నాఁడు. మొగ్గలు వజ్రములు, పూరెమ్మలు ... మాణిక్యములు, ... చైన ... లేఁతచిగుళ్లు ... రాగ ..., చిలుకలు ..., ... సమానములు. ఇట్లు వసంతవిల్లసనము ... వసించిన ... భవతిహార్ద్రశ్రీ మొప్పవసిది.

మఱియు నిసహాకారము ... విధము లయిన యాత్త్రములు ... చిగుళ్ళు మొగ్గలు పూవులు ఫలములు క్రమముగ ... మదన మోహాన సంతానము ... పత్త్రము ... యైనది.

క. చన నున్మదమున మదన మో
హానసంతానసవకోరకాత్త్రములస హ్వా
జనుసలు నంతానపల్లవ
ఘనకోరకపుష్పఫలనికర మాత్రములన్.

ఈ సం. ౪ ౪౧౬.

ఈనిహాకార భూమహచక్రవర్తియే యొకపరి శంభుమూర్తిదాల్చి యాకావ్యమున విలసిల్లి మనోజుని ఈదరిపడి యోనరిల్లఁజేసినాఁడు. మఱియు నిసహాకారమే వసంతసంగతిఁ గాంతాంగియై యొప్పి, పూవులను మందహాసములతో, మత్తిల్లిన తుమ్మెదలమధురగాన మను తీయనిపాట లతో, రాచిల్కలపల్కులను ముద్దుమాటలతో, చిన్నగుజ్జల్లపరాగము నిం రాగములతో, కోకిల ఉహూకార మనుమధుర నాదముతో, నెమిలి పింఛములను కేశజాలముతో, రాలిన కుందుటాకులను మెలఁ హాలితో నొప్పి చూడఁదగిన విలాసముఁ దాల్చెను.

ఈ విలాసవతి నిట్టి నూతనాలంకారములతో భూషించి ప్రద ర్శింపఁజేసిన కవివతంసుని ప్రతిభ సశ్లాఘ్యము. ఇట్టి వసంతము కవి వతంసుల కావ్యములందెక్కడఁ గానరాదు.

చ. అలరుల మందహాసములు నవ్వననవ్యపదమంజుగీతి రా
చిలుకలముద్దుమాటలును జెందలిరాకుల రాగలీలఁ గో
కిలనినదంబులన్ బరిహాసకేళి చెలంగు పుష్పపూర్ణ మే
ఖల నభిరామమయ్యె వనకాంతలతాంగి మధుప్రసంగతిన్.

కు. సం. ౩. ౨౯.

ఇంతియ గాక యీ నవాకారము వసంతసంగతిఁ బతిరాజువోలి యొప్పెను. చిగురుగొడుగుతో పుష్పచామరములతో, బలిసిన కోకిలలు చిలుకలుఁ దుమ్మెదలు అను పరివారముతోఁ గూడి నట్టి సామ్య మేర్పడినది.

క. తలిరొల్లెఁ బూవుటమ్ముల
బలిసిన పికకీరభృంగపరివారముతో
వలరాజుఁ బోలి మామిడి
సలలితగతి నతివసంతసంగతి నొప్పెన్.

కు. సం. ౩. ౩౧.

ఇఁక మలయపవనము తుమ్మెదలు చిలుకలు కోవిలలు గావించిన విలాసములు విహారములు కడు హృద్యములు. ఆ ప్రకరణమునందలి శైలి హృద్యతరము. భావము లన్నియో కడు మధురములు. విస్తరభీతిచే వదలినాఁడ.

కాని యీ మధుసమాగమమున సోలుచు, ప్రమోదరసమునఁ గ్రాలుచు వనమును పాలనసేయు బాలికలు నవనవలాడుచు తీఁగ యుయ్యెలల నూఁగుచు క్రొత్తక్రొత్తపోకడల రాగాలాపములు చేసిరి. వారి పాటలతోఁ గలిసి పాడిన మధురగానము గావుననే నన్నెచోడుని వసంతము ప్రాక్తనమైనను నూతన మనిపించుకపోదు.

నిరంతరపంచాక్షరీమంత్రజపానుసంధానంబునను, పర్ణజలాహారంబునను,
నగుచు ననేకవత్సరంబులు సలుపుచున్నయెడ, జాజ్వల్యమానభక్తి
వాత్సల్యసమారోపితుండునై, వినమ్రరుద్రగణదేవజయావధారణ
...భయసగర్జానాదంబులును, నపారకృపారసోత్కర్షవర్షంబును గలిగి
మించినమహేశ్వరధారాధరంబు చనుదెంచి, నిజమనోరథంబునకు
నంకురంబు లెత్తయు నత్యన్న [illegible] పెన్నిధిఁ గన్నపేదచందంబున
మిన్నందుచు నత్యద్భుతపరమానందము [illegible] దీయచరణనమస్కా-
రుండై, ౧౬౩

క. భవదంఘ్రులు భజియింతును
భవభయధరభంజనప్రభావాస్పద
...వరశశిభూషణా
భవసితఘరగర్భభాగ ఫాలాక్ష శివా! ౧౬౪

క. జయ [1]జనకనకలలక్షణ
జయ జననవినాశదూర జగదేకనిధీ
జయ జటిమాలికహారి
జయ జంగమతత్త్వరూప జలజాక్షనుతా! ౧౬౫

క. నాయందుఁ బ్రసన్నుఁడ వగు
మాయమృదమత్తోడ మంగళాయతనగుణ
ప్రాయచరిత విశ్వంభర
నీయడుగులు భక్తిఁ గొలిచి నెగడుదు నెమ్మిన్. ౧౬౬

గీ. అని నుతించుచున్నయాదత్తుఁ గని శివుం
డలఘుకరుణ మించి యాదరించి
యెట్టిదేని యడుగు మిచ్చెద మెచ్చున
[2]లంబు నీకు నభిమతంబు గాను. ౧౬౭

వ. అనిన విని యతం డధికప్రమోదంబునఁ గ్రమ్మఱఁ బ్రణామంబు సల్పి
మోడ్పుఁగేలు ఫాలపట్టికం గదియించి, దేవా! భావనాతీతుండగు

1. జనకలలక్ష్మణ. 2 యంగ.

నన్ను [illegible] స్తుతించి [illegible] యర్థంబుతో గృతార్థంబయ్యె నని
[illegible] యుండెడి [illegible] పుడు. ౧౬౮

క. [illegible] తా [illegible]
[illegible] వినవలె [illegible]
[illegible] గల [illegible]
గతి [illegible] బుద్ధి గలిగితివి శివా! ౧౬౯

క. [illegible] మాయర్థము
[illegible] యత్ర [illegible]
[illegible] యీశ్వర యే
[illegible] రంబు నాకు [illegible] సేయుఁ [illegible]. ౧౭౦

ఉ. [illegible] పునుం [illegible] సవ్వు జేయఁగా
నావసజాసనాత్మ [illegible] గాంతి [illegible] లముం [illegible]
శ్రీ పిలస్సిల్ల [illegible] త్రమునం [illegible] వేద్యతో
[illegible] భీష్మి [illegible] సిద్ధి ఘటించునట్లుగన్. ౧౭౧

వ. [illegible] మొదు; నూరడిల్లు మచుచుం
[illegible], [illegible], రజతాచలంబున [illegible],
[illegible] దక్షున [illegible] గించి పుచ్చి, సము
[illegible] ప్రముఖద్రవ్యదివ్యపుష్పంబుల
[illegible] కాంచి, [illegible] మిసువర్వసహితుఁ [illegible]
[illegible] బు [illegible] జనువెంచి [illegible] వాక్యంబున నుభయ
పార్శ్వంబుల [illegible] ద్రగణసహితుం డగుచు నిరంతరసేవాహేవా
[illegible] రుద్రదేవుండు ముందటనుం గలసి కొలువ, భార
తీందిరాచండిక [illegible] రస్త్రీలుం [illegible] నిలిచి కల్యాణ
గీతంబులతోడ మంగళాక్షతవ్రాతంబు లప్పటప్పటికి శేఖరస్థలం
బున నలుకఁ, దుంబురునారదప్రముఖ జయవర్ధననాదంబులుఁ ద్రిదశ
మృదంగకాహళపురస్సరానవద్యనినాదంబులుఁ గలసి యొక్కుమ్మడిఁ

బదిదిక్కులం దెసకుళంబుగ, మంగళతూర్యంబులం గదలి యగ్ని
భుంజు సదనసంభవనాశ్రమంబు గదిసిన, బహుమానంబుగా నను
ర్కాని పూజించి, నయ్యన నివాసంబున కేగి, శాస్త్రమార్గంబున
నగ్న్యుపాధ్యాయ ధూళర్యాదులు పవిత్రించి, యుమాకమ్మ సిరియింటి
లోపలఁ బట్టి తెలుమాటున మంగళత్వంగారగతిం దెలంగుచున పతి
చేపతకుం జనియె; నాసమయంబున ౧౭౨

గీ. లగ్నవేళ నైన లలితనై భవనోద్య
దమరవాద్యవాద్యరతులు ప్రమోదు
నదమ నన్నవారి నదలిచి దర్పకల్
దిగిచి రింపు మతుల దీటుకొనఁగ. ౧౭౩

క. తెర వాయఁ దడవ సిగ్గిలి
వెర చాయలలో చనవు లు పిలియఁగఁ బ్రేమం
జరుదారఁ గ్రోలఁ దొడఁగెను
హారఁ డాదరణీయభావహావస్థుఁ డనన్. ౧౭౪

చ. హరుఁ డటమున్న మంగళమయంబగునూతనసూత్ర మాదర
స్ఫురణ దృఢంబుగా పొడిఁచె సుందరి యంతఁ దదీయహావభా
వరసవశోధిపీఠికల వారవిశేష్య నిజాత్మభావముల్
గిరలుచుఁ బ్రేమతోం జవుకళించుచుఁ బెంపున నోలలాడుచున్ ౧౭౫

వ. తదనంతరంబ యథోచితప్రకారంబునఁ బాణిగ్రహణవిధానంబునలిపి
హోమంబు నిర్వర్తించునప్పుడు లాజ యుగుచున్న కమలాననకందు
పతీదర్శనలాలసంబగు మానసంబున హోమాగ్నిలోపలఁ బద్ది
సమిధలఁ బెట్టి ప్రకాశమంపుధూమంబు గల్పించి నిజచరితంబు శివున
కెఱుకపడకుండఁ గ్రిందుచూపుల నవ్విశ్వేశ్వరు నీక్షించుచుండె నొక.

ఉ. తన్నాదిరాత్మవిభ్రమము దర్పకు నన్నులఁ గ్రోలఁ జొచ్చెఁ బ్రే
మ స్మరుచేత బిట్టుదరి మానస మాతలమత్తమ్యా నిట్లు గ

న్న న్నాసు ప్రశ్శలు బయి నూలోకనముం బహిరంతరంబులం
దన్నరదాం గనం బజూడు దానసి నేవ్యలు సాదసింకుగన్. ౧౭౬

క. ఆతతనవరత వాజని
జాగిలపడి గొదవ నంత సాందార్ద్రిలనన్
ఫాగిరుకఠినము రజ్జం
కాలరథావమాన నిజము ఖంబులు గ్రాలన్. ౧౭౭

వ. ఇట్లు తరిభక్తవివీర్యాం దతుచు బ్రహ్మ యాత్యులు తన్ను నర్వాను
సర్వగురు రచించిన నంగతి యుంబులోపల కదలుగామునన్న ఇక్కం
బగాంచిపుచుం దలంచి కాకేదనంబు నేయుటయు నది యమోఘం
బుగావున దడిగూవేగంబువలన బహుళవహ వనఖ్యాగులు, నం
గన్నక్రమాణాదేహంబు నను నాళాత్యాగాలు వహాజవాదకమండలు
కృష్ణకృష్ణచర్మపింఛజటాక్రమాఖండంబులతోడ నుద్భవించి,
శత్కరమన్నవేదనల కోర్వక, యుంభ్రప్రగుణించి బహ్మాణ్యశరణ్యాం
బుజాచు మొగమున్నన సన్నహారనాంబులు జగత్తంతరాధ్య మునఖాంబుజ
శోక్తదుఃఖములా; నాపమయంబున, ౧౭౮

గీ. కొంగుముడిచికొనుచు గొబ్బిగాంగాజ్ఞ
సాధ్వసంబు మానసంబులోన
ముడివడంగ నడుచు వెడలె నానభ వార
లాత్మలందు విస్మయంబు నంద ౧౭౯

ఉ. అత్తరిఁ గాలరుద్రుఁడు మహారభసోద్ధతిఁ గన్నుల
న్నిప్పులు రాలుచుండ నతి ఘూర్ణితుఁడై కేలఁ ద్రిశూలమున్
విప్పుగుపారభుట్టనల నిర్వక కాన్తలము జలింపఁగా
పర్మరమేష్ఠి వెన్నగిలె నా గహనాగ్రకరోద్గ్రతాఘ్రుఁడై. ౧౮౦

మ. హరుఁ డాచందము నాత్మలోఁ గని తదీయంబైన సంరంభమున్
గరుణాసంగతబుద్ధి మాన్చి ద్రిలోకస్రష్ట నాభారతీ

శ్వరు రావించిన వచ్చి యాతఁడును సద్భూతప్రభూతప్రభా
స్ఫురణం దాఁ బ్రణమించు తత్పదములం బూజించె జూటాశశిన్.

వ. తదనంతరంబు. ౧౮౨

క. అభయము శాశ్వత యీశ్వర
యభయము దివ్యప్రభావ యవ్యయ యభవా
యభయము సర్వజ్ఞ ! భవా !
యభయం బవినాశ యీశ యాశ్రితవరదా ! ౧౮౩

చ. అతిచపలత్వభావమున నాంగికవాచికభావితోగ్రదు
ష్కృతిమయుఁడైన వాఁడ నను శ్రేయము శుద్ధునిఁగాఁగ లోకగ
ర్హితుఁ డగుబంటుఁ గాచుటయ యొందఁ గృపాభరతాక కల్ల ల
క్షితములుగాని వాని మఱియెవ్వరుఁ గావరు విశ్వనాయకా ! ౧౮౪

క. వినుపు డవజ్ఞఁ జేసితి
మానసమున నంతవట్టు మఱువుము నీవే
గాని మఱి దిక్కునాకుం
గానఁగనే నెందు నిజముగాఁగ మహేశా ! ౧౮౫

వ. అనుచు బహుభంగుల సంస్తుతియించుచున్న యన్నలినాసనుతోడ
నోడకుమని యాతని శుద్ధుం జేయుటకు గంగాముఖ్యపుణ్యతీర్థభరితం
బును, వసుంధరాంగకలితంబును నగు నాకమండలంబుఁ గృప
చేసి, యారఘువమ్మెద విలాసుంగా నలవరించి, యశేషంబుగా రమ
ణీయవేషంబు దీర్చి, శుభినవవాభినయ శశన్యంబులగు నప్సరోలా
స్యంబు లావరించి, యిట్లు నిజనివాహోత్సవంబునఁ ద్రిభువనంబు
లకుఁ బరితోషం బావరించి, యుల్లసితనిలాసవతియగు సతిం గరాం
గుళి నలవరించి సర్వరత్నాభిమాన దివ్యవిమానాధిరోహణం బాచ
రించి, వల్లభానంగపల్లవితకటాక్షనిరీక్షణశోభాయమానవిభ్రమంబుం
డుచు, సురాంగనాకరచామరాకరసమీరణ దోధూయమానకుంతలుం
డును, విశ్వావసు తుంబుర నారద ప్రభృతిగంధర్వగీతప్రబంధ జేగీయ

మాన్యకథావృందము. అసాధారణశుభదివ్యమానమాణిక్యసరోజం
బును నై యొక్కెడఁ గదలి, బ్రహ్మవిష్ణురుద్రాదులు తత్క్రతువసి
ష్ఠాదులును దగ వాల్మీకిముఖ్యులు గొలిచి నడువఁ గైలాసనగరము
నకు విజయంచేసి, కంచుకిగణంబులం బిలిచి యన్నపూర్ణాదేవి నంతః
పురంబునకుఁ దోడ్కొనిపొమ్మం బనిచియును ననంతరసమయంబున,

గీ. కనకవేత్రహస్తగణము లింపొంద
హాళిఁ బ్రమథముతోడ నగ్రభాగ
జలజగర్భపూర్వసకలదిక్పాలకే
శ్వరుల వీడుకొలిపెఁ బార్వతీశుఁ. ౧౮౭

గీ. వీడుకొలిపి తాను విభుఁ డంత రాచన
దనమునకు నరవాసితాననహితుఁ
డగుచు నరిగి యందు [1]నలరారుచిత్రవి
హారలీలతోడ నలరుచుండె. ౧౮౮

కం. నతి నిట్లు శివుడు సభవుఁడు
ప్రతిఁ జేసినయట్టిలీల సత్కృపమదరహా
స్మితఁ జదివిన విన్నను జను
లతిశయకల్యాణలబ్ధు లందుదు రెపుడున్. ౧౮౯

నాల్గవలీల.

గీ. వినుఁడు శివచరిత్రముగ వివరింతు నిటమీఁద
నభవుఁ డవతరించినట్టిలీల
యది గణేశ్వరోద్భవాఖ్యయమునఁ జాల
నలరుచుండు విబుధు లభినుతింప. ౧౯౦

వ. శివుఁ డంతఃపురమున నుండు సమయంబున. ౧౯౧

సీ. ఆత్మతేజంబుల నభిరామమగునంబర
కర మీన నవరాబ్ధి శతకోటికాంత

---

1. లసనారుణు.

యాకాశతలమున నీలనయంబుఁ దిరుగుట
నఱఁ పూని యించుక దిలకవనో కా
వాంఛ ప్రతీచిపై వావిరిఁ బుట్టినఁ
జెలఁగి తత్సంగతి చేయునో కా
తిమిరారిగానఁ దదీయాగమాశంక
దొలఁగిన వెసఁ బ్రక్కఁ ద్రోవనో కా
గీ. యఖిలతనురాజి యపరాహ్ణ మాఁచికొనిన
నోర్వఁజాలమి భృగుపాత మందనో కా
నాఁగ మందాయమానమండలముతోడ
నస్తగిరిమస్తకమునుండి కరిగె నినుఁడు. ౧౯౨
చ. మఱిఁ దలకొనకదంబతులమర్మములం దవదళించి పాంథకీ
కరముగ నెత్తికట్టినఁ బ్రకాశము నొందెను నన్నలీల ని
ర్భరరుధిరాభిషేకపరిభాసితచక్రము వోలె నత్తఱి
న్వరుణునిదిక్కునందు దిననాయకమండల మొప్పె శోణమై. ౧౯౩
క. మసఁబసిఁడిగుండు కేల
న్నసువిఁడిచి ముకుందుఁ డింట నార్జితమార్గం
బునఁ నిగిడి పెట్టువడి జవ
మునఁ దూలెడునట్లు ప్రొద్దు పొటుకునఁ గ్రుంకెన్. ౧౯౪
సీ. అతిఘనకాలకృపాణహతి మ్రగ్గినపహి
పము మేనిశోణితప్రోచ్ఛ్రయ మనంగ
యామినీభామికి నరుదార మంగళి
తెఱఁగార సుమదోఁపు తెఱఁగునంగ
పాంథుల నేవ నుద్భటలీలఁ దోఁచిన
మరునిప్రతాపాగ్ని మంట యనఁగ

1 ... ...
... ...

గీ. ధరణిహయఖురాగ్ర దళనోత్థితాస్త్రాద్రి
భాగిచాయధాతుకటల మనఁగ
పరఁగి కెంపుచాయ పడమటిదిక్కున
వెలసె సాంధ్యరాగవిభవ మపుడు. ౧౯౫

క. ఇనుఁ డపు డురురుచి విధివశ
మునఁ బోయిన యట్టిపిదపఁ బో సంగసఖుం
జనుటయు తగ వని సంధ్యాం
గన యురురుచి యనుకరించె ఘనరాగమునన్. ౧౯౬

సీ. విరహుల మర్మముల్ వ్రీవిదళింపఁ గరసాన
వెలిఁచిన మరునస్త్రగుళికలయనఁగ
రాజు రాఁగలఁ డని రజని మొంగిట నిడ్డ
ముత్యాలసన్ముగ్గు మొగడ లనఁగ
నిసాకరము క్షీమ యిలఁ బడు నభ మని
నలువ దాఁచిన వెండిమొగ్గ లనంగ
కాలభైరవయోగి కంఠకీలితములై
మనమూరు సవశంఖమణు లనంగ
దివిజనదిలోనఁ దిరిగెడు దిగ్గజములు
త్రుంచిమీఁటిన తెల్లనితొగ లనంగ
తారరుచి మింట నంతటఁ దార యగుచుఁ
గరముఁ జెలువొందుచుక్కలు కలయఁబొడిచె. ౧౯౭

క. తారాన్నశేషజగ్ధిన
నారభటీసరణి వచ్చినట్టికరణిఁ జె
న్నారెం దమ్ముల మండ
కారము లగునంధకారకాకౌఘంబుల్. ౧౯౮

గీ. శీతకరుఁడు నపుడు చీకటి మీఁద రాఁ
దలఁచి పనిచె దాడికాని కరణిఁ

బూర్వశిఖిఁ గళలఁ బొల్చి సోడశకళా
సమితిఁ దోఁడఁగె నీరజారి సేయు. ౧౯౯

సీ. నీఁ పయోరుహాస్యోత్తమధ్యమదిశా
పతిరత్నమయపానచషక మనఁగ
వెల్గన భిత్తిలికదమిక్ర్మీతఫాలము దిశా
రమణిభాస్వద్వ్యక్త్రికమల మనఁగ
మాహేంద్రముద్రాభిశోభితం బగుదిశాం
గనకుంకుమారుణస్తన మనంగ
హరినీలమణికందుకాంచితం బగుదిశా
యువతిపాణితలపల్లవ మనంగ

గీ. పూర్వశిఖిఁ దోఁచెఁ బూర్ణఁ బొందు గందు దో
రంపుఁగెంపు వాను సొంపు మిగుల
విరతరమ్మదోక్తి విశ్వంభరామోద
మండలంబు చంద్రమండలంబు ౨౦౦

క. వ్రిజనితన(మ)దనకళలన్
రజనిముఖము దగిలి చుంబనము సేయుచు నా
ద్విజరాజు రాగవశమున
జకరములు జాపి కట్టె నెఱి నంబరమున్. ౨౦౧

సీ. మొనమొగ్గరంబున మొనయుచీకట్లను
[1]క్రూరబట్టి బట్టి మల్లాడియాడి
దండగాలుగనుండి తరిమి చీకట్లను
గ్రొవ్వఁడా(నొవ్వఁ)గొట్టి గొట్టి
[2](వెనమీఱ) కళవున వెలయుచీకట్లఁ ద్రు
ళ్లణఁగించి త్రుంచి తూటాడియాడి

1. తోఁబట్టమిట్టి.
2. కళవుర వెలయుచీఁకటి త్రుళ్లణఁగించి

గమిగూడి క్రొన్ని పేఁగఁ గరియచీకట్లరా
కలఁ ముంచి చించిచెండాడియాడి

గీ. యిట్లు దట్టపడి కొల్లచీకట్లు పుడమి
కడఁగ బడిఁ దోలి తొక్కరలాడియాడి
తమరకఁ బగ భువన మంతయు నిండఁ
గుముదనాయకజయమయూఖములు నడచె. ౨౦౨

క. ఆ త్తరిశశిధవళవిభా
యత్తవిభవ మొప్పఁ బ్రాఁకె నంబరము గడుం
గ్రొత్తయగు సంభ్రమమున వి
యత్తటినికి నరగురాజహంసము పోలెన్. ౨౦౩

సీ. కలుచని వెన్నెలపాలు దాహముఁ గొని
సందడిఁ గడుపారఁ ద్రాగునవియు
మెత్తనివెన్నె మీఁగడ పడిగొని
యాఁకలి మానఁ బెల్లాపునవియు
చిక్కనివెన్నెఁ జున్ను చెంచుకఁ గొని
నాఁకలి దీఱఁగా నమలునవియు
గరఁగిన వెన్నెలఁ గలవెన్నఁ గని కని
పొగఁగినవేడ్క నమ్మెసఁగునవియుఁ
గలఁగఁ బాఱినవెన్నెలకాలఁ దిప్పట
నట్టు లెత్తక కలువాలు నట్లునవియు
నగుచు సంతంతకును బ్రియము మగ్గలింక
నల్లచోటఁ జకోరముల్ ద్రుళ్ళఁదొణఁగె ౨౦౪

క. వెన్నెల యమృతాఁబుధిగా[1]
వన్నెలగాఁ గుండ తొఱుఁగు నా యహివాధుం

1. మండ లింద్రై మహివాథుం.

దన్నువ సల్లాంఛన మది
వెన్నసతుం బోటి యగు మ విలసిల్లె నృపా ! ౨౦౫

వ. ఇట్లు చంద్రుం డలఘుప్రభాభాసమాన విభవ నిస్తంద్రుం డగుచుండ, జంద్రికాసారంబు సారంబుగా బ్రజలి రొప్పగొనుచు, తక్కరియు నుంబోలె వెలివసలం జూపుచు, మొలకచకోరవయూనుంబోలె నిట్టలుద్రోచుచు, విఱిగిన దళంబులుంబోలె వఱియుజాఱుచు, తక్కరకాఱునంబోలెం జదిఱు నొంచుచు, నిధిగన్న పేదయునుంబోలె గగనంబు మట్టుచు, మఱియు బహుళంబుగాఁ జెలంగుచుండి, మిక్కిలి తెల్లంగలిగి వచ్చుచుం బోవుచుండియు, రాకపోకల కుఱికి రాజుదాఁపున వృద్ధిపొందుచుండియు సేవంకనైననుం బట్టుసాలక సంతసంబునం బరగి తమ్ములసిరి కోపుచుండియు, దిగ్వలయసముల్లాసంబు జరిపి బహుళంబు మెఱసి వెలుఁగుచుండియు, రాత్రిగాని తఱి నూవ వెఱచి యెల్లజనులకుఁ బ్రియంబు సేయుచుండియు, మిత్రునిఁ బొడఁగని యుబ్బు డప్రసన్నత వదలి యవ్విధంబు గాక చక్రవాకంబులతోఁ గైరవానీకంబులు విచ్చుచు, చంద్రకాంతంబులతోన కాముకస్వాంతంబులఁ గరఁగను, జకోరంబులతోన సాగరపూరం బుబ్బను, తిమిరకదంబంబులతో సురతవిడంబంబులు వెడలను, తస్కరాటోపంబులతోన విరహిమనస్తాపంబులు గమలను, జారస్తోమంబులతోన విటపటీప్రేమంబు పెరుగను, మఱియు మదనశృంగార మంత్రంబులకు వెసనిద్రముద్రువిడెల్సె, పంచమవాద్యశుంభత్ప్రణాద మస్తగిరియంగణసీమ నగలించెఁ, పూర్వదిక్కరుణదీప్తప్రవాళపల్లవోల్లాససంపదఁ బరిథవించె. ౨౦౬

చ. సనకసనందనాదు లగుసన్మును లుల్లముఁ బ్రసన్నతా
ఘనత దలిర్ప శంకరునగారము ముందర నిల్చి భక్తితో
సనఘువిభాతకాలపతనార్హనవార్థగభీరపద్ధతిన్
జప మన గింపునేయు వచనంబులఁ బ్రస్తుతి చేసి రాత్రి పోక. ౨౦౭

గీ. అతులమూర్తి లీల నాట్యాయమానంబుఁ బ్రణ
వాము లగుచు సత్త్వ దర్శితోడఁ
బొగడె సంబికాశిఖుని భూతభావి
యాభిధానగుణమహాత్త్వములను. ౧౦౮

గీ. ఇపుడు విచ్చేయు నీమ ప్రాణేశుఁ డనుచు
బొసఁగ రవిరాక వెంతెఁగింపఁ బోయినట్టి
దూతికయుఁబోలె వత్తఱిఁ దొగలనుండి
కఱఁక నళిరాజి పద్మినిఁ గదిసె నప్పు. ౧౦౯

సీ. కలువలగొంగ చక్కవలకోర్కులపంట
సిందుచీకట్లకు గుండెబెదురు
పాములపుట్టి ప్రాఁజనువుల నెలదుంట
బొంటిముచ్చులపాలి వెంటిగుబియ
మహిమలకుఁ గొప్ప నెమసులు నిల్వఁగ నీడ
యిరునాల్గుమేనుల పెనుబ బూడ[1]లు
లమ్ములచిట్టము ధర్మముక్కులకు నెల్ల
త్రిమ్మరికత్తెల రొమ్ముమురియ
వెలిపిసిరి...ల్లి...తోనఁ వెరలు విజ్జ
తనసులకుఁ బ్రోపు ముక్కలదాడికాఁడు
చలివెలుఁగుసూడు మిన్నుల వెలుఁగువేల్పు
పొడుపుగుబ్బలిఁ జెన్నుగాఁ బొడచె నినుఁడు. ౧౧౦

క. హారసనిభ నికేసజ నది
శ్వరునకుఁ బొడ సూపె నదిమొ సమయుంబంచున్
ద్వరఁ జనుదెంచెనో యనఁగాఁ
గర మొప్పెను మింట నహిమకరుఁ డట్టియెడన్. ౧౧౧

సీ. తొలి దొలి యించుక వెలిఁచి యారకలతోఁ
బరిపాటి మోసులుపాఱిపాఱి

1. రొందము.

తెలియుచుగా నంతటఁ దలకొని యేపునఁ
జాజుకట్టుచు కొనసాగి సాగి
కివ్వటిల్లుచు నున్నమవ్వంపుకలిమిచే
కావ్యంబు నామది గ్రబ్బిగ్రబ్బి
నల్లకావుల నల్లిబిల్లిగాఁ బ్రాఁకుచు
నొక్కయిమ్మసి బిగడొత్తికొత్తి
గీ. వినుతవిశ్వజనులకన్నులవిందువ
యగుచుఁ గ్రొత్తగాఁగ నలమి యలమి
యంత లతయుఁ బోలె నెంతయు రుచిమీఱ
కరము మీఱి చాయ కాయఁదొడఁగె. ౨౧౨
క. అంతట మున్ను మహేశ్వరుఁ
డంతఃపురి వెడలి యాచిత మగుకరణీయం
బంతయును జరిపి బాహ్యస
భాంతరసింహాసనమున నాసీనుండై. ౨౧౩
క. తత్సమయాగతసకలదివి
షత్సంయమినాథు లాత్మసందర్శనసూ
త్నోత్సవమగ్నులుగాఁ గడు
వాత్సల్యంబున నొసర్చె వారలకోర్కుల్. ౨౧౪
వ. ఇట్లు కొలువుండి యనంతరసమయంబునఁ గ్రమ్మఱి యంతఃపురంబున
కరిగి సర్వమంగళతోడివినోదగోష్ఠిం దగిలి యభినవసురభిగంధధురం
ధరచలదలనివహంబు లగునుపవనంబులలోపలను వినిద్రకాచంద్రవ
ణబాలావాలనిర్మలజలపూరంబు లగువిహారకాననంబులకెలనను న
యూత్కంఠనీలకంఠయువతిసారకేకారవసుందరంబు లగు కుతుకాచల
కందరంబులయందును, అతిస్వచ్ఛతరచ్ఛవిపుష్పగుచ్ఛనిష్యందమక
రందరసాస్వాదనవినోదచంచరీకమిథునమాధురఝుణఝుణాలంకారంబు
లగుకల్పలతాగారంబులయందును. మఱియు శిలాదాత్మజ…

కారంబు లగుతత్తత్ప్రదేశంబుల నెఱుఁగుచోట్ల నిలిచి, చారుముఖ
యుం డాతఁ డిచ్ఛావిహారంబులం జరించుచుఁ గ్రీడించు నాసమయం
బున, ౨౧౫

శా. వీచెం బూర్వదిశాగతశ్వసనము న్వేతెంచె భేకధ్వనుల్
పూచెం గందళకేతకీపటలము ల్వొప్పిల్లె మూర్వాలతల్
మోచెం గర్భము నం బలాకలు ముదంబుం దాల్చె మాతంగముల్
వేచెం బాంథులఁ బుష్పధన్వుఁడు గళావిష్కారసారంబుగన్. ౨౧౬

సీ. ఆకసంబున మహాకాటవీస్థలమునఁ
దనరుతమాలపాదపము లనఁగ
నంబుజంబులఁ బంకజాకరాంతరమునఁ
బ్రబలు మేచకతమోపలము లనఁగ
నంతరిక్షంబున నచలదేశంబున
మలయు మదాంధసామజము లనంగఁ
ద్రిదశమార్గంబున నుదధిమార్గంబునఁ
దిరుగు నుద్దండమకరము లనఁగ

గీ. నిరులు గొనుచు దిక్కులెల్ల దక్కువడఁగ
దమరవం బెసంగ దట్ట మగుచు
చేతి కందినట్టు చెన్నువింతగఁ దోఁచె
నంబుగర్భజాతనాంబువములు. ౨౧౭

శా. జంబూవృక్షము లెల్ల నింద్రమణిభాస్వచ్ఛాయలం బర్వ భా
వంబుం దాల్చినయట్టిపండ్లు కడుఁజెల్వం బందె నాకాశమా
ర్గం బుండం దమ కిమ్ము (లేక) జలగర్భస్ఫారతం గల్గు మే
ఘంబుల్ భూమికి వచ్చి నిల్చెనో నా నాఁగాద్భుతప్రభవంబులై. ౨౧౮

చ. ఘనతరషడ్జవాదనపికస్వరకేకలమాం త్రిత్ర్యాస్యవం
ధనములు మారిఁబోయి శ్రుతివర్జితవేషము నావహించు కో

ధగధగితోల్లసిల్ల దరదర్వరికర్ధితరంగభూములం
దోసరె అపన్నదోర్ధతమయూరకిశోరకతాండవార్భటుల్. ౧౧౯

క. ఘనసమయము ననుమానియ
మ్మున నెంతయుఁ జిత్రకుతలఁ గొమరొందెను స
ద్వనితనవపుష్పదామక
మనస్క్రియఁ గనవచ్చె సురశరాసన మంతన్. ౧౨౦

మ. తనరారంగ మదభ్రాన్తతావ మునకుం దానందు [1]వర్షాగమం
బున కంపారనిశాళి యిచ్చి వెలికిన్ బ్భాభామ పాలింగఁ జ
ల్లిన నీరాజనదీపపంక్తులపొల్కి [2]న్నింపదగోకంబుచా
ర్గినుకల్పెం దరుణప్రవాళకలాకారాశుకారంబులై. ౧౨౧

గీ. రాజహంసగతుల రాజమానసమున
వెదకఁ దక్కె దివిని వెలయదయ్యె
రాజహంసగతుల రాజమానసమున
వెదకఁ దక్కె దివిని వెలయదయ్యె. ౧౨౨

క. మెఱుఁగుంబణఁతుల నటన ట
రోఁజపులు ఘటియించినక్రియ దురమిఁజలతతు
ల్పెంపుగఁ జెలంగుచున్నన
నెఱుముల విలసిల్లె ఘుమఘుమోల్లాసములై. ౧౨౩

క. తొలుఁదొలుతఁ దోడన జేగురు
లొలుకఁగ వడగండ్లు దొరఁగి యొప్పెను వర్షా
లలనమెడ హారముక్తా
ఫలములు మెడ యూడి నెలయఁ బర్వినకరణిన్. ౧౨౪

వ. ఇట్లు క్రమంబుగ వెలసిన ఘనాఘనకాలంబున నానంద్రరత్న
లన్. ౧౨౫

1. వద్యాగమం. 2. పొల్కిండిడగోపావ,

మ. [1] ....గంధూషితస్వచ్ఛవా
శ్ఛటరించుం దరఁ బుష్కరంబున యదృచ్ఛాసల్లకీపల్లవో
త్కటదానంబు లొనర్చుఁ దుండమున నాతంతిప్రజస్వామి ద
ర్కటకక్షోణులయందు నాత్మపతికిం గాతూహలారూఢుఁడై ౧౧౬

క. కార్చునఖస్థలములను న
ల్లార్చును నిజకరము దృఢతరాప్రక్తముగాఁ
జార్చును దన్మదగంధముఁ
గూర్చు ప్రముఖు లంతకంతఁ గులపతిమీఁదన్. ౧౧౭

ఉ. సారసచంచరీకబకచక్రకహంసకులావతంసకా
సారసమీరభూములఁ బాసంగ రమించు నవీనగంధమం
దారసమూహగుచ్ఛసుమనఃపూర్ణమధుప్రవాహి మం
దారసమీరము ల్లోలయ నాప్రియుఁ గూడె మనోజలీలన్. ౧౧౮

వ. మఱియుం జొక్కుటెలుంగులం గలుగువిహారణంబులం దగిలి మెలంగు సమ్మిథునంబులం జూచి శంకరుండు సతీవదనంబు సస్పృహంబుగా నిరీక్షించుచున్నయంబున. ౧౧౯

మ. సతి గాంచెం బ్రతిశుద్ధవర్ణకనకచ్ఛాయాచ్ఛటాభాసురో
ద్గతపాశాంతకమోదశాఖయా సమగ్రశ్రీసముల్లాసు ను
న్నతదంతార్గళశోభమానఘనశుండాలత్రిణీయు స్న...
ద్యుతకాయుం జగదేకరక్షణమహాత్రాణంబు హేరంబునిన్. ౧౨౦

శా. ప్రాచీమూర్ధ్యదిశాప్రసన్నతరశోభ క్రమించె నవ్యార్కుల
న్నోచిప్పేకళుఁడు ప్రజ్వలించె వృషదత్త్వం దుర్యతాహ్లాదనా
వైచిత్రిం బ్రసరించె నెంతయు శివత్వస్మండలం బుల్లస
ద్రోచిర్లక్ష్మి వహించె నీశ్వరికిఁ బుత్రుం డట్లు జన్మించినన్. ౧౨౧

వ. తదనంతరంబ వార లక్కడం గదలి రజతగిరికి విజయంచేసి; రట్టియెడ,

1. ఈపద్యము మొదటిపాదము ప్రాఁతప్రతిలోఁగానరాదు. మఱియునిక్కడ గ్రంథపాత మున్నటు తోఁచెడిని.

సీ. ఆకరీంద్రవదనుఁ డటువంటి ముక్కు శోభిల్లు
హారలోలహృదయుఁ డగుచు నప్పు
శంకరుఁ డట దక్షిణాంధకుఁ డిట జాలి
సొంపు సొంపు నావహింపఁజేసె. ౨౩౩

చ. పతి దన కంకపీఠికఁ బొందఁగఁగఁ జేరిచి ముద్దులాడుచో
పతినుహితాశ్చర్యరంబు లగునాయన చన్నుల శ్యాములంభమై
ప్రకటియించి పిల్ల వాని గుణభావము పెద్దె మటంచు మూర్ధతా
న్నిరతి సమగు స్మేహాశ్వయుఁ డిన లఘు స్మాద మావహిల్లఁగన్. ౨౩౪

చ. జనకుఁడు తన్ను నూడురంబునంగతుఁ జేసి యథోచితోత్కలా
లనముల నింపు సేయఁగఁ జెలంగుచుఁ దల్పదనస్రమెక్రలో
చనశికరంబు చూచి జలజాతిశరోవర మంచు దొండ మా
యమ్యన జరిగించుఁ దల్లిహృదయంబునకుం బ్రియముల్ ఘటిల్లఁగన్.

వ. మఱియు ననేకవిధంబులం దనరు నీదృశచరితంబులు దిలకింప నింపా
రుచు మూరుఁజూచి, విశ్వనాయకుం డతని జగద్రక్షణ సౌభాగ్యభాగ్య
లక్షణంబులకుఁ దగినట్లుగా నొక్క పుణ్యదివసంబున హరివిరించిపూ
ర్వసురసర్వజనానాదంబులును, దక్షక్రతువు ముఖ్యసంయమిస్వస్తివాద
నాదంబులును, తుంబురునారదప్రముఖమంగళగానంబులును, రం
భామేనకాద్యప్సరోంగనా లలితాంగహారసంధానంబులు నుల్లసిల్ల
విఘ్నవిభయా హర్తృ గమ్మెరుచుఁ బట్టబంధనవిలాసముఖుం జేసిన నా
కేంద్రముఖులును సమస్త జగంబులును సూపాసనీయుండగుచు వెలుఁగు
గుచును నిరతిశయానందంబున డెందంబు చిగురొత్త నఖిలమతవిహా
ణవరుం డగుచుండె. ౨౩౬

క. అవిరళగతి గణనాథో
ద్భవ మాసఁగా నిట్లు చెప్పఁబడు భవలీలం
దవిలి పఠించిన వినినను
వివిధసుఖము లొందు విఘ్నవితతులు డింపున్. ౨౩౭

వ. అని చెప్పి మఱియును. ౧౩౮

శా. శ్రీంపావల్లిమతల్లికాధరుఁ డిభాస్య త్రిక్షణధారామహా
స్ఫుంపాపాతవిభ్రమభ్రమణశోక్వల్లబ్ధ నానాశ్వలీ
సంపాత క్షతగర్వసర్వఖలతాసంక్లిష్టమూర్తిభవ
ల్లింపాకాంగ కళింగవంగశకచోళద్రావిళప్రాక్మాధిపా. ౧౩౯

క. కాంతవసంతమహోత్సవ
కాంతికరీముక్త కటకకరహాటవహా
క్రాంత నితాంతలసన్మణి
నాంత సితస్మితమనోహరాననకమలా. ౧౪౦

చామరము.

ఆహార్యధైర్యభూషణా దహారసాంద్రభీషణా
మహావ్రతావభాసురా రమాహలద్భుతస్వరా
మహీసురామనోర్జితా సమస్తదోషవర్జితా
యహీనభోగిజృంభితా సమగ్రధర్మగుంభితా. ౧౪౧

గద్య :- శ్రీమదష్టభాషాకవితా కవితా బుధజనస్తుత్య
నిశ్శంక కొమ్మనామాత్య ప్రణీతంబైన
శివలీలావిలాసంబునందు
ప్రథమాశ్వాసము.

ఆంధ్రసాహిత్యపరిషత్తు - సంరక్షకులు.

శ్రీ శ్రీ మహారాజా రావు వేంకటకుమారమహీపతి సూర్యారావుబహద్దరువారు
పిఠాపురంమహారాజావారు, పరిషద్యజ్ఞాధ్యక్షులు.

శ్రీ శ్రీ వేంకటగిరి మహారాజావారు.

శ్రీ శ్రీ బొబ్బిలి మహారాజావారు.

ఉద్ధారకులు.

శ్రీ రాజా వేంకటాద్రి అప్పారావుబహద్దరువారు-ఉయ్యూరు జమీందారువారు.

అధ్యక్షులు

సాహిత్యవిశారద, కాశీభట్ట సుబ్బయ్యశాస్త్రిగారు.

కార్యదర్శులు.

కిళాంబి రాఘవాచార్యులుగారు, ఎం. ఏ., బి. ఎల్.

వింజమూరి వెంకన్నపంతులుగారు, ఎం. ఏ., (సహాయకోశాధ్యక్షులు.)

కార్యనిర్వాహక సభాసభ్యులు

శ్రీ దివాన్ బహద్దర్ కొమ్మిరెడ్డి సూర్యనారాయణమూర్తినాయుడుగారు,
(కోశాధ్యక్షులు)

,, చిల్లారిశెట్టి రంగబ్రహ్మరావునాయుడుగారు.

,, కోకా శివనాథశాస్త్రిగారు.

,, కొమ్మిరెడ్డి కేశవరామమూర్తినాయుడుగారు, బి. ఏ.

,, చిలకమర్తి లక్ష్మీనరసింహముగారు.

,, నిడుదవోలు వేంకటరావుగారు, ఎం. ఏ.

,, వీరేశ్వరపు వెంకటరమణసుబ్బారావుగారు, బి. ఏ., బి. ఎల్.

,, ప్రతివాదిభయంకరం పార్థసారధిగారు, బి. ఏ., ఎల్. ఎల్. బి.

,, పంమూరి ఈశ్వరదత్తుగారు, బి. ఏ.

,, కేశవరపు కామరాజుగారు.

,, వేదుల శ్రీరామచంద్రకీర్తిగారు ఎమ్. ఏ. (ఆనర్సు)

శ్రీసూర్యరాయాంధ్రనిఘంటువు.

చతుర్థసంపుటము.

శ్రీ పీఠాపురము మహారాజావారి ధనసహాయముచే రచియింపఁబడుచున్న పెద్దనిఘంటువులోని రాయల్ సైజు 1000 పుటలుగల ప్రథమసంపుటమును, 955 పుటలుగల రెండవసంపుటమును, 980 పుటలుగల మూఁడవసంపుటమును, 975 పుటలుగల చతుర్థసంపుటమును, ముద్రితములై విక్రయమునకు సిద్ధముగానున్నవి. ఇందు ప్రథమసంపుటమున అకారము మొదలు, ఔకారము వఱకుగల యచ్చులాదియందుగల సంస్కృతాంధ్రశబ్దములన్నియుఁగలవు. రెండవసంపుటమున 'క' మొదలు 'ఙ' వఱకుఁగల శబ్దములును, తృతీయసంపుటమున 'చ' మొదలు 'ణ' వఱకుఁగలశబ్దములును, చతుర్థసంపుటమున 'త' మొదలు 'న్ర' వఱకుఁగల శబ్దములును కలవు. ఇదివఱకున్న నిఘంటువు లన్నిటికంటె సర్వవిధముల నుత్తమమయినది. ఈపుస్తకము రచియించుటకును ముద్రించుటకును విశేషద్రవ్యము వెట్టినను ధనవంతులకేగాక జనసామాన్యమునకు గూడ లభ్యముగా నుండవలయు నను తలంపుతో నీక్రిందివెలలు నిర్ణయింపఁబడినవి. ప్రథమసంపుటము సాదాప్రతి వెల రు 5 లు, మేలుప్రతి (Art Paper) రు 7 లు, ద్వితీయసంపుటము సాదాప్రతి రు 4 లు, మేలుప్రతి రు 5 లు, తృతీయసంపుటము సాదాప్రతి రు 4 లు, మేలుప్రతి రు 5 లు, చతుర్థసంపుటము సాదాప్రతి రు 4 లు, మేలుప్రతి రు 5 లు.

Printed by N. Achutaramiah at the Cocanada Printing Wor
Cocanada, and Published by K. Raghavacharyulu, Secretary, Telu
Academy, Cocanada.

శ్రీ

ఆంధ్రసాహిత్యపరిషత్పత్రిక.

కాకినాడ.

[illegible]

(Journal of the Telugu Academy.)

సంపుటము. ౩౫ { వ్యయ / చైత్ర-భాద్రపదములు } సంచిక ౧-౩



కాకినాడ:

పరిషత్కార్యాలయమునం బ్రకటింపబడినది.

చందా, పోష్టువ్యయములతో సంవత్సరమునకు రు 3-౦-౦.

1946—47.

విషయసూచిక.

శ్రీ

ఆంధ్రసాహిత్యపరిషత్పత్రిక

శా కి నా త.

రెండు నెలల కొకసారి ప్రకటింపఁబడును.

(Journal of the Telugu Academy.)

సంపుటము. ౬. { వ్యయ చైత్ర-భాద్రపదములు } సంచిక ౧-౩

పార్థివ సంవత్సర వార్షికసభ.

శ్రీ జయపురాధీశ్వరుల అధ్యక్షోపన్యాసము.

మహాశయులారా,

పండితమండితంబైన పీఠంబును నాకొసంగి నన్ను గౌరవించినందులకై మీకు వందనంబు లర్పించువాఁడను.

ఈ సభాధ్యక్షుఁడు మొదటఁ బలుకు నేమమును పాటింప నిక్కడ నిలిచితిని. అంతేకాని, నూతన విషయముల నుడివి సభ్యులను సంతసింపఁ జేయుటకుఁ గాదు. తా మెఱుంగని విషయములు లేవు. శ్రుతి, స్మృతి, పురాణేతిహాసాది సహితమని సాహిత్య శబ్దమునకు నిర్వచనము. అది పదమువలన శాస్త్రములును గ్రాహ్యములు. కనుక నిప్పుడు తెనుఁగు భాష సమగ్రసాహిత్యసమన్విత మగుటేమొ గదా !

"ఒకటి" "ఒకఁడు" "ఒకతె" మొదలగు పదములకును, సర్వ మహాకవులు వాడు క్రియారూపములకును బెక్కు రూపములు పరిదృశ్యములు.

ఒక శబ్ద మనేకరూపములను దాల్చుటకుఁ గారణము తత్ప్రయోక్తలు నియమరహితులగుటయె. పూర్వకవులలోఁ గూడఁ గొందఱు నియమరహితప్రయోగములను జేసినవారు గలరు. నియమరహితప్రయోగములు గ్రాహ్యములు గానేరవు. తప్పు తప్పే; అది యొప్పు గాఁజాలదు. నియమరహితరూపములు పెఱుఁగుటవలన భాష పెంటకుప్పగా మాఱిపోవుడును.

ఇప్పుడు వస్తుసంచయము ప్రియముగా నున్నను, కవిగణము చౌకగా నున్నది. లోహాఖనినుండి ఛాయలుగల లోహము నేఱునట్లు, వర్తమాన కవిగణమునుండి నిక్కమగు కవి నేఱవలసియుండును.

మాటాడుభాష నియమరహితమైనను హాని కలుగదు. గ్రంథస్థభాష చిరస్థాయి యగుచు వివిధదేశజుల పాఠ్యమగుటవలన నది నియమసహితమయియె యుండవలెను.

అనువాదిత నవలా నాటకాదులందుఁ దప్ప రచిత నవలానాటకాదులందు సందర్భశుద్ధి సహితము మృగ్యమగుట శోచనీయము.

పుస్తకము పండిత సమాలోచితమగుట శ్రేయస్కరము. సమాలోచకుఁడు పండితుఁడుగాను, పక్షపాతరహితుఁడుగా నుండవలెను. కాని, నేఁటి సమాలోచకులలోఁ గొందఱను జ్ఞానహీనులనియో, యసూయాగ్రస్తులనియో యనకె తప్పదు.

నా పెక్కు మాటలతోఁ గాలహరణము సేయను. నాయప్రియ సత్యవాక్యములు మన్నింపం బడునుగాక !

౧౦-౬-౪౬. }

ఇట్లు,
శ్రీవిక్రమదేవవర్మ.

ధారణ.

[illegible] సభయందు శ్రీ పిసుపాటి విశ్వేశ్వరశాస్త్రిగారు "[illegible]" [illegible], దానినుండి పుట్టిన దగుటవలన భూమికి ధారి[illegible] [illegible] [illegible]గదా !

"[illegible]" [illegible] [illegible] [illegible] [illegible] [illegible]లార్థము గలిగి యు[illegible] [illegible] [illegible] [illegible] [illegible]. '[illegible]' యందు పుట్టినది ధా[illegible]. [illegible] ధా[illegible] [illegible]. [illegible] [illegible]పు[illegible]ందు '[illegible]' [illegible] గలవు. [illegible] [illegible] [illegible]ందును ధా[illegible]ముగాని [illegible] [illegible]. [illegible]వేదమునం దా[illegible]చో[illegible]మాత్రమె [illegible] [illegible] [illegible]. [illegible] యర్థమున [illegible]బడియున్నది లోకవ్యవహారార్థము.

[illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] మునందుఁబుట్టినది వహ్ని యనియే లోకవ్యవహారము. కాని భూమియను [illegible]ము [illegible]యందే కలదు.

ఇట్లు
శ్రీ [illegible]దేవన్న.

ANDHRA UNIVERSITY

NINETEENTH CONVOCATION

6TH DECEMBER, 1945

ADERESS BY THE PRO-CHANCELLOR

[Sree Sree Sree Maharajah Dr. Vikrama Deo Varma Garu, Hon. D. Litt. (Andhra), Kala Prapurna]

శ్రీః

హరిః ఓమ్.

ప్రపంచమునందలి ప్రజాస్వామికప్రభుత్వముల సంతరింపఁజేసి వ్యక్తిస్వాతంత్ర్యమునకు స్వస్తిఁజెప్పి, కుల జాతి వర్ణ వైషమ్యములను స్థిరపఱచి, ప్రపంచముఁ నియంతృత్వమునుఁజేర నిరంకుశపాలనమును పాదుకొల్పుటకు బద్ధకంకణమయిన నాజీప్రభుత్వ మడుగంటినది. సకలజాతుల స్వేచ్ఛకును, ఎల్లవ్యక్తుల స్వాతంత్ర్యమునకును, నిబద్ధబుద్ధి యయిన మిత్రమండలియొక్క విజయపతాకలు లోకమునందంతట నెగురుచున్నవి. ఆ విజయపతాకల సాంద్రచ్ఛాయలలో గుంటూరు పురమున నేఁడు మనమందఱమును సమావేశమయియున్నాము. పెను గాలి వీచి ప్రపంచమునఁ గల్లోలమును గల్పించిన ప్రచండమయిన తుపానువంటి యీ యుద్ధము శాంతించినతరువాత, నెవ్వరియాస్తులను వారు వెదకుకొని, కుదుటఁబడుటకుఁ బ్రయత్నించునట్లు, సకలజాతులును దమ తమ యుద్ధానంతర పునర్నిర్మాణకార్యక్రమమునకుఁ గడంగుచున్నారు. ఇట్టి యవస్థలో మన భారతజాతియును దన భావిభాగ్యోన్నతికయి యాశాపూరితస్వాంతముతోఁ బాశ్చాత్యదిగంతమునకుఁ జూపులు నిగిడించుచున్నది. స్వాతంత్ర్యభానుని యుదయకాంతులు భారతీయ హృదయాంతరాళములను వెలుఁగొందఁజేయుచున్న నేఁడు, భావిశుభోత్కర్షతో మనవారల యుల్లములు పల్లవించుచున్న యీ నాఁడు, యువకులు, ఆశాపూరితులు, ఉన్నతికాంక్షులు, అభివృద్ధి

నాయకులు, అతిశయితవిద్యావినయసంపన్నులు అయిన మీ తేజోమయ మైనముఖావలోకనము నాకెంత సంతోషకరము కాకుండును.

వివిధ వస్త్రధారులయిన పట్టభద్రులారా! మీ కందఱకును మనఃపూర్వకమయిన నా యాశీర్వాదము. పురుషార్థముల సేవజేయుచుండు, ఆత్మగౌరవమును గాపాడుకొనుచు, ధర్మమార్గమును దప్పక, లోకక్షేమంకరమయిన నడతతో మీ యావిర్భావముల నలంకరించి లోకయాత్ర నడపుడు. లోకమున మంచినడవడి కెల్లను నడువడియైన సూత్ర మొకటియే గలదు: 'నీవు సుఖపడి యితరులను సుఖపెట్టుము' ఇంతకంటె నుపదేశింపవలసినది వేఱు లేదు.

ఇప్పుడు మన కందఱకును సామానాధికరణ్యమును సంపాదింప హేతువయిన యీ విశ్వకళాపరిషత్తునకుఁ దిరిగి యొకసారి యుపాధ్యక్షులుగా నెన్నుకొనఁబడిన శ్రీయుతులు కట్టమంచి రామలింగారెడ్డిగారిని, పరిషత్సభ్యులను, ఈ సందర్భమున నేను మరల మరల నభినందించుచున్నాను. కష్టపుఁ దుపానులలోను, ఆందోళనవాత్యలయందును దారి తప్పనీయక, తిరుగఁబడకుండ నీపరిషన్నౌకను నడపింపఁగలిగిన సుప్రసిద్ధకర్ణధారియయిన మనరెడ్డిగారిపట్ల నాంధ్రలోకము కృతజ్ఞతను వెల్లడింపవలసి యున్నది. యుద్ధవాతావరణమున విశ్వకళాపరిషత్తునకుఁ జాల నిక్కట్లు సంప్రాప్తిల్లినవి. మొదటిది స్థానభ్రంశము. రెండవది స్థలాంతరావాసము. సంకుచితప్రదేశమున అసంకుచితమయినమేధతోఁ బరిషత్కార్యక్రమమును నడిపింపఁ గలిగిన సమర్థులు శ్రీ రెడ్డిగారు కావుననే వారు విజయులైరి. మరల నీవిశ్వకళాపరిషత్తునకు యథాపూర్వమయిన స్థితిని సంపాదించి, యితోధికమయిన వృద్ధిని, శ్రీ రెడ్డిగారు సంపాదింపఁ గలరని, నే నెఱుంగుదును. ఈవిశ్వకళాపరిషత్తునకు, ఏకోత్తరమయిన వృద్ధికలుగఁగలదని, నేను దృఢముగ నమ్ముచున్నాను. దీనికిఁ గారణముః ఉపాధ్యక్షుల యక్షయసామర్థ్యమే యనక తప్పదు.

విశ్వకళాపరిషత్తు, కార్యకలాపమును ప్రారంభించినప్పటి
నుండియుఁ గాకున్నను సుమారు 14, 15 సంవత్సరములనుండి, అసర్వ
విద్యావిధానమును, ఆచరణలోఁ బెట్టి పని సాగించుచున్నది. ఆంధ్ర
విశ్వకళాపరిషత్తు ఆంధ్రులకేమి చేసిన దని ప్రశ్నింపవచ్చును. ఆంధ్రుల
భాగ్యోదయమే దీనికర్తవ్యము. ఆంధ్రయువకులకు ఉన్నతవిద్య
నిచ్చుటయే యిచ్చుటకి బీజమువిద్యకుఁ దగిన యవకాశము, అవకాశము
నకుఁ దగిన యాదాయమును, ఆదాయమునకుఁ దగిన యభ్యున్నతి. ఇది
కొంచెము నాఁటిపని గాదు. ఈపరిషత్తే-ద్వారములలో, పండితప్రకాండులు
విద్యాబీజములను విద్యార్థుల బుద్ధియందు నాఁటి, పెంపొందింపఁ జేయు
చున్నారు. ఆవిత్తనములు మొలకెత్తి, సస్యములయి, ఫలించి, దేశ
దేశములలో, విలువగలిగి వెలయుచున్నవి. ఎమ్. ఏ. పరీక్ష
యందుఁ గృతార్థత నందుట కవకాశమును సంపాదించుకొనుటయే
కృతార్థ్యావస్థ, జన్మసాఫల్యమును, అనుకొనిని భావించుకొనవలసిన
యవస్థలో నుండిన ఆంధ్రయువకులకు నేఁడు, ఎమ్.ఏ., పి హెచ్.డి.,
డి. యస్. సి. మొదలగు బిరుదపట్టములు తంగేటిజుంటివలె నున్న
వనుటలో వింతలేదు. దీనికి నిదానము విశ్వకళాపరిషత్తు. ఈ
దివ్యవిద్యాసంపన్నులయిన యువకులు పూర్వపశ్చిమ సముద్రములకు
నడుమ నాసేతుహిమాచలంబయిన భారతావనిని భిన్నభిన్న స్థల
ములలో నున్నతస్థానములలో నున్నవారనుట కీ పరిషత్తే హేతువు.
బొంబాయి పత్తనమునందలి వర్తకసంస్థలలోను, పూనాలోని ప్రభుత్వ
యంత్రాగారములలోను, బెంగుళూరిలోని పరిశోధనాలయములయం
దును, ఢిల్లీయందలి ప్రభుత్వస్థానమునను, నేఁ డాంధ్రయువకుల హస్త
చాలనకు, మేధావిధానమునకుఁ, గొంచెమో గొప్పయో అవకాశము
కలిగియున్నది. ఇది యెంతయు ముదావహము. ఇంతియకాదు. ఇది
బీజరూపమయిన విద్యావ్యాప్తిమాత్రమే.

పరిషత్కార్య స్థానమునఁ బ్రయోగశాలలలో, ఉపన్యాస వేదికలపయి, గ్రంథాలయమునందలి గదులలో జరుగు నిరంతర జ్ఞానాభివృద్ధి పరిశోధనరూపమునఁ బండితప్రకాండులవలన జరుపఁబడుచునే యున్నది. అనేక శాఖ లభివృద్ధి నందుచున్నవి. మచ్చునకు మాత్రమొకదానిని బేర్కొందును. మహాప్రశస్తమైన జయపురాధీశ్వరుని పేర శ్రీరామచంద్రదేవ నామాంకితమయిన యాచార్యపదవిని, అది యున్న శాఖను బరిశీలింపుఁడు. అత్యల్పారంభమున మొదలిడిన పదార్థవిజ్ఞానశాస్త్రశాఖ నేఁడు విశ్వకళాపరిషత్తునకు గర్వహేతువయినది. పరిశ్రమయందును, పరిశోధనయందును, భవ్యవిజ్ఞాన బోధనయందును, నవ్యవిజ్ఞాన సాధనయందును నద్వితీయమయి యున్నది. భారతదేశమునకుఁ బ్రకృతిశాస్త్రసంబంధమయిన 'నోబెలు బహుమానము' అను దానిని దీసికొనిరాఁగలిగిన చంద్రశేఖర రామను మహాశయునిచే "గురువును మించిన శిష్యుఁడు" అని పేర్కొనఁబడిన భగవంతము పంతులుచే నిర్వహింపఁబడుచున్న దీసంస్థ. పదార్థవిజ్ఞాన శాఖ యౌన్నత్యమునకు యథార్థహేతువు రామచంద్ర దేవ నామాంకితాచార్యపదవియని యూహించుచున్నాను.

ఈ శాఖ కేమాత్రమును దగ్గిపోవని యితర శాఖలను గూడ నేను బేర్కొనఁగలను. నూతన పదార్థ విభజనము సేయుచున్న రసాయనశాస్త్రశాఖ, భూగర్భస్వరూప విజ్ఞానమును వెలిపుచ్చుచున్న భూగర్భశాస్త్రశాఖయుఁ జక్కని పని చేయుచునే యున్నవి. ప్రకృతి శాస్త్రముల యందలి ప్రయోగములవంటి వానిని నెఱపకపోయినను ఆలోచనాప్రయోగమాత్రమును జేయుచున్నవి. అయినను అర్థశాస్త్ర గణితశాస్త్ర వేదాంతశాస్త్ర వాణిజ్యశాస్త్ర భాషాశాస్త్రాదిశాఖలన్నియును తత్తదధికారుల సామర్థ్యమున నియతవ్యాపారములను బ్రఖ్యాతముగ నిర్వర్తించుచునే యున్నవి. న్యాయశాస్త్రమును బోధించు కళాశాల స్థాపింపఁ బడుటవలన నొకలోటు

దీక్షించినది. వ్యవసాయశాస్త్రీ కళాశాలాస్థాపనమువలనఁ కృషివిజ్ఞానాభివృద్ధికి మార్గ మేర్పడినది. అచిరకాలములో నేర్పడనున్న ఇంజనేరింగు కళాశాలవలన కార్మికవిజ్ఞానాభివృద్ధియుఁ గాఁగలదు. ఇది యంతయును ఆంధ్రియునివర్సిటీల యదృష్ట మనక తప్పదు.

మీ యుపాధ్యక్షులు శ్రీ రెడ్డిగారు నేడు ప్రతిసంవత్సరలక్ష సంఖ్యాకమైనద్రవ్యమును ప్రభుత్వమునుండి యదనముగ సంపాదించుకొని వచ్చియున్నారు. దీనివలన నిందలి యాచార్యుల కెల్లరకును దుష్టియుఁ గళా పరిషత్తునకుఁ బుష్టియుఁ గలుగుఁగావుత మని యాశీర్వదించుచున్నాను. ఇంకను ద్రవ్యము గావలయును.

శ్రీ తుమ్మలపల్లి శ్రీ హరినారాయణగారు అన్నపాన వస్త్రదానములకంటె శ్రేష్ఠతరమగు విద్యాదానముకొఱకు ఒసంగిన ఏబఁది వేల రూప్యములను గూర్చి వారిని ప్రశంసించుచు ఆంధ్రదేశములోని ధనవంతులు వారిమార్గము ననుసరింపవలయునని కోరుచున్నాను.

మీ కెల్లరకును శుభమగుఁ గాత.

కుమారసంభవ విమర్శము.

విద్వాన్. సె. భక్తవత్సలము, బి. ఏ.

(అనువృత్తము.)

మన్మథోద్యోగము భగ్నమై యతనినే బలిగొనినది. దేవతల నురుపాయ మిట్లు విఫల మగుడు, ఈశుని యాశ్రిత వారి చిత్తమున నాటుకొనెను. వేఱుపాయముల కాయన వశుఁడు కాఁడని నిశ్చయించుకొని వారు "రాక్షసులవలననుండి మమ్ముఁగావుము, వైరిసంహారకుని చమూపతిని బ్రసాదింపుము. అందులకై పరిణయ మంగీకరింపు" మని మొఱపెట్టుకొనుచు నీశ్వరుని శరణువేడిరి. [VI—27]. ఆర్త త్రాణపరాయణుఁడును భక్తవరదుఁడు నగు పరమేశుఁడు లోకక్షేమార్థము పరిణయమున కియ్యకొనెను. పార్వతియుఁ దపముచే శివుని మెప్పించి ప్రసన్నుఁడైన యాదేవుని తన ప్రయోజనమును దేవతల ప్రయోజనము నగు పరిణయమున కియ్యకొలిపెను. పరిణయము జరిగెను. దేవతల యీప్సిత మీడేఱెను.

III

ఇచ్చట నానుషంగికముగ నొక విశేషము నరయఁదగును. క్రొత్త పోకడల యందలి యభిమానముచే నందుమెలఁగువా రటుండ, ఒకరి ననుకరించినఁ దమతక్కువఁదనము బయల్వడు నేమో యను సంకోచముచేఁ గ్రొత్తపోకడలనే యభిమానించు కవులు గలరు. అనుకర్తలును పలువురు గలరుకదా! కాని యనుకరణములు అనుకార్యములకన్న నించుకైన న్యూనములుగ నుండుటయే యందఱ యనుభవము. అనుకార్యముల మించు ననుకరణము లరుదు. కాళిదాసుని యనుకరణములు మాత్ర మిట్టివేయనుట జగత్ప్రసిద్ధము. ఇతరులు చెప్పిన విషయములనే చెప్పునెడ వారి కందని సూక్ష్మవిశేషములను గొన్నిం

టివి తన వాక్యముల నతిచమత్కారముతో ధ్వనింపఁజేయుట కాళి దాసునకుఁ గర మలవడిన మార్గము. కుమారసంభవకావ్యమును దాని మూలంబులగు శివాగ్ని లింగాది పురాణములతోఁ బోల్చుచు శ్రీమ దాది కళాప్రపూర్ణులు వేదము వేంకటరాయశాస్త్రిలవారు (కీ_ర్తిశే షులు) ఇట్లానతిచ్చిరి :—"అడవిలోని పుష్పరసమునకును గిన్నె లోని తేనెకును, గనిలోని బంగారమునకును, బైఁడి తొడవునకును, తోఁటలోని చెఱకునకును, జేతిలోని కలకండకును ఎట్టిభేదమో అట్టి భేదమే శైవాదిపురాణములకును కుమారసంభవ ప్రబంధమునకును గలదు." అని. అట్లే ప్రభవ పుష్య విభ వాషాఢ భారతులలో మా యన్నగారు (శ్రీ. నే. రామదాసుగారు) మేఘసందేశ కావ్యవిమర్శన మున "జలధర సమయే మానసం యాన్తి హంసాః" అను కవిసమయ నిర్వాహప్రకారములఁ జెప్పుచు 'ఈమేఘాగమహంసాపగమ యౌగ పద్యముం గూర్చిన కవనమున సులువుగాఁదోఁచు శాత్రవసమర్థకమైన కల్పనకు ఉదాహరణము లెన్నియేని యున్నను...... కాళిదాసు సర్వే తరకవివిలక్షణముగా మేఘహంసమైత్రిం గల్పించె"నని. ఇంక నట్టివిశే షములఁ గొన్నింటిని దెలిపిరి. ఈవిషయమునే యనుకరించుచు నైషధ శ్రీహర్ష శ్రీనాథులు శిబికాధరులు దమయంతిని వాసుకికడకుఁ జేర్చుటను మేఘములు హంసలనుమానససరస్సునకుఁ జేర్చుటతోఁ బోల్చిరఁట. కుమారసంభవమునను నట్టి విశేషముల రెండింటి నర యుదము:—

(i) ఇంద్రుఁడు కొండల ఱెక్కలను వ్రక్కలించుటయు మైనా కుఁడు మాత్రము సముద్రముఁ జొచ్చి తప్పించుకొనుటయు—పురాణ ప్రసిద్ధమును ఇతిహాసప్రసిద్ధమును జగత్ ప్రసిద్ధము నగు కథ. ఇందు సులువుగఁ దోఁచునది సముద్రుని యాశ్రితత్రాణతత్పరతయే. అట్లే మహాభారత ప్రణేత సముద్రుని "వజ్రపాతన సంత్ర_స్తమైనాక స్యాభయ

ప్రదమ్” అని పొగడినాఁడు. భర్తృహరియు మైనాకునే తెగడి నాఁడు:—

వరం ప్రాణోచ్ఛేద స్సమదమఘవన్ముక్తకులిశ
ప్రహారై రుద్గచ్ఛద్బహుళదహనోద్గారగురుభిః!
తుషారాద్రే స్సూనోరహహ పితరి క్లేశవివశే
నచాసౌ సంపాతః పయసి పయసాం పత్యురుచితః.

I iii 29.

కాని కాళిదాసుని మైనాకవర్ణనముం గనుఁడు :—

అసూత సా నాగవధూపభోగ్యం
మైనాక మంభోనిధిబద్ధసఖ్యమ్
క్రుద్ధేఽపి పక్షచ్ఛిది వృత్రశత్రా
వవేదనాజ్ఞం కులిశక్షతానామ్. 1—20.

నాగవధూపభోగ్యుఁ డనుటచే మైనాకుని సౌభాగ్యము అంభోనిధి బద్ధసఖ్యుఁడనుటచే నతని మిత్రబలసంపదయు సూచితములు. శరణాగమనమును మఱుగు పఱచి మిత్రబలసంపన్నతారూపమగు మైనాకోత్కర్షయే ధ్వనించునట్లు చెప్పిన నేర్పు అనన్యాదృశము. అంతటి మిత్రబలసంపన్నుఁ డగుటచేతనే ఇంద్రునంతటివాఁడు కనలి పిడుగునే విసరినను, దానిదెబ్బ యితనిం దాఁకదు. మఱి మిత్రబలము కలిమి ఉత్కర్షయే యయినను మిత్రునివలనఁ గదా దెబ్బ తప్పిన దనుట యుత్కర్షం దగ్గింపదాయన్న, తగ్గింపదు. రత్నమునకు విలువ కాన్తి వలననే యయినను రత్నమును వేఱుగఁ గొని విగుణ మని గ్రహింతురా?

స్వయా దీప్త్యా రత్నం భవదపి మహార్ఘం న విగుణం
నకుంఠస్వాతన్త్ర్యం భవతి చ నచాన్యాహితగుణమ్.

(ii) అట్లే కామోద్యోగమునకుం గూడ కాళిదా సొక విలక్షణతం గూర్చి యతని శీలము నాదర్శముగఁ జేసెను.

కాముఁడు విష్ణుదేవుని మానసపుత్త్రుఁ డని కొన్ని పురాణములును లక్ష్మీదేవికే పుట్టిన కుమారుఁడని మఱికొన్ని పురాణములును జెప్పుచున్నవి. ఇతఁడు ప్రేమరసాధిదేవత. ఇతని ధ్వజమందలి జలచరము మీనమని కొందఱును మకరమని కొందఱును జెప్పుదురు, కావున మీనకేతనుఁ డనియు మకరధ్వజుఁ డనియుఁ గూడ నితనికిఁ బేరులయ్యెను. ఇతనికి ధనువు చెఱకుగడయని కాని పువ్వులని కాని చెప్పుట కలదు, కాన నితఁడు ఇక్షుచాపుఁ డనియుఁ బుష్పధన్వుఁడనియుఁ జేర్కొనఁబడుచున్నాఁడు. బాణములును బుష్పములే యగుటచేఁ గుసుమసాయకుఁడనియు నవియు నైదగుటచేఁ బంచబాణుఁడు విషమాస్త్రుఁడుననియు నితని కభిధానంబులు గల్గెను. ఇతని బాణము లైదింటికిని అరవిందాశోకచూతనవమల్లికా నీలోత్పలములనియు మోహనోన్మాదన సంతాపనశోషణ నిశ్చేష్టాకరణములనియుఁ బేర్లు. లోకప్రవృత్తికై ప్రాణులకు విషయవాంఛను ప్రేమను ఉత్పాదించి మిథునముల కాకర్షణము నొనగూర్చుట యితనివిధి. అట్టి యాకర్షణము లోకప్రవృత్తి కావశ్యక మగుట లోకప్రవృత్తి యితనిపై నాధారపడి యున్నదనియు నితఁడు లోకమునకై పాటుపడు నింద్రార్కాగ్నివాయ్వాదులవంటివాఁడనియు వారిలోనొకఁడనియు నేర్పడుచున్నది. లోకప్రవృత్తికి వలసిన మోహమును ప్రాణులకుఁ గల్గించువాఁడై యొక్కొక్కతఱి నామోహము నస్థానమునను గల్గింప వలసినవాఁ డగుచుండును. అస్థానోత్పన్నమయ్యు నామోహము లోకప్రవృత్తికి నుపకరించుచునే అస్థానోత్పన్నమగుటచే నుత్పాదనుఁడగు మన్మథునికి దుఃఖములు గల్గించుచుండును. స్వార్థనిఃస్పృహుఁడును లోకారాధన శీలుఁడునై యతఁ డట్టి దుఃఖములనుభవించుచుండును. బ్రహ్మదేవున కతని కూఁతురగు సరస్వతిపై వలపుఁగొలుపుట యిందుల కుదాహరణము. అందులకై బ్రహ్మ కినిసి

కాముని శపించినాఁడు 'కాలకంఠుని కంటి మంటలవలం గూ'మని. మదనుని కసాయము గూడిన జంతుసృష్టి నిలిచిపోవునని తలంచి ధర్ముఁడను ప్రజాపతి యాచింపఁగా నలువ యాతనికి శాపావసాన మొసఁగెను: "ఎప్పుడు శివుఁడు పార్వతీతపంబుచే వశీకృతుండై యామెం జేపట్టి యానందంబునం బొందునో అప్పుడు మదనునికి మరల నతని దేహము నొసంగు"నని. [IV 40—44]. దేవతలు బ్రహ్మోపదిష్టులై యాశివుఁడు పార్వతిం బెండ్లాడునట్లు చేయుటకు మన్మథుం బంపిరి. మహేశ్వరుఁడు దేనికిని లోఁబడనివాఁడును అన్నిటిని లోఁబఱచుకొను వాఁడును నగుటచు బ్రహ్మయు దేవతలు మఱచిరను, మన్మథుఁ డేని తనకు వినాశము గల్గునని యూహించుకొన లేకపోయినాఁ డాయన్న బ్రహ్మశాపబలముచే నూహించుకొనలేకపోయెనని చెప్పఁదగియున్నను కాళిదా సట్లు చెప్పక, ఊహించుకొనియుఁ దనశరీరము నశించినను. నశించును గాక యను నిశ్చయముతోనే యతఁడు కడంగినట్లు చెప్పినాఁడు. ఇందువలన నతని శీలము కరము ప్రశంసనీయ మగుచున్నది! ఇంద్రుఁడు తనకు ప్రభువగుట నతని యాజ్ఞ సాధ్యమగునా కాదా యని యోచింపక సాధ్యమేని సాధించుటయో అసాధ్యమేని తానే దానికి బలియగుటయో భృత్యధర్మమని నిశ్చయించి, ప్రాణవ్యయమునకు సైతమొడికట్టిన మన్మథుని నడవడిని, తాము శ్రమలకోర్చి పరార్థముల సాధింపఁ బాటువడు నెల్లసత్పురుషుల నడవడి నెట్లో యట్లు, పొగడక తప్పదు. కావుననే మహేశ్వరుఁడును తొలుతఁ దన యాశ్రితం బ్రతిష్ఠించుకొనుటకై మరుని గాల్చి కూల్చినను, పార్వతిం బరిణయమైన యనంతరము మదనునికి మరల నతని దేహమిచ్చెను. దేవతలును దేవుని శరణు చొచ్చి తమమనోరథము నీడేర్చుకొనుటయే కాక తమకై తన్నర్పించుకొనిన మరుని యెడఁ గృతజ్ఞులై హరునికిం బ్రణమిల్లి శాపావసానమున లబ్ధశరీరుండగు పంచశరుని సేవ నంగీకరింపు

మని ప్రార్థించిరి. ఆ భగవంతుఁడు నట్లు అంగీకరించుటయే గాక యటు పైనిఁ దనవాహనసైతము మీనకేతనుని సాయకవ్యాపారము జరుగుట కనుమతించెను. [V!I 92-92]

IV

ఏడుసర్గల చిన్న కావ్యమున నొక్క సర్గను బూర్తిగా రతివిలాపమునకుం గాళిదాసు వినియోగించినాఁడన్న నతఁడు దానికిం గూర్చిన ప్రాముఖ్యమును వేఱుగ వర్ణింపనేల ?
అయినను దిక్ప్రదర్శనముగఁ గొంత :-

1. ఒక కావ్యమందలి సన్నివేశములకు సమాంతరములను బ్రత్యంతరములను నితర కావ్యములలో నొనగూర్చుట కాళిదాసునికిఁ బ్రియమును, అలవడినదియు. రఘువంశ సప్తమసర్గలోని అజుఁడు విదర్భం బ్రవేశించు ఘట్టమును, ఇందలి సప్తమసర్గలో శివుఁడు ఓషధిప్రస్థమును బ్రవేశించుఘట్టమును సమాంతరములు. ఇందలి రతివిలాపమందలి అజవిలాపము నొండొంటికిఁ బ్రత్యంతరములు. అది యాలిపై మగనిగోడు. ఇది మగనిపై యాలిజాలి. 2. కామదహనకథ యొక్క నీతిని బలపఱచుట 'రతివిలాప' ప్రయోజనములలో మొదటిదిగాఁ కవ్యుద్దిష్టమని తోఁచెడిని. లోకమునకుఁ దారకాసురుని బాధను మాన్పఁ గోరిన సురలు అంతులకుఁ బరమేశ్వరుని శరణు చొచ్చుట యను సదుపాయమును మాని యా దేవుని కామబాణములచే లోఁబఱచుకొన యత్నించు దురుపాయమును పన్నుటచే తొలికష్టమట్లుండఁగా లోకమునకు మన్మథుఁడు లేకపోవుటయను పెనునష్టముకూడఁ గల్గినది. 3. ఈకథనే చెప్పుచు రామాయణమున వాల్మీకి మన్మథుని దుర్మతి యనెను. అట్లు గాక కాళిదాసు మన్మథుని ప్రభ్వారాధనశీలునిగా పరార్థము తన్నర్పింకొన్న మహోదారునిగా భావించినాఁడు. మన్మథుని యెట్టి యుదాత్తత వ్యక్తపఱచుట 'రతివిలాప' ప్రయోజనములలో రెండవది. సూర్యచంద్రాగ్ని వాయ్వాదులపై నెంతో అంతకన్న

నిక్షిప్తమగనే మన్మథునిపై నీరసప్రవృత్తి యాధారపడి యుండుటచే దృష్టి కాముని దహనమువలన లోకమునకు వాటిల్లిన నష్టమును తత్ప్రతికారావశ్యకతయు, ఉపకారప్రకారమును గాళిదాసు 'రతివిలాపము'నఁ జెప్పినాఁడు. ఈశ్వరుం డగ్ని చూపులను మన్మథుని మాఁడ్పఁ గలిగెనని చెప్పి యంతటితో నాఁగక 'రతివిలాపము'ను కరుణరసముగ వర్ణించుటచే నింతటికిని హేతుభూతముగు నీశ్వరుని నిగ్రహశక్తి మెఱుఁగుదేలి కావ్యమున నాయకోత్కర్ష నినుమడింపఁజేయుట కవిముఖ్యప్రయోజనములలో మూఁడవది. 5. మేనకాహిమవంతులయు పార్వతీపరమేశ్వరులయుఁ బ్రేమలకు పరభాగోత్కర్షఁ గూర్చు రతీమన్మథుల ప్రేమయు వలసియున్నందున దానిని వ్యక్తముఁ జేయుట 'రతివిలాప' ప్రయోజనములలో నాలవది.

V

ఇఁకఁ బ్రసక్తమేమనఁగాఁ గాళిదాసు ముత్త్రైవిధములుగఁ బ్రకటించిన ప్రేమ :- 1. అందు మొదటి తెఱఁగు ప్రేమకెది ఇంద్రియసుఖాభిలాష యని చెప్పఁదగును. [Sensuous love; passion.] దీనినే కామమనియు భోగలోలుపత్వమనియుఁ జెప్పఁ గలరు. విశ్వవ్యాప్తమైయుండు ప్రేమ యిట్టిదే. సర్వప్రాణులును సామాన్యముగ దీనికే వశులై యుందురు. ఇది స్వభావతః తుచ్ఛమనియు క్షణభంగురసుఖవిషయిక మనియు నిట్టి యాకాంక్షను నణఁచుకొనుట వివేకుల కర్తవ్యమనియు నార్యధర్మము ఉద్ఘోషించుచున్నది. ఈప్రేమను గాళిదాసు ఋతుసంహార మేఘసందేశ కావ్యములయందును మాళవికాగ్నిమిత్ర విక్రమోర్వశీయ నాటకములందును వర్ణించియున్నాఁడు. కుమారసంభవకావ్యమునఁ గూడ నీప్రేమను రతీమదనులయందు వర్ణించినాఁడు. రతీదేవిని భర్తృమరణమునకై వగచిన దెల్ల తద్ధేతుకమై వాటిల్లిన భోగవిచ్ఛేదమువలననే యని యామె విలాపాలాపముల

స్పష్టము. 2. కాళిదాసు వర్ణించిన రెండవరకపు ప్రేమను గృహస్థధర్మమని పేర్కొనఁ దగును. [The house-holders' love, dutiful love.] ఇది గృహస్థుఁడు తప్పక వహింపవలసిన యుదారభావమే కాని తుచ్ఛము కాదు. అపత్నీకునకును అపుత్రకునకును మానవత్వపూర్తి లేదని హిందూధర్మము. కావున మానవత్వపూర్తికై పత్నీపుత్రులతోడి దగు కౌటుంబికజీవనము విధింపఁబడిన దగుచున్నది. ఒక్కొక్క కుటుంబములోనివారు అన్యోన్యానురాగబద్ధులై యుంట భగవత్కుటుంబమగు నీవిశ్వములోని మన మెల్లరమును నట్లుంటకు మార్గదర్శకమై యున్నది. ఈయాంగ్లాభియుక్త వచనములం గనుఁడు: The life of the householder was religiously enjoined on every Aryan in the olden days. He learnt a necessary lesson in life by marrying and having children. Man meant man+wife+child. Matrimonial life adds sense of responsibility that raises man's moral level. Man as soon as he is wedded breaks the spell of isolation and begins to think more of his better half and his children than of his own comforts in life. It is in family life where he has to deny himself in ever so many ways that he learns the first lessons of unselfishness. Surely family life is the nursing ground for such loudable aspects of one's moral nature as regard for others, self-denial, self-sacrifice, unselfish devotion to the deserving one. Everyman is enjoined gradually to try to expand his love of wife and children into the love of his neighbours, city, country, nation and universe. prof. Mukherji says that the saints of India realized the Universal Soul through love and devotion. Swami Vivekananda:

Who loves all beings without distinction
He indeed is worshipping best his God."

AWAKENED INDIA, January, 1914.

ఇట్టి యీగృహస్థులప్రేమను కాళిదాసు రఘువంశమహాకావ్యమునను అభిజ్ఞానశాకుంతలనాటకమునను వర్ణించియున్నాఁడు. కుమారసంభవమున నీప్రేమను మేనకాహిమవంతులయందు వర్ణించినాఁడు. రఘువంశమున దిలీపమహారాజును ఇంద్రియార్థములయందుఁ దగులుకొనని వానినిగను వంశావిచ్ఛేదమాత్రాపేక్షిగను గవి వర్ణించినాఁడు. పెండ్లి యెందుల కనుప్రశ్నకు రఘువంశరాజుల పక్షమునఁ గవి చెప్పిన బదులు 'ప్రజాయై' 'సంతానముకొఱకే' అని. అదే ప్రశ్నకు మేనకాహిమవంతులవిషయమునఁ గాళిదా సిచ్చినజవాబు 'కుల స్వస్థతయే' 'వంశప్రతిష్ఠకొఱకు' అని. శాకుంతలమునను దుష్యంతుఁడు అడలినది సంతానవిచ్ఛేదమునకు, అలరినది సంతానప్రాప్తికిని.

3, కాళిదాసుని మూఁడవవిధంపుఁ బ్రేమను ఐకాత్మ్యమని యేని ఆత్మల నైక్యమనియేని చెప్ప నొప్పును. [Union of Souls: Spiritual Love: Divine Love.] ఇట్టిప్రేమ యపూర్వము, అనన్యాదృశము, అలోకసామాన్యము, ఉదాత్తతమము, ఆదిమదంపతీస్థితము. ఇందుం గూర్చి కీ. శే. డా. హరప్రసాదశాస్త్రిలవా రిట్లు ప్రశంసించిరి - **In the depiction of Parvati's love for Siva in the Kumara, Kalidasa reaches the highest height that love can reach in human conception. Love is here an absolutely divine sentiment and no passion. Parvati wants to be united to Siva, not a union of the flesh but a union of the spirit. Such an idea of lofty spiritual love is unknown in the literature of any country.**

Vol. 9, INDIAN HISTORICAL QUARTERLY,

కావుననే ఈశ్వరుని బతిగాఁ గాంక్షించుచుండిన పార్వతి కామమును వదలినట్టి దని చెప్పుట పొసఁగినది. పార్వతీప్రేమయొక్క యట్టి యుత్కర్షను స్పష్టపఱచుటకే కాళిదాసు మన్మథుని బలియిచ్చి తపస్సును

సాధనముగా నిబంధించినది. మన్మథుఁడు లౌకికప్రేమరసాధిదేవత. అతఁడు దేనికిం బనివడఁడో యట్టిప్రేమ యలౌకిక మనియు నతిలౌకిక మనియు నెఱుఁగనగును. మన్మథుని యుద్యమము విఫల మగుటయే కాక, యతఁడే దానికి బలి యగుటచే నతఁడు చెనకఁబూనుకొనిన మహేశుని జితేంద్రియతయు నిగ్రహమహిమయు స్పష్టమగుచున్నవి. మన్మథునికిం జొరరాని యాదేవునిచిత్తమున మొలకెత్తు ననురాగము పవిత్రతమమైన దని యేర్పడుచున్నది. తపస్సును సాధనముగాఁ జెప్పుటచేఁ బార్వతి సంపాదించుకొనిన యనురాగము యత్నాంతరాలభ్య మనియు, సౌందర్యాదిగుణసాపేక్షము కాదనియు, నన్యదురాప మనియు నేర్పడినది. ఈశుని దాస్యమే తనకు ధారికముగాఁ గల్గి తపించుచుండిన పార్వతికి నీశునిపైఁ బ్రాభవమును, ఈమె యెడ నీశునికి దాస్యమును దుదకు సిద్ధించినవి.

అద్యప్రభృత్యవనతాఙ్గి తవాస్మి దాసః
క్రీతస్తపోభి రితి వాదిని చన్ద్రమౌళౌ
అహ్నాయ సా నియమజం క్లమ ముత్ససర్జ
క్లేశః ఫలేన హి పునర్నవతాం విధత్తే V—86.

ఈశతాదాస్యముల నిట్లు విపర్యస్తములఁ గావించినట్టి గరిమ యాప్రణయమునకుఁ గల్గినది యది ఘోరమహాద్భుతతపఃఫలమగుటచేత.

VI

ఈశ్వరుఁ డిట్లు పార్వతికిఁ దన్నర్పించుకొనుటకు ముందామెం బరిశీలించిన తెఱంగు రోమహర్షణము. 1. ఆమె ప్రేమచేత శివుని యర్ధదేహమును హరించుననియు సవతులులేనిదై యాయనకు ఏకభార్యగాఁ గ్రాలుచుండు ననియు నారదునాదేశము. దేవముని యట్లానతిచ్చియున్నందువలనను, మంత్రసంస్కృతమైన యాహుతిని బొందుటకు అగ్నితప్ప కడమ తేజఃపదార్థములు తగనట్లే పార్వతిం జేపట్టుటకుఁ బరమశివుఁడు దక్క మఱియేవేల్పును తగనందువలనను, హిమవంతుఁడు

తనయకు నిండువయసు వచ్చినను మఱియొకని కీఁదలంపక యూరకుండెను. పార్వతికి వయసు మీఱుచున్నను బరమశివుఁడు వివాహము ప్రస్తావింపకే యుండెను. అట్లుండుట పార్వతీపర్వతుల యోరిమిం బరిశీలించుటకే. 2. వేడికోలు వ్యర్థమగునేమో యను జంకుచేత నద్రిరాజు వేడక యూరకుండఁగా నీశ్వరుఁడే తపస్సునకై హిమవత్సానుపుంజేరును. ఎట్టివారిని వివాహము ప్రస్తావింపనీయని తపోవ్రతియై యట్లు పజ్జ సేయుండుట వారి పరీక్షార్థమే. 3. అంతట నీశ్వర శుశ్రూషార్థము హిమవంతుఁడు నియమవతిని పార్వతిని జయావిజయలను నిరువురు సఖులు తోడుగా నియమించెను. తనసౌందర్యమునకును అస్ఖలితనిత్యకైంకర్యమునకును ఈశుండు వశుఁడగునని పార్వతి యెంచెను. కాని యామె తను సేవించుచుండుటకు ఒప్పుకొనియు శివుఁడామె తలంచినట్లు వటుఁడు గాక ధీరుఁడే యైయుండెను. ఆమె ప్రతిక్షణము నిట్లు తాత్కాలికముగ భంగపెట్టుటయు నొక పరీక్షయే. 4. ఈ లోఁగా దేవతలు పరమేశ్వరుని బెండిలి కియ్యకొలుపఁ గోరి యద్దేవుని మన్మథబాణములకు గుఱిసేయఁ దివిరిరి. ఈదురుపాయఫలితముగా మరుఁడు భస్మావశేషుఁ డగుటయేకాక తపఃప్రతికూలలగు స్త్రీల చెంతనుండరాదని ఈశ్వరుఁ డంతర్ధానమొందెను ఇట్లు దేవతలు నమ్ముకొని యుండిన స్మరబాణములను పార్వతి యాధారపడి యుండిన నిజ సౌందర్యమును రెంటిని వ్యర్థపఱచి పరమశివుఁ డింకను పార్వతి యేమి సేయునోయని పరిశీలించెను. 5 పార్వతి శివుని చిత్తము కఠిన మనుకొనక తన రూపమునే నిందించుకొని యీశ్వరుఁడు తపోలభ్యుఁడే యని తీర్మానించుకొని పిత్రనుజ్ఞాతయై తపమునకుఁ బూనుకొనఁగా ఈశ్వరుఁడొకపాటి తపమునకుఁ దత్కాంక్షితం బానఁగూర్పక యామె యేమి సేయునో పరిశీలంపఁ గోరెను. 6 అంత నామె శరీరసౌకుమార్యమును గణింపక తోయాగ్నిమధ్యవాస వ్రతాదిసనాథమగు కఠోరతప మారంభించెను. తమంతటఁ దాము రాలిన తరుపర్ణముల నాహారముగాఁ

గాని జీవించుచుఁ దపించుట మునివృత్తికిఁ బరాకాష్ఠగా గణింపఁబడు చుండెను. తపః కాలమునఁ బర్ణభక్షణము సైతము మాని యామె యపర్ణయను సార్థకనామము గడించెను. ఇంతటితోనేని ఈశ్వరుఁడు యథాస్వరూప మగపడక కుహనావటురూపమునఁ బొడసూపి పార్వతియెదుట శివుని కర మపకర్షించెను 7. ఆవటుదుర్వాదమునకుఁ బార్వతి పరమార్థభూతమగుసమాధానముం జెప్పి నిజేశ్వరప్రావణ్యమును జక్కఁగా ప్రకాశపఱచి, వాని యభినివేశమునకుఁ గినిసియు నిందింపక తొలంగి మూర్ఖు లసమాధేయు లను వివేకమును నిజక్షమాతిశయమును జూపెను. 8. ఇట్లు పరీక్షించి పరీక్షించి పరీక్షలలో మెఱుఁగులు తేఱిన యమేయప్రభావశాలినికి "నేఁటినుండి నేను నీదాసుఁడ" నని యీశుండుదన్నర్పించుకొంటయు నొకపరీక్షయే యాయెను. ఎట్లన వెంటనే తదంకము నధిష్ఠింపక జగజ్జనని పితృదత్తయయ్యే పరమేశ్వరుం బడయునదై యాస్వామి నందుల కియ్యకొలిపి అతనిని ప్రీతునింగావించి, పితృదత్తయై యాయనం జెందెను.

V11

ఈ కావ్యమున నాయికానాయకు లు పార్వతీపరమేశ్వరులు జగజ్జననీ జనకు లు. పరాత్పరులగు వారియంతటి యుదాత్తు లొరు లెట్లగుదురు ? ఇకఁను వారి కన్న నుదాత్తులగు నాయికానాయకులు ఏ వాఙ్మయమం దుందురు? కాళిదాసు వర్ణించి నట్టివి పార్వతీదేవి యొక్క కల్యాణగుణగణౌఘ మహార్ణవ శీకరపరమాణువులు కొన్ని —

1 అభిజాత్యము: హిరణ్యగర్భుని ప్రసిద్ధాన్వయమునఁ బర్వతచక్రవర్తికిని పితరుల మానసిక పుత్రికి మహర్షులకుసైతము మాననీయకు మేనకకును జన్మించినది; కడలి చెలికాఁడును పిడుగువలనసైతము వెఱపు లేని వాఁడు నగు మైనాకుని చెలియలు. 2 పరత్వము: పూర్వదేహమును యోగముచే విడిచి పునర్జన్మమునకు మేనకను జేరినది. కావున స్వాధీనములగు జన్మాదులు గలది. చరాచర విశ్వసుఖావహాజన్మదినము

గలది హవిస్సు అగ్ని కేవల ఈశ్వరునకే తగినది. అన్వేషింపనిది అన్వే
షింపఁబడునదియు నగురత్నము పవిత్రుఁడగు హిమవంతుని బవిత్రీక
రించునది. తపస్సుచేఁ దపస్వులను మించి యపర్ణ యాయెను. ఈమె
తపోవనము జగత్పావనము. మెకములకు జాతివైరముం బోకార్చి తరు
వులకు నైత మతిథిసత్కారసామర్థ్యమును గూర్చినది. హర శరీరా
ర్ధమును హరించినది. **3** సౌందర్యము: అలోకసామాన్యము, రతిదే
వికింగూడ లజ్జఁగూర్చునట్టిది, మన్మథుని నష్టవీర్యమును పునర్జీవించు
నది, సకలశుభలక్షణసంపన్నము. **4** తత్త్వజ్ఞానము: కుహనావటు
కృతదూషణములకుఁ బరమార్థభూతములగు సమాధానములిచ్చి,
అష్టైశ్వర్యు లని చతుర్దిగధిపతులను సరకు గొనక, సౌందర్యముచే
వశీకరింపరానివాఁడును, మన్మథాంతకుఁడు నగు పినాకపాణిఁ గోరి
నది. **5.** పాతివ్రత్యము: నియమవతియై ఈశుని కస్ఖలితనిత్యోపచా
రములు తాఁ గావించుచుండిన కాలమున నాదేవుఁడు మన్మథుం గూర్చి
తిరోహితుఁడు కాఁగా పార్వతి నిజసౌందర్యమును నిందించుకొన్నదే
గాని స్వామిచిత్తము కఠిన మనుకొనలేదు. తపఃకాలమునఁ గూడ విసు
గుచేనైనఁ బతిని నిందింపక, తచ్చరిత్రము, బాడుకొనుచుఁ గాలము
నిరీక్షించుచుండిన మనస్విని. **6.** ఉదాత్తత: పితృదత్తయయ్యే పరమశివుని
బొందఁగోరెను. అర్థకామములను వర్జించి ధర్మము నాచరించెను, అతి
థిదేవతగానుండెను. **7.** ప్రకృత్యుపాసనము: నిస్తంద్రయైన గిరీంద్రి
నందన తానె చిన్నచిన్న వృక్షములను ఘటస్తనపయస్సంచయములచే
వృద్ధినొందించెను. ప్రథమలబ్ధజన్మములగు వానినీఁది కూరిమిని
కుమారుఁడునైతము మరల్పలేఁడాయెను.

ఈకావ్యమున శివునియందును నివి వర్ణింపఁబడినవి—**1.** సార
మ్యము: తపఃఫలప్రదాత, బ్రహ్మవిష్ణ్వపరిచ్ఛేద్యప్రభావవిశేషుఁడు,
దిగీశసేవ్యుఁడు, అన్నిటికిఁ దాను పుట్టుకస్థానమై తన కెట్టి పుట్టుక
స్థానమును లేనివాఁడు, ఆదిమధ్యాంతరహితుఁడు. **2.** దివ్యప్రభావము:

స్వాంగసంపర్కముచే పొడబూడిదను సైతము పతితపావన మొనర్చు వాఁడు, ప్రసిద్ధనేపథ్యమును సంకల్పమాత్రముచే సంతరించిన యద్భు తానుభావుఁడు. ఆదేవునిం గూర్చిన యాథార్థ్యము దుర్జ్ఞేయము, యోగి యయ్యు భోగి, భోగి యయ్యు యోగి. ఆ స్వామిని దూషించు దూషకుని మాటల కాతని ప్రయత్నము లేకయు నివారింప రాకయు స్తుత్యర్థము కలుగును. **3.** సౌందర్యము: భువనమోహనము; పార్వ తికే తగినవాఁడు. **4.** వీర్యము:- త్రిపురాసురసంహారకుఁడు, విష్ణుదే వునకు నజయ్యుఁడగుతారకాసురుని కితని సిగయందలి చంద్రకళ యలభ్యము. ఇతని వీర్యాంశసంభవుఁడు కాక యన్యు లెవ్వరుఁ దార కుని గెల్వఁజాలరు. ఇతనిని జూచినంతమాత్రముచేతనే వశీకృత సర్వ లోకుఁడగు మన్మథుఁడు విగతవీర్యుఁ డాయెను. మనసుచేత సైతమెది రింపరానివాఁడు. **5.** ధీరత: వికారహేతువు లున్నను వికారమునకు లోనుగాక పార్వతిసేవ కంగీకరించినవాఁడు; ఇనుము సూదంటురాయికి లోఁబడునట్లితఁడు ఉమాసౌందర్యమునకు లొంగునని బ్రహ్మదేవుని యంతటివాఁ డనుకొనుటయు వెఱ్ఱియే యైనది. వసంతావిర్భావమున నితరయోగులు కలఁత నంది ప్రయత్నముచేఁ జిత్తవికారము నిరోధించి స్థైర్యము నార్జింపఁగా, పరమేశుఁ డించుకేని కలఁగక పరబ్రహ్మను సంధానవిష్ఠ వీడకుండెను. మదనుఁ డితనిని లోఁబఱచుకొనలేకపోవుట యటుండ నాయత్నమునం దన్నే కోలుపోయెను. **6.** ఉదాత్తత:-తప స్సున కమ్ముడువోయిన భక్తదాసుఁడు. సప్తర్షుల నెంతో యంత అరుం ధతిని సంభావించిన సర్వసముఁడు. హిమవంతునకుఁ బితామహునకును బ్రణతుఁడు.

V111

కాళిదాస దేశకాలపరిస్థితులు ఈగ్రంథమునం గొంతకుఁ గొంత కానవగుచున్నవి. వాని నింత పరామర్శించి ఈ వ్యాసమును ముగిం చెదను.

1. రాజకీయముగ: సప్తమసర్గలోని యోషధిప్రస్థవర్ణనమును, అందలి జనుల రాజానురక్తిని పురాన్తఃపురముల యేకకులోపమేయతను బట్టి చూడఁగా కాళిదాసుని దేశము సౌరాజ్యరమ్యమనియు నదియ ఉక్తవర్ణనలందుఁ బ్రతిఫలించుచున్నదనియు నెంచనగును. **2.** మతవిషయమున: బ్రహ్మవిష్ణుమహేశ్వర నామరూపము లొక్క భగవంతునివే యని కాళిదాసు బల్లగుద్ది చెప్పవలసియుంటం జూడఁగా నప్పుడును ఇప్పటివలె విష్ణువు దైవము కాఁడని శైవులును, శివుఁడు దైవము కాఁడని వైష్ణవులును పామరులై కలహించుచుండిరనుట యూహ్యమై యున్నది — 3. సాంఘికముగ- **(a)** తపోవర్ణనము, తపఃప్రభావవర్ణనము, నటువును వేదవిదాంవరుఁడని కీర్తించుట, దూషించునతనిం బార్వతి కినియుట, సప్తర్షులకు ఈశ్వరుఁడును హిమవంతుఁడును జూపిన గౌరవము — ఇవి విప్రులపూజ్యతను బ్రతిపాదించుచుఁ గాళిదాసు బ్రాహ్మణుఁడై యుండు ననియు, కావుననే వారి మాననీయత కాదర్శముల నొసఁగూర్చినాఁడనియుం దలఁపించుచున్నవి. **(b)** పార్వతీ మహిమాభివర్ణనము, అరుంధతీప్రశంస, మేనకాదేవిమతిసాచివ్యమును గొప్ప సేయుట- వీనివలనఁ గాళిదాసు సాధ్వీమతల్లులు లోకవంద్యలని యుపదేశించుటం జూడఁగా నాకాలముననను స్వార్థపరులు అజ్ఞానులు స్త్రీలను స్త్రీలై నంతమాత్రముచేతనే యగౌరవించుచుండిరా యని సందేహింపఁదగి యున్నది. **(c)** ఎందుఁ గాని మార్గదర్శకము లగు నియమము లెప్పుడుగలవో అప్పుడే తెలిసి వానిని బాటించువారును తెలియక వాని నతిక్రమించువారును ఉందురు. ఇట్టి పరిస్థితినే కాళిదాసు తన చుట్టును జూచుకొని లోకోపదేశకముగ నుండుటకై పరమేశ్వరుఁడు నైతము వివాహనిర్వహణమున నాచారము నణుప్రమాత్ర మేని దాఁటనట్లును పార్వతి ఘోరతపోలబ్ధుఁడగు నీశ్వరుని పితృదత్తయయ్యే చెందినట్లును వర్ణించి నట్లున్నది. **(d)** సన్న్యాసుల మైననే కాని ఘనత రా దనుభ్రాంతి పలువుర కప్పు డుండుటం జేసి కాఁబోలు గాళిదా

నాక్రాంతిం బాపను గార్హస్థ్యమును సప్తమసర్గలోఁ బెద్దఁజేసెను.

(e) మృతు లగు పతులతో సహగమనముఁ జేసిన సతులు లోకాంతరమున నా పతులతో గలసికొందురను నమ్మక మప్పు డుండెడి దని రతీసహగమనప్రయత్నప్రస్తానముచేఁ గవి సూచించినాఁడు. సహగమనము పతులతో సతులకే విహితము గాని సతులతోఁ బతులకుఁ గాదు. విహితము కాని సహగమనమునకు లోకాంతరమునఁ గలసికొనుఫలము లే దని కాళిదాసే రఘువులోఁ జెప్పినాఁడు.

ప్రమదా మను సంస్థిత శ్శుచా
నృపతి స్స న్నితి వాచ్యదర్శనాత్
న చకార శరీర మగ్నిసాత్
సహ దేవ్యా, నతు జీవితాశయా. VIII-౭౬.
పదితా కుత ఏవ సా పున
ర్భవతా నానుమృతాఽపి లభ్యతే
పరలోకజుషాం స్వకర్మభి
ర్గతయో భిన్నపథా హి దేహినామ్ VIII ౮౫

(f) కన్యఋతుమతియై యామరణము తండ్రియింట నుండనైన నుండవచ్చునే కాని యామె ననర్హుఁడగు వరున కీఁజెల్లదని మనుధర్మశాస్త్రము:—

కామ మామరణా త్తిష్ఠేద్
గృహే క న్యర్తు మ త్యపి
న చై వైనాం ప్రయచ్ఛేత
గుణహీనాయ కర్హి చిత్ IX-89.

పార్వతికి వయసు మీఱుచున్నను ఈశ్వరునికై వేచియుండిన గిరిరాజును సమర్థించు కాళిదాసు ప యుగధర్మము లాయుగమునకే యనునాఁటి పండిత విశ్వాసమును బ్రతిఫలింపఁ జేసిన ట్లెంచఁ దగును.

శివలీలావిలాసము.

ద్వితీయాశ్వాసము.



క. శ్రీరమణీరమణీయవి
హారనవాకార నీరజాతతనీలో
దార పరిలిప్తచందన
దోరన్తర యల్లవిభుని దొడ్డమహీశా !

వ. అక్కథకుండు శౌనకాదిమహర్షుల కిట్లనియె.

అయిదవలీల.

గీ. వినుఁడు సముచితముగ వివరింతు నిటమీఁద
నభవుఁ డవధరించినట్టిలీల
చంద్రధారణాఖ్యఁ జదురొందు నది జగ
ద్ధితవిధావితానచతురసరణి.

వ. ఒక్కనాఁడు దక్షప్రజాపతి చంద్రు రావించి నిజకన్యా సముదయంబులోన నశ్విన్యాదులగు నిరువదియేడ్వురు వామలోచన లతనికిఁ బెండ్లిచేసి సముచితంబుగా నిట్లనియె

క. సిరికి నిజస్థానంబవు
సరసుఁడవు సుధామయుఁడవు సత్కాంతి మనో
హరమూర్తివి శివకీర్తివి
పరిపూర్ణుఁడ వెల్లకళల భవ్యుఁడ వగుటన్.

క. ఇరువదియేడ్వురఁ గూఁతుల
వరుసన నీ కిచ్చినాఁడ వారల నెపుడున్
సరిగా మన్నించుచు శుభ
చరితంబున సత్యనిష్ఠ జరుపందఁగుఁగా.

ఉ. నావుఁడు శీతభానుఁడు మనంబున వేడ్క దలిర్ప దక్షు సం
భావనచేసి మీ రిటులు మన్నన నానతియిచ్చినట్ల నే
నీవనజాక్షులందఱఁ జరియించెద నంచుఁ బ్రతిజ్ఞ పల్కి యా
దేవులఁ దాను నాత్మవసతిస్థలి కేఁగె సుఖానుషక్తుఁడై.

క. చని యాచందురుఁ డందం
దనియక యాసతులతోడఁ దగవును సత్యం
బును మెఱయఁ గొంతకాలము
మనసిజతంత్రములఁ దేలె మానస మలరన్.

వ. అంత నంబుజముఖు లందఱయందును నమందచాతుర్య గుణరోహిణియగు రోహిణీకాంత యొక్కతెయ చంద్రునకుఁ బ్రాణ వల్లభ యయ్యె; నతండును గాముకతాపవశంబున సత్యధర్మంబులు విడిచి పాపకర్మంబున కొడిగట్టి యితరకామినులయెడ దుర్లభుండయ్యె; నిట్లు పతివిముక్తలగుచున్న తద్భార్య లిరువదియార్గురును నొక్క నాఁడు తండ్రిపాలికిం జని తమపరాభవంబు విన్నవించి పాలిండ్ల మీఁదఁ గాటుకకన్నీరు గారుకొన నక్కదుఃఖంబుల నేడ్చి రట్టియెడ

క. తనయాపరాధియగుచుం
దనయాడిన నాఁటి సరవి దప్పినశశిపైఁ
గనలుచు దక్షుఁడు నిప్పులు
కనుఁగొనలను నిండి కురియఁగా ని ట్లనియెన్.

ఉత్సాహ. నలినసంభవాదిసురులు నాతపఃప్రభావసం
కలితతేజమునకు వెఱచి కన్నుసన్న మెలఁగఁగా
జలజరిపున కిట్లు మదము సంభవించె నక్కటా
తలఁపఁడయ్యె నన్ను జడుఁడు తారతమ్య మెఱుఁగకన్.

క. ఇది యేఁటికి నను బోటికి
మది నునుపఁగ నిపుడయేని మానమదంబు
స్వదళించెద మామకకో
పదహనశిఖిశిఖలచేతఁ బాడఱి పోవన్.

వ. అని నిర్ణయించి చంద్రుఁ దలంచిన నతండును తత్క్షణంబ భయకంపమానమానసుండును, నితాంతచింతాభరపీడ్యమానుండును, నగుచు వచ్చిన నమస్కరించి వడ వడ వడంకుచున్నఁ జూచి, రేఁచిన యాగ్రహంబునఁ గటంబు లదర దక్షుండు భ్రుకుటీభయంకరాక్షుం డగుచు నతనితో ని ట్లనియె.

క. ఓరీ! దోషాకర! యిటు
దూరీకృతభయతఁ దగవు దొరఁగుచు నాకున్
వారక యవమతి దలఁచితి
వేరె కలరె దిక్కు నీకు వెస నే నలుగన్.

మ. అని దుర్వారసమగ్రరోషమునఁ దోయంబు ల్గరాబ్జంబునం
గొని, నానాఁటికి నొడి నొడి మిగుల న్ఘోరంపు దుఃఖాంబుధిం
దనియం దాపులఁగా మునుంగు మనుచు న్దక్షుండు శాపించెఁ జం
ద్రుని నానాభువనానురంజన విధాయాఢ్యప్రభాసాంద్రునిన్.

వ. ఇట్లభిశప్తుం డగుచుఁ గువలయాప్తుం డక్కడం గదలి యరిగి, తచ్ఛాపంబునకుం బ్రతివిధానంబు గానక దినదినంబునకుం బరిక్షయించుటఁ గరంబు కృశతనొంది కందిన యంగంబును నెడతెగని విచారభయంబును గల్గి సిద్ధాశ్రమంబున నిలిచి యనన్యసామాన్య నియమంబు నడుపుచు మహాపదలకు నుపసంహారణంబు శివస్మరణంబు గావునఁ దద్భంగి యంగీకరించి యి ట్లనియె.

క. పరమేశ భర్గ శాశ్వత
పరమోక్షవిధాన భువనవల్లభ వేదాం
తరహస్యవేద్య మాద్య
కరుణాపరతంత్ర నన్నుఁ గావు గిరీశా!

క. అవ్యయ యక్షర ద్వయ స
ద్భవ్య సదావ్యక్తరూప ఫాలాక్ష జగ
ద్దివ్యప్రభావశంకర
సేవ్య ననుం గావు మభవ శివ పాపహరా

క. భక్తజనలోల యీశ్వర
రక్త విరక్తాత్మ విశ్వరంజనలీలా
సక్త వివిక్త నిరంతర
శక్త ననుం గావు మభవ సర్వజ్ఞ హరా!

వ. అని మఱియు ననేక ప్రకారంబులగు దివ్యనామంబు లుగ్గడించుచు నహార్యంబగు స్వశరీరకార్శ్యంబునఁ గళామాత్రంబు చిక్కి చందురుండు జీవితనిరాశుండై యున్నసమయంబున నమృతమయస్ఫురణంబున మెఱయు తదీయకిరణంబులచేతిప్రోది లేక యోషధులు విఫలత్వ మొందుటంజేసి లోకంబులకుదుర్గతి గవిసి ముఖంబులు గొదువపఱుప బలహీనులగు నిర్జరులం దగిలి రాక్షసు లనేకవిధోపద్రవంబులు సేయఁదొడంగి రట్టియెడ, సమస్త రక్షణా (దురం) ధరుండగు నీశ్వరుండు దమదివ్యచిత్తంబునఁ జంద్రుదైన్యంబున నవధరించి తచ్ఛాంతికల్పనాచాతుర్యంబున,

మ. రజనీనాథునిపాలికిం బ్రమథవీరవ్రాతము ల్గ్రోల్వఁగా
విజయంచేసెను జంద్రుఁడత్తఱి శుభాభిఖ్యాతసందర్భపూ
తజటాజూటకిరీటపాటల విధాధారాభిషేకాభిర
మ్యజయల్లక్షణసూచితాశ్రితసరాగాత్మత్వసారంభుఁడై.

వ. ఇట్లు సన్నిధిచేసిన యీశ్వరునకు నున్నపాటన యుండి యయ్యుడు విభుండు జీవమాత్రశేషుండు గాన లేవలేక మ్రొక్కి, చేతు లల్లన నొత్తి మొగిచి నిలిచి.

చ. అభయము విశ్వనాథ యభయంబు నిరంజనతామనోహరా
యభయము దేవదేవ యభయంబు నిసర్గచిరుజ్జ్వలాత్మకా
యభయము ఫాలనేత్ర యభయంబు జగత్పరిరక్షణవ్రతా
యభయము భక్తలోల యభయంబు దయాపరిషిక్తమానసా!

ఉ. వాలిన యాపదవర్ణవము వచ్చినవేళ సుపర్వసంఘముల్
గాలిడ నెంతుఁ గానక బలంబఱి యూరక మున్గుచుండఁ బో
జాలిఁ బడంగనీక కడుఁ జాలి దయారసయానపాత్రలోఁ
దాలిచి దాని వెల్పఱచు దక్షుఁడ వీవకదయ్య శంకరా!

క. నినుఁ దక్క నితరశరణము
మనమునఁ బరికింప నెపుడు మామకభావం
బనుపమసాదరవీక్షణ
మునఁ జూడుమ యార్తి నింకఁ బొడ వఱకుండన్.

వ. అని మఱియుం బెక్కుదెఱంగులఁ గరంబుఁ గాని మెలుఁగునఁ బలుకుచందురునిం గనుంగొని యీశ్వరుండు వెఱవకు, నేఁ గలుగ నీకు నాపద లెక్కడివి, నీవు మదీయరూపభేదంబ వని తలంపక దక్షుచేసిన దురితంబు వానిక యుండుఁగాక యేను నీకళ యొకటి మదీయశిరంబునఁ దాల్పఁగలవాఁడ, దానఁజేసి భవదీయశరీరంబు

నకుం బదేనాళ్లు వృద్ధియు మీామామ యొసంగిన శాపఫలంబునం జేసి భవదీయశరీరంబునకుం బదేనాళ్లు హానియు సంఘటిల్లునవి యును నమరహితంబుగా నిచ్చితి నని యవధరించి యనంతర సమయంబున.

చ. అమ యనుపేర నింపలగునారజపీకరుసత్కళ ల్మనః
ప్రమద మెలర్పఁగా నిజశిరస్థలిఁ దాల్చెను శంకరుండు భ
క్తమధురుఁ డుల్లసత్కరవికాసజటాచయరత్నపద్మసం
గమనవహంసశాబకము కైవడి మై నది యుల్లసిల్లఁగన్.

క. ఆతూణచంద్రకళ చేఁ
జేతఃప్రియకరనిరూఢి శివుఁ డింపలరన్
నూతన విలాసలీలా
స్ఫీతంబగు మొగలిరేకు చెరిపిన కరణిన్.

వ. ఆసమయంబున హరి విరించి ప్రముఖబృందారకులు విస్మయప్రకర్షంబుగాఁ గల్పకపుష్పవర్షంబులు గురియుచు నరుదెంచి భక్తరక్షణకళాధురంధరుండగు కళాధరు నడుగులకుఁ బ్రణమిల్లి యంజలి ఘటించి, దేవా భవదద్భుతచరితంబు గొనియాడం దరముగాదు దక్షుండిచ్చిన దారుణశాపదహనంబునం జిక్కిన యీాకపటనాటక కల్పనసూత్రధారతం బ్రపంచంబు నడుపుచున్నాఁడవు. వేదాంత శుద్ధాంతమహాగృహంబుల విహరించు దేవసింహంబవు నీవు. నిన్ను నస్మదాదులు దెలియంగ నెంతవారు. మాయందుఁ బ్రసన్నుండవు గ మ్మనుచు బహుభంగులఁ బ్రస్తుతింప నప్పరమేశ్వరుండు వారలఁ గరుణావలోకనంబున నాదరించుచు నమృతాంశుని తోడ నింక నెమ్మది నీయధికారంబున కరిగి సుఖంబున నోషధులకుం బరివర్ధనంబు సేయుచుండు మని వీడ్కొలిపి నెయ్యంబునఁ జరించు మాటలాడి కమలాక్షపూర్వసుపర్వసంతతుల ననిపి

యున కూడఁ గదలి ప్రమథగణంబులు గొలువఁ గైలాసంబునకు విజ
యంచేసి యెప్పటియట్ల భాసిల్లుచుండె.

గీ. చంద్రధారణాఖ్యానమునఁ జదురు మిగులు
నీశ్వరునిలీల నిష్ఠమై యెవ్వరైన
వినినఁ జదివిన వ్రాసినఁ దనరు వారి
కభిమతార్థసంపదలెల్ల నబ్బుచుండు.

ఆ జ వ లీ ల.

గీ. వినుఁడు సముచితముగ వివరింతు నిటమీఁద
సభవుఁ డవధరించినట్టిలీల
వృషభవాహనాఖ్య విలసిల్లునది జగ
త్ప్రాతసన్మహత్త్వపూర్ణ మగుచు.

వ. ఉత్తమమహాపురుషుండగు ధర్మపురుషుం డభవుఁ గుఱించి పెద్ద
కాలంబతిఘోరనిష్ఠ నతిదుష్కరతపంబు సలుపుచున్న సమయంబున

సీ. సర్వబహిఃప్రదేశంబుల నొకరుండ
వివిధసత్తామాత్ర వెలుఁగువాఁడు
వేదశిరోగృహవీథుల నొకరుండ
నిఖిలసంవిద్భాగి నిలుచువాఁడు
సనకాదిమునియోగిమనముల నొకరుండ
యానందమయలీల నలగువాఁడు
తత్తత్ప్రదేశభూతంబుల...... ...
యలఘు మాయాశక్తి వెలుఁగువాఁడు

గీ దేవదేవుండు శ్రీమహాదేవుఁ డతని
భక్తివిశ్వాసముల కాత్మఁ బరిధవించి

రభయావరదానముఖ్యచిహ్నములతోడ
దయదలిర్పంగ వచ్చి ప్రత్యక్షమయ్యె

క. పెన్నిధి యాగ్రమహీస్థలి
సన్నిధి చేసినదరిద్రుచాడ్పున సతఁడు
న్నిన్నందు సంతసంబున
సన్నగముందిరువి విన్మలాంఘ్రుల కెరఁగెన్.

వ. ఇట్లు ప్రణమిల్లి యంజలి ఫాలపట్టికం గదియించి.

ఉ. ఆరసిచూడఁ దావకపదాంబుజసేవ సమీపలబ్ధమం
దార ముదాపరికాశనవిధాన ముదారము గొంగునందు బ
గారము మోక్షసంపద కగారముఁ గామ్యధనంబులిడ్డ భం
డారము జన్మపాదపకుఠారము భక్తులకు న్మహేశ్వరా!

ఉ. దక్షిణవామగాత్రములఁ దామరసాసనునిం జనార్దనుం
దక్షిణతావిజృంభణము తద్దయుఁ జేర సృజించి సృష్టిసం
రక్షణసత్ప్రభుత్వము గరంబు దిరంబుగ వారి కిచ్చి సా
రక్షణయుక్తలీల దనరం దనరారుదు నీవు శంకరా!

వ. అని మఱియువివిధభంగులంబ్రస్తుతివాక్యముఖరుండగు ధర్మపురుషు
ననుకంపదిలకింపఁబ్రసాదరససంపదనభిషేకించుచు నమ్మహేశ్వరుం
డతనితోడ వినుము నీవు నాయంశభేదంబవు, సకలభువనసంచ
యంబులకు నాధారభూతంబుగా నిన్నిట్లు ప్రభావంబునఁ గల్పించి
నాఁడఁ, దరిగింప నొక్కింతయు మనలోపల వేఱులేదు. మఱి
యెద్దిగోరి యీదృశంపుఁదపంబు సలుపుచున్నాఁడవు. అడుగు మ
య్యభిమతంబు విత్తంబుగా నలవరింతు; ననవుడుఁ గుతూహ
లంబున.

గీ. ధర్మపురుషుండు గ్రమ్మఱఁ దత్పదాంబు
జాతముల భూతలంబునఁ జాగి మ్రొక్కి-
ఫాలమున రెండుచేతులు గీలుకొల్పి
వినయభర మొప్ప నిట్లని విన్నవించె.

క. నీవాహనంబు నగుచు
న్నేవాతత్పరత గలిగి చిత్తం బలరం
దేవా చరింప నేఁడుకి
భావాంతరసరణి నొందు బాయుదు నాకున్.

క. ఏతద్వర మొక్కటి యిమ్మను
నాతతసదయాత్మశీల ! యలవడనిమ్మం
చాతఁడు మ్రొక్కినఁ బ్రీతిం
జేతఃప్రమదంబు మెఱయ శివుఁ డిట్లనియెన్.

గీ. విశ్వమయుఁడ నేను విశ్వంభరుఁడ వీవు
గలుగు నిక్కువంబుగాఁగ మనకు
కడఁక వాహివాహకత్వంబువిధమును
నిర్మలప్రభావ ధర్మదేవ !

వ. ఇట్లు గావున నీవు సురభి మొదలుగాఁ గలుగు దివ్యగోవులకు భర్త వగుచు వృషభరూపంబు ధరియించి మాకు వాహనంబవు గమ్ము; నీకు నణిమాదులగు నెనిమిది సిద్ధులు మత్సామీప్యంబును సారూప్యంబును నిచ్చితి; ననియె నప్పుడు—సముదీర్ణప్రభావపరిపూర్ణ సుధాకరణ ముదాకరణకల్యారవళి మదాభదస్యదరీదృశ్యమానుం డును, సదవష్టంభగుంభనపట్టఘురట్టఖురఖురపుట ప్రకటన నరీనృత్య మానుండును, సాంద్రమహేంద్రనీలరుగ్జాలవిశాలకచవికచగుణాల వాలవిజృంభమాణుండును, కైలాసగండశైలాభచండకుకుర కల కంఠసందర్భదరీదృష్యమానుండును, నగణ్యలావణ్య రససింధుబం

ధుర తరంగాడంబరాలంబగణకంబళజరీహ్యాష్యమాణుండును, నన కల్పకల్పావసానపవమాన కక్ష్యాలక్ష్యవిలాసి విశ్వాసనపరిహ్యాష్యమాణుండును, నై ధారాధరసముత్కరంబునుంబోలె పుష్కరావర్త కీర్తనీయంబై, రాకాశశాంకమండలంబునుబోలె సులభలక్షణీప్రేక్షణీయంబై, తుహినమహీధరంబునుంబోలె శివాధిరోహణోచిత విధారమణీయంబై, రసాతలంబునుంబోలె నక్షుద్రచక్షుశ్శ్రవఃకమనీయంబై, తారాకాలంబునుంబోలె సుగ్రీవానందనీయంబై, యామ్నాయసముదయంబునుంబోలెనవక్రమవదక్రమనిరూప్యంబై, సత్త్వబంధనిబంధనంబునుంబోలె జనితమహాధ్వవిభావనీయంబై, పారావారంబునుంబోలె ననంతసత్త్వసేవనీయంబై, విచిత్రాలంకారంబునుంబోలె చిన్మయాకారంబునుం గలిగి యనేక సహస్ర యోజనంబుల పొడవునం దనరెడు వృషభవల్లభుండయ్యె. నయ్యెడ ననూనప్రణయంబున,

ఉ. రాజితభూధరేంద్రశిఖరం బధిరోహణ మాచరించు వి
భ్రాజితశారదాభ్ర మనుభంగిఁ బటీరతుషారమల్లికా
రాజవిచిత్రవర్ణరుచిరంబగు నవ్వృషభంబు నెక్కి య
వ్యాజవిభూతిమై శివుఁ డుదంచితనిర్మలమూర్తిశాలియై.

క. జలజాక్ష జలజగర్భా
దులు తత్సమయంబునం గుతూహలభావం
బుల వచ్చి యవ్విభుని యం
ఘ్రుల కెరఁగిరి నిజకిరీటరోచులు నిండన్.

వ. ఇట్లు ప్రణామంబు లాచరించి నిలిచి.

క. శ్రీధామం బగుచుఁ దనరు
నీధర్మము వాహనముగ నిజసరణి సుజ

త్యేధుండగు నినుఁ గాంచుట
నోధూర్జటి మేము పుణ్యయుక్తుల మెందున్.

చ. రవి శశిమార్గరోధమునఁ బ్రాణుని హీనుని గూర్చి కుండలిం
బ్రవిమలభక్తి మేల్కొనినభావము మధ్యమహాంధమార్గతం
దవులు వడంగ నేకతమ తద్దయు నిర్మలబుద్ధి మానిపుం
గవు లనయంబు హంస మని కాంతురు నిన్వృషభేంద్రవాహనా!

వ. అనుచు బహుభంగులఁ బ్రస్తుతింప నమ్మహేశ్వరుండు వారలం
బ్రసాదమధురావలోకనంబున నాదరించుచు నపూర్వతావిరాజ
మానంబగు వృషరాజయానంబునం దనచిత్తంబు ప్రమోదాయు
త్తంబుగా నక్కడఁ గదలి నిజాధివాసంబగు కైలాసంబునకు విజ
యంచేసి యథోచితవర్తనంబుల విహరించుచుండె.

గీ. వృషభవాహనాహ్వయమున వెలయునట్టి
యీసదాశివులీల సమిద్ధసరణి
వినినఁ జదివిన వ్రాసిన జనుల కొదవు
నలఘుతరధర్మలాభంబు లహరహంబు.

ఏడవ లీల.

గీ. వినుఁడు సముచితముగ వివరింతు నిటమీఁద
నభవుఁ డవధరించినట్టిలీల
యది దనర్చుచుండు నవనిభృంగి ప్రసా
దాహ్వయమునఁ గలిగి యంద మగుచు.

చ. వెలయు నధీతసాంగబహువిశ్రుతవేదుఁడు నిత్యసత్యసం
కలితమనోజ్ఞభాషణనికామవినోదుఁడు పాపసక్రమ
స్ఖలిత మహాతపశ్చరణసంస్కృతవేషుఁడు శంకరార్చనా
త్యలఘుగుణప్రమోదుఁడు శిలాదుఁడు నాముని యొక్క డుర్వరన్.

క. భృంగి యనుపేర నిర్మల
భంగివ్రతుఁ డతని కొప్పుఁ బ్రభవించె సుతుం
డంగీకృత శివసేవా
మంగళసంగాంతరంగమహితుం డగుచున్.

క. నంది యనంగా మఱియు న
నిందితుఁ డాత్మజుఁడు సతతనిర్మలబోధా
స్పందిత శివభక్తిరస
స్యంది హృదయపంకజుండు సంభవ మొందెన్.

వ. ఆతనూజు లిర్వురయందు

సీ. హరుని కర్పణముసేయనిపదార్థావలిం
దలఁపుననైన నంటని ప్రతిజ్ఞ
హరుఁ దక్క నవుల నెవ్వరిని వేలుపులఁగా
మఱపుననైన నమ్మని ప్రతిజ్ఞ
హరపదాంబుజయుగ్మ మనయంబు తలఁచుట
నగవులకైన మానని ప్రతిజ్ఞ
హరు నగరంబున కాదట నేఁగుట
కలలోన నైన దొఱఁగని ప్రతిజ్ఞ

గీ. మనసలె నిట్లు వీరమాహేశ్వరాచార
సారమార్గసంప్రచారకలన
పూర్ణపుణ్యగణ్యబోధక్రమాగాధ
సదమలప్రభావసంగి భృంగి.

ఉ. ఆడుఁ బినాకిసన్నిధి నవాభినయంబులు మీఱ నిచ్చలుం
బాడు మహేశులీలలుఁ బ్రబంధవిధానములం ఘటించుచుం
జూడఁడు శంభుతత్త్వగతి చొప్పడఁ జెప్పని శాస్త్రపద్ధతుల్
గూడఁడు రుద్రసేవలకుఁ గొల్లనిపందల నాతఁ డెన్నఁడున్.

సీ. ఒకవేళ చతురవేదోక్తమార్గంబున
శివసూక్తపఠనంబు చేయుచుండు
నొకవేళ నలఘుశాస్త్రోక్తమార్గంబున
శివపదస్మరణంబు సేయుచుండు
నొకవేళ నుపపురాణోక్తమార్గంబున
శివమంత్రజపములు సేయుచుండు
నొకవేళ వితతకల్పోక్తమార్గంబున
శివలింగపూజలు సేయుచుండు

గీ. కెలంకు నొకవేళ నితిహాసకథితసరణి
శివమహాకథాకథనంబులు సేయుచుండు
గరిమ నొకవేళ వృథయును గాంగనీక
విహితనిష్ఠాగరిష్ఠతామహితుఁ డతఁడు.

వ. ఇట్లు త్రిలోకసారంబగు శైవసదాచారంబు గలిగి దారుణతపంబు సలుపుచుండ ననేక దివ్యవర్షవ్రాతంబు లయ్యె; నంత నొక్క సమయంబున.

సీ. ఏవేల్పుకింకరు లెల్ల వేలుపులును
నేవేల్పునకుఁ బ్రతి యెన్నఁబోల
దేవేల్పు భజియింతు రెల్లయోగీంద్రులు
నేవేల్పునకు ధర్మ మెక్కిరింత
యేవేల్పు సంస్తుతు లెల్లవేదంబులు
నేవేల్పునకుఁ బర మెఱుఁగఁ గూడ
దేవేల్పు తర్కించు నెల్లవేదంబులు
నేవేల్పునకు ముక్తి యాని క్రీడ

గీ. యరయ నేవేల్పుమూర్తి లీయఖిలజగము
నిపుడు దాఁగాచుచున్నది యిద్ధమహిమ
దనర నావేల్పులీల ప్రత్యక్షమయ్యె
నభవుఁ డాతనిభక్తికి నాత్మ మెచ్చి.

గీ. ఇట్లు ప్రత్యక్షమగుటయు నీశ్వరునకు
వినయసంశ్రితమతి భృంగి వినుతిచేసె
తత్పదాంబురుహంబులదండఁ దనదు
మస్తకము నాత్మ భృంగాయమానముగను.

వ ఇట్లు ప్రణమిల్లి యంజలి రచియించి.

క. సత్యజ్ఞానానందమ
యాత్యలఘుశరీర యక్షరాద్వయతీల
ప్రత్యయ నానాక్రమ శుభ
భృత్యమలవిహార దివ్యపుణ్యప్రభావా!

తరల. జయ పినాకమహాధనుర్ధర జన్మసంసృతిదూర్ధరా
జయ లలాటతటస్థలోచన సర్వధర్మవివేచనా
జయ శిఖాశ్రయశస్త్రభూషణ సత్కృపాగుణభూషణా!
జయ వృషాంక శివా యనశ్వర శర్వ శంకర యీశ్వరా!

క. అవ్యయ యతర్క్య యవిరళ
దివ్యయమేయప్రభావ దేవ నితాంతా
ప్రవ్యక్తాత్మవిధాయక
నవ్యామ్నాయాంతవిహరణప్రవర హరా!

వ అని మఱియు వివిధప్రకారంబులం బ్రస్తుతించిన భృంగిరిటిమనంబునం గలుగు నిజాంఘ్రిభక్తివిభవంబునకుఁ బరిణమించి వరంబు వేడుమని యామహేశ్వరుం డవధరించినఁ బునఃప్రణతుండును, ధృతాంజలినిటలస్థలుండును నగుచు నతండు.

తే. దేవదేవ! యిట్లు దేవర నాకుఁ బ్ర
త్యక్షమగుటచేఁ గృతార్థతముఁడ
నైనవాఁడ మున్ను నైనను నింక నీ
యవధరింపు మొక్క యాచితంబు.

క. తినునపుడు నిలుచునపుడును
గనునపుడును నిద్ర మేనఁ గదిసినయపుడున్
మనినపుడు నెల్లయపుడును
నినుఁ దలఁచఁగనిమ్ము నాకు నిపుణత నీశా!

క. జననియు జనకుఁడుఁ జుట్టం
బును విద్యయు సఖుఁడు నర్థమును మఱి సర్వం
బును నీవు నాకు నెప్పుడు
నినుఁ దక్కఁగఁ బరుని నెఱుఁగనేర మహేశా!

వ. అని విన్నవించుటయును శంకరుండు ప్రసన్నరసతరంగితం బగువీక్షితంబు లతనిమీఁద నిగుడించుచు నీకు నీయభిమతంబు నిసర్గసిద్ధంబు గావునఁ బునరుక్తంబుగా వాక్రువ్వం బనిలేదు. మావలన నీ వసాధారణభక్తుండవు, ననురక్తుండవు నగుటఁ గామరూపకామగమనంబులు గలిగి మత్సకాశంబున నిలిచి నిర్మలోపదేశంబులు నడుపుచు నాకు నెన్నండు ప్రసాదపాత్రంబుఁ బరమపవిత్రంబును గమ్ము, చనుదెమ్ము రజతాచలంబున కనుచు నతనిఁ దోడుకొని నిజస్థానంబునకు విజయంచేసె; నది మొదలుగా నమ్మహానుభావుండు.

క. ఏకశివభక్తిసేవా
ప్రాకట తాత్పర్యధుర్యభావమున నిజ
శ్లోకము నితాంతచరితా
శాకంబుగ మెలఁగుచుండె సంచితభక్తిన్.

క. భృంగిప్రసాద సంగతకథ
భంగీకరణముగ వినుచు భవపాశ ఘనుల్
సంగతి విడిచను జదివిన
వాం గలుగు శ్రేష్ఠవస్తు సాత్కసిద్ధుల్.

ఎనిమిదవ లీల.

గీ. వినుఁడు సముచితముగ వివరింతు నిటమీఁద
సభవుఁ డవతరించినట్టిలీల
నఖిలు మిగుల నడియు నందివాహనదాహ్వ
యంబు గలిగె బుధులు సన్నుతింప.

వ. శిలాదసుతుండగు నంది మున్నుండిన తపోవ్రతశీలంబు భావంబునఁ దక్షిణోత్తర శ్రీపర్వతపార్శ్వభాగంబున కరిగి యక్కడ నొక్కెడ నిలిచి యకంపానుకంపాసంపన్నమనోహరుండును, గోమలప్రభావహిమహిమానమానసరాజకళాశేఖరుండును, దాక్షాయణీకటాక్ష మధురవీక్షణ మధుకరాసారవిందాయమానముఖసుందరుండును నగునీశ్వరుఁ దలంచుచుఁ గరిష్ఠనిష్ఠాభరణంబుగా నియమాచరణంబునకుం దొడంగి యంగీకృతజలకణాశనంబున దివ్యసహస్రవర్షంబు గడిపి, మఱియు వాయుభోజనంబునను నిరాహారప్రసాదంబుననుంగా నంతియకాలంబు జరిపి వెండియుం జరమఘోరప్రకారంబునఁ బంచాగ్నిమధ్యంబునను, నివాసరహితపరిదేశంబునను నాకంఠప్రమాణజలాంతరంబునను నుండుచు నవ్వటియు నన్నియేండ్లుపుచ్చి, కుదియసి తాత్పర్యధుర్యత విలసిల్లు సమయంబున.

సీ. నిండి తొలంకసి నిజతేజ మావాల
సలిలంబుగాఁ జాల నెలమి మిగిలి
కడు నిడువులును నోగలు నగు బాహువుల్
శాఖలుగా వింతచదురు మిగిలి

ఆంధ్రసాహిత్యపరిషత్తు - ప్రతిష్ఠాపకులు.

శ్రీ శ్రీ మహారాజా రావు వేంకటకుమారమహీపతి సూర్యారావుబహద్దరువారు పిఠాపురం మహారాజావారు, పరిషద్యావజ్జీవాధ్యక్షులు.

శ్రీ శ్రీ వేంకటగిరి మహారాజావారు.

శ్రీ శ్రీ బొబ్బిలి మహారాజావారు.

ఉద్ధారకులు.

శ్రీ రాజా వేంకటాద్రి అప్పారావుబహద్దరువారు-ఉయ్యూరు జమీందారువారు.

అధ్యక్షులు.

సాహిత్యవిశారద, కాశీభట్ల సుబ్బయ్యశాస్త్రిగారు.

కార్యదర్శులు.

కిడాంబి రాఘవాచార్యులుగారు, ఎం, ఏ., బి. ఎల్.

వింజమూరి వెంకన్నపంతులుగారు, ఎం. ఏ., (సహాయకోశాధ్యక్షులు)

కార్యనిర్వాహక సభాసభ్యులు.

శ్రీ దివాన్ బహద్దర్ కొమ్మిరెడ్డి సూర్యనారాయణమూర్తినాయుడుగారు.

(కోశాధ్యక్షులు)

,, పిల్లారిశెట్టి రంగబ్రహ్మరావునాయుడుగారు.

,, కోటా శివనాథశాస్త్రిగారు.

,, కొమ్మిరెడ్డి కేశవరామమూర్తినాయుడుగారు, బి. ఏ.

,, వెంపటి రామబ్రహ్మముగారు.

,, నిడుదవోలు వేంకటరావుగారు, ఎం. ఏ.

,, ఏలేశ్వరపు వెంకటరమణసుబ్బారావుగారు, బి. ఏ., బి. ఎల్.

,, ప్రతివాది భయంకరం పార్థసారథిగారు, బి. ఏ., ఎల్. ఎల్. బి.

,, కుందూరి ఈశ్వరదత్తుగారు, బి. ఏ.

,, కేశవరపు కామరాజుగారు.

,, వేదుల శ్రీరామచంద్రకీర్తిగారు ఎమ్. ఏ. (ఆనర్సు)

,, వెంపరాల సూర్యనారాయణశాస్త్రిగారు.

శ్రీ సూర్యరాయాంధ్ర నిఘంటువు.

చతుర్థ సంపుటము.

శ్రీ పిఠాపురము మహారాజావారి ధనసహాయముచే రచియింపఁబడుచున్న పెద్దనిఘంటువులోని రాయల్ సైజు 1000 పుటలుగల ప్రథమ సంపుటమును, 955 పుటలుగల రెండవసంపుటమును, 980 పుటలుగల మూఁడవసంపుటమును, 950 పుటలుగల చతుర్థసంపుటమును, ముద్రితములై విక్రయమునకు సిద్ధముగానున్నవి. ఇందు ప్రథమసంపుటమున అకారము మొదలు, ఔకారము వఱకునుగల యచ్చులాదియందుఁగల సంస్కృతాంధ్రశబ్దములన్నియుఁ గలవు. రెండవసంపుటమున 'క' మొదలు 'ఙ' వఱకుఁగల శబ్దములును, తృతీయసంపుటమున 'చ' మొదలు 'తృ' వఱకుఁగల శబ్దములును, చతుర్థసంపుటమున 'తె' మొదలు 'న్ర' వఱకుఁగల శబ్దములును గలవు. ఇదివఱకున్న నిఘంటువు లన్నిటికంటె నిది సర్వవిధముల నుత్తమమయినది. ఈపుస్తకమును రచియించుటకు ముద్రించుటకు విశేషద్రవ్యముపట్టినను ధనవంతులకేగాక జనసామాన్యమునకుఁ గూడ లభ్యముగా నుండవలయు ననుతలంపుతో నీ క్రింది వెలలు నిర్ణయింపఁబడినవి. ప్రథమసంపుటము సాదాప్రతి వెల రు 5 లు, మేలుప్రతి (Art Paper) రు 7 లు, ద్వితీయసంపుటము సాదాప్రతి రు 4 లు, మేలుప్రతి రు 5 లు, తృతీయసంపుటము సాదాప్రతి రు 4 లు, మేలుప్రతి రు 5 లు, చతుర్థసంపుటము సాదాప్రతి రు 4 లు, మేలు ప్రతి రు 5 లును.

Printed by N. Achutaramiah at the Cocanada Printing Works Cocanada, and Published by K. Raghavacharyulu, Secretary, Telugu Academy, Cocanada.

శ్రీ

ఆంధ్రసాహిత్యపరిషత్పత్రిక

కాకినాడ.

రెండు నెలల కొకసారి ప్రకటింపఁబడును.

(Journal of the Telugu Academy.)

సంపుటము. ౩౫. { వ్యయ ఆశ్వయుజ - ఫాల్గునములు } సంచిక ౪-౬



కాకినాడ:

పరిషత్కార్యాలయమునఁ బ్రకటింపఁబడినది.

చందా, పోష్టువ్యయములతో సంవత్సరమునకు రు 3-౦-౦.

1946 — 1947

విషయసూచిక.

శ్రీ

ఆంధ్రసాహిత్యపరిషత్పత్త్రిక.

కాకినాడ.

(Journal of the Telugu Academy.)

సంపుటము ౩౨ | వ్యయ [illegible] - ఫాల్గునము | సంచిక [illegible]

శ్రీ వృభల సుందరరావు భవనప్రవేశమహోత్సవము

సిరాజు నివేదిక.

ఆంధ్రుల నెల్లర నేకముఖముగఁ గూర్చునది యాంధ్రభాషయే. జాతిజీవనము సంస్కృతియు వాఙ్మయమునఁ బ్రతిబింబితమగుచుండును. ఆంధ్రజాత్యౌన్నత్యమునకు, భాషాభివృద్ధియు వాఙ్మయసేవయు ముఖ్యమని గుర్తించి, వంగీయసాహిత్యపరిషత్తు మున్నగు సంస్థల నాదర్శముగఁ గొని శ్రీ జయంతి రామయ్యపంతులుగారు 1911 వ సంవత్సరమున మద్రాసునగరమున, కందుకూరి వీరేశలింగము పంతులుగారు, వేదము వేంకటరాయశాస్త్రిగారు, కొమఱ్ఱాజు లక్ష్మణరావు పంతులుగారు మున్నగు పండితులయొక్కయు, విద్యాభిమాను లగు శ్రీ పీఠికాపుర, బొబ్బిలి, వేంకటగిరి సంస్థానాధీశ్వరులయొక్కయు సాహాయ్యముతో నాంధ్రసాహిత్యపరిషత్తును స్థాపించిరి. శ్రీ శ్రీ శ్రీ పీఠికాపురాధీశ్వరులు మొదటినుండియుఁ బరిషత్తునకుఁ బట్టుగొమ్మలై, స్థాపనసమయమున విరాళముల నొసంగుటయేగాక, ఆంధ్రనిఘంటు

సర్వాస్త్రములను నగు ధనవ్యయము నంగతియు భరించుచున్నారు. 1925 వ సంవత్సరమువఱకుఁ బరిషత్కార్యస్థానము మద్రాసునగరమున నద్దె యిండ్లలో నుండినది.

మద్రాసునుండి యాంధ్రదేశమధ్యమున నొక నగరమునకు మార్చుట యావశ్యకమని తలంపఁబడి 1925 లో నీకార్యాలయము కాకినాడకు మార్పఁబడినది. ఆంధ్రప్రభువు లగు శ్రీ శ్రీ శ్రీ పిఠాపురము మహారాజావా రుచితముగఁ బరిషత్కార్యస్థానమునకు భాండాగారమునకు నొసంగిన భవనమున నేఁటివఱకు నెలకొల్పఁబడియున్నది.

పరిషత్తు నానాఁటికి వృద్ధిఁ జెందినది. యయిదువేల తాళపత్త్రగ్రంథములను, ఐదు వేలకు మించిన ముద్రితగ్రంథములను సంగ్రహించినది. దినదినాభివృద్ధిఁ జెందుచున్న భాండాగారమునందలి ముద్రితాముద్రితగ్రంథములకుఁ దగిన స్థలము లేకపోవుటచేతను, పరిశోధకులకు, పండితులకు గ్రంథపరిశోధన మొనర్చుటకు, ప్రశాంతము, నిర్మలము, విశాలము నగు వసతి లేకపోవుటచేతను మిక్కిలి యిబ్బంది కలుగుచుండెను. గాలియు వెలుతురును దుర్లభమై బీరువాలు క్రిక్కిఱిసి యుండెను.

అనుకూల మగు స్థిరావాసము నిర్మింపవలె ననుకోర్కె సఫలము కాకుండఁగనే పరిషత్స్థాపకు లగు శ్రీ జయంతి రామయ్య పంతులుగారు కాలధర్మ మందిరి. విదుషీమణియు, త్యాగినియు, మహాశయురాలు నగు శ్రీ ప్రభల వేంకటసుబ్బమ్మగారు పరిషత్తునకుఁ గల లోటుఁ దీర్ప సంకల్పించి నయాచితముగనే తన సోదరికుమారుఁ డగు శ్రీ చివుకుల నారాయణమూర్తిగారిచేతను, మా కార్యాలయ ప్రధానోద్యోగి యగు శ్రీ చిలుకూరి పాపయ్యశాస్త్రిగారిచేతను బరిషత్కార్యనిర్వాహకవర్గమువారికి భవననిర్మాణ ముత్తమ మని శుభసందేశ మంపిరి. అంతటఁ బరిషదధ్యక్షులు, కార్యదర్శులును, గొందఱు

కార్యనిర్వాహకసభ్యులును శ్రీ వెంకటసుబ్బమ్మగారిని సందర్శించి తమ కృతజ్ఞతాపూర్వకవందనము లర్పించిరి. వీరల నాదరముతో సత్కరించి, యమితానందముతో నాలువేలరూప్యముల ప్రావిన్షియల్ బ్యాంక్ మద్రాసు బ్యాంక్ డిబెంచరుపత్రముల నిచ్చి యాపత్రముల విక్రయించి పరిషద్భవనమును సమర్థకర్తగానైన శ్రీ. శే. ప్రభల సుందరరామయ్య, బి.ఏ., బి.ఎల్., గారి చేరట నిర్మింపవలసిన దని వారు కోరిరి. ఆ పత్రము లిచ్చునపుడే,

"[illegible] వచ్చుంగాక లేమి వచ్చుంగాక, [illegible] గాక, మాటదిరుగ లేరు మానధనులు."

అని యీమె చదివిన పద్యరత్నము నిరంతరము మా చెవులం బ్రతిధ్వనించుచునే యున్నది.

ఆ పత్రములు పరిషత్తుపేర మార్చి విక్రయించుటకుం గొంత కాలము పట్టినది. తుదకు శ్రీ [illegible] శ్రీనివాసకోనేటిరావుగారి సాహాయ్యమున రు 5460 లకు విక్రయింపఁగలిగితిమి. స్థలాన్వేషణమునకుం గొంతకాలము గడచిపోయినది. మా కార్యనిర్వాహకసభ్యులగు శ్రీ దివాన్‌బహద్దరు కొమ్మిరెడ్డి సూర్యనారాయణమూర్తి నాయుడుగారి నర్థించి రు 2750 లకు స్థలప్రదేశమును గొంటిమి. వారు దయతోం గ్రయధనమునుండి రు 500 లు తగ్గించి మాకు విక్రయించి నందులకు మేము వారికిం గృతజ్ఞులము. ఇంజనీయరు శ్రీ చల్లా కామేశ్వరరావుగారు గృహనిర్మాణమునకు వలయు ప్లానులను వ్రాసి యిచ్చి కట్టడపుం బనిని స్వయముగం బరిశీలించుచు మాకు మిక్కిలి తోడ్పడిరి. పునాదులు పూర్తియై కట్టడములు కొంతయెత్తునకు లేచునప్పటికి ధవళేశ్వరమునుండి విచ్చేసి శ్రీ వెంకటసుబ్బమ్మగారు పరిస్థితుల నెల్ల స్వయముగ విమర్శించి మరల రు 3080 ల నిచ్చి యుద్ధకారణమున విపరీతముగ ధరలు పెరిగినందులకు జంకవల దనియు, భవననిర్మాణ మాంగ

కుండఁ గొనసాగింపవలసిన దనియు మమ్ముఁ బ్రోత్సహించిరి. కట్టడపుసామగ్రి దొరకుట దుర్లభమైనను వారి నిరంతరప్రోత్సాహముచే భవనము చుట్టువరండాలును, వెనుకగదులును బూర్తియై వానిపై [illegible] నిర్మింపఁబడినది. యావదాంధ్రదేశమునకును సంబంధించిన సంస్థ యగుటచే సభలు జరుపుటకుఁగూడ ననుకూలముగ నుండుటకై విశాల మగు సభాంగణము నిర్మింప నుద్దేశింపఁబడినది. కాని, దొరతనమువారి నిరోధమువలన వలయు దూలములుగాని, యుక్కుకంబములుగాని లభింపలేదు. తుదకు గంగోలుసంస్థానాధీశులగు బ్రహ్మశ్రీ హోతా వీరభద్రయ్యగారి చింతపల్లిముఠాకుఁ జెందిన దుర్గమారణ్యముల వలయు నైవారము, పొడుగు గల మ్రాకులను గొని నఱికించితిమి. వానిని కాకినాడ చేర్చుటకు మిక్కిలి కష్టపడవలసివచ్చినది. దైవానుగ్రహమునఁ దుద కెట్లో వానిని కాకినాడ భవనము నొద్దకుఁ జేర్చితిమి.

ఈ కార్యమున మా కనిర్వచనీయ మగు కార్యదీక్షతోడను, బుద్ధికుశలతతోడను సహాయపడి యా మ్రాకుల దుర్గమారణ్యములను, పర్వతపంక్తులను దాటించి గోదావరీతీరమునకుఁ జేర్చి కృతకృత్యులయిన గంగోలుయెస్టేటు ఉద్యోగులగు శ్రీ తణికెళ్ళ రామకృష్ణమూర్తిగారును, శ్రీ పుల్లాపంతుల వేంకటసుబ్బరాయఁగారును, పోలవరమునఁ దమ దేశసేవచే "ఆశ మము డాక్టరు" అని ప్రసిద్ధినిబొందిన శ్రీ మాచిరాజు సత్యనారాయణగారును, నిరంతరస్మరణీయులు. అధికారబలము కాని, ధనవ్యయముగాని సాధింపలేని యీ మహాకార్యమును వారికిఁ గల భాషాభిమానమే సాధించినది. వారిలో డాక్టరు సత్యనారాయణగా రాకస్మికముగ నిటీవల దివంగతులై యీశుభసమయమున లేకుండుట మిక్కిలి విషాదకరము.

గొప్పప్రయత్న మొనర్చి కాకినాడకు దూలములఁ జేర్చినంతలో యుద్ధసన్నాహములకై సగము నిర్మాణ మైనభవనమును యుద్ధ

కార్యవర్గమువారు తీసికొన యత్నించిరి. విద్యావిషయక మగుసంస్థ యగుటచే వా రాప్రయత్నమునుండి విరమింప, మిగిలిన భవననిర్మాణ కార్యముల నతిత్వరితముగఁ బూర్తి నొనర్చి నేఁటి కీభవనమును బరిపూర్తిని గల్పింపఁగలిగితిమి. స్థలము క్రయధనము రు 2250 లు గాక భవననిర్మాణమునకుఁ బ్రత్యేకించి యింతవఱకు 15866-3-6 ల రూప్యము లయినవి. ఈ ద్రవ్య మంతయు శ్రీ వెంకటసుబ్బమ్మగారే వహించియున్నారు. వీరి వదాన్యత లోకుల కాదర్శప్రాయము. వీరు రాజమహేంద్రవరమున క్షయపీడితులకై యేర్పడిన శానిటోరియము నకై పదివేలు వెచ్చించి రోగులకు వసతులు నిర్మించిరి. ఆంధ్రవిశ్వ విద్యాలయమునకును, తిరుపతిప్రాచ్యసంస్కృతకళాశాలకును గొప్ప విరాళముల నొసంగిరి. అన్నదానమునకై తిరుపతిలోను, ఇతరప్రదేశ ములందును పెక్కునిధుల నేర్పఱచిరి. ధవళేశ్వరమునఁ గల దేవాలయ ములను, పూరీజగన్నాథము మున్నగు క్షేత్రములందును దైవకార్య ములకై విశేషద్రవ్య మొసంగిరి. బీదబాలురసహాయార్థము ధవళేశ్వ రముహైస్కూలున నొక నిధి యేర్పఱచియున్నారు. ఈ పరిషద్భవన మునకై వీ రొసంగిన ద్రవ్యమును గూర్చి యిదివఱలోఁ దెల్పియుంటిమి. అన్నిటికంటె మహత్తర మగు విషయ మేమన, వీరు తమకుఁ గల యాస్తినంతను దానధర్మములకుమాత్రమే వినియోగింప దృఢనిశ్చ యులై యున్నారు. ఇట్టి యుదారస్వభావము గల నారీతిలకమును దలఁచి యాంధ్రదేశమంతయు గర్వింపవలసియున్నది. అడిగిన దిచ్చెడు వారును, వేలు కోరిన పదివే లిచ్చెడువారును గలరు. కాని తమ సర్వ స్వమును దానధర్మములకును, అందును, ముఖ్యముగ ఆంధ్రసారస్వ తాభివృద్ధికి నర్పించి ధన్యజీవిత్వమును గాంచిన మహోదారు లుండుట యరుదు. దానికి నాంధ్రభాషాభిమాను లందఱిపక్షమున మేము ధన్య వాదము లర్పించుచున్నాము. వీరి యౌదార్యముచే నాంధ్రసాహిత్య పరిషత్తునకు స్థిరావాసము నేఁటికిఁ గల్గినది. దీనికిఁ జుట్టును ప్రాకా

రము నిర్మింపవలసియున్నది. ఇంకను గొన్ని గదులు నిర్మించినఁగాని పుస్తకభాండాగార మంతయు నిముడ్చుట దుష్కర మని తోఁచుచున్నది. ప్రస్తుతభవనమున నొకగదిలో మాత్రమే ముద్రితగ్రంథముల నుంచుటకై యేర్పాటు గావింపఁబడినది. తాళపత్త్రగ్రంథములను విడివిడిగ నమర్చుటకుఁ దగిన బీరువాలను జేయింపవలసియున్నది. అందులకుఁ బ్రత్యేకించి ధనసహాయము కావలసియున్నది. ఈ స్థలమున కైన ద్రవ్యమునుగూడ సమకూర్పవలసియున్నది. మహోదారులగు మీవంటి భాషాభిమానుల సాహాయ్యమునఁ బరిషత్తున కవియు నచిరకాలముననే లభింపఁగల వనియు, పరిషత్పత్త్రికమీఁద నితోఽధికముగఁ దన కార్యక్రమమును నిర్విఘ్నముగఁ గొనసాఁగించి జాత్యభివృద్ధికిని, భాషాపోషణమునకును, వాఙ్మయసేవకును దోడ్పడఁగల దనియు విన్నవించుకొనుచున్నాము.

ఈ భవననిర్మాణమున మాకు సహాయ మొనర్చిన మిత్త్రులందఱకును, అందును ముఖ్యముగ మాకు దుర్లభమైన చలువరాయి నొసంగిన శ్రీ ముప్పన అంకయ్యగారికిని మా కృతజ్ఞతావందనములు

కాకినాడ,
8–6–46.

ఇట్లు,
పరిషద్భవన నిర్మాణోపసంఘము.

ప్రశంసా పద్యములు.

శ్రీః

శ్లోకాః

శ్లో. శ్రీవజ్జయపురాధీశం పాయా చ్ఛ్రీవల్లభస్సదా
యదాశ్రియాత్ర లోకాస్సర్వా వర్ధంతే హృదయంగమాః ॥

శ్లో. నిపుణం కావ్యనిర్మాణే కవిగౌరవతత్పరం
పరం శాంతగుణోపేతం దూరీకృత రజోగుణమ్ ॥

శ్లో. ప్రాంధ్రీకాం ప్రప్రియం దక్షం హృద్యార్థపదకోవిదం
ఛందోవ్యాకరణాభిజ్ఞం సద్విమర్శక శేఖరమ్ ॥

శ్లో. ప్రత్యాహ్వానం సదయహృదయః పాలయామాస యోనః
సర్వా నస్మాన్ సువసుని చర్యై ర్మానయామాస తుష్టః
గీర్భిస్తుష్టః స్తుత్యైః సుగుణనిలయో దూర మాయా ప్రసన్నః
తం శ్రీమన్తం ప్రభువర మముం సర్వదా భావయామః ॥

శ్లో. శ్రీవిక్రమప్రభువరం సౌశీల్యగుణభూషణం
సంరక్షతు కృపాసింధు ర్భగవా న్పార్థసారథిః ॥

ఏవం విద్వద్విధేయః

కాశీభట్ల సుబ్బయ్య శాస్త్రి.

పంచరత్ని

శ్లో. విక్రమదేవోవర్మా, వ్యక్త్రీవా శేషవిబుధవర్గస్య ।
సంరక్ష్యతాం త్రివిక్రమ, దేవే నాపమ్యతో రమామహిపః ॥

శ్లో. నతు త్రివిద్యయా య, స్తథైవచ తు త్రివిద్యయా ప్రథితః ।
విక్రమదేవో జీయా, దవిక్రమో మార్గయాయిపురుషేషు ॥

శ్లో. విబుధానాం సమవాయే, సమవాయే నైవ స సమవేత్య।
సమ్మోదయన్ సదా తాన్, విక్రమదేవ శ్చిరం జయతు॥

శ్లో. న్యాయే పదే ప్రమాణే, నైవ ప్రస్ఖలతి యన్మతిః క్వాపి।
తాదృశ ఏవ భవిష్యన్, విక్రమదేవ శ్చిరం యాత్॥

శ్లో. క్షత్త్రియవంశే నృపతి, ర్విలో విరళో బుధోఽద్య విప్రేషు।
ఏవం సరసస్తత్రా, ప్యేతత్త్రయయోగతో మనః పూర్ణమ్॥

కాకినాడ,
9_6_46.

దర్భా సర్వేశ్వరశాస్త్రి.

ప్రశంసాపంచరత్నములు.

శ్రీ ప్రయాగ వేంకటరామశాస్త్రిగారు.

శ్లో. కల్యాణ మాంధ్రసాహిత్యపరిష ల్లభతాం చిరమ్
ప్రాచీనా ఉత్తమగ్రంథాః ప్రకాశంతే యదాశ్రయాత్.

సీ. కంజాతహితవంశసంజాగ్రదంభోధి
సంజాతమందార! స్వాగతంబు
అయనయోదంచితజయపూర్ణమహారాజ్య
ప్రాజ్యవైభవయుతా! స్వాగతంబు
సదుపేయవిబుధసంసదుపేతసాహిత్య
సమారిత్సదాంచితా! స్వాగతంబు
మిలితవిక్రమభోజతులిత! విక్రమదేవ
వర్మమహారాజ! స్వాగతంబు
అంచు స్వాగత మిమ్ము ప్రత్యగ్రభవన

కధిగతాఖిలవిజ్ఞశాస్త్రావలంబ !
పఠితచరి తాంధ్రసాహిత్యపరిమదంబ !

సీ. విశ్వవిఖ్యాతాంధ్రవిశ్వవిద్యాలయా
　　శ్యక్షతోల్లసిత ! దీర్ఘాయు రస్తు
దానాపహృతకర్ణ ! దీనావనపరాయ
　　ణానందితబుధ ! చిరాయు రస్తు
సకలకలాభిజ్ఞ ! సుకవితాతత్త్వజ్ఞ !
　　విభవవర ! వంశాభివృద్ధి రస్తు
పుంశీర్షస్థగద్యుంజకసుగుణపుం
　　భావస్వరూప ! శుభాని సంతు
అనుచు దీవింపు సుమహర్మ్యప్రవేశ
మహాసభాపతి నధ్యాత్మమతి ససుతుని
సరససాహిత్యచతురసముద్ధరణమతిని
వ్రతిని విక్రమదేవభూపతిని సతము.

సీ. మహిత జయంతి రామయమహాశయచతు
　　రాస్యుండు సృజియించె నాది నేది
రహిమీఱ శ్రీసూర్యరాయమహోదార
　　భూదారసంభృతిం బొలుచు నేది
నానాదిశాఖ్యాతదాసింద్రసముదయం
　　బొసంగు కేలూఁతల నెసంగు నేది
సద్వ్యవస్థాపకాచార్యసూర్యేందుమ
　　హోద్యమద్యుతులం జెన్నొందు నేది
అట్టి శాస్త్రపురాణేతిహాసనదులం
బరంగి సత్కావ్యసస్యసంభరిత యగుచు
నమరు నీయాంధ్రసాహిత్యసమితి జగతి
తద్ద వర్ధిల్లు నాచంద్రతారకముగ.

సీ. ఆంధ్రవాఙ్మయరక్షకై యాంధ్రసాహిత్య
　　పరిషత్సమాఖ్యతోఁ బరమపూజ్యుఁ
డైన మీయగ్రజుం డల రామయార్యుఁ డీ
　　వితతవిద్యాసంస్థ వెలయఁజేసె
ఆమహాసంస్థకై యతిరమ్యసువిశాల
　　భవనంబు నిర్మించి భర్తపేర
నర్పించితివి నీవు త్యాగ మిట్టి దటంచు
　　సజ్జను లెల్లెడ సన్నుతింప
పుట్టినింటికి మఱియు నీ మెట్టినింటి
కసమయశము గూర్చితివమ్మ సాధ్వి !
రామయానుజ ! సుందరరామపత్ని !
సుగుణనికురుంబ ! వేంకటసుబ్బమాంబ !

సీ. ధనవంతు లెందఱెందఱు లేరు ధరలోన
　　నరయ ధర్మాసక్తి యరిది గాక
ధర్మాత్ము లెందఱెందఱు లేరు ధరణి స
　　త్పాత్రదానంబు చొప్పడదు గాక
దానశీలురు లేరె ధరణిలోఁ బెక్కండ్రు
　　రిట్టి విద్యాసంస్థ కిడరు గాక
ధన్య వీ వెంతయుఁ దలఁప నీదృఙ్మహా
　　భవన మిచ్చితి వాంధ్రభాషకొఱకు
రమ్యవితతంబు సుందరరామ భవన
మలరుఁగావుత మాచంద్రతార మవని
దాన పాత్రజ్ఞ ! మీ పుణ్యదంపతులకు
శాశ్వతసుఖంబు లొసఁగు సర్వేశ్వరుండు.

ప్రశంస

గీ. కనెను మును రామయార్యుండు ఘన మనీషి
యాంధ్ర సాహిత్య పరిషదంబను లతాంగి।
మేఁ కోడలి కాఁగ విద్వన్నుతుఁ డగు
మఱువరించె వేంకట సుబ్బరాయ నేఁడు

గీ. ప్రకృతమాంగ్లనరియ జయంతివారి పుత్త్రి
ప్రభువుగారి యుక్ సేవ్యుగాఁ గన్నవారి యుత్తమ
నాంధ్ర సాహిత్యపరిషద న్నాతి ప్రభువు
వారి యిలు చేరి పాలింపఁ బ్రజలు మెచ్చ

చ. అభినవ భోజుఁ డాదిగ మహామహు లైన వదాన్యశేఖరుల్
ప్రభువులు తెల్గుభారతికిఁ బారపరిసర్యలు చేయువారు సం
ద్విభవము గల్గువారును మఱెందఱొ కలరుపోయిరి; నిన్నఁ జేయు వా
ప్రభులకెల్లఁ నంపు వృత్తి నలువారు మొసౌధ మొసంగె నాంధ్రికిన్।

కాకినాడ,
9—6—1946.　　} 　విద్వాన్. పసుపాటి విశ్వేశ్వరశాస్త్రి.

మంగళాహ్వానము.

మధునాపంతుల సత్యనారాయణశాస్త్రి.

౧

కామ రారన్ జయనాదభం ... లఁ డెలుంగుల్ ముప్పదేనేండ్ల నీ
కామరుంబ్రాయపుగాథ సాధుగతి వాకోఁగా, మహారాజు వి
క్రమదేవేంద్రుఁడు స్వాగతోక్తి నొడవంగా నుత్తమంబైన ది
వ్యముహూర్తమ్మునఁగ్రొత్తలోఁగిలికి పారభామా!రమా.

౨

మొదట జయంతి రామయను మోదమున న్మది నిల్పుచేసి య
ప్పిదపఁ బిఠాపురప్రభునిఁ జేర్కొని సుందరరాము నెన్ని యా
పదపడి యిందు నీకు కుడిపాదము వెట్టి గృహప్రవేశసం
పద నొడఁగూర్పుమా ! తెలుఁగుభారతి ! హారతిఁ గొంచు వెల్గునన్.

౩

పొలపముదక్కు పుర్వులకు భుక్తులు వెట్టుడి తాటియాకుఁగ
ట్టల నెల వేర్పఱించుకొని డాఁగిన నీదెసఁ బ్రీతి దోఁచి, ని
స్తులదయఁ జూచె నీప్రభల సుబ్బము; కావున నీమె నిండుఁజూ
పులఁ దిలకించి తద్భవనముం గయి సేయుము వాగ్విభూమణీ !

౪

వెనుకటివారు సూత్రమును వేసిరి, మోసిరి తెల్గురాజు లె
ల్ల నడుసు మంటిముద్దలు, చెలంగి కవీశులు తీసి రిట్టికల్
గనప పునాది దిట్టముగఁ గట్టిరి పండితపాళి గూడి, నూ
తనభవనప్రవేశము ముదంబునఁ జేయుము వాఙ్మయేందిరా !

౫

మురువున శాస్త్రపండితులు, భోజసమానులు రాజులున్, గవి
శ్వరులును వందిమాగధులపద్ధతి బారులుతీరి నీశుభో
త్తరచరితంబుఁ బాడఁ, బలితం బగు వేడుక నాంధ్రసాహితీ
పరిషదమోఘహర్మ్యతలవాస మొనర్పుము శాశ్వతంబుగన్.

హరిహరశేషాయనమః

ప్రశంసాపద్యోపాయనము.

మ. పరిపస్యారచనాచణుం డగుచు సంభావింప మాశీతికా
స్ఫురరాజన్యుడు నేడు శ్రీ జయపురీశానాయకావిష్కృతిన్
పరిదీపించు నవీనధామమున నంబా ! యాంధ్రసాహిత్యస
త్ప్రసన్నాంబా ! కాపురింపు ముదవిద్వద్బాలిం బాలింపుమున్.

మ. పరిషద్దేవి ! కళాప్రపూర్ణ రచితశ్లోకంబు మన్నించి సుం
దరరామార్యసతీసనీషధనాంతస్సీమ వాసించుచున్
పరిఘూర్ణింపుము గ్రామ్యసత్కవితావైభవాచీనాపారము
ర్భరసాటోపముసాయుస్మిత కమాకహారావాళిరామార్యనటిన్.

ఆ. వె. అభినవాంధ్రభోజు డనదగు నాంధ్రసాహిత్య
పరిషదధికపోష్టు, భవసదా త్రి
విప్రసాధ్వి యంట, వేళోన్మతస్సవిధాత
యాకళాప్రపూర్ణు డంట, బళిర !

శా. లేకున్నారొకొ నేడు గాకపురి బాలింగేహగాథాను మొం
డాకల్పించి మనోవచఃక్రియల నీ యాంధ్రశ్రీయువాగ్దేవికిన్
సాకల్యార్పణముం బొనర్పగల శ్రీనాథుల్ నదాన్యుల్ బుధుల్
నీ కోర్కె తీర్చెదె మాట దక్కినదిగాని నేడు సుబ్బాంబికా.

చ. విభవకళాభిశోభితనవీనమహాభజనాప్తి సాహితీ
సభికులె కాక కాకపురసర్వజనావళి నీవదాన్యతా
శుభకృతికిన్ ఋణంపడిరి సుందరరామసుధీవధూటికా !
ప్రభలజయంతివంశయుగపాలిక ! వేంకటసుబ్బమాంబికా !

ఉ. నీ నసమానదానకళనే సకలార్థము లంది యొందఱో
మానవు లాయురున్నతుల మానితసత్పదభోగభాగధే
యానుపమానసంగతుల హాయిగ నుండిరి వీర లెల్ల నీ
సూనులు గారొకో ప్రభల సుందరరామసుధీవధూమణీ.

తుల్యారామేశ్వరము,
9 — 6 — 1946.

కవికంఠీరవ, కవిమూర్ధన్య,
కాకరపర్తి కృష్ణశాస్త్రి.

శ్రీ శారదాంబాయైనమః

అత్తకోడండ్రపొత్తు.

శ్రీకారము నేఁ జుట్టుచు
ప్రాకటభక్త్యం జయంతి రామయబుధు సు
శ్లోకుని భావించి నమో
వాకము లర్పింతు నాంధ్రపరిషత్సతికిన్. ౧

శైశవ మాదిగాఁ దెలుఁగుచానయశంబును శాశ్వతంబుగా
దేశములందు నిల్పఁ దనధీవిభవంబును వెచ్చఁబెట్టి యా
వేశము లేక తా నభినివేశముతో గృషిసల్పి నిల్పె నీ
పేశలవాగ్విలాసపదవిం బరిషత్సతి రామయార్యుఁడున్. ౨

ఆంధ్రసాహిత్య పరిషదభ్యర్చనంబు
చేయుపూజరి మదిఁ దలపోయునట్టి
కోర్కెలకునెల్ల ముఖ్యమౌ కోర్కె నేఁడు
సఫలమయ్యె మహత్తరోత్సవముకతన. ౩

కనె నొక కన్యకామణిని గౌరవదాత్రిని రామయార్యుఁ డీ
గొనముల ప్రోక పోషణము గోరి మహత్తరఖేదమోహముల్
గని తుద కెట్టులో తనసకాశముఁ బాయకయుండ నిల్పె మే
దినిఁ దనకన్యసేవల సుధీమణు లెల్లరు సేయునట్లుగాన్. ౪

ఆమెగుణంబు లెంతటి మహాత్ములకైనను వింత గూర్ప నే
మేమని ముందుగా నిలిచి యిచ్చిరి రొక్కము వేనవేల్ యశః
కాములు మేదినీపతులు కాన్కలుగా మఱి యామెనిండు మో
మేమియు విప్పదయ్యె తగునింటను దా వసియింపకుండుటన్. ౫

ముదుసలియైన తండ్రి తన ముచ్చట దీర్పకయున్న నెట్టులో
కదిసి యుదారశీల మమకారము గల్గిన యత్త నేను మీ
పదముల నంటి నిలెద నపారయశం బొడగూర్తు మీకు నన్
సదయతజూడుమన్న విని సంతసమందెను సుబ్బమాంబయు. ౬

ఎండకు వానకుం దడిసి యెండుచు రూపఱియున్న నీమె నా
కర [illegible]పును జూచుకున్న చమత్కారముగల్గిన యత్త "పున్నెముల్
[illegible]నుగాచె [illegible]మెకు నివాసముగా నొకసౌధ మిచ్చినన్
[illegible] [illegible] [illegible]"నని మెచ్చు నకోడలి లచ్చుసంబులన్. ౭
[illegible] ముప్పదియైదు నేండ్లు నా
[illegible] లేదు వావి నా
[illegible] దీని: కేర్చినన్
[illegible] పలపోసి న త్తయున్. ౮
[illegible] యంత నే
[illegible] కూర్పు: గోర్కె చే
[illegible] లాయనేలు మే
[illegible] ఘటింపఁ గోడలున్. ౯
అంతట [illegible] బచరించి భారతీ
కాంత వసింప [illegible] మైనమూత్న ప
ద్ధాంతము [illegible] గడగి రత్తియుచారిత హెచ్చరింప నొ
క్కింతయు జంకులేక సతి కీప్సితసిద్ధి ఘటింప నెంతయున్. ౧౦
తనమన మెంత గౌరవము దాల్చినదో భవనంబుగూడ నా
యనువున నుండఁగావలె నటంచు దలంచెడి సుబ్బమాంబ దా
గనుఁగొనవచ్చి యిచ్చెమఱి కానుకగ రొక్కము మూఁడువేలు మా
మనములు నబ్బురంబుగొనె మానిని యీవికి కార్యదీక్షకున్. ౧౧
ఇంకొకపల్కు పల్కె నిఁక నీభవనంబును గట్ట మీఁర తే
వంకకుఁ బోకుఁ డెంతధనభారమునైనను నేనె దాల్తు ని
శ్శంకతఁ గార్యముల్ నెఱపి జాగొనరింపక నూత్నసౌధప
ర్యంకతలంబునన్ విడియ యత్నము సేయుఁడు నాదుకోడలిన్. ౧౨

సకలసంభారముల్ గూర్చి సదనమట్టు
భారతీదేవిపూజకై పాదుకొలిపి
ఆంధ్రభాషావధూటి కీయవసరమున
జరుపుచుండిరి పటుమహోత్సవము సుతులు. ౧౩

కట్టించె భవనంబు కాంతయౌ సుబ్బాంబ
    భర్తకు శాశ్వతకీర్తి వెలయ
నిర్మించి రీసౌధ మర్మిలి ధీరులై
    పరిషదారాధకుల్ భక్తితోడ
దీపించె సద్యశోదివ్యపీఠమునందు
    సాహిత్య సమ్రాజ్ఞి శ్రద్ధతోడ
వీక్షించుచున్నారు వియ్యంకు లిద్దఱు
    నత్తకోడండ్ర యీపొత్తు పెంపు
కవులు పండితులును నీసుభవనవిభవ
మరసి యానందడోలావిహారములను
జేయుచున్నారు భారతీ సిగ్గు వీడి
అత్తకును జెప్పుమమ్మ నీపెత్తనంబు. ౧౪

స్థాపించె నీసంస్థ సార్థకజన్ముఁడు
    రామమూర్త్యుఁడు బుధరంజనముగ
పోషించె సూర్యరాడ్భూజాని దీనిని
    పటుకోశసందర్భపాటవమున
జరిపించుచున్నారు సకలకార్యంబులు
    పండితవర్యులు ప్రౌఢి మెఱయ
అందిచ్చి రాంధ్రదేశావనీనాథులు
    కానుకల్ వేనవేల్ గౌరవమున
కాని యింకను నెన్నియో కానుకలను
గోరుచున్నది మాతల్లి కూర్మిసుతుల

యశ [illegible]లను నింక మనమున నాస్ఫురత్వ
భరము గొనుచున్న విక్రమవర్మదేవ. ౧౫
ఎందఱు లేరు దాతలు మహీస్థలి వారల నెవ్వరేని [illegible]
కందును నాశ్రితావళ [illegible] చె
[illegible]
మొదును [illegible]పుణ్యముల [illegible]మ్చును [illegible] సంపదల్. ౧౬
పరిషత్సభ [illegible]
[illegible]
[illegible]
[illegible] ౧౭

ఇట్లు [illegible],
చిలుకూరి పాపయ్యశాస్త్రి.

ఉపద.

చిలుకూరి వీరభద్రశాస్త్రి.

౧

శ్రీసూర్యారాయేంద్ర కృపాప్రపూర్ణశుభదృక్సాన్ద్రితపూర్ణగాత్రీ
విజ్ఞానగంభీరశుభాంధ్రభాషాఖని స్సభాగార మలంకరోతు !

౨

శ్రీమత్పరిషద్భవనప్రవేశ సమయ స్సుభక్తిసంభరితః ।
ఆంధ్రాణా మయ మతితర మహనీయామేయగర్వకృతిహేతుః.

3

శ్రీమద్విక్రమదేవభూపతి మహాసౌజన్యపూర్ణాదృతిమ్
ప్రాప్స్యేయం పరిషత్ప్రపూర్ణభవనప్రావేశికేఽత్యుత్సవే ।
సేయం సర్వమహత్త్వశేదృశమహాసౌభాగ్యపూర్ణాంచితా
ప్రాసాదే వసతీ త్రివిక్రమపదం సంపూర్ణ మధ్యాస్యతామ్.

౪

విజ్ఞానసంపూర్ణమహాధిరాజ శ్రీవిక్రమోర్వీశసుపూర్ణదృష్ట్యా
అగారమేత న్నచిరాత్ప్రపూర్ణం ప్రాసాదరాజం భవితేతి మన్యే.

౫

సాహిత్యాంబుధిఖేలనేన సరస స్సాహిత్యసమ్రా డయమ్
అచ్ఛస్వచ్ఛగభీరబుద్ధికలితో నిత్యం కళానాం నిధిః ।
షట్ఛాస్త్రేషు నిగాఢపూర్ణధిషణః శ్రీవిక్రమోర్వీపతిః
శ్రేష్ఠాధ్యక్షపదం బభార పరిషత్సౌభాగ్యభాగ్యోదయైః ।

౬

ఆంధ్రాణాం నాస్తి విద్యోద్ధృతినిపుణమహాస్థేమ, తత్రాపి కృత్యం
కర్తుం తే నైవ శక్తాః, సుహృదయవిధురాః, సంఘశక్తా న చైవ ।
ఇత్యేవం లోకగర్హ్యాం విమలతరమహోదారసంపూర్ణబుద్ధి
స్సుబ్బాంబేయం న్యమార్క్షీత్ భవన మిద మపూర్వాంగరమ్యం
విధాయ.

౭

ఆంధ్రేష్వేకైకోఽపి ప్రకృష్టకృతిభారవహననిపుణతరః ।
ఇత్యేవం భువనే స్మి న్నబలా ఘోషయతి భవననిర్మితి రస్య.

౮

సీ. శ్రీసాంద్రపీఠాపురీరమ్యరాజన్యుఁ
డొకఁడె భాషోద్ధృతి నుండె ధృతిని
ఆంధ్రుల విశ్వవిద్యాలయ వృద్ధికై
దాతల విక్రముఁ డీతఁ డొకఁడె
రామయపంతులు రమ్యాంధ్రసాహిత్య
పరిషత్తు నొక్కండె ప్రౌఢఁజేసె
ఈయన యొర్తుక యీసౌధనిర్మాణ
కార్యధురీణయై కాంచె యశము

గీ. ఇటుల నీయాంధ్రమండలి నీతిసేయ
నొక్కఁడొక్కఁడె ఘనకార్య మూర్జితముగఁ
జేయ సమకట్టె నైశ్వర్యంబు చింతసేయ
నన్నిటను నగ్ర్య మైయుండ నబ్బమేమి ?

౯

మ. భవనంబున్ వరటెంకి కట్టించినవాఁడుం బ్రాపించి హసించుగ సం
భవమే ? యెవ్వారు డేం. గన్గొని బళి ! బాగౌను ! ఫిరెవ్వారే !
దివిఁ దాఁకఁగను నున్నని భవనమున్ బ్రఖ్యాతి గనుచు విశ్వాసమున్
దివిదాఁకం గని నేత్రముల్ తలకురా నిర్భ్రాంతి కేంగా నౌకో ?

౧౦

శా. పారం బొందుదునే ఘనం బిటఁగ నా భారస్మృటించుచుఁ గృతిన్
వీరావేశముతోడ దానమిడి యుద్యోగా లేద యీ ఘంచనన్
ధీరత్వంబును సాహసంబు నెగడ నిర్మాణముం జేయఁగాఁ,
బ్రారంభించి ప్రవేశముంజలుపు సుబ్బాంబ నుతింపన్ వలెన్.

౧౧

చ. ఇరువదియా! పదాఱు ! యిదె యిచ్చెద వేలను, గ్రిందుమీఁదు మీ
రరయక కట్టుఁ డంచుఁ గడు నాదరణంబునఁ బల్కుసాధ్వి నీ,
ధరఁ గనుగొంటిరే ? యిటులుదారత సుబ్బమ కబ్బె నీయిలన్
గర మరు దిట్టి దాతృతకుఁ గారణ మేమయియుండి యుండునో ?

౧౨

గీ. కీర్తిగడియింప నిట్టిట్టి కృతులు తలఁచి
కడకుఁ జేయఁగఁ బూనిన ఘనులు కలరు
కాని యాకీర్తి కాంక్షించి కాదు, కనఁగఁ
గలదు సుందరరాముని ఘనతకాంక్ష.

౧౩

చ. తెలియఁగఁజేయు నిట్టిఘనధీనిబిడీకృతకాంక్షితంబు మీ
రలు మునుమున్న కాంచనగు రమ్యము లాభవనాక్షరంబులే
యిల నిదె భర్తృవాంఛితము నేర్పడఁజేయుట యన్నదొక్కఁడే
కలదు పతివ్రతామణికిఁ గాంక్షితమన్యము లేదు లేదుగా.

౧౪

ఉ. సూరిమిత్రోత్త ! యిటులు కోడలికిం భవనంబు కట్టినన్
చేరిమి కోడ నందలము పెంపుగఁ జేరిచి యూర నేఁగినన్
గోరుట మాన దీయువిద కోరుచు నున్నది సుబ్బమాంబ! మా
కారయసాధవాస మిఁక పోయిని గొల్పు నటంచు నిత్తఱిన్.

౧౫

ఉ. లోకములోన నత్తలకు లోకువ కోడలు కాని మీయెడన్
లోకము సంతసింపఁ గనఁగఁ బూర్ణవిరుద్ధము; కోడ లిట్టినన్
కొకడవెట్ట నొక్క పరిపూర్ణపు వత్సరమేఁగకుండ నీ
వేకరణిం బోనట్టు! గడియింపుము కోడలియీప్సితంబులన్

౧౬

గీ. రామసూర్యుంను నీ యట్టి రత్నఖనియె
కలదు నాపుత్రి కేమని గరువ మూని
యేమి చెప్పక నిశ్చింత నేఁగె దివికి
వంశజులచేవ యెఱుఁగనివార లెవరు.

౧౭

ఉ. వా! యెవరయ్య! యిట్టికృతి బాగఁగ సల్పిరి; యుత్సవంబులో
నా యెడ గౌరవం బిడుచు నన్ను ఘనాదృతిఁ బిల్వఁ బంపిరే!
యీయిల నెవ్వరిట్టి రని యీ కసువృద్ధుఁడు కష్టమొంతు నే?
హో!" యనివచ్చె విక్రముఁడు; పూర్ణకృపామతి మెచ్చఁగా నా.

౧౮

క. చెలువగు నేఁడు [illegible] సుబ్బమాంబ !
[illegible]ప్పుడుయుండి [illegible] కృతుల [illegible]
[illegible] ! [illegible] !
[illegible] [illegible] సుకు.

[illegible].

శ్రీ [illegible] సుందరి [illegible] వేంకటసుబ్బమ్మగారు
శ్రీ ఆంధ్ర [illegible] ప్రతి [illegible] మహోత్సవ
సమయ ప్రశంస

పద్యరత్నపంచకము.

చ. సిరి సిరివాఁ [illegible] రామయార్యుఁడా,
[illegible] [illegible] తత్త్వ[illegible]రేంద్రచంద్ర భా
స్వర కరుణ న్జెలంగు పరిపక్వవకల్పలతామతల్లి సు
స్థిరయయి యాంధ్రులన్ దనియఁజేయుత మాకిశి తారకమ్ముగా. ౧

ఉ. ఆమూలమ్ముగ గ్రాంథికాంధ్రమును మాయంజేయఁగా గ్రామ్యభా
షామేఘమ్ములు సాంద్రమై యలము దుష్కాలమ్మున న్నీమహో
ద్దామప్రాభవ మన్ప్రభంజనము తత్కాలుష్యముం బాపి తే
జోమాన్యంబొనరించె నీకివియె మాజోహారు లోసాహితీ. ౨

ఉ. సోదరుఁడైన రామయ యసహ్యసకృపం గని పెంచె నంచు న
త్యాదృతి మీఁఱ దివ్యమగు హర్మ్యము వేంకటసుబ్బమాంబ నీ
కై దయచేసె భద్రదగు సాహ్వయ మయ్యది శాశ్వతంబుగా
నేదియు లోటులేదుగద యింకిట నోపరిషద్వధూమణీ. ౩

గీ. మేనగోడలవంచు ననూనమైన
పేర్మి దైవార నిరవు గల్పించుమేన
యత్తకాచంద్రతారార్క మైనయశము
గూర్పె మాయాంధ్రసాహితీ కోమలాంగి. ౪

మ. ధనవంతుల్మతిమంతు లెంతయును విద్యావంతు లీధాత్రియం
దున లేరెందఱు రామయార్యునకె యొందుం జిల్లా సాహిత్య సం
స్థను సృష్టింపఁగ నొప్పఁ దత్సహజవై దైవారు నీకే తగెఁ
ఘనహార్ద్యం బిటు గూర్చి దాన మొసఁగంగా నెందు సుబ్బాంబరో. ౫

ఇట్లు,

9-6-1946,
వింజరం
కాకినాడ తాలూకా.

విద్వత్కవి శేఖర: వ్యాకరణాచార్య,
ఆంధ్రకథాసరిత్సాగరాదిగ్రంథకర్త,
ఓలేటి సూర్యనారాయణశాస్త్రి,
శ్రీ వేంకటేశ్వర వేదశాస్త్ర పాఠ
శాలా ప్రధానోపాధ్యాయుఁడు.

ఓమ్.

శ్రీశ్రీశ్రీ జయపురాధీశ్వరులగు విక్రమదేవవర్మ
మహారాజులుంగారికి సమర్పించిన ప్రశంసా

పద్యరత్న పంచకము.

శ్లో. శ్రీమాన్ జయపురరాజ్య
శ్రీదయితో దాతృతావిజితకర్ణః
సాహిత్యసార్వభౌమః
శ్రీవిక్రమదేవ భూమిపో జయతు.

ఉ. విక్రమదేవవర్మ పృథివీపతులందున మేటి నేటి స
మ్యక్కృతి కాధిపత్య మది యందుట లారయ భావికాలకా
ర్యక్రమమెంత యేని యిది శుభావహమై దనరారు నంచు ని
ర్వక్రముగా నెఱుంగనగు రాజులు మున్నతివిరాజి సాహితీ. ౨

చ. సకల కళాప్రపూర్ణుఁడయి సాహితి యందున సార్వభౌముఁడై
యకలుషచిత్తవృత్తియయి యన్యదురాపయశోవిభాసియై
ప్రకటతరాతిసంపదభిరాముఁడు నౌ జయపూర్విభుండు పూ
నిక నిక నీకు నున్నతి యనీదృశముం గలిగించుఁ గావుతన్. 3

మ. అనువర్షంబును లక్ష వార్షికముగా నావిశ్వవిద్యాలయ
మ్మున కర్పించు వదాన్యుఁ డీనినుఁ గృపాపూరప్రపూర్ణేక్షణ
మ్మున నొక్కింతగఁ జూచినన్ సకల సమ్మోదప్రదాసక్తత్వ మెం
దును జేకూరుట యబ్బ మొక్కొ? పరిషత్తా! పండె నీపుణ్యముల్.

గీ. ఆంధ్రపరిషత్తు గావించు సత్యపూర్వ
పూర్వజన్మార్జితోరుతపోవిశేష
మునను విక్రమదేవవిభుండు నవ్య
భోజుఁ డధ్యక్షపీఠమ్ము పొందు నేఁడు. ౫

ఇట్లు,

9-6-46,
వింజరం.
కాకినాడ తాలూకా.

ఆంధ్రకథాసరిత్సాగరాదిగ్రంథకర్త.
ఓలేటి సూర్యనారాయణశాస్త్రి,
శ్రీ వేంకటేశ్వర వేదశాస్త్రపాఠశాలా
ప్రధానోపాధ్యాయుఁడు.

ఆనందము.

—పిలకా గణపతిశాస్త్రి.

శ్రీమదాంధ్ర సాహిత్యపరిషదంబకును
నవభవనప్రవేశోత్సవమునందు
కవులు పండితులును నిచ్చు ఘనతరంపు
దీవనలు పండుఁగాక! సదా దేవకరుణ. ౧

భోజను దొడ్డరుండ నగమూ రోలిఁ, భోజసమ్మానితమైన యా
శ్రీజయమాగణీశ్వరునిచే నిలువన్ ముంచుమంచి, వాఙ్మయ
భ్రాజితమైన యీ భాషకు సుజనాళి తెచ్చిపెత్తన్న నెల్లెడన్
యోజన సేయుమీ సుజనయోధమహైక సదస్యకోటికిన్! ౨

ఈముహూర్తమ్మున నిందు చల్లుపూలు
ప్రతిఫల సమ్మానసుందర మగునీన
దంపతులపైన శాశ్వతమై యొసగుచు
నాంధ్రసాహితి యుండ నలరారుఁగాక? ౩

రాణ్మహేంద్రకవీంద్ర రమ్యహర్మ్యంబునఁ
బసిడిగిన్నెలలోనఁ బాలు ద్రావి
సోమయాజులవారి హోమవేదికలపై
నల్లన చల్లగా నాట్యమాడి
శ్రీనాథకవివర్యు సీసమాలికలలో
హాయిగాఁ దూఁగుటుయ్యాల లూఁగి
భక్తపోతనయింటి పంచపాళీలలో
మొత్తనిశయ్యల నొత్తిగిల్లి
తాత యగుపెద్దనకవి తత్పరత మీఱ
గజము నెక్కింప మెలగుచుఁ గరము మెఱయు
నాంధ్రకవితాకుమారి జయోఽస్తు నీకు
ఆంధ్రసాహిత్యలక్ష్మి జయోఽస్తు నీకు. ౪

తెలుగులోని అఖండయతులు - వానిగతులు.

చిలుకూరి పాపయ్యశాస్త్రి.

కడచిన జూలై నెలలో వెలువడిన భారతి పత్రికలో అఖండయతిని గూర్చి కొంతవఱకుఁ బ్రసంగించియున్నాఁడను. ఇంకను దత్ప్రసంగమున ముఖ్యముగఁ గొన్నియంశములు పాఠకుల కెఱిఁగింపఁ దలఁచి యీ వ్యాసము వ్రాయఁబూనినాఁడను.

సంధివశమున నుత్తరపదమునందలి యచ్చుతోఁ గూడిన తావులందెల్ల వళి, సమానాక్షరములకు నచ్చునకు హల్లునకు చెల్లింపవచ్చుననియు, అదియే యఖండవడి యనియు, దానినే భీమన ముద్దరాజు రామన చిత్రకవి పెద్దన కూచిమంచి తిమ్మనయు నంగీకరించినారనియు, అప్పకవి యొక్కఁడే యంగీకరింపనివాఁ డనియు అందుచేఁ బండితలోకమున నీయఖండయతికి వెలివచ్చినదనియు గిడుగు సీతాపతి పంతులు బి. ఏ. ఎల్. టి గారు 1920 మే జూన్ నెలలకు వెలువడిన 'తెలుగు' అనుమాసపత్రికలో 'అఖండవడి' యనుపేర దీర్ఘవ్యాసము నొకటి ప్రకటించియున్నారు 1934 లో వెలువడిన అప్పకవీయము పీఠికలో నీ వ్యాసమునుగూర్చి తిరుగ నుద్ఘాటన మొనర్చినారు. ఆవ్యాసమున వారు తెలిపిన యుపపత్తులు లక్ష్యములుగ నిచ్చిన కవి ప్రయోగములు వాని పాఠములు నెంతవఱకు సరిపడియున్నవో కొంత పరిశీలింతము.

అప్పకవి యఖండవడికి వెలివెట్టలేదని యీవఱకే వ్రాసియుంటిని. భీమన, పంతులుగా రనుకొనిన యఖండవడి నంగీకరించినచో, ప్రాదియతియందుఁగూడ నుత్తరపదాద్యచ్చుతోఁ గూడిన తావున నచ్చునకు హల్లులకు యతి చెల్లింపవలయునుగాన అఖండయతిచేతనే గతార్థమగుచుండ మఱి ప్రాదియతి నంగీకరింప నక్కఱ లేదు. ఇటులనే రామన గాని పెద్దనగాని తిమ్మనగాని, అప్పకవి యుభయయతులుగా లెక్కించిన వర్గములోనినిత్యసమాసాదియతుల లక్షణలక్ష్యములను దెలుపఁగూడదు. అఖండయతి నంగీకరించియు నితరయతులనుగూడ నంగీకరించిన పై

లాక్షణికు లందఱుకూడ పంతులుగారు తెల్పిన యఖండయతి నంగీక రింప రేరని చెప్పవచ్చును. వారనుకొనినదే లాక్షణికాభిమతమైనచో పైలాక్షణికులందఱు నలాక్షణికులేని గానోపుదురు. ఒక్క అఖండయతి మాత్రము నంగీకరించిన సర్వలక్ష్యములు సరిపడుచుండ భీమనగాని యితరులుగాని యతుల సంఖ్య నేల పెంచింప వలయును.

లాక్షణికహృదయము నరయుట కష్టసాధ్యము. యథాతథము గా నెఱింగిననేగాని లక్షణము సరిగా సమన్వయింపదు. ఏదియో యొకరీతిని సమన్వయించిన నది లక్ష్యమున సరిగాఁబొసగదు. ఒకప్పుడు విపరీతపథమును బట్టెనేని భ్రాంతిని గలిగించును. తన్మూలకముగ పూర్వలాక్షణికులను సైత మపవదించుట తటస్థించును. అఖండ యతివిషయమున నిట్టియవస్థయే తటస్థించినది. 'తెలుగు' లో పంతులు గారు ఈయతిని గూర్చి యింకను నీకిందిరీతిని బ్రస్తావించియున్నారు.

"అఖండవడి అగ్రాహ్యమని చాలామందికి భ్రమ. బాలవ్యాకరణ సూత్రములు అప్రతిహతములని పరిశీలన లేకపోవుటచే భ్రమపడి నిష్ఠ ఛందశ్శాస్త్రమునందు అప్పకవిలక్షణములు వేదవాక్యములు గా పండితులు శిరసావహించడముచేత అఖండవడికి వెలివచ్చినది"

బాలవ్యాకరణమును రచించిన చిన్నయసూరి, ఆంధ్రభాషలో నేఁటి దనుక వెలువడిన వ్యాకరణగ్రంథము లన్నిటిలో నుత్కృష్టమని యనిపించుకొనెను, సంస్కృత వ్యాకరణసూత్రనిర్మితి కించుకయు నిడం బోనిపద్ధతిని సూత్రనిర్మాణమును గావించి తదనుగుణమగు వృత్తిని సంతరించియున్నాఁడు. కనుకనే సూరిసూత్రము లప్రతిహతములు బహువిచారసహములునై యున్నవి. అటులనే అప్పకవి తననాఁటికిఁ బ్రసిద్ధికెక్కిన ఛందోగ్రంథములను జాలవఱకు నవలోడనముచేసి విపులమగు లక్షణగ్రంథమును నిర్మించియున్నాఁడు. కావుననే పండితుల కాతని ఛందోగ్రంథమాదరపాత్రమయ్యెను. ఇంతియగాక సూరి అప్పకవియుఁగూడ శాస్త్రములందు విశేషముగు బ్రజ్ఞనార్జించినవారు. శా

స్త్రము నెఱుంగని వారికి వా రెట్టి లక్షణనిర్ణయమునకు గడంగఁజాలరు.
పండితులు పండితులగ్రంథముల నాదరించుటలో నింత యేమున్నది.
పూర్వ లక్షణగ్రంథములు లేకుండ నన్యగ్రంథోక్తములగు వాక్యములతోఁ
దాము తెలిసికొని నియమముల నేర్పరచుటచే యుత్తమపండి
తులకును ఇట్టి విపరీతాభిప్రాయముల రచనలయందును గానవచ్చె
నేని. వారి వ్యాఖ్యానములను నమ్మి గ్రంథములను చదివి వారి నపనిందించుటకంటె
వారిని కవులు వారి గ్రంథములయందలి ప్రామాణ్యమును జూపుట మేలు
కవుల ప్రయోగములకు విరుద్ధముగ లక్షణగ్రంథములు కల్పనము.

అఖండయతి యనఁగా తెలుగున గలదనియు, అది బహు
లాక్షణికసమ్మతమైన యఖండయతియే పరిగ్రాహ్య మనియు నిదే
మార్గమనుటకు ప్రమాణములని చెప్పుచు వెనుకటి జూత్రె నందిరో తెలిసియే
యున్నాను. లాక్షణికవ్యాఖ్యాతలగు పండితులు భ్రాంతి చేసియు
చేసి నిశ్చితబుద్ధితో నాటక నేటికిఁ గూడ విసమాఖండయతిని గ్రహ
రించుట లేదు. ప్రాచీనార్వాచీన లాక్షణికులు గాని, లక్షణవేత్తలైన
కవులుగాని యిట్టియతిని పరిగ్రహింపలేదు. కవిత్రయమార్గమును సర్వథా
ననుసరించునట్లు తెలుపక, తప్పుపదబాలము ముద్రితముగాక గ్రంథమందు గ్రంథకర్తల
స్వాతంత్ర్యము కూర్పఁగడఁగు వారికే యఖండయతి సమ్మతించరు.
విసమాఖండమనఁగా సంధ్యక్షరమునకు మైత్రియచ్చుతోఁ గూర్చిన సమాసా
క్షరముల నిచ్చునచ్చిన వారందరిని చెల్లించుటల అచ్చుతోను హల్లుతోను యతి
చెల్లించుట. ఇట్టియతిని ప్రాచీనార్వాచీనలాక్షణికులు నైతము నంగీక
రించిరనియు, ప్రాచీనకవుల గ్రంథభాగములుకూడ కుప్పతిప్పలు గాఁ గల
వనియు, పరిష్కర్తలైన పండితులు ముద్రితప్రతులలో దిద్దివేసినారని
యు, వ్రాతప్రతులలోమాత్ర మట్లే నిలిచి యున్నవనియు పంతులు
గారు 'తెలుగు' లోఁ దెలిపినారు. ఈయభిప్రాయము నెంతవఱకు సరి
యగునో కొంచెము పరికింపుదము.

ప్రాచీనులు ప్రామాణికులు నగు తెలుఁగులాక్షణికుల లక్షణనిర్మాణ పద్ధతి నరసినచో వారు తమనాఁటికిఁ బ్రసిద్ధిలోనున్న యుత్తమకృతులందు దఱుచుగఁ గానవచ్చు ప్రయోగసరణి ననుసరించియు, అంతకుఁ ముం దుండులాక్షణికులమతములఁ బరిశీలించియు లక్షణనిర్మితికిఁ గడఁగినారు. కావుననే ప్రాచీనలక్షణగ్రంథములకు సరిపడిన లక్ష్యములు ప్రాచీనకవులకృతులలోఁ గానవగును. వారి కృతులలో నాఁటి లక్షణములకు విరుద్ధమైన యంశములు నేఁడు మనకుఁ గన్పట్టినచో నవి ప్రమాదములేనిఁ గావచ్చును; లేక వ్రాయసగాండ్రయనవధానమేనిఁ గావచ్చును. అట్లయ్యును నేఁడు వ్రాఁతప్రతులను బరిశీలించినచో సరసములు లక్షణానుగతములు నగుపాఠములు గానవచ్చుచున్నవి. విమర్శకులు నిరూపించు విరోధాంశము లందు పొడసూపకున్నవి. రానురాను ప్రబంధయుగమునఁ గొందఱుకృతులలో భావప్రధానత నంగీకరించి లక్షణస్పష్టత యంతగఁ బాటింపఁబడకుండుట యేర్పడినది. అట్టిప్రబంధములు ప్రచారములోనికి వచ్చినకొలఁది లక్షణవైపుల్యమున కక్కఱ యేర్పడినది. నాఁడైనను ప్రామాణికులైన లాక్షణికులు కొన్నిప్రబంధములనే గ్రహించిరిగాని వెలువడిన వాని నన్నిటిని గూడ గ్రహింపలేరు. వారికైనను తగినంత గ్రంథసామగ్రి లభింపకుండుటచే నెవరికి దోఁచినట్లు వారు కొన్నిలక్షణలక్ష్యములఁ గావించుపద్ధతి యేర్పడినది. లక్షణగ్రంథములనైనను దమకభిమతమైన యేకొన్నిటినిమాత్ర మో చూచి, లభించునంతవఱ కన్నిటిని దలస్పర్శిగఁ బరికింపక లాక్షణికులపైఁ గాని కవులపైఁగాని దోషముల నారోపించుట నేఁటివిమర్శకుల కొక యాచారమై సాఁగుచున్నది. భారతములోని అఖండవళ్లని పంతులుగారు 'తెలుగు' లో తేటపఱచిన పద్ధతి పరికింపుఁడు.

౧

ఉ. వీరలు దైవశక్తిఁ బ్రభవిం న వారను టేమి సందియం
బీరమణీయకాంతి నుపమింపఁగ వేల్పులగాక ...

భార. ఆది ౫.౧౫౧.

ఈపద్యములో ఇంచుకాగమసంబంధమైన ఇకారము విరుగు నంతట మొదటి పాదములోను, విరుగనంత రెండవ పాదములోను అఖండయతి సిద్ధమనియు, అఖండయతి సంకేతించని అప్పకవిమతము వాస్తవ నది మరుభ్యదోష మనియు పంతులుగారు తెలిపియున్నారు. కాని ఇంచుకాగమముతోఁ గూడిన చోట నచ్చుతోను హల్లుతోను గూడ యతి చెల్లింపవచ్చునని లాక్షణికులయుఁ ప్రామాణిక కవులయు నభిప్రాయ మైనట్లు క్రింది విషయములవలన స్పష్టమగుచున్నది.

లక్షణచూడామణిలో—

క. ఇంచుకయును నచ్చుహల్లును
దంచితముగ సంధిఁ గూడునప్పుడు భిన్నం
బెంచగఁ బాలుఁడుఁ హరిఁ బటి
కీంచనకాంకెంతు వెల్ల కేయుదు గృతులన్.

అని కలదు. దీని ననుసరించి ఇంచుకాగమముతోఁ గూడునపుడచ్చుతోడను హల్లుతోడను యతిచెల్లవచ్చును. నన్నెచోడుని కుమారసంభవములోని ఈ క్రింది ప్రయోగముల వలన నీవిషయము స్పష్టమగుచున్నది.

క. పరువడిఁ గులగిరి కేగి వా
రిరుహాసనుఁ డోసరి గంధరించె నొకోనా.

కు. సం. ౭. ౧౪౩.

చ. ఎలమిఁ బికాళితోడ నలిరించు మనః...

కు. సం ౧. ౩౦౧.

ఇట్టి ప్రయోగము లింకను పెక్కుయోగలవు. విస్తరభీతిచే విరమించినాఁడను.

మఱియు కలిపద్యా సాగారము పంచలి 914 సంఖ్యగల తాళ పత్త్రప్రతిలో "ఈ రమణీయ కాంతి వెదజల్లించిన వేల్పులగాక" అను

పాఠము గలదు. ఈ పాఠమున నర్థమును మిక్కిలి ఔచితిని వహించినది. పంతులుగా రనుకొనిన దోష మిసుమంతయును లేదు.

అముద్రితమైన భారతము లక్ష్మీపతి సోమయాజులుగారి భారతవ్యాఖ్యానములో నీవిషయమున వివరణ మిట్లున్నది.

“ఉ. ౧౫౩. ఈ పద్యములో ప్రథమద్వితీయచరణములలో నిత్యసమాసవడి.

గీ. పదము విభజించి చెప్పఁ జొప్పడని యదియు
నన్యశబ్దంబు గాని విగ్రహంబు చెప్ప
నదియు నిత్యసమాసమై యలరుచుండు
నట్టిసంధి నచ్చైన హల్లైన విరతి.”

ఈపద్ధతిని ఇంచుగాగమముతోఁ గూడిన పదములను నిత్యసమాసములుగ భావించిన [illegible] నేబాధకమును గలుగఁ బోదు.

౨

క. కొడుకుం ద్రిలోకవిజయుం
బడయుదు నని ఘోర మగుతపం బొనరింపం
దొడఁగె సురరాజు నడలో
నిడుకొని యేకాగ్రబుద్ధి నిష్ఠాత్ముండై.

భార. ౫. ౧౧౮.

ఈపద్యము నాల్గవపాదమున ఇడుకొని అనుపదమునందలి ‘ఇ’ తో గూడిన ‘ని’ కిని నిష్ఠాత్ముండై అనుపదమునందలి ‘ని’ కిని యతి చెల్లించుటచే నఖండయతియనుకొనినారు. మఱియు, “నిష్ఠాత్ముండై అనుటకు బదులుగా ‘నేకాంతమునన్’ అని అచ్చులో మార్చినారు. ‘నిష్ఠాత్ముండై’ అని కవి హృదయమైనట్లు దాని తర్వాతి వచనములో ఇట్లుతినిష్ఠ నేకపాదస్థితుండయి ... ... అని ఉండడముచేత స్పష్టము” అని సమర్థించినారు. కాని ఏకాంతమునన్ అను పాఠమే పెక్కు తాటియాకు ప్రతులలో నున్నది. అందున్న పాఠ

మునే ముద్రించినారు. మార్పు మాత్రము చేయలేదు. ఇంతియగాక నిష్ఠాత్ముండై అనుపదమునకు స్థిరత్వముగూడిన మనస్సుగలవాఁడై యని యర్థము. ఈయర్థము ఏకాగ్రబుద్ధిన్ అను దానిచే సిద్ధమగుచుండ నిష్ఠాత్ముండై అనునది పునరుక్తమగును. ఏకాంతమునన్ అనఁగా రహస్యముగా అనియర్థము. ఈప్రకరణమున నీయది యపేక్షితమునుగాదు. పునరుక్తార్థపదములను ప్రయోగించుట నన్నయభట్టారకకవిమూర్ధన్యు మెన్నఁటికిని గాదు. కావున నీ ప్రయోగముండుట వారి కభిమతమైన యఖండయతి లేదు.

౩

క. నీవ కడు నేర్పు కాఁడవు
గావలవదు వీనిఁ గొన్నిఁ గఱచితి మేమున్
నీవిద్యలెల్లఁ జూపుదు
మీ వీరలు సూచిమేలు మేలని పొగడన్.

భార. ఆది. ౫. ౭౨.

ఈపద్యమునాల్గవ చరణమున ఈవీరలులోని 'ఈ' తోఁ గూడిన 'మీ' కిని మేలని లోని 'మే' కిని యతిచెల్లించుటచే నఖండయతి యనినారు. "మేవీరలు" అని దిద్దినారు. చూపుదుమే అంటె అర్థంసరిపడదు. చూపుదుము + ఈవీరలు అంటె అర్థమగుతుంది." అనియు వివరించినారు. వ్రాతప్రతులు పెక్కింటిలో 'మేవీరలు' అనియే పాఠము. ఎవరును దిద్దినదిమాత్రముగాదు. నేను చూపించితి విద్యలు మేమును చూపుదుమే అను కర్తృవచనములో నర్థము సరిపడకుండుటెట్లో యెఱుఁగ రాకున్నది. దీనికి మూలమైన సంస్కృతభారతము నందిట్లున్నది.

శ్లో. పార్థ యత్తే కృతం కర్మ విశేషవ దహం తతః
కరిష్యే పశ్యతాం నౄణాం మాత్మానా విస్మయం గమః

ఇందలి 'పశ్యతాం నౄణాం' అనుదాని కనువాదము 'వీరలు సూచి' అనునది. ఈవీరలు అనుపాఠముమాత్రము పొసఁగదు. కావున

వారనుకొనిన యఖండయతి కిటఁ బ్రసక్తి లేదు. పరిషత్తునందలి తాళపత్త్రప్రతిలోఁ బాఠమిట్లున్నది.

క. నీ వొకఁడ నేర్పు కాఁడవు
  గావలవదు నీవిఁ గొన్నిఁ గఱచితి మేమున్
  నీవిద్యలెల్లఁ జూపుదు
  మే వీరలు సూచి మేలుమేలని పొగడన్.

వ్రాఁతప్రతులను బరిశీలించి పాఠముల నరసి మూలముతోఁ గూర్చి సమన్వయించి నచో భారతమునందెక్కడను వారనుకొనిన యఖండయతు లుండఁబోవు. గ్రంథవిస్తరభీతిచే మిగిలిన భారతప్రయోగములకు సమాధానమీయ వదలినాఁడను.

"తఱుచుగా అఖండవడి వాడిన మహాకవి శ్రీనాథుని గ్రంథాలలోని ప్రయోగాలుచూడండి" అని పంతులుగారు చూపించిన ప్రయోగముల నరయుదము.

కాశీఖండములో:—

౧

క. అంభోధి వలయితావని
  సంభరణప్రౌఢనిజభుజార్గళయుగళీ ... కాశీ. ౧. ౬౩.

అను పద్యములో ద్వితీయచరణమున సంభరణలోని 'స కును భుజార్గళ అను సమాసమున సంధిసశమున అచ్చుతోఁగూడిన (భుజ+అర్గళ) లోని "జా" కును యతి చెల్లించుటచే నఖండయతి యని పంతులుగారి యభిప్రాయము. కాని యీ పద్యమునకు పరిషత్తునందలి తాళపత్త్రప్రతులలో పాఠమిట్లున్నది.

క. అంభోధివలయితావని
  సంభరణప్రౌఢనిజభుజాయుగళీసం
  రంభావితకిటికచ్ఛప
  కుంభీనసపార్శ్వభౌమకులకుధరునకున్.

ఈప్రకారమే ప్రాంతప్రకృతులం దున్నది గావునను, మాకంటెను గూడ పంతులుగారికి ప్రాంతప్రకృతులయందుఁ బ్రామాణికత్వాభినివేశ మెక్కు-డు గావునను ఇది వారనుకొనిన యఖండయతి గానేరదు.

౨

క. ఈకుధర మిచ్చు శిఖరా
లోకనమాత్రమున ముక్తు లుల్లసిలంగన్.

కాశీ 3. ౯౦

ఇటు ఆలోకనలోని "లో" కును ఉల్లసిలంగన్ అను పదము నందలి "ఉ" తో సంధివశమునఁ గూడిన "లు" కును యతి చెల్లించు టచే వారనుకొనిన యఖండయతి ప్రామాణికముఁ బ్రయోగించె ననుకొని నారేగాని అది యట్లుగానేరదు. వ్రాఁతప్రతిలోఁ బాఠ మిట్లున్నది.
క. ... శిఖరా, లోకనమాత్రమున ముక్తులు కురంగా...

ఇంతియగాక ఉత్ అను నుపసర్గతోఁ గూడిన "లు" కుఁ బ్రాది యతిగా నుభయమును జెల్లవచ్చును. కావున నెట్టును బాధకము గానేరదు.

3

ఉ. తంత్రము లాచరించి వసుధామరముఖ్యులు ...

కాశీ. ౬. ౩౦౧

ఇట తంత్రములోని 'త' కును వసుధామర శబ్దములో సంధి వశమున (వసుధా+అమర) అమరశబ్దములోని "అ" కారముతోఁ గూడిన 'ధా' కును యతిఁ గూర్చుటచే నఖండయతియని వారియూహ. కాని వసుధామరశబ్దము సంస్కృత నిత్యసమాసము. బ్రాహ్మణుఁడను నర్థమున రూఢము. కావున నిట నచ్చుతోడను హల్లుతోడను గూడ యతి చెల్లవచ్చును.

౪

ఉ. ...లై, లాటమునన్ ఘటిల్లె సకలార్థము దేవరయాజ్ఞ పెంపునన్.

ఇట కైలాటములోని "లా"కును, సకలార్థము అనుపదమున సంధివశమున (సకల + అర్థము) అర్థములోని 'అ' తోఁగూడిన 'లా' కును యతిచెల్లించుటచే నఖండయతి యనుకొనినారు. కాని కైలాటము అనునది దేశ్యనిత్యసమాసము గావున నచ్చుతోను హల్లుతోను యతి చెల్లవచ్చును. కావున నిదియు లాక్షణికసమ్మతమే.

ఇట్లే భీమేశ్వర పురాణమునందు పంతులు గారఖండయతుల తోఁ గూడిన వనుకొనినప్రయోగములను వాని సమర్థనములను బరిశీలింతము. ఇంతకును మాభాండాగారమున భీమఖండమునకు వ్రాఁత ప్రతులు లేకుండుటచేఁ గొన్ని యంశములకు మాత్రమే యిట సమాధానము వ్రాయుచున్నాను. మిగిలినవికూడ వ్రాఁతప్రతులను బరిశీలించినచో సరిపడునని గట్టిగఁ జెప్పవచ్చును.

౧. తక్కక రావుసింగవసుధాధిపుఁ డర్థుల కర్థ మిచ్చుచోఁ.

౨. తమ్ముని వీరభద్రవసుధాధిపు విక్రమవీరభద్రునిన్.

౩. ...మరల, న్మాతృపయోధరపయః కణాస్వాదనమున్.

౪. ద్వాదశక్షేత్రతీర్థయాత్రాభివృద్ధి.

౫. కాశ్యపగోత్రపవిత్రయ, వశ్యాయధరాధరోద్భవాధిపభర్త.

ఈ ప్రయోగములలో శ్రీనాథుఁడు తమ కనిమతమైన యఖండయతి వాడెనని యభిప్రాయపడుచున్నారు. కాని వసుధాధిప (వసుధా+అధిప) పయః కణాస్వాదనము (పయఃకణ+ ఆస్వాదనము) యాత్రాభివృద్ధి (యాత్ర+అభివృద్ధి) ధరాధరోద్భవాధిప (ధరాధరోద్భవ+అధిప) అనుపదములలో సవర్ణదీర్ఘసంధివశమున అధి, ఆఙ్, అభి అను నుపసర్గలతోఁ గూడియుండుటచే నిట్టివి ప్రాదియతులలో నంతర్భవించుటచే లాక్షణికసమ్మతములే యగును. ప్రాదులైన యుపసర్గలు తరువాతి పదములతోఁ గూడినపుడే ప్రాదియతి యనుకొనన క్కఱలేదు.

ధాత్రిఁ బ్రాదియోగ మాత్రంబు గలిగిన
నుభయమును రచింప నొనరుఁ గృతికి

సాటిరి నర్థకీర్తి నగరిసీమల శమ
లాలయానివాస లక్ష్మి యిదియ.

అను కవిచింతామణి లక్షణము ననుసరించి, యుపసర్గములతోఁ గూడినమాత్రమున నుభయమునకు యతి చెల్లనున్నను. ఇక్కింగఁ బై యుదాహరణములందెల్ల వారనుకొనిన యఖండయతి మాత్రము లేదు.

ఉ. నీహారరమణీయమూర్తి నిందుకరణమా.

ఈపద్యమున నీ హారములోని "హా" కిని మానవముతో సంధించిన "ర" కిని యతి చెల్లించినారు (శ్రీ)వారు ... పండితులుగారు భ్రాంతిపడినారు. పద్యమును బూర్తిగ సమన్వయించిన వారనుకొనిన యతి యిక్కడ లేదు. కేవల మొక్కపాదము నుదాహరించుటచే బాఠకులకు సైతము భ్రాంతి యేర్పడుచున్నది.

క. నీహార భూధరేశ్వరు
నీహారమణీయమూర్తి నిందుకరహిమా
నీహారహీరకుముదసు
ధాహారసమానకాంతి నభివర్ణింతున్.

నీహారమణీయమూర్తియని యనుకొనునప్పుడు వారర్థము నెట్లు సరిపెట్టుకొనిరో యెఱుఁగరాదు. నీహారమణి యననేమో? నీహారమణీయమనఁగానేమో? ఇట్టిపాదమును విభజించుచో వెనుకటి పాదమున కన్వయమెట్లో? కాని యిట షష్ఠీసమాసమున వచ్చిన నుగాగమముతోఁ గూడిన రూపమిది. కావున ఈహారమణీయమూర్తి యనినను ... నీహారభూధరేశ్వరుని హిమవత్పర్వతము యొక్క ... సుందరాకారుఁడు పరమేశ్వరుఁడని భావము. ఈ యర్థమున వారనుకొనిన యఖండయతి యిచ్చట లేదు.

హారవిలాసమున—

ఉ. ...ఎప్పుడు, న్నించునొకో హారుండు తరుణీమణి నంచును వింట
నారి సారించుచు ...

"ఇందులో ఇంచునొకో ప్రయోగము సార్థకముగాని నించునొకో గాదు" అనిపంతులుగారు వివరించినారు. ఇక్కడ "ఇంచునొకో" యనునవు చేయర్థము పొసఁగునో తెలుపకయే, సార్థకమగుట యెట్లో తెలియరాకున్నది. ఇంచుధాతువున కకర్మకార్థముఁ గందే ప్రయోగములు ప్రచురముగఁ గలవు. ఆయర్థము లిటఁ గుదురవు. సకర్మకార్థముల నిట కుచితమైన యర్థమేమియుఁ గానరాదు. ఇంతియగాక శ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రిగారిచేఁ బరిష్కరింపఁబడి ఆనందముద్రణాలయము వారిచే ముద్రింపఁబడిన హరవిలాసములో "ఎప్డు మన్నించునొకో" అను పాఠము గలదు. ఆపక్షమున నేవిధమైన యతిదోషమును లేదు. నైషధమున —

వేదము వెంకటరాయశాస్త్రిగారు "పాఠములు దిద్దివేసినా తక్కిన పెక్కు ప్రతులలోఁగల పాఠములఁ బట్టి నైషధంలోఁగూడా అఖండవడికి ప్రయోగము లున్నట్లు స్పష్టం చూడండి" అని చూపించిన ప్రయోగముల నరయుదము.

౧

గీ. కాంత యశ్రుబిందుచ్యుతికై తవమునఁ
దివిరి బిందు చ్యుతకకేళిఁ దవిలె దీవు
సారెసారెకు నాదు సంసారమును స
సారముగఁ జేయవే సారసాభనయన.

నాల్గవచరణమున సారముగ లోని 'సా' కును, సారసాభపదములో సంధివశమున ఆభలోని "ఆ' తోఁ గూడిన 'సా' కును యతిచెల్లించుటచే అఖండయతి యని వారి తలఁపు. కాని "సారసాభనయన" అనుపాఠమెట్లవతరించెనో వా రెఱిఁగింపరైరి. ఒకవేళ ఏ వ్రాఁతప్రతి యందైన లభించినను నాపాఠ మిటఁ గూడనిది. "మసారసారనయన

నకు యథాతథానువాదరూపమే శ్రీనాథుని నైషధము మూలము నందలి శ్లోకమిట్లున్నది.

శ్లో. చకాస్తి బిందుచ్యుతకాతిచాతురీ
ఘనాస్రుబిందుస్రుతికైతవా త్తవ
మసారసారాక్షి ససార మాత్మనా
తనోషి సంసార మసంశయం యతః

సం. నైష. ౯. ౧౦౪

మసారసారా=ఇంద్రనీలశ్రేష్ఠౌ తావివ అక్షిణీ యస్యాస్సా మసారసారాక్షీ. తస్యాః సంబుద్ధిః హే మసారసారాక్షి అని మల్లినాథవ్యాఖ్య శ్రేష్ఠమైన ఇంద్రనీలమణులవంటి కన్నులుగలదానా అనియర్థము.

ఈమూలవ్యాఖ్యానముల ననుసరించి "మసారసారనయన" అనియే యుండవలయును. ఇంతకును పరిషత్తునందలి వ్రాఁతప్రతులలో నీపాఠమే గలదు. ఈపాఠమున వారనుకొనిన యఖండయతిలేదు. "సారముగఁ జేయవె మసారసారనయన" అని వ్రాఁతప్రతులపాఠము.

౨

శా. వైదర్భీ బహుజన్మ నిర్మిత తపోవర్ధిష్ణు కల్లోచనా
స్వాదప్రాభవిలాస మీవసుమతీచక్రేశపుష్పాయుధుం
డాదిత్యాన్వయ సార్వభౌమ సుకృతాహంకార దుష్ప్రాభవం
బీ దాంపత్యమునం జిరాయువయి నెమ్మింబొందుగా కెంతయున్.

నాల్గవచరణమున సంధివశమున 'ఈ' తోఁగూడిన బిందుపూర్వక బకారమునకును, నెమ్మికిలోని 'మి' యను దానికిని యతికూర్చుటచే నఖండయతియని వా రభిప్రాయపడినారు. 'మీ దాంపత్యమునన్' అనియే వ్రాతప్రతులందును గల పాఠము. ఈపాఠమే యుక్తము మూలానుగతమును. సంస్కృతము నందిట్లున్నది.

శా. వైదర్భీబహుజన్మనిర్మితతపఃశిల్పేన దేవశ్రియా
నేత్రాభ్యాం స్వదతే యువాయ మవనీవాసః ప్రసూనాయుధః

గీర్వాణాలయసార్వభౌమ సుకృత ప్రాగ్భార దుష్ప్రాపయా
యోగం భీమజయానుభూయ భజతా మద్వైత మద్య త్వయా.

సం. నైష. ౧౫. ౮౭

ఈ శ్లోకమునందలి 'యోగం భీమజయా' అనుదాని కనుగుణమైన యనువాదము ఖైమీదా పద్యము అనునది. శ్రీనాథుని నైషధము చాలవఱకు మూలానుయాయియే. పెక్కుపదములు సమాసములు అనువాదమునందు యథాతథముగ నున్నవి. ఇతఁడును పరిషత్తునందలి తాళపత్త్రప్రతులు పెక్కింటిలో నీపద్య మీ క్రిందిరీతి నున్నది.

శా. వైదర్భీబహుజన్మనిర్మలతపోవర్ణ్యైకతల్లోచన
స్వాదుప్రౌఢవిలాసుఁ డీవసుమతీచక్రేశపుష్పాయుధుం
డాదిత్యాలయ సార్వభౌమ సుకృతాహంకార దుష్ప్రాపభై
మీదాంపత్యమునం జిరాయువయి నెమ్మిం బొందుఁగా కెంతయున్.

పంతులుగారు చూపించిన 'దుష్ప్రాభనంబు' అను పాఠ మసన్వితము. మూలాననుగుణమును. కావున నిక్కడ వా రనుకొనిన యఖండయతి లేదు.

3

ఉ. కైపెక్కి ప్రసూనముల్ గురియు వేనలి పిడిచి కొప్పుఁబెట్టుచో.

కైపెక్కి అనునపుడు కైపు + ఎక్కి అనుకొని సంధివశమున "ఎ" తోఁ గూడిన "పె" అనుదానికిని వేనలిలోని వేకును యతి చెల్లించుటచే వారనుకొనిన యఖండయతి యని పంతులుగారి యభిప్రాయము కాని శ్రీనాథుఁడు దీని నేకపదముగనే గ్రహించినట్లు లీక్రిందిహారవిలాసప్రయోగమును బట్టియుఁ దెలియుచున్నది. ఇది యుక్కిఅవంటి దగుటగాన నుభయముతోడను యతి చెల్లవచ్చును.

గీ. శ్రవణకస్తూరముకుళంబు జాఱకుండ
విరులఁ గీల్గొప్పు వదలు కైపెక్కకుండ.

హార. ౬. ౭౫.

కావున నిదియు లాక్షణికసమ్మతమే. దీనిఁ బాఠకులు శ్రీనాథుఁడు పంతులుగారనుకొనిన యఖండయతి వాడలేదని యెఱిఁగెదరు గాక.

మంచన—కేయూరబాహుచరిత్రములో—

ఉ. శ్రీనసియించుఁగాక సుఖసిద్ధి వహించి యశేషబంధుహాం
  సావళియుం బ్రహృష్టరతిశాంతిసముత్కరషట్పదంబు నై.

'ఆవళి' లోని 'ఆ' తోఁ గూడిన 'సా' కును, శాంతిలోని "శా" కును అఖండయతి యని వారి యభిప్రాయము. ఆవళి అను పదము ఆఙ్ అను ఉపసర్గతోఁగూడిన వల ధాతువుకంటె ఇన్ ప్రత్యయము చేర్పఁగా సిద్ధమైనరూపము. ప్రాదియతిలో నంతర్భవించును. ఇట్టిది ప్రాదియతి యెట్లగునో వెనుకఁ దెలిపియే యున్నాఁడను. కావున నిదియు లాక్షణిక సమ్మతమే.

మఱియు నీతాప్రస వ్రాఁతప్రతియందలి పాఠమిట్లున్నది.
హం, సావళియుక్ బ్రహృష్టరసికాగ్రిసముత్కరషట్పదంబునై.
ఈపాఠమున అర్థసంశుద్ధి గలదు. అఖండ యతిలేదు.
కేతన—విజ్ఞానేశ్వరీయములో

క. ఎవ్వరు లేనెడ నొక్కఁడు
  నొవ్వంగా నడిచెనేని నొప్పికొలఁదియున్
  జివ్వకతము నరయందగు
  నొవ్విన్వాఁ డెగ్గులాడు నుత్తమునైనన్.

విజ్ఞా. ప్రాయ. ౨౦.

(నొవ్వి=వేదన.)

ఈపద్యము నాల్గవచరణమున నొవ్విన్‌లోని 'నొ' కిని, ఉత్తమున్ అను పదమునందలి "ఉ" తోఁగూడిన 'ను' కును యతి చెల్లించుటచే నఖండయతి యనుకొనినారు. కాని పరిశీలింపఁగా 'నొవ్విన్' అను పాఠమున నర్థము పొసఁగకున్నది. ఎవ్వరు లేనిచోట ఒకఁడు వేఱొకని

హింసించెనేని, ఆతని నొప్పిపరిమితిని జగడమునకుఁ గారణమును శిక్షించువాని కరయందగు. వాఁడు అనఁగా హింసింపఁబడినవాఁడు అని యనుకొనినచో ఉత్తమునైన నెగ్గులాడుప్రసక్తి యేముండును. హింసించిన వాఁడాతానియెడ నుత్తముఁడు కాఁడుగదా. శిక్షించురాజు నెగ్గులాడుట యశక్యముగదా ? ఇఁక నే యుత్తము నాతఁ డెగ్గు లాడువాఁడు

మఱియు నిట తాళపత్త్రప్రతిలోఁ బాఠమిట్లున్నది. "ఒవ్వని వాఁడెగ్గులాడు నుత్తమునైనన్." ఒవ్వని వాఁడు=గిట్టనివాఁడు. అనఁగా నసిగాఁ బరిశీలింపనిచోఁ గిట్టని వాఁడెంతటి యుత్తమునైన నెగ్గులాడు నుగాన బాగుగాఁ బరికింపవలయుననుట యుక్తము. ఈ పాఠమున యతి వా రనుకొనినది కానేరదు. ఇదియే మూలానుగతము. సంస్కృతవిజ్ఞానేశ్వరీయ మీప్రసంగమునఁ బరికింపుఁడు.

శ్లో. అసాక్షికహతే చిహ్నై ర్యుక్తిభి శ్చాగమేన చ
ద్రష్టవ్యో వ్యవహారస్తు కూటచిహ్నకృతో భయాత్.

యాజ్ఞవల్క్యస్మృతి. ౨. ౨౧౨

విజ్ఞానేశ్వరీయము:- యదాకశ్చి ద్రహస్య మనేన హత ఇతిరాజ్ఞే నివేదితే, తదా చిహ్నై ర్వ్రణాదిస్వరూపగతై ర్లింగై, ర్యుక్త్యా కారణ ప్రయోజనపర్యాలోచనాత్మికయా, ఆగమేన జనప్రవాదేన, చశబ్దా ద్దివ్యేనవా, కూటచిహ్న కృతసంభావనాభయా త్పరీక్షా కర్తవ్యా.

ఈ రీతిగ వ్రాయ మొదలిడిన పంతులుగారు 'తెలుగు' లో తేటపఱచిన యఖండయతు లేవియు నిలువఁజాలవు. గ్రంథవిస్తరభీతిచే విరమించినాఁడను. ఆంధ్ర భాషాభిమానులు సవిమర్శబుద్ధితోఁ బరికించి. లాక్షణిక పదముల నుజ్జగింపకుండెదరుగాక యని వేడికోలు.

వ్యాసుని కాశీ వియోగము.

దువ్వూరి సూర్యనారాయణశాస్త్రి.

వివిధగాథాపాథోధియు, వివిధధర్మరత్నఖనియు నగు స్కాందపురాణమును బ్రసాదించి లోకోద్ధరణ మొనర్చిన మహాకవి వేదవ్యాసభగవానుఁడు. భీమఖండము, కాశీఖండము అను భాగము [illegible] గాథలే. "కాశీఖండ మయఃపిండమ్" అనియు [illegible] పేరుగాంచినది. ఈ రెండుభాగములందును వ్యాసుఁడు [illegible] వర్ణించియున్నాఁడు.

ఈ రెండు సంస్కృతభాగములను [illegible] నాంధ్రీకరించినవాఁడు శ్రీనాథకవిసార్వభౌముఁడు. [illegible] శ్వాసమున వ్యాసుఁడు కాశీవియోగ [illegible] మొనర లించుమించుగా నెనుబది పద్యములలో [illegible] జరిగిన యొక ముఖ్యఘట్టము రసవత్తరముగ వర్ణింపఁబడినది. అదే గాథ భీమేశ్వరపురాణద్వితీయాశ్వాసమున "అగస్త్యుఁడు వ్యాసునిఁ గాశిఁ బాసి వచ్చుటకుఁ గారణం బడుగుట" అను [illegible] లాయాశ్వాసము చివరవఱకు నతిలోకముగా వర్ణింపఁబడినవి. కాని వ్యాసునికి సంబంధించిన ఈరెండుతావులందును బెక్కుభేదములు భిన్నములుగాఁ గనఁబడుచున్నవి. ఈవిషయభేద మాంధ్రములనేకాక మూలభూతసంస్కృతకాశీఖండభీమఖండములలోఁగూడ గానంబడుచున్నవి. ఈభేదములు చూపుటయే ప్రకృతవ్యాసమునకు ముఖ్యోద్దేశము.

ఈ వ్యాసఘట్టమందలి కథాభాగ మిది. వ్యాసుఁడు కాశికను జేరి శిష్యులకుఁ బారప్రవచనముఁ జేయుచు మాధుకరవృత్తితో ముక్తిమంటపమునఁ బురాణములు సెప్పుచుండఁ గాశికావిశ్వేశుఁ డీతనిభక్తిఁ బరీక్షింప నెంచి భిక్ష కలుగకుండఁజేయుట. వ్యాసుఁ డందులకుఁ గోపించి కాశికాపురిని శపింపఁబూనుట. విశాలాక్షి ప్రాకృతకాంతయై వచ్చి యాతనికి భిక్షనొసఁగి కాశిని శపింపఁబూనిన యాతని మందలించుట. విశ్వేశుఁడు వ్యాసునికిఁ గాశిని విడిపొమ్మని శాపమిచ్చుటయును.

గీ. బాదరాయణు భక్తి యేపాటియదియొ
యరయుదముగాని యతఁడు భిక్షాటనమున
కేఁగుదెంచినయప్డు నింటింట భిక్ష
కలుగకుండంగఁజేయంగ వలయు నీవు. (కాశీ. 7—129)

అని విశాలాక్షీమహాదేవుల పరీక్షతో నీకథ మొదలుపెట్టఁబడినది. ఈప్రారంభము మూలమునఁగూడ నిట్లేకలదు. "ఏకదా తస్య జిజ్ఞాసాం కర్తుం దేవీం హరోఽవదత్" అని. ఈవిషయము భీమఖండమున వ్యాసుఁడు శపింపఁబూనునవసరమున శాప ముపసంహరించి యిటు రమ్మని పిలిచిన విశాలాక్షిచే ననిపించినాఁడు.

"భిక్ష లేదని యింత కోపింతురయ్య
కాశికాపట్టణమువీఁదఁ గానిదేయ ?
నీమనశ్శుద్ధిఁ దెలియంగ నీలకంఠుఁ
డింత చేసెనుగాక మఱేమి బ్రాఁతి ?"

(1) వ్యాసునికి భిక్ష దొరకని దొక దినమా ? ఏడుదినములా ?

"ఎన్నఁడుఁ జూడము విననము
నిట్టిమహాద్భుత మేమి చెప్పుదున్ గిన్నరకంఠి ...
నిన్నటినుండి యేము నిఁక
నీగియు నంటిమి నిటుప్రిపాసముల్"

అనియు,

"...ఒక్క దినంబుమాత్రలోఁ, బొట్టకు లేక తిప్పెదవు పుణ్యగుణం
బుల రాశిఁ గాశికన్,"

మొదలగు సందర్భములందు వ్యాసుని వచనమైన పైపద్యముచేతను, గృహిణీవచనమైన రెండవపద్యముచేతను వ్యాసుని కొక దినముమాత్రమే భిక్ష లేదని కాశీఖండమునుబట్టి స్పష్టమగుచున్నది. దీని మూలగ్రంథమునఁగూడ—

"తదహ్ని నాలభద్భిక్షాం పరిభ్రమ్య సమంతతః క్వచిత్
ఉపోషణపరో భూత్వా తత్రైవాసీ దహర్నిశం,
అథాన్యేద్యుర్ద్యుని ర్వ్యాప్తే కృత్వా మాధ్యాహ్నికం విధిం
ప్రతిజ్ఞాయ స భిక్షార్థం ..."
అని యుండుటచే నేకదినోపవాసమే స్పష్టము గుచున్నది.

ఇంక భీమఖండమున —

"మే మేఘనాళ్ళదనుకను
స్వామీ యుపవాసముండి జడిసితిమి మునిరాణ్"
"కాశిలో నేడునాళ్లు నిష్కారణంబు
ఛాత్రులును నేను నిరుపవాసంబు సలిపితిమి"
"ఇద్విధంబున సప్తవాసరోపవాస మానససంభూతక్రోధాతిరోషా
వేశంబున" అనియు: —

దీనిసంస్కృతమూలమున: గూడ

"సప్తఘస్రోపవాసార్తా భృశం వ్యాకులితా వయం"
"కిం వక్ష్యేఽన్యదహోనిందన్ కాశ్యాం సప్తదినాన్యహో
నిష్కారణోపవాసార్తాః"
"సప్తస్వేవ దినేషు త్వ మోదనాభావమాత్రతః"
"దినాని సప్త క్షుధయా బాధితా యూయముత్తమాః"
అనియు వ్యాసుని యేడుదినములు భిక్షలేకపోయెనని యున్నది. ఏడు దివసము లీఁగలియుఁ బాముకును బలియుఁ బుట్టక పెక్కురుశిష్యులతో బాధపడినవాఁడుగనుకనే యతనికిఁ బుణ్యరాశికాశికనుగూడ శపించుటకు సమర్థమైన కోప ముదయించినది. ఇట్టిసందర్భమున వ్యాసుఁడు శపింపఁ బూనుటయుఁ జాలవఱకు యుక్తముగానే యున్నది.

"సప్తఘస్రోపవాసార్త్యా తీవ్రయేత్థం కృతోద్ధతిః" అనివ్యాసుతే వచించియున్నారు.

మఱియు నిటఁ దెనుఁగు కాశీఖండమునందలి వ్యాసులు క్షుధా వ్యథకుఁ దాళఁజాలక 'వాడవాడల కీపెద్దవలకాట' అని కాశికను దూషించుచు' భిక్షాన్నంబు పుట్టనిదినఁ బుడుం గలదె ?

"రేపాడి మేలుకని నే

నేపాపాత్ముని మొగంబు నీక్షించితినో'

"భాజనంబులలోన నిప్పుచ్చురంబు"

"ఉపవసింతుముగాక నేఁ డుడిగి మడిగి"

అనునవి మొదలగు దైన్యములు పలికినాఁడు. దీనికి మూలమునందలిమార్గము వేఱుగ నున్నది.

వ్యాసుల రెండవదినమునఁగూడ భిక్ష దొరుకకునికికిఁ గారణమేమనుచు "కాశికయం దనిష్ట మేమైనఁ గలిగినదా? అన్నక్షయము గలిగినదా? పురవాసులకెల్ల రాజదండన మొక్కపరి సంభవించెనా? మాయం దీర్ష్యచే నెవ్వరైన భిక్ష వారించిరా? ఏదేని యుత్పాతముచేఁ బౌరులు దురవస్థ కలవారైరా?" అని యనేకవిధములుగా వికల్పించినాఁ డామహాత్ముఁడు. అంతేకాని యాంధ్రమందువలె దైన్యంబులు పలుకలేదు. మూలమందలి వ్యాసవితర్కమూహాచిత్యము తెలుగున విలుపముచేయఁబడినది.

"ద్వితీయేహ్న్యపి యద్భిక్షా నలభ్యేతాతియత్నతః

అనిష్టం కించిదత్రాసీన్మహాగురునిపాతజమ్

అన్నక్షయో వా సర్వస్యాం నగర్యా మభవత్ క్షణాత్

రాజదండోఽథ యుగపత్ జాత స్సర్వపురౌకసాం

అథవా వారితా భిక్షా కేనాప్యస్మాసు చేర్ష్యయా

పురౌకసోఽభవన్ దుస్థా స్తూపసర్గేణ కేనచిత్"

అని పై వితర్కమునకు మూలము.

2. వ్యాసుని శిష్యులెందఱు ?

కాశీఖండమున:—

"అయుతసంఖ్యశిష్యు లాహూయిభిక్షుల
వేఱువేఱ భిక్ష వేఁడి వేఁడి"

అనుపద్యమునుబట్టి వ్యాసుని శిష్యు లయుతముగా నున్నట్లు చెప్పఁబడి నది. అయుత మనఁగా పదివేలు. దీనికి మూలమున "అయుతం మమ శిష్యా యే తై స్సహం క్తి సుహాం వ్రజే" అని యున్నది. ఈవిషయము భీమఖండమున "మున్నూరు శిష్యులును నేను" అని తెలుఁగునను, "ఉ పావిశామ శిష్యాణాం త్రిశతీచాహ మగ్రతః" అని మూలముననుగూడఁ గలదు. వ్యాసశిష్యులు మూఁడువందలా ? అయుతమా ? లేక అయుతమునకుఁ బెక్కురు అని యనుకొనుటయా ?

3. పదార్థావిష్కారము.

దీనినిగూర్చి కాశీఖండమున వ్యాసుఁడును శిష్యులును బంక్తి సాఁగించి కూరుచున్నవెంటనే విచిత్రముగా నులివేఁడికట్టావితోఁ బదార్థము లావిర్భవించినవి, భవనభర్త యన్నము దారవోసినాఁడు అని మాత్రము గలదు. దీనికి మూలమున—

"భోక్తు మేవోపవేశితాః
తద్దివ్యపాకసంభారాన్ దృష్ట్వా తద్రుషయః క్షణాత్
పరాం తృప్తి ముపగచ్ఛన్ ...
అతితృప్తిం సమాపన్నాః తే తదన్ననిషేవణాత్"

అని మునులు వచ్చుసరికే సమస్తభోజనపదార్థములును సిద్ధముగా నున్నట్లున్నది. ఇఁక భీమఖండమున మున్నూర్గురు శిష్యులతో వేంచేయుచున్న వ్యాసుని, గృహిణి సబహుమానముగా భోజనశాలకుఁ గొంపోయి వృద్ధానుపూర్వకంబుగ గూర్చుండఁబెట్టినది. ఆమెయనుమతిని దివ్యపురంధ్రులు చక్కని యనఁటాకు లిడినారు. గృహిణి పంక్తులన

డుచు నుండి పచారులొనర్చుచు గంధపుష్పాక్షతలచే మునులను బూజించివినయముతో —

"ఇందటుఁ గూడి శాంతి వహి
యింపుడు మజ్జనమాచరింపు డ
ర్ధేందుకళాకిరీటునకు
నీయమృతాన్నము లీపదార్థముల్
మందగతిన్ భుజింపుడు స
మస్తజగత్పతి కాశికాపురీ
మందిరవిశ్వనాయకుఁ డు
మాపతి ప్రీతి వహించుఁగావుతన్."

అని మునులకందఱకు నాపోశనములు వోయుచుండ మునులపుడు "వండినచొప్పునుం బొగపు
వాసనయున్ బొగపాఱుచందమున్
భాండసమృద్ధి ... ...సర్వమంగళము"

అని వితర్కించుచు నిదేమిదేమయా ? పదార్థములు లేక యీ యాపోశనము లేమి ? అనియు

"ఆకటూకు జూచినన్, రుషులనె గుండె యోగిరము శాకములున్
బొడఁగానరామికిన్
'పాత్రసంశుద్ధి కార్యంబు ప్రస్తరించి, యూరకుండిరి యిదియేమి
యొకో ?..."

"కాని మిమ్మాదివసంబును నిన్నటియట్లగాక" అనిబిక్కమొగము పెట్టిరి. తరువాత నాసాధ్వి యొకమాట యన్నది.

"ఆరగింపుడు లెండు మీ కమృతమస్తు
ప్రొద్దువోయెను జుండు ..."

అని యంజలి యెత్తె. తోడన సకలపదార్థము లామెయమోఘవాగ్విలసనంబున నావిర్భవించెను. అప్పు డాపరిభావముఁ గాంచిము

ను లీమె నన్నపూర్ణమనుగా గ్రహింపఁగలిగిరి. సంస్కృతమునఁ గూడ నీకథాపోషణ మిట్లే యున్నది

"అథాస్మానర్చయామాస గంధపుష్పాక్షతైస్సతీ"
పంక్తిం పంక్తిం సమాసాద్య బ్రాహ్మణానాం వరాంగనా
సంతర్పణేన విప్రాణా మనేన భగవానయం
శ్రీకాశీపురవిశ్వేశః ప్రీతోభవతు శంకరః
తస్మిన్నవసరేహంచ సుమంతుః పైలజైమినీ
సవైశంపాయనశ్చాన్యే తర్కవ్యాకులతాం గతాః
న దృశ్యతే పాకచిహ్నం న చ భక్ష్యాదివాసనా
దృష్టే కదలికాపర్ణే జాయతే హృదయవ్యథా

...　　...　　...　　...

అస్మా న్విలోక్య భోక్తవ్యం విప్రా అమృతమస్తు వః
ఆపోశనే గృహీతేஉభూత్తత్క్షణేஉన్నం చతుర్విధం
నానావిధాని భక్ష్యాణి ...తత్ర్పభావో మహాద్భుతః"

ఈకథాపోషణము కాశీఖండమున లేదు. భోజనానంతరము మును లామెను విశాలాక్షిగా నెఱిఁగినట్లు చెప్పినాఁడు. అంతేకాక కనివిని యెఱుఁగనిపిండివంట లన్నియు నావిందున మును లారగించినట్లు శ్రీనాథుఁడు మూలమున వ్యంగ్యమగువిషయమును బెంచి కథాభాగమును బోషించువిషయమును దుంచినాఁడు.

4. భిక్షాప్రార్థనము.

తెనుఁగు కాశీఖండమున నయ్యాదిమశక్తి, కమండలువు పగులనేసి శాప మీనున్న వ్యాసు నిటురమ్మని పిలిచినది. వెంటనే అందికొన్నది.

"ఆకంఠంబుగ నీవు మాధుకరభిక్షాన్నంబు భక్షింపఁగా
లేకున్కిం గడునంగలార్చెదవు మేలే లెస్స శాంతుండవే
నీకంటె న్మతిహీనులే కటకటా నీవారముష్టింపచుల్"

నీవు గొంతుమోవ తిండిలేక యంగలార్చెదవు గొప్పశాంతుఁడవే.

నేఁడు భిక్షలేనికారణమున శివునియర్ధాంగియైన కౌశికను శపింపఁ జూతువా? బ్రాహ్మణుఁడవు గదా. నీ వేమన్నఁ జెల్లు ననియా? అని భాషించి వైచినది. తరువాత.

"వైశ్వదేవాదివిధులు సర్వమును దీర్చి
యరయుచున్నాఁడు నాభర్త యతిథిరాక
నతిథి పంక్తికి రాకున్న నారగింపఁ
డొంటి నొకనాఁడు..."

"ఆఁకొన్నని న్నిప్పుడు హెచ్చుకుండాడుట మముఁబోటిగృహిణులకు మెచ్చుగాదు" అనియుఁ బలికినది. దీనికి మూలమున,

"అథగచ్ఛన్ మహాదేవ్యా గృహద్వారి నిషణ్ణయా
ప్రాకృతస్త్రీస్వభావిన్యా భిక్షార్థై ప్రార్థితోఽతిథిః
భగవన్ భిక్షుకాస్తావ దద్య దృష్టా న కుతశ్చిత్
అసత్కృత్యాతిథిం నాథో న మే భోక్ష్యతి కర్హిచిత్
వైశ్వదేవాదికం కర్మ కృత్వా గృహపతిర్మమ
ప్రతీక్షతేఽతిథిపథం తస్మాత్త్వమతిథిర్భవ
వినాతిథిం గృహస్థోయస్త్వన్నమేకో నిషేవతే
నిషేవతేఘం స పరం సహితః శ్వపితామహైః
తస్మాత్త్వరితమాయాహి కురు మే పత్యురీహితం
పతిర్మే బహుకాలీనః కాలం న సహతే చిరం
ఆశు గత్వా సమాగచ్ఛ..."

ఇందుఁ దెనుఁగులోనిరీతిగా ముందు విశాలాక్షి పలికినచండభాషితములుగాని హెచ్చుకుండాడుటలుగాని లేవు. ఎంతనేర్పుగా నుడివినదో పరికింపుఁడు. మఱియు,

"ఎంతయును కాల మీవఱితం బిట్లు సెల్లె"
"వ్రతము తప్పి భుజింపంగ వలను గాదు"

అని తనయయుతసంఖ్యగలశిష్యులు దానును గలిసియే భుజింపు నాచార

మనియు, అనాశకవ్రత మనియు వారినెల్లఁ బిలిచినఁ గాని నే నొంటిగ నీయింటఁ భుజింపరా దనియుఁ దెనుఁగువ్యాసుఁ డనినాఁడు. దీనికి మూలమున

"అస్తి మే నియమః కశ్చిత్ స సిద్ధిం చేద్వ్రజే చ్ఛుభే,
ఏకభిక్షాం తథాహం తు కరిష్యే నాన్యథా పునః
అయుతం మమ శిష్యాణాం మైత్రే స్నపంక్తి మహాం వ్రతే
అస్నం నామ స్నానయాత్రాసు శాప ద్భోక్ష్యే న్యథా నహి"

అనియు. గలదు కాశీఖండమున విప్రోత్తమా! శాప మువసంహరించి యిటు రమ్మన్నది యాదిశక్తి. తరువాత.

'భిక్షు లేదని యింత కోపింతురయ్య
కాశికాపట్టణముమీఁదఁ గాని నేయ ?"

"ఏడు దినంబు లన్నమున కెడ్డము ప్రుట్టినయంతమాత్ర లో
నేడు చేచున్న వాఁడవు మునీశ్వర నేఁడును నీదు కోరికల్
పాడఱిపోయెనే శివుని భార్యకుఁ గాశికిఁ బుణ్యరాశికిన్
గాదు నొసర్పఁజూచెదవు గంతపుఁగ్రోధము పెచ్చు లెచ్చఁగన్"

నీవు విప్రుఁడవు గాన నేర మెంచరాదు. భిక్షకు రమ్ము, అన్నది. తరువాత వ్యాసుఁడు

"తల్లీ యిన్నిదినాల కేనియు సుధాధారారసస్యందిమై
యులంబున్ సుఖయింపఁజేయుపలు కెట్లో వింటి నిప్పేటికోఁ
బెల్లాఁకొన్నకతాన నే నొకఁడనే భిక్షానకు న్వత్తుకో
మెలాశిష్యులఁ గొంచువత్తునో ?" అనియు

అమ్మా! నీ విడుభిక్ష నందఱము వంచి కుడిచి బ్రదికెకము పాణంబు లందఱివి సమానమేగదా, అని యన్నాఁడు. వెంటనే యామె నీవు నీశిష్యులతోఁ గూడియే భిక్షకు రమ్మన్నది. దీనికి మూలమున:—

"కోపే నాలం న భిక్షేతి కాశికాయాం హారేణ శ్రే

మనో దుష్టం కృతాన్యేత దన్నానాగమనక్రియా
సప్తస్వేవ దినేషు త్వ మోదనాభావమాత్రతః
రోదనం కురుషే క్లాంతః కథం తాపసపుంగవః
తవ ధైర్యం వివేకశ్చ నష్టే. కిం పరియా రుషా
బత వారాణసీలోకోత్తంస బాలచంద్రశిఖామణేః
ప్రియభోగపురంధ్ర్యాం తే కోపోఽస్మి న్నగరోత్తమే"

అని యున్నది, తరువాత వ్యాసుఁడును:—

"మాత ర్మయా కథమపి శ్రుత మస్మిన్ పురే చిరాత్
వాక్యం సుధారసస్యంది హృదయోల్లాసకారణం
భిక్షార్థ మేక ఏవాహ మాగమిష్యామి వో గృహం
శిష్యైః కిం వాఖిలై స్సార్క మేకం సత్యంచ మే వద"

అనియుఁ జెప్పి యున్నదిగాని శిష్యసహితభోజన మొక వ్రతముగాఁ [illegible]దు. పైఁగా నాతోపాటు నాశిష్యులకుఁ గూడ భిక్ష నరుగ్రహింపు మన్నట్లు సూచిత మైనది. గృహిణీసంభా[illegible] [illegible]శీఖండమున కర్కశముగానున్న దనక తప్పదు.

[illegible] వ్యాసుని మందలించుట.

"భోజనా[illegible] ధర్మపత్నిగాఁ దానును నాస్థానంబున సుఖోపవిష్టుఁ డై [illegible] రావి చ" అని ప్రారంభించి కాశీనగరంబున కిష[illegible]ం బొనర్చిన వ్యాసునికిఁ దగినశిక్ష చేయఁదలంచి యీశాని:—

"ఎట్టు పురాణముల్ పదియు నెన్మిదిఁ జెప్పితి వెట్టు వేదముల్
గట్టిగ విర్వ[illegible]ంచి నుడికారపుసొం పెసలార భారతం
బెట్టు రచించి తీవు [illegible] పెట్టయి తొక్కదినంబుమాత్రలోఁ
బొట్టకు లేక [illegible] పుణ్యగుణంబులరాశిఁ గాశికన్"

"క్రోధంబు ఫలము సిద్ధుల, బోధనునకుఁ దీర్ఘవాసమున కుచితంబె క్రోధము వారాణసిపై, గోపించిన విశ్వధర్త గోపింపఁడొకో!"

"వారణాసి ముక్తిస్థానం బీభీత్సుము మీఁద నెవ్వం డన్యాయము దలఁచు వాఁడు కఱద పిశాచం బగుఁ గాని [illegible] కను జాలిఁపక [illegible] [illegible] తీసది. వెంటనే యూఁ

"కాశి [illegible] వదంగ వచ్చునంటు గాఁడు పోఁడు
వెడలిపోవ్వను మాటలు వేయు నేల ?"

అని [illegible] క్షరముల నధిక్షేపించినాఁడు [illegible]. పాపము వ్యాసుఁడు [illegible] శంకరులఁ బ్రార్థించినాఁడు. అతఁడు వినక పుణ్యకాలమందును భూతతిథిని మాత్రము వచ్చుచుఁ [illegible] శిబాసి [illegible] యనలకుఁ బోవచ్చు. [illegible] గములు కానరా నంతదవ్వు పోపొమ్మని శపించుచు [illegible]. చూచితిరా దైవపరీక్ష యొంతదుఃఖాంతముగ ముగిసినదో. [illegible] సంస్కృత మూలమున రీతి వేఱుగ నున్నది.

మునులు భోజనానంతరము [illegible] నుద్యుక్తులై యుండగ శంకరునిచేఁ పార్వతి కనుసన్న చేయఁబడి వ్యాసుని ధర్మమునుగూర్చి ప్రశ్నించినది. అతఁడు సాధారణధర్మములు చెప్పుచు 'కోపము లేనికయు పరోత్కర్షాసహనము విచార్యకారిత్వము, మున్నగునవి ముఖ్యధర్మము లనును. వెంటనే మహాదేవుఁ డా చెప్పినధర్మములలో నీ యొద్ద నేమి గలవయ్యా? అని యడుగఁగా వ్యాసుఁడు మఱి మాటాడలేదు. అప్పు డీశుఁడు వ్యాసుని దెప్పుచు స్వార్థసిద్ధి నందక కోపముచే నెవఁడు శాప మిచ్చునో యాశాపఫల మెవఁడనని యడుగ, వ్యాసుఁ డట్టివాఁ డాశాపఫలమును దానే యనుభవించు ననెను. అప్పు డీశుఁడు వ్యాసుని యపరాధ మొనెత్తి తెలిపి శపించును. దానికి వ్యాసుఁడు గడగడ వణఁకుచు నంబికను శరణు వేఁడి యష్టమిచతుర్దశీతిథులందుమాత్రము కాశీప్రవేశమున కవకాశ గలిగించ విశ్వేశునితోఁ జెప్పు మని పాదములపైఁ బడును. పతి నడిగి యామె దానిని ముదలపెట్టును. ఇట్టుండ నీకథను దెనుఁగులో వేఱుగా గ్రహించి కొంత విడుచుట యేలొకో ? చూడుఁడు.

(వ్యాసఉవాచ)

స్వాధ్యాంతఃకరణే మాతర్మమాపి విపాన్నమానదే
సపమధర్మోనాన్యోస్తి యస్త్వయా పరిచర్యతే
త్వమేవ ధర్మాం జానాసి పతివ్రతే రతా

(గృహిణ్యువాచ)

అయంధర్మో భవేన్మ్నానం క్రియతే చ స్వశక్తితః
సాధారణాని ధర్మాణి సంపృచ్ఛే తాని మే వద

(వ్యాసః)

"అనుద్వేగకరం వాక్యం పరోత్కర్షసహిష్ణుతా
విచార్యకారితా నిత్యం స్వధర్మ్యోదయచింతనం

(గృహస్థఉవాచ)

ఏషు ధర్మేషు భో విద్వంస్త్వయి కోస్తిహి తద్వద
ఇతి పృష్టస్తదా వ్యాసః తస్మై కించిన్నచోక్తవాన్.

(గృహస్థః)

త్వయ్యేవహిదయాసమ్యక్ స్థైర్యం త్వయ్యేవ చోత్తమం
త్వయి సంభావనాస్త్యేవ కామకోపవినిగ్రహే
త్వమేవ సమ్యగ్జానీషే వక్తుం చోద్వేగవర్జితం
త్వయ్యేవ సమ్యగ్దృశ్యేత పరోత్కర్షసహిష్ణుతా
విచార్యకారితాయాశ్చ త్వమేవ నిలయో మహాన్
మమైకం బ్రూహి భోవిద్వన్ శాపం దద్యాచ్ఛ యఃకృథా
అలభన్స్వార్థసంసిద్ధి మభాగ్యాత్తస్యకస్య? సః

(వ్యాసః)

యస్స్వార్థసిద్ధిమలభన్నభాగ్యాచ్ఛపతి క్రుధా
సశాపఃప్రత్యుతభవేత్ శప్తురేవా వివేకినః

... ...

... ...

తచ్ఛ్రుత్వా వేపమానస్సః పరిశుష్కోష్ఠతాలుకః
జగామ శరణం గౌరీం మాతా స్తచ్ఛరణాగతః
ఉవాచ చ వచో మాతః త్రాహి త్రాహి భృశం రుదన్
పరిత్యక్ష్యామి సదా క్షేత్రే ప్రతిభూతంచ పార్వతి
దిశ ప్రవేశనాదేశం నేశ స్త్వదాజ్ఞోల్లంఘకః
ఇత్యుక్త్వా తేన మునినా భవానీ కరుణాజనిః
ముఖాం మహేశితు ర్వీక్ష్య తథేత్యాహ తదాజ్ఞయా"

ఇంక భీమఖండమున నీవిషయము పార్వతీ పరమశివు లిరువురును ఋషులెల్ల భుజ మెత్తి శపథసించియున్న ప్రదేశమునకే వచ్చిరి. తోడన ఋషిపుంగవుల రోషన ప్రాసములలోఁ బహిత్యత్తాన మొనర్చినాఁడు. నమస్కరించినాఁడు కండ్లుకట్టినాఁడు. వెను వెంటనే శంభుఁడు కోపసంరంభుఁడై

"ఓరిమరాన్నని రముష్టిం పచాభాస యోజనగంధి ప్రథమపుత్ర దేశనాన్నభుడుర్భావనాపరతంత్ర బహుసంహితావృథాపాఠపఠన ఖారగ్రంథగుంభన పండితం మన్య"

అని మొఁసలిడి నీవా, కాశికను శపింతువంటు "పొమ్మ్మ నిర్భాగ్య మాయూరిపొలము వెడలి, యెచటికేన్ శిష్యులును నీవు నీతుణంబ"

"పోక నడగొట్టితేనియు, రాకింతుఁ జుమీ మొగంబు రాచట్టుపయున్,
శ్రీకాశిక నిందించిన నీకింతట నేలపోవు నీచచరిత్రా"

అని చెవుల బెట్టరాని కఱకులు నుడివెను. అహా! భక్తుని భక్తి పరీక్షింపఁబూని యాతని నెన్నెచిక్కులు పెట్టిన భగవంతుని పరీక్షాపాక మెంత సున్నితమో పరికింపుఁడు ? అప్పుడు వారిపు గులం బడినాఁడు వ్యాసుఁడు. అంబ కనుగ్రహము గలిగినది. దీనికిఁ గారణము

"కాశి శివునకు శుద్ధాంతకాంత గాన
దానిపై నగ్గి కోపపాత్రంబనైతి
కాశి గౌరికి సవతియే గాన, నేను
దానిపై నగ్గి ప్రేమపాత్రంబునైతి"

అని వ్యాసుఁడు మున్నే చెప్పికొనియున్నాఁడు. అప్పుడు

"వెలివడు మోసుమూర పదివేలవిధంబులనైన నిన్ను నే
మఱవ మహేశ కొంజనుల మూని సుఖంబున దక్షవాటికిం
దుఱఁగలిగొన్న సమ్మదముతో గమనింపుము భీమనాయకుం
డఱిగొఱలేని వేల్పు నిఖిలాభ్యుదయంబులు నీకు నయ్యెడున్"

అని యౌదార్యపు పంపినది భవాని. సత్యముగా నీవిశ్వేశ్వరప్రవృత్తికై వ్యాసునికప్పు డెట్టి యభిప్రాయమున్నదో గ్రంథముననే స్థానాంతరమున నాభావము వెల్లడించియున్నాఁడు. చూడుఁడు.

బాదరాయణుఁడు కాశికి శిష్యగణముతోఁ గైవల్యసిద్ధికేఁగియున్నాఁడు. మనమును బోవుదమని తెండని మైత్రావరుణ బృహస్పత్యత్రి భరద్వాజముఖ్యులగు మునులును బ్రయాణమై కాశికేఁగిరి. అచ్చటి పురజనులవలన విషయము తెలిసికొన్నారు. అప్పుడువారు

"కిమర్థం బత విశ్వేశః స్వయం కోపాకులోఽభవత్
దినాని సప్తదత్వాన్నం పరిపీడితనాయకం
శిష్యసంఘసహితం మునీంద్రం బాదరాయణం
ద్వైపాయనం ధిక్కృతవాన్ సోఽపి కాశీపతి స్స్వయం
పార్శ్వే రక్షాం నతోఽకథం కృపయా ధారయిష్యతి." ౧౪ అ౯౮–౨౦

"కూడుపెట్టక యేన్నాళ్ళు కుతిలపఱచి, గాసిసేయుట యిది తప్పుగాదె తనకుఁ ఎదురు కెదురేల కోపించె నిందుధరుఁడు, అకట గుండెట్టి బాదరాయణునిమీఁద"

"ద్వైపాయనముని వెడలం, ద్రోసించిన కోపగాఁడు ధూర్జటి యీకాశీపతి మనలను ననుకం, పాకుఁడై యిచట నేల బ్రదుకఁగనిచ్చున్"

అని యనుకొని గిరుకున దక్షపురికి బయలు వెడలినారు.

ఇంక దీనికి మూలముగూడ సరిగానేయున్నది. ఆంధ్రకాశీఖండ ఘట్టమునకును దానిమూలమునకును కథాసంవిధానమందు మార్పును ఆ రెంటికంటె భీమఖండమందు భేదమును జూపట్టుచున్నది. కాశీఖండ

మున భవాని వ్యాసుని నిందించినది. ఈశుఁడు శాపమిచ్చినాఁడు. భీమ ఖండమున నీశుఁడే వ్యాసుని నతిపరుషముగా నిందించుటయు శాప మిచ్చుటయు జరిగినది. భవాని యోదార్చి ధైర్యముచెప్పి వ్యాసునికి ముందుదారి చూపి యాశ్వీరదించినట్టు లున్నది. సంస్కృత కాశీఖండము నందు వ్యాసునిచే శరణుపొందిన దేవి కొంత కరుణించి పుణ్యతిథు లందుఁ గాశీప్రవేశమునకు సెల వీయఁగాఁ దెనుఁగున శివుఁడే దానిని మొదలపెట్టినాఁడు. మఱి పార్వతిమాటయే లేదు. మఱియు భీమఖండ మున "ఆకంఠపూర్ణం నిశ్శంకం భుక్తవంతో వయం తథా" అను ఋషు లమాట కాశీఖండమున "ఆకంఠంబుగ నీవు మాధుకరభిక్షాన్నంబు" అని పార్వతిచే ననిపించినాఁడు, వ్యాసుఁడు భిక్షకు రమ్మనిన గృహిణిని "కమలలోచన, నీలవేణి, బింబాధరోష్ఠి" అని సంబోధించినాఁడు. మూలమున "భద్రే! కాత్వం కుతః ప్రాప్తా పూర్వం దృష్టా న కుత్రచిత్ మన్యే త్వన్మయీ మూర్తిః ... త్వం శుభమానసా, త్వద్దర్శనాత్ పరాం ప్రీతిం సంప్రాప్తా నిందితాయాణి మే" అని పలికినాఁడు. దీనికి "నిత్యం నిత్యే చరంతం త్వాం భిక్షాం శిష్యైః సహైర్వ్రతం, త్వమేవమాం నోజానీషే జానే త్వా మహమేవహి" అనియు నామె చెప్పినది. తెనుఁ గున నిది మృగ్యము. మూలమున సుభగే, శుభలోచనే, సుందరి" అనునట్టి సంబోధనములే యున్నవి. 'వేనలి పాటపాట నరవెండ్రుకతోఁ దిలతండులాన్వయ, శ్రీ నటియించఁ గైసడలి వ్రేలెడు చన్నులు పాలవంకలై, కానసియార్ప వాలుఁదెలికన్నులఁ గల్కితనంబు పీడ్వాఁ గనన్' ఒక స్త్రీ పిలిచినట్టు వర్ణించిన శ్రీనాథుఁడు మున్మున్నే వ్యాసు నిచేఁ బలికించినాఁడు. మఱియుఁ బై పద్యమునకు మూలమున,

'అథ గచ్ఛన్ మహాదేవ్యా గృహద్వారి నిషణ్ణయా
ప్రాకృతస్త్రీస్వరూపిణ్యా భిక్షాయై ప్రార్థితోఽతిథిః"

అనియే యుండ నామె కచకుచాదులు దెనుఁగున వర్ణించినాఁడు. ఇది ప్రాకృతస్త్రీ వివరణమై యుండనగును. మఱియు వ్యాసుఁడు భిక్ష కేఁగినపుడు

"వండుచున్నార మను నొక్క వనజనేత్ర
తిరిగి రమ్మను నొక్క లేఁదీవఁబోఁడి

దేవకార్యంబు నేఁ డనఁ దెలిన యోగ్య
ద్వాః కవాటంబుఁ దెఱవదు వనిత యొకతె'

అనునవి మొదలగు నిషేధవాక్యములు, చర్యలు నమూలకములు. ఐనను నివి యాంధ్రమున సుందరములు.

పురాణములు గీర్వాణభాషలో రచించిన మహాత్ముఁ డొక్కఁడే. అతఁడును వ్యాస మహర్షి. ఇతి వృత్తము వ్యాసునికి సంబంధించిన పరాభవరూపమైన గాథ. అట్టితఱి వ్యాసభగవానుఁడు సంస్కృతభీమ కాశీఖండముల రెంటను దనగాథ భేదభూయిష్ఠముగా వ్రాయుటకుఁ గారణమేమో? కాశీఖండమునఁ దనకుఁ బ్రత్యక్షముగాఁ గ్రియారూపమున ననుభూతమైనసంగతి భీమఖండమునాఁటి కొకరీతిఁ జెప్పుట రూపమున ననుకరింపవలసివచ్చినాఁడు. చిన్నచిన్నమార్పులున్నను సంగతముగానే యుండను. కాని తనకుఁ గల శిష్యసఖ్యము, తనకు శాప మిచ్చినవారి విషయమును, తన్ననుగ్రహించినవారివిషయమును, తనకుఁ గాశిలో భిక్ష దొరకని దినములసంగతియుఁ, దన కిచ్చిన శాపసంగతి విషయమును భిన్నభిన్నముగాఁ జెప్పవలసినంతటి అవుగాని మఱియొండుగాని సంభవించునా?

శ్రీనాథకవిరాజు సంస్కృతమున వ్యాసుఁ డెట్టివాఁడో తెనుఁగున నీతఁ డట్టిసిద్ధహస్తుఁడు. తాను పరివర్తించునపుడు మూలములందలి విరోధఘట్టములఁ గూర్చి యేమనుకొనెనో? పురాణములపైఁ బూర్వపక్షము సేయ నేల యని యున్నదున్నటులే రచించె ననుకొందమా? మూలముననున్న మంచిమంచిసంవిధానముల మార్చినాఁడే. కొంతస్వతంత్రించినాఁడే. ఈగాథ నిట్లు పరస్పరవిరుద్ధముగా రచింప నేలొకో? ముఖ్యముగా శ్రీనాథుని భాషాంతరీకరణపద్ధతి, నైషధము, కాశీఖండము, భీమఖండములనుబట్టిచూడ మూలములందున్న మహత్తరవిషయములెన్నో యీతనియాంధ్రీకరణమున లోపించియు, లేనివి కొన్ని చేరిగియు రుచిభేదము ననుసరించియుఁ గొన్ని మార్పులతోఁ జేరియుండె ననక తప్పదు. (ఓమితి శివం)

ఈవ్యాసము ఆంధ్రసాహిత్య పరిషద్వార్షిక సభలోఁ జదువఁబడినది. ఆం. స. సం.

ద్వితీయాశ్వాసము.

సవర్ణోణరుచుల నందము లగునెఱిజడల్
దలిసులుగా నొక్కదళువు మొఱసి
లలితవిలాసంబుగా బాలచంద్రుండు
విరిపువ్వుగా తెన్ను ముకువు వడసి

గీ. కరుణా మకరందధారగాఁ గరిముఖులువ్రు
గన్నతివృఁ డనునూతనకల్పతరువు
మాఱఁ దరముగ ఫలలాభసూచకముగఁ
గసర నమ్మునినెదురఁ బ్రత్యక్షమయ్యె.

క. ఆనంది యపుడు హరునకు
నానందితసరణి ఫాల మవని౦ జోకం
గా నగుచుఁ గరము నగుచును
దా నతులితభక్తి నిటలతటమున్ ద్రెచ్చెన్.

క. జయ వివిధోపనిషత్సం
చయశయున చరాచరాత్మజగదయున క్షసం
జయ శశిరవినయనకృత
స్వయముదితజ్ఞానముఖ్య సౌఖ్యానయనా!

క. భువనసిసృక్షారక్షా
త్వవనజిఘృక్షాత్వవస్థ వాగ్ధవనిటల
త్వవతార తత్తదభీ
ష్టవిశేషవ్రాత జయ యసంయజ్ఞేతా!

క. పంచవిధర్ష్మదగజా
పంచేత్వాత్రాణవప్రభావైకవిభా
పంచాననభావలస
త్పంచాక్షరమంత్ర జయ కృపాపరతంత్రా!

క. అనిబహువిధములఁ బ్రస్తుతు
లొనరింపఁగ నెలమిఁ బొంది యొగి నందికి ని
ట్లని యానతిచ్చె శంకరుఁ
డనయము ననుకంప చూపులందు నటింపన్.

చ. తలఁపఁగ నేనిరాని క్రియఁ దాపసపుంగవ నిష్ఠ యొప్ప నీ
వలవడఁ జేసినట్టిపరమాద్భుతఘోరతపంబుచేత నే
నెలమి వహించి యిప్పుడ యభీష్టఫలంబుల నిత్తు నంచు ని
ర్మలమతి వచ్చినాఁడను వరంబు వరింపుము సంతసంబునన్.

క. నావుడు శిలాదనందనుఁ
డావిశ్వజగద్విధాతయానతి విని త
త్పావనపదాబ్జములకుం
గేవలమగు భక్తి మ్రొక్కి కృతనిశ్చయుఁడై.

గీ. సరవి నింకను (నిట్లు) వత్సరసహస్ర
మేను మిమ్ము భావించుచు నింపుతోడఁ
జపము సలుపంగఁ జాల నచ్చపు మహాత్మ
మిమ్ము మఱి యొల్ల నెవ్వియు నిందుమౌళి.

వ. అని విన్నవించిన విని సదాశివుండు వెఱఁగుపడుచు నయ్యభిమతంబు ప్రసాదించి యతని నవలోకించి నీవు దపంబున నిలిపిన యీమహీస్థలంబును నీపేర నందిమండలం బనుమహాతీర్థంబుగా నిచ్చితి మనిఁ యానతియిచ్చి యంతర్ధానంబు నొంది యభినందితానందంబున కైలాసంబునకు విజయంచేసె; నట నందియును సలబ్ధవరుండగుచుండి యొక్కవాసరంబున,

ఉ. కమ్రతరప్రమోద మెసఁగంగఁ దదాశ్రమభూమి డించి యా
తామ్రరుచిప్రపూర్ణనవతామరసాకరరమ్యమున్ ఫలా
నమ్రమనోజ్ఞశాఖితరుమధ్యమునై తనరారుచున్న యే
కామ్రకనామతీర్థమున కాదటమైఁ జని నిశ్చలాత్ముఁడై.

మ. హరునింగూర్చి మహేశు నెంచి గిరిశుం బ్రార్థించి దాక్షాయణీ
శ్వరుఁ గాంక్షించి త్రినేత్రుఁ గోరి రజనీశస్ఫారఖండాంశభా
స్వరు నుల్లంబునఁ జేర్చి సల్పెఁ దప మాశైలాది యామోదియై
వరుస న్దివ్యసహస్రవర్షములు దుర్వారంభ ఘోరంబుగాన్.

వ. అంత నతని దుశ్చరతపశ్శక్తికి దుర్ఘటనిజభక్తికిం బ్రియం బందుచు నిందుధరుండు నిరంతరాజ్ఞాచరణప్రవణంబు లగుప్రధానప్రమథగణంబులం బిలిచి యేకామ్రకస్థలంబున మత్పరమభక్తుండును నిష్ఠురతపోయుక్తుండును నగుశిలాదపుత్త్రుం డున్నవాఁడు; మీ రక్కడి కరిగి సశరీరంబుగా నమ్మునినాథుని గనకవిమానంబుమీఁద నిడుకొని రమ్మని యానతిచ్చి వీడుకొలుప నవధరించినం జని.

క. తదనంతరంబ వారలు
ముదమున నేకామ్రతీరమున కరిగి శిల
స్సదనాస్తరణ బ్రహ్మాని
నదసంశ్రవణప్రమాభిసంధిన్ సందిన్.

క. కని యద్భుతమయులై య
మ్మునిపుంగవుమీఁద రుచిరముగఁ గురిసి రా
రనఘామరవృక్షవిహా
తనపుష్పప్రకరసాంద్రతరవర్షంబుల్.

చ. ప్రమథవరేణ్యు లప్పుడు ప్రభాపటలీవిభవాభిశోభితాం
గములు దలిర్ప నాతనికిఁ గన్నులపండువుగాఁగ నగ్రభా
గమునకు వచ్చినిల్చి మణికాంచన నిర్మలదీప్తిమద్విమా
నము నొకఁ డగ్గిఁ జూపి జతనంబున నిట్లని రేకవాక్యులై.

గీ. సకలదేవగురుఁడు చంద్రకళాధరుం
డీశ్వరుండు నిను సమిద్ధకరుణ
గొనలుపాఁగ నిపుడు దనసన్నిధికిఁ దేరఁ
బనిచినాఁడు మమ్ముఁ బావనాత్మ!

వ. అని పలికి యతని మంగళస్నానపవిత్రగాత్రుం గావించి దివ్యమా ల్యాభరణంబులు శృంగారించి విమానంబునడిమిభద్రపీఠంబునఁ గూర్చుండ నునిచి యప్సరఃకాంతాయుతసువర్ణచామరవ్యజనం బులను గంధర్వబృందమధురగానంబులను బద్మాసనంబునఁ గింపు రుషులు రచించు మందారాగంబునకుఁ దోడ్కొనిపోయి సము చితప్రకారంబున శాంభవసభాభవనంబు గదియించి రట్టియెడ.

సీ. తుంబురుండును నారదుండును సగ్రభా
గమున గీతప్రబంధములతోడఁ
బరిహాససత్కథాభంగి భృంగీశ్వరుఁ
డెడనెడఁ దగుమాట లలరఁజేయఁ
గాలరుద్రుండు శుండాలవక్త్రుండు ను
పరిపీఠమునఁ గ్రమయుక్తిఁ గొలువ
వామాంకతలమున వఱలు దాక్షాయణి
సరసచేష్టలఁ బ్రేమభరముఁ జెనుప
గీ. నాల్గుదిక్కుల నిజసేవనాప్రసక్తి
నరుగుదెంచిన హరివిరించాదు లెల్ల
నెలమి మడిసందులను జేతు లిడి భజంప
గరిమఁ గొలువున్న శశిమౌళిఁ గనియె నంది.

మ. కని భక్తిం బ్రణమిల్లి లేచి కరయుగ్మంబు న్లలాటస్థలం
బునఁ గీలించి నమశ్శివాయ కరుణాంభోరాశయే భక్తపా
లనదీక్షాగురవే యటంచు మఱియు న్నానాగొంద నందంద మిం
చినతన్నామము లుచ్చరించుచుఁ బ్రశంసించె న్మహారు న్శంకరున్.

క. అపుడు మహేశ్వరుండు ప్రణయంబున నమ్మునినాథుతోడ నీ
విపులతపఃప్రశస్తికిని విశ్రుతభక్తికి నేను మెచ్చితిం
బ్రపురుషవర్ణనీయగుణభాసురసక్తికి నీడుగా విశే
షపుపద మిప్పు డారసితి జక్కఁగ నందుల నిన్ను నుంచెదన్.

వ. అని యానతిచ్చి యతనికిం దనసామీప్యసారూప్యంబులు గృపచేసి నిజసర్వకార్యభారకత్వంబును గణాధిపత్యంబును తదధీనంబులు గావించి యనన్యసామాన్యంబుగా మన్నించె; నది మొదలుగా నందికేశ్వరుండును నిచ్చలు మొగసాలఁ గూర్చుండి జగంబుల విన్నపంబు లాలకించుచుఁ దగినపగిది నుపలాలించుచు నయ్యష్టమూర్తియాసన్నవర్తియగుచు నుల్లసిల్లుచుండె.

క. నంది ప్రసాదమున న
స్పందిత మహిమమున వెలయు భవలీల ప్రియం
బందఁగఁ జదివిన వినినన్
సందత్సభ సిద్ధు లొదవు నరులకు నెపుడున్.

తొమ్మిదవ లీల.

గీ. వినుఁడు సముచితముగ వివరింతు నిటమీఁద
నభవుఁడవధరించినట్టిలీల
నది ఒనర్చు సింధురాసురమర్దనం
బనువిశేషనామ మతిశయిల్ల.

తరల. మహితదానవసంభవుం డసమానవిక్రముదుస్సహుం
డహితభంజననిష్ఠురాత్ముఁ డనర్గళాగ్రహవర్తన
ప్రహితమానసుఁ డాతతోగ్రతపఃప్రభావసముజ్జ్వల
న్మహిమ నొప్పుగజాస్యుఁ డొక్క యమర్త్యశాత్రవుఁడిమ్మహిన్.

గీ. అలఘులీల దశసహస్రయోజనమితి
నళులు నున్నతియును వలము గలుగ
విగ్రహమునఁ జాల విలసిల్లు జంగమాం
జనధరాధరంబు పొలుపు గెలిచి.

వ. ఈదృశప్రభావంబున వెలయు నతఁడు దనమనంబున నిసర్గజంబగు నిర్జరులవలని యలుకం జులక రెట్టించి సముదయంబున దర్పించి యొక్కసమయంబున

సీ. ఖురఖరట్టాకారచరణఘట్టనముల
కులతలనుంతెయును గ్రగ్గోడు గాఁగ
శాతదంతాగ్ర సంజాతఘాతముల గో
త్రమహీధరములు దుత్తుమురు గాఁగ
గర్ణ తాడనసముద్గతపవనంబుల
వార్ధులు పిండలివంటు గాఁగ
నుత్తిష్ఠ ప్రశుండాగ్ర హస్తాగ్రఘర్షణముల
జదలు ... ... చదురుగాఁగ

గీ. నడచె జైత్రయాత్ర(కుల) సన్నాదపటిమఁ
గుటిలగంభీరఘీంకారఘోరఘోష
పటుపటార్భటీపాటితపద్మజాండ
భాసురుండగు నగ్గజాసురుండు.

గీ. ఇట్లు నడుచునప్పుడు హాలాసముత్తాల
సదశిఁ బ్రళయసమయతరణిమండ
లోపమాన తన్మహోగ్రవీక్షణముల
నొక్కపెట్టఁ బాపకోల్క లెసఁగె.

క. అవి భయదప్రసరణముల
నవిరళసంతాపభరసమాహతిఘనతన్
గవిసి మొడతెగని పెక్కువ
వివిధగతిం జగములేఁచి పెంపఱవెట్టెన్.

ఉ. అదయత నమ్మహాసురుఁడు నాజులలోఁ దనతోడఁబోరఁగా
నెదిరినయట్టివారి సముదీర్ణకృతాంతకదండచండతా
స్పదమగుచున్న తుండమునఁ జక్కఁగ నొక్కటఁ జుట్టిపట్టి గ
మ్మదిఁగని మ్రింగఁ జొచ్చెఁ బలుమాఱును దారుణకర్మధీరుఁడై

చ. హరిశిఖిదండిరాక్షసజలాధిపమారుతయక్షపోగ్ర లా
కరిదనుజేంద్రునిష్ఠురపుఁ గైవడి సైఁపక యొక్కపెట్ట యు

ధారబహుసంఘనై స్వాములతో సరుడెంచి యెదిర్చి భీమసం
గరమునకుం గణంగి రవనాఘభుజావిభవంబు సూపుచున్.

వ. ఇట్లు పోరికిం జేరిన నాగపతుల నాకులతపఃఫలం దలంచి రభసంబునం
గసిమసంగి దంతివల్లభుండు

ఉ. కొండెఱ మట్టి పాదములఁ గొండెఱ నొక్కట గ్రుచ్చిఁ గొమ్ములం
గొండఱఁ జుట్టిఁ దుండమునఁ గొండఱ నెఱ్ఱగఁ జూచుఁ జూపులం
గొండఱఁ గొట్టిఁ గర్ణములఁ గొండఱఁ బాఱఁగఁ దోలు క్రూరక్రియన్
గొండఱఁ గట్టి వాలమునఁ గ్రూరవిహారవిభాసశీలుఁడై.

సీ. పదహతిఁ నొగసిన మెదడుతండంబులు
రంపిల్ల మట్టిన రొంపి యగుచు
పదనఘాతంబులఁ జెదరిన ప్రేవులు
తోఁద్రోన తునిసిన తొండము లగుచు
తుండంబువ్రేటునఁ దునిసిన శిరములు
కనుకనిఁ దెగిన పంకజములగుచుఁ
జూపుమంటల వేఁడి స్రుక్కిన భుజములు
గరము మూర్ఛిలి నవాగ్రమ్ములగుచు
మఱియు దంతప్రహారసమ్మర్దనముల
నవిసిపడిన యంగంబులు నాచులగుచు
సమరతల మనుపద్మాకరమును మీఱియు
నాగజాసురసమరవిహార మొప్పె.

వ. ఇట్లు దుర్వారఘోర ప్రకారంబునఁ బ్రతిభటులఁ బాఱి సమరిననతని
ధాకకుం గాక పలాయితసురాధిపు లొక్కయెడఁ గూడి పడి యా
దనుజభయంబువలనఁ గావ సమర్థుండు భర్గుండు గాక యొవ్వాఁడు గల
రతనికి విన్నవింతు మనుచుఁ దలంచి యందఱుం దక్షణంబ రజతాచ
లం బధిగమించి యాజగత్ప్రభువు పెద్దమొగసాల ముందర నిలిచి
కరంబులెత్తి తారస్వరంబున నిట్లని విన్నవించిరి.

సీ. అభయమ్మునిమ్ము భక్తానందసంధాత
శరణంబుగమ్ము విశ్వప్రణేత
కరుణఁజూపుము చారుకల్యాణమయరూప
యార్తిమానుపుము దివ్యప్రతాప
యరయుము కుముదమిత్రార్ధచూడామణి
కావుము దారుణాఘప్రణాశ
చేకొమ్ము శాంభవీచిత్తరూతనచోర
రక్షయొనర్పు నిర్మలవిహార
గీ. యభవ ఫాలాక్ష శంకర యాదరింపు
ముగ్రభూతనాయక మమ్ము నుద్ధరింపు
మజర యక్షుం ద్వయమమ్ము సవరింపు
ప్రకటజయసంగ గతి నవపాండురాంగ
ఉ. మా మొఱ యాలకింపుము సమస్తజగత్పరిరక్షణవ్రతా
మా మొఱ యాలకింపుము సమగ్రదయారససంగమానసా
మా మొఱ యాలకింపుము సమస్తజగత్పరిరక్షణవ్రతా
మా మొఱ యాలకింపుము శమప్రకటాత్మక యోసదాశివా !
క. దిక్కగుము శర్వ శాశ్వత
దిక్కగుము పినాకహస్త దిక్కగుము హరా
దిక్కగుము వృషభవాహన
దిక్కగుము వినాశదూర దిక్కగుము భవా.
త. అని యిట్లు శతమఖాదులు మిగుల నార్తులగుచు నానారూపంబులఁ బలుకు దీనావాపంబుల నొదవు ఘోషంబు రజతాచలంబు గుహాగ ముచ్చుల ప్రతిధ్వనులవలనం బరితాపంబుఁ బొందుచు భూనభోంత రంబంతయు బోరుకలుగఁ గలంగునటుగాఁ జెలంగుచుండు నవసరం బున నంతరాస్థానమంటపంబునఁ బ్రమథగణంబులు గొలువ నొడ్డో లగంబున్న విశ్వనాయకుం డాకలకలం బాలకించి పిలువఁ బుత్తెం చినం జని వారు నుం దత్ప్రదేశంబున.

సీ. ఉపరితలమున నిలుచున్న సంయమీశ్వరు
సంజలిస్థలిఫాలులై యనఘగుజరణి
హావళిచరణ ఘనీవ్యారంబులతోఁ గూడఁ
బోడమిరాఁద నెరగు చెన్నడర నిలిపి
సకియంక వేదికం జననబ్జూచి మురిశించిన
కనక చేతిలోన మస్తకము మోపి
నాతియనితాయ భాసిని నెఱవేఱ్ఱ
......పిగాజనహస్తమునఁ బూని

గీ. కనకకరయుగ్మకంబునఁ జతుర
నథయువతిచాసచిప్పాలబు లర్థిఁ దాల్చి
ప్రకటగంధర్వగీతప్రబంధసుధలు
వినుచునున్న యీశ్వరు లోకవిభునిఁ గనిరి.

క. కని భక్తితోడఁ బ్రణమము
నొనరించి లలాటతటుల నొక్కటఁ గరముల్
దనరఁగ ఘటించి సాధ్వస
మున వణఁకుచునుండి రింద్రిముఖు లట్టిమెడన్.

క. శివుఁ డాదరించుచూపులు
నివురగ మీ రకట యేల నేఁ డిట్లార్తిం
దవిలితిరి చెప్పుఁ డిప్పుడ
యవలీల నణంచువాఁడ నాభయ మొల్లన్.

గీ. అనుచు నాపురందరాదులతోడ ని
ట్లానతిచ్చుటయును మానసమున
వార లందఱు... చకితశానంద
ఘనత గ్రిమ్మఱంగ వినతు లగుచు.

వ. లేచి నిలిచి దేవా మహిషాసురనందనుం డగుగజాసురుండు మదిం
చి ముదఱం గానక విశ్వంబునకు బాధసేయం దొడంగిన మే మంద

ఆము చతురంగబలసన్నద్ధుల మగుచు నతనిం దలపడి యెంతయుం గోల్తలసేయనోపక పాఱిపోయివచ్చితిమి. వాఁడును వారిజగర్భు మీఁదికి దాడిసనియె; నంత కక్కడ నేపాటికోలాహల మగునో యెఱుంగరాదు; ఈవిజ్ఞాపనంబు చిత్తంబున నవధరించి యిప్పుడు విజయంచేసి వానిం బరిమార్పవలయు, ననన్యగతికుల మమ్ముఁ గావ వలయు ననిన నోడకుండుఁ డనుచు వారి కభయం బిచ్చె; ననంతరం బ యక్కడఁ గదలి.

చ. తన యిరువంకలందుఁ బ్రమథప్రకరంబులు నిర్జరేంద్రులున్
ఘనతరలీలఁ గొల్వ వృషభాధిపు నెక్కి యుదంచితోద్ధతిన్
జని యటముందటం గనియె శంకరుఁ డాగజదానవు న్రణా
వనినిజహస్తబంధబలవద్భరభీతు సరోజసంభవున్.

గీ. ఇట్లు సూచి యాత్మ నేచిన రోషపా
వకముశిఖలు వెలికి వలియ నిగిడి
కానవచ్చె ననఁగఁ గన్నుల రెంటను
నరుణరుచులు నిగుడ నపుడుగవిసి.

క. అతిభయదాశనిపాతము
ప్రతియగు కరఘాతమొకట రాక్షసవిభునిం
ధృతి గుదియ నడఁచి యావా
క్పతిఁ దక్కరముక్తుఁగాఁగఁ గ్రక్కునఁజేసెన్.

వ. ఇట్లు దన యాగ్రహంబునకు ననువుపడి విరించి విడిపించి సమరవ్యగ్రుండగు నుగ్రు నిరీక్షించి యతండును మాఱుమలయుచు నవష్టంభించి గదిసి.

మత్తకోకిల.

ఫాలలోచనుఁ డుం దదుద్భటభంగి యంతయుఁ జూచి త
త్కీలజాలకరాళతాసముదీర్ణతాభఁ దలంచుచున్

శూల ముఖ్యతిఁ ద్రిప్పుచు నవ్వుచుఁ జొచ్చి వానియురంబున
నీల గ్రుచ్చి నిటలాక్షి నెత్తెను నింగికిం జనునట్లుగన్.

క. గిరిశకరశూల శిఖరో
పరితలమున నల్లుగుచ్చఁబడియున్న గజా
సురుఁ డొప్పె సురభయావలి
హరణార్థము కాచినట్టి యంబుదముక్రియన్.

క. ఆలోకనోత్సవంబుగ
నాలోక ప్రభునిమీఁద నడరెం బజకై
యాలోఁ బ్రసూనవర్షము
లోలి న్మధుపౌ(రు)ఝుణఝుణ రావములతోన్.

వ. అప్పుడు కని లబ్ధశాంభవభక్తిభాసురుం డగుచు గజాసురుండు శ్రీమహాదేవునకు విన్నవింపం దొడంగె.

క. కరుణింపు నన్ను నీశ్వర
పరమానందాత్మ శర్వ భవ సకలుఁగ
ద్భరిత యనంత యనామయ
గిరిశ సుధాకరకికీట గీర్వాణనుతా !

ఉ. విగ్రహావృత్తిఁ బూని కడు వీరులై చరియించు ధూర్తులం
దుగ్రుఁడ వాఁడుగాన భవదుజ్జ్వలపాదసరోజభక్తిస
వ్యగ్రతరాత్ములై పరగువారలయందు శివుండ వాడ సా
నుగ్రహకీర్తిఁ గావున నినుం బ్రణుతింపఁగ నొప్పు ధూర్జటీ.

క. శిష్టాపకారుఁ డెంతయుఁ
గష్టక్రమవర్తనుండు కల్లరి వీఁడు
తద్దుష్టాఘుఁ డనక యిపు డొక
యిష్టము నాకవధరింపు మీశాన! కృపన్.

వ. అని మఱియు నీదృశంబులగు విజ్ఞాపనల నాసదాశివుని చిత్తంబు ప్రమోదాయత్తంబుచేసి దేవా? దేవర మదీయచర్మం బొలిచి యది

పరమపవిత్రంబుగా నలవఱిచి వస్త్రభావంబున ధరియింపవే యనిన
విని శంకరుం డనంతరసమయంబున.

ఉ. ఆకరిదానవప్రభుని నల్లనయుర్వికి నొప్పడించి చి
త్రాకరకౌశలంబు మెఱయంగఁ దదీయశరీరచర్మ మం
గీకృతహేల నొల్వఁగఁ వొణంగెఁ గరాస్త్రనితాంతశాతధా
రాకృతనూతనవ్రణసరస్రుధిరం బతిభీకరంబుగన్.

క. ఒలిచినచర్మము మఱుఁచుచు
నొలఁబొచ్చె తనర్చిపాఱియున్న యెడల న
స్థులు దోఁచె దనుజుమేనం
దలతల నెఱసంజదోఁచు తారలువోలెన్.

క. నెరకట్టెఁగాలువలుగా
ధరఁ జాఁగుచు వానిశోణితమ్ములు మెఱసెన్
సురహృదయరాగరసములు
పరువడి నీకరణి వెలికిఁ బ్రసరించు ననన్.

క. కరివిభుని రక్తబిందువు
లరుణంగ హరుమేనఁ గదిరి యలరె భవిష్య
ద్వరభూషోరగఫణా
స్ఫురన్మణిప్రభలు మున్న పొడసూపె ననన్.

వ. అని యివ్విధంబున నవ్విభుం డాగజాసురుచర్మంబు దారుణకర్మంబున నొలిచి యదిగరంబునం గొని కరంబు వీరరసావేశంబు ప్రకాశంబు నొంద నమందలహరీచారుగతి నిరతిశయభర న్యాసపదన్యాసదుస్సహభూతలవహపన్నగప్రముఖముఖనిస్సద్గరళజ్వాలనజ్వాలాపకీతరసాతలుండును, సవిభ్రమభ్రమపరిభ్రమణ సంచారచలదవిచల విచిత్రాయమాణ పరిధానపరిపీతజఘనమండలుండును, మంగళాంగహారఫలిత స్వచ్ఛపటాకారవిభ్రాజితాదభ్రాజినవనిష్పతద్రక్త ద్రుమబంధూకరుచిరబంధురశరత్సనుయుండును, నభంగ

మృదంగవాంశతాళాద్యనవద్యవాద్యవాదనాదరసంభ్రమ సంక్షిప్త మర్కరతకమలసంభవపురస్సరుండును, అభినవాభినయసముద్దండ భుజాదండ జాగ్రదుదగ్రసాధన ప్రసాధన ప్రకామధామ ధగ ధమనిచనిసజగదంతరాళకహారుండును శర్వరీకసరనిక్షేపరుంపా పాతఘూర్ణ మానార్ణవసమున్మీలితతద్బహులలహరీభీషణా ఘోష ప్రతిధ్వనిత గోత్రగోత్రాధరగుహాగృహాంతరుండును విదుమదు మలతా ప్రతానపరిభూత పరిభావవిభాసమాన జంగమజటా చ్ఛటాసంతాన నితాంతప్రవృత్తి హారి స్వప్రవృత్తిశంకరుండును, నిజ విజయాపదానప్రథమాన నానారాగ నిబద్ధనాదచంక్రమణ తుంబురు నారదప్రభృతిదివ్యగాయకపరివృతపార్శ్వస్థలుండును సమేధితక్రీడిత సందర్శన సందర్భనిర్భరానందోన్మీల త్ఫాలరుద్రగజానన ప్రధా న ప్రమథనాథ జయజయవచనముఖరుండును మధురమధురస పానచంచరీకకాకలీస్వరస్వననిష్యందదమరుతరుప్రసూనవర్షసురభిత విశాలశేఖరుండును నగుచుం జూపఱ కొండొక తడవు కన్నుల పండువుగాం దాండవవశానందనంబున వినోదించిన చిత్తంబున నుండు సమయంబున

హరివిరించాదు లందఱు నమ్మహాత్ము
పాదయుగ్మమునకు నతిభక్తి మ్రొక్కి
కేలుదోయి శిరంబులం గీలుకొలిపి
యభినుతింపంగం దొణంగి రింపలరుమతుల.

ఎల్లసురావలిం బఱపి యీజగ మంతయునుం బ్రతాపసం
ఫుల్లకృశానుకీలములం బొరివులంజేయు ... గజాసురుం
జెల్లంగ నిట్లు సంగరమహీస్థలిం జంపను జర్మ మొల్వంగాం
జెల్లునె యొందు నెవ్వరికి సిద్ధమనోరథ విశ్వనాయకా!

పదహతి నేల యంతయును బాదములం గలచేవనట్లు బి
ట్టదర జటాప్రఘాతముల నాశలు బీటలువాఱ విస్మయ

ప్రదమగు నిట్టిమాడ్కిఁ దనరం బ్రభువనావలిఁ గాచుసంభ్రమం
బొదవఁగ నీవు తాండవమహోన్నతిఁ దాల్చుట యొప్పు నీశ్వరా!

వ. అని మఱియు ననేకభంగుల నిజవిజయవినోదం బంపునఁ బ్రశంసించు
చున్న పద్మాక్షపద్మగర్భప్రభుతుల నిభృతాదరలక్షితంబులగు నిరీ
క్షణంబులను సమయానురూపంబులగు సల్లాపంబులను బహ్వాను
మతులం గావించి యెల్లవారును సేవించి రా నిజనివాసంబగు కైలా
సంబునకు విజయంచేసి యథోచితవిహారంబులం బొద్దుపుచ్చుచుండె

క. హరుఁ డిట్లు సింధురాసురు
హరియించిన యట్టిలీల యంచితభక్తి
స్ఫురణం జదివిన వినినను
ధరణి జనావలి కభీష్టసిద్ధము లొసఁగూడు

పదవలీల.

గీ. వినుఁడు సముచితముగ వివరింతు నిటమీఁద
సభవుఁ డాధరించి నట్టిలీల
దనరు నది భుజంగధారణాహ్వయమున
సకలవిబుధసేవనీయ మగుచు.

క. ఘనఘనశుభగతులు కశ్యప
మునినాయకసతులు గలరు ముగ్ధలు వినయా
దినిరూఢగుణసమర్థులు
ఘనకుచభారవహాసతులు కద్రూవినతల్.

వ. ఇట్లు వర్ణనీయగుణకాంత లొకనాఁడు విశ్రామంబునకు గృహ
సీమంబులు వెడలి యక్కడ నక్కడ హృదయానందపరిపోషంబ
గాఁ దత్తత్ప్రదార్థ విశేషంబులు సూచుచుం జని చని ముందట.

సీ. అంతస్థిన తోచ్చల దభినవానిలముల
వీచికావితతులు విజ్జృంభింగ

బ్రాంతిఁ బతి సహిత దోలలమీఁద
నహిరాజ కన్య లుయ్యాలలూఁగ
నహిరాజకన్యక లగ్నిఁదాఁకక యుండ
భానాగతాబ్దముల్ బలసియాడ
భానాగతాబ్ద శుంభద్గర్జనములతో
నాత్మఘోషములు సయ్యాటలాడ
గీ. అమర సురశిరోజ ... ...
... ... రాజదళని తక్షురక్షు
ణార్థకలనాభిమానాభియాతపిత
పరిభవాచలాకరము సాగరము గనిరి.
ఉ. శ్రీవిభుసంజ మేదినికిఁ జెల్వగుపుట్టము దివ్యసర్వర
త్నాలికి మన్కిపట్టు దివిజారులదుర్గము వాహినీసతుల్
భావముగట్టుతావు బడబోజ్జ్వలనంబున వంటయిల్లు నాఁ
గా విలసిల్లు నావనధి గాథమహత్త్వము చెప్ప నొప్పగున్.
ఉ. చండమరుత్పరి భ్రమణ చంచల చంచదుదీర్ణవీచికా
షండ మజాండపూర్ణవిలసద్గతి నుండుపయోధి యొప్పుచుం
దాండవసంభ్రమార్థభుజదండనవాభినయాభిశోభితాం
గుండగుచుం గరం బలరు కుండలికుండలితోడి జోటిద్రై.
సీ. ఒకచోట లహరీ సముద్ధతి నెగసి వాః
కణములు చుక్కలఁ గ్రందుకొలుప
నొకచోట బడబానలాగతార్చులునాఁగ
భరరత్న రోచులు ప్రబలుచుండ
నొకచోటఁ దమలోన మకరాదికముల సో
మకమునేకాంగికి మాఱుమలయ
నొకచోటఁ దిరిబడి ఘురుపయోధరములు

గీ. మఱియు నొకచోటబయలికి మలకువెడలి
యెలమిఁ జలమానవాంగన లెండఁగాయ
యిట్లు నానాక్రమంబుల నెసఁగుచిత్రి
సరణి నలరొందు నమ్మహాశరధివిభుఁడు.

చ అతుల నిజప్రభాతతుల నంబరము న్వశదీకరించి యు
ద్ధత (తను) గ్రాలు కొన్నురువుతండముచేత నపూర్వవిభ్రమా
యతమగుచుండు నెప్పుడును నాజలరాశి శుభప్రకాశియై
యితరగభీరతామహిమ నెల్లను దక్కఁగ నవ్వుచాళ్ళునన్.

వ. ఇట్లు వివిధగుణ విన్ద్రంబగు సముద్రంబుగని యాతరుణు లిరువురు గదియంజని శీతకరోదయవేళలఁ గడల్లు పింపిళ్ళుగూయుచుండయ్యక్క డనతదీయవిక్షేపంబులు జెరసి యాసమీపంబున జలాధిదేవతాధివా సంబునకు విలాసంబు గదురఁ బ్రాళిగావ్రాసిన రంగవల్లికల నుపమిల్లి నముక్తాఫలవారంబుల రుచిపూరంబులు మీఁదఁగవిసి పాటలవర్ణపాట లంబులగు ప్రవాళంబులవలన వెన్నెల నవ్వున నెలనవ్వునకుం గొపు లగు కెమ్మోవులు చెన్నుమిగులు నన్నువకరణి నభినవరీతిఁ దనరు లవ లీలతలును, లవలీలతలుప్రాఁకు తేఁకువఁ దిరంబులగుచు మదనవిహారణ మందిరంబుననెనయు చందనబృందంబులనానందంబున ననంగి పె నంగిననాగవఘూగణంబు లాభరణంబుగాఁ బూనిన మానితనీలమ ణులతోడం గలసి యాడందివురు దంతావళతాళదళశ్యామలకోమ లచ్ఛాయలును బలుచాయలం దనకునపూర్వ ప్రకారంబున శృంగా రంబు నొసంగ నద్భుత విలాసప్రకాశంబునొందు వేలాప్రదేశంబు నందు వినోదించుచు నొక్కయెడఁ గరంబు దూరంబున.

సీ కదలంగఁ జాలక కడుఁ గష్టమని వచ్చి
రజతాద్రి యీభంగి వ్రాలెనొక్కొ
జడత పాల్పడఁగ మెచ్చదు జగంబని వచ్చి
హిమవంత మీభంగి నెసఁగెనొక్కొ

శ్రీ సూర్యరాయాంధ్ర నిఘంటుః

చతుర్థ సంపుటము.

శ్రీ పిఠాపురము మహారాజావారి ధనసహాయముచే రచియింపఁబడుచున్న పెద్దనిఘంటువులోని రాయల్ సైజు 1000 పుటలుగల ప్రథమ సంపుటమును, 965 పుటలుగల రెండవసంపుటమును, 980 పుటలుగల మూఁడవసంపుటమును, 950 పుటలుగల చతుర్థసంపుటమును, ముద్రితములై విక్రయమునకు సిద్ధముగానున్నవి. ఇందు ప్రథమసంపుటమున అకారము మొదలు, ఔకారమువఱకునుగల యచ్చు లాదియందుఁగల సంస్కృతాంధ్రశబ్దము లన్నియుఁ గలవు. రెండవసంపుటమున 'క' మొదలు 'జ' వఱకుఁ గల శబ్దములును, తృతీయసంపుటమున 'చ' మొదలు 'తృ' వఱకుఁగల శబ్దములును, చతుర్థసంపుటమున "తె" మొదలు "న" వఱకుఁ గలశబ్దములును గలవు. ఇదివఱకున్న నిఘంటువు లన్నిటికంటె నిది సర్వవిధముల నుత్తమ మైనది. ఈపుస్తకమును రచియించుటకు, ముద్రించుటకు విశేషద్రవ్యము పట్టినను ధనవంతులకేకాక జనసామాన్యమునకుఁ గూడ లభ్యముగా నుండవలయు నను తలంపుతో ఈ క్రిందివెలలు నిర్ణయింపబడినవి. ప్రథమసంపుటము సాదాప్రతి వెల రు 5 లు, మేలుప్రతి (Art Paper) రు 7 లు. ద్వితీయసంపుటము సాదాప్రతి రు 4 లు, మేలుప్రతి రు 5 లు. తృతీయసంపుటము సాదాప్రతి రు 4 లు, మేలుప్రతి రు 5 లు, చతుర్థసంపుటము సాదాప్రతి రు 4 లు, మేలుప్రతి రు 5 లును.

Printed by N. Achutaramiah at the Cocanada Printing Works, Cocanada, and Published by K. Raghavacharyulu, Secretary, Telugu Academy, Cocanada.

శ్రీ

ఆంధ్రసాహిత్యపరిషత్పత్రిక

కాకినాడ

రెండునెలల కొకసారి ప్రకటింపఁబడును.

(Journal of the Telugu Academy.)

సంపుటము ౩౬. { **సర్వజిత్తు.** చైత్ర - ఆషాఢములు } సంచిక ౧. ౨.



కాకినాడ:

పరిషత్కార్యాలయమునఁ బ్రకటింపఁబడినది.

చందా, పోస్టువ్యయములతో సంవత్సరమునకు రు ౩-౦-౦.

1946—47.

విషయసూచిక

—:0:—

శ్రీ
ఆంధ్రసాహిత్యపరిషత్పత్రిక
కాకినాడ
రెండునెలలకొకసారి ప్రకటింపబడును.
(Journal of the Telugu Academy.)

సంపుటము. ౩౬. | సర్వజిత్తు చైత్ర - ఆషాఢములు | సంచిక ౧. ౨.

విస్మృతప్రబంధపద్యావళి.

కాకమాని గంగాధరకవి — బాలభారతము.

౧

శా॥ క్రీడాలోలత దంతకోటికశిఖం గీలించి భూచక్రముం
గ్రోడగ్రామణి మించియెత్తి ఫణు లత్యుద్రానుమోదంబునన్
జూడాభోగము లెత్తి చూడఁగ దిశాశుండాలరాణ్మండలిన్
వీడం బొందఁగఁజేయు దంతిముఖు నిర్విఘ్నార్థమై కొల్చెదన్॥

౨

శా॥ శ్రీరామాయణకావ్యకల్పనవిరించిన్ వేదఘంటాపథో
ద్గారప్రౌఢమనీషి సన్మునిమార్తాండున్ దపఃకీర్తి ల
క్ష్మీరమ్యు న్భువనైకవంద్యుఁడగు వాల్మీకిం గవిగ్రామణిన్
ధారాళస్థిరభక్తియుక్తిఁ దలఁతున్ దత్త్వజ్ఞచూడామణిన్॥

పరిషత్పుస్తకభాండాగారమునందలి నెం. 2326 రు గల తాళపత్రప్రతినుండి ఏఱరించి విస్మృతప్రబంధ పద్యావళి నిటు ముద్రించుచున్నారము.

ఆం. సా. ప. సంపాదకుఁడు.

౩

శా॥ సంసారార్ణవపారగుం బరమహంసవ్రాతచూడాపదో
త్తంసంబున్ శ్రుతిసంకరోద్ధరణ పాథఃక్షీరభేదక్రియా
హంసంబున్ జగదేకవంద్యు జలదశ్యాము న్మహాపాతక
ధ్వంసాభారతు భారతామృతనిధిన్ వ్యాసుం బ్రశంసించెదన్॥

౪

సీ॥ కైవారమొనరింతు గంభీరసాహిత్య
ఘంటాపథోద్భాసుఁ గాళిదాసు
వర్ణింతు నుజ్జ్వలవాణీసుధాపూర
పాథోధిపరిబాణు భట్టబాణుఁ
బ్రణుతింతు నుద్దండభాషాసమాక్షిప్త
హారబాహు కేయూరుఁ డగుమయూరు
సన్నుతి గావింతుఁ జాటుధారాప్రౌఢిఁ
గోమలతాయత్తు సోమదత్తు

గీ॥ భక్తి నంజలి రచియింతుఁ బ్రవరసేన
భాస శివభద్ర భవభూతి భట్టహర్ష
భారవి మురారి హేరంబచోరులకును
మఱియుఁ దక్కిన సుకవుల మదిఁ దలంతు.

౫

క॥ శబ్దార్థరసవిశారదు
శాబ్దికమూర్ధన్యు శబ్దశాసనబిరుదున్,
శబ్దాయమానవిస్ఫుర
శబ్దఘటారభటి నన్నపార్యుఁ దలంతున్॥

౬

ఉ॥ ఆంధ్రకవిత్వతత్త్వ సముదంచితకీర్తినిఁ దిక్కయజ్వ నీ
రంధ్రతరప్రభావనిధిఁ బ్రస్తుతిసేయుఁదు... నుల్లస
త్కంధ్రగభీరమంజుతర గర్జిత విభ్రమభవ్యభంగి సై
రంధ్రికమైన చాటుమధురస్ఫుట (మంజుల) వాగ్విజృంభికన్॥

౭

క॥ ఇంద్రప్రస్థం బనుపురి
సాంద్రమహేంద్రాశ్మకాంతిసంతతులను ని
స్తంద్రంబై విలసిల్లెను
జంద్రాతప ధవళచంద్రశాలా యుతమై.

౮

శా॥ ధారాపాతవిభాతి శీతకరకాంతస్ఫారగేహంబు లీ
యూరం జంద్రికమీఁదఁ బర్వ నుఱచున్ వ్యూఢాంబుధారాశతం
జేరుం జాతకపంక్తి చిత్రములు రంజిల్లన్ మయూరంబులున్
సారస్యంబుల లాస్యముల్ మెఱయు నుత్సాహంబు భూపాలకా॥

౯

గీ॥ ఇంద్రమణిజాలములయందుఁ జంద్రముఖుల
వాలుఁగన్నులు యమునయావర్తనముల
మెలఁగియాడెడి వాలికమీలనంగ
న (లువు) గనుపట్టు నీపట్టణంబునందు॥

౧౦

శా॥ చంచత్కేలి సరస్తటీమరకతచ్ఛాయా కదంబంబు గ్రొ
మ్మించుల్సోఁకినఁ దమ్మిలిమ్ములను గిమ్మీరంబులై యుంట సం
ధించు న్వాసనఁ జంచరీకములు మందీభూతసందేహతన్
సంచారించుచు నల్లగల్వవిరులన్ ఝుంకారశంకారులై॥

౧౧

సీ॥ పురుహూత విస్ఫూర్తి భూమండలంబెల్ల
భుజవిటంకంబునఁ బూనినాఁడు
గీర్వాణదుర్వారుఁ గేళిదానవుఁ గొట్టి
విజయలక్ష్మీయుక్తి వెలసినాఁడు
లచ్చినెచ్చెలికానిలలితోరుపీఠికఁ
బొడమిన పూఁబోఁడిఁ బొందినాఁడు
నవయుగద్వీప భూనాథచూడారత్న
మిత్త్ర శాసనలీల మెఱసినాఁడు

గీ॥ విమలకీర్తి మందాకినీ వీచినికర
పూరపాతాళ మర్త్యవిబుధనివాసుఁ
డై కరంబొప్పు సోమాన్వయప్రభుండు
చారుకీర్తి పురూరవశ్చక్రవర్తి॥

౧౨

శా॥ మత్తారాతి మహాంధకారపటలీ మార్తాండుఁ డుద్ధాటికా
దత్తోద్యత్తురగావళీఖురపుటోత్పన్నక్షమాధూళికా
మత్తాంభోధి యయాతిఁ జెప్పఁదగు నుద్యద్వజ్రధారాప్రభా
జిత్తేజున్ శితకీర్తి కైతకదళశ్రీనూతనాంభోదమున్॥

౧౩

గీ॥ అట యుధిష్ఠిరుఁ డప్పంకజాక్షి ధౌమ్య
దత్త (నవ) వహ్నిధూమకందళిత శిఖలు
మగువఁ గూడిన రాయంచ మధుపశబల
నలినములఁ బోలెను బ్రదక్షిణంబు సేసె॥

౧౪

శా॥ ఆలజ్జావతి ధౌమ్యపంపున శిఖివ్యాలోలకీలాలిపై
నోలి న్వ్రేల్చిన లాజరాజి సవనప్రోద్భూతవారాసి వీ
చీలోలోద్ధతివిద్రుమాటవి నధిక్షేపించు కట్టాణిము
త్యాలోనాఁ గనుపట్టె నట్టియెడ నందద్రాజహంసంబునాన్॥

౧౫

గీ॥ వరుఁడు కెంగేల నక్కన్యచరణపుటము
సన్నెకంటిపై నిడ నొప్పె శత్రుయువతి
చూడ మాణిక్యములమీఁదఁ గూడఁజేయు
లీలఁ బ్రకటింపఁ బూనిన కేళి మెఱయు.

ప్రశంసాపద్యములు.

(గతసంచిక తరువాయి)

ఆమోదప్రవేశిక.

శ్రీరమణీకటాక్షమునఁ [illegible] దివ్యోత్సవా
ధారల నాటినట్టి [illegible]
ధారము వార్ధియై యొందిరి [illegible] మహోన్నతిలో
భారత [illegible] ప్రభలనందు [illegible].

2

ఎందఱు లేరు భారతి [illegible],
కొందఱె గాని సత్కృతులకున్ [illegible] వ్యయముం బొనర్ప రా
కొందఱిలోనఁ గొందఱగు కోవిదులే నిరుపమ్య[illegible]
సుందర పాదపూజలను శోభఁ దనర్చెడు సత్య మస్థిరా !

3

భాషాసరస్వతీప్రాణప్రదము లైన
తాళపత్త్రగ్రంథతతికి నిధి
విజ్ఞానసుగుణవివేకదాయక మైన
గ్రంథాలయమున కధిష్ఠానము
సరససుజ్ఞానవిషయకమహాసభా
సంధానమునకు విశాలవేది
సత్కావ్యభాషావిచారసమర్థ మై
నట్టిపత్త్రికకుఁ గార్యాలయంబు
నై నభవనంబునకు వ్యయమైన ద్రవ్య
మొసఁగి యఖిలాంధ్ర పండిత ప్రసరమునకు
పరమ ముద మొదవఁగూర్చిన ప్రభల సుంద
రాఖ్యుసతి నిత్యసంస్తుత్య యగునుగాదె.

౪

ప్రభలవేంకటసుబ్బమాంబా! మహోజ్జ్వ
లంబయిన యాంధ్రసాహిత్యలక్ష్మి కొక్క
విమలసౌధంబు నొసఁగితి, విస్మరింప
లేము నీయుపకారము మామనముల.

౫

పరమంబైన ప్రశాంతిసౌఖ్యములు సంప్రాప్తించు; నీభర్త సుం
దరరామాఖ్యునకుం గరంబు పరిమత్రాణప్రదుండైన సో
దరుఁ డైనట్టి జయంతిరామయకు; నీదాతృత్వగాథావళుల్
తిరమై నిల్చిన వాఙ్మధారుణి నతంద్రీభూతసత్కీర్తితోన్.

కాకినాడ, 9–6–46.

ఇట్లు,
పాలెపు వేంకటరత్నము.

ప్రశంసాపద్యములు.

మల్లాది సూర్యనారాయణశాస్త్రి.

చ. వనితలకెల్ల వన్నెయును వాసియుఁ గూర్చితివమ్మ ధర్మపుం
బనుల నొనర్చి, నీధనము భారతికిం గృహ మాచు నిల్చి, నీ
వనితరసాధ్యసత్ఫలము నంది తరించితి, దీనఁ గీర్తియున్
వినఁబడు నెల్లకాలమును, వెంకటసుబ్బమ! ధన్యురాలవే? ౧

క. నీవలె సద్ధర్మంబులు
గావించెడి వనిత నేఁటికాలమునందున్
భావింపఁ గోటికొక్కమ
యీవసుధం గలుగఁ గళల కెంతగు నొక్కో? ౨

ఉ. సుందరరామయార్యుని విశుద్ధచరిత్రుని ధర్మపత్నివై

నందులకున్, సమస్తమగు వ్యాసవిరా జెచరించితస్థ, నిన్
బొందక భర్తృహోకసులపుణ్యగుణంబులు పొల్పుఁబోవునే ? ౪

గీ. ఆంధ్రసాహిత్యపరిషత్తు నప్పగాను
అన్నెయింటను నిల్పినా రనుచు నెంచి
యన్న చేసినపనికివి వన్నెవెట్టు
శాంతభవనము గూర్చితే సుబ్బరామ ! ౪

ఉ. వాసిగఁ బూర్వపుణ్యవిభవవ్యయలబ్ధధనంబు నన్నెయున్
వాసియుఁ గల్గ నవ్వ్యయ మొనర్చితి, తావక భూతపూర్వసం
వాసితవాసనాబలము పావనమైనది, కాక దక్కునే
యీసరి సత్ప్రతిష్ఠ యిల నెవ్వరికేనియు నెంతగల్గియున్. ౫

ఉ. దాతలచేతఁ బండితవిధాతలచేత, లసత్కిరీటమూం
ధాతలచేత నిల్పఁబడి నాఁటికి నేఁటికి నిల్వ నీడ లే
కే తపియించుసాహితికి నీవు ఘటించిన దివ్యసౌధ మ
త్యాతతకీర్తిఁ గూర్చి మన యాంధ్రపురంధ్రులకీర్తి చాటెడిన్. ౬

ఉ. వేలకువే లొసంగితివి వేంకటనాథుని కాంధ్రవిశ్వవి
ద్యాలయ సంస్థకన్నఁ, బరమార్థము దాన వచింపరాని, దీ
యాలయ దాన నీఫలిమదర్థము నీకొసగెంచు టిప్డు నేఁ
జాలను నాదువాక్కులును జాలవు చెప్ప నదెంతకృత్యమో ? ౭

గీ. తమ్ములపుటరుణిమ దోఁపఁ, దనదు మోము
మునుఁ జెమల్చుచు రామయ్య ముద్దులొలుక
నవ్వుచున్నాఁడు తే; నీవొనర్చినట్టి
ధర్మకార్యము దలఁచి చిత్తమ్ములోన. ౮

సీ. నన్నపార్యుని పల్కునాకెంపు నిగ్గుతో
జనన మందిన యట్టి తెనుఁగుతల్లి
తిక్కనార్యుని పల్కుతీరుతో గడికట్టి
మనుగ డందిన యట్టి తెనుఁగుతల్లి

ఎఱ్ఱనార్యుని వాక్ప్రవృత్తితోఁ జెలువ
తనము నందినయట్టి తెనుఁగుతల్లి
కవిరాజవాక్యమత్తారంపుఁ బసలతోఁ
గుసిసి యాడిన యట్టి తెనుఁగుతల్లి
గీ. పోతనమహాకవుని భక్తిబోధనములఁ
దేనెపలుకులు నేర్చిన తెనుఁగుతల్లి
ఆంధ్రపరిషదాకారము నంది నేఁడు
గేస్తురాలయ్యె ననుచు నగ్గింతు మదిని. ౯

ప్రశంసాపద్యములు.

శ్రీమత్తిరుమల పెద్దింటి రాఘవాచార్యులు.

సీ. ప్రాజ్ఞుఁడగు జయంతి రామయ్యపరమేష్ఠి
సంకల్పసిద్ధిగా జననమంది
శ్రీసూర్యరాయేంద్రచిత్తడోలికయందుఁ
బొత్తుల పాపవై హత్తియుండి
వీరేశలింగాదివిద్వద్వరేణ్యవా
క్కుల నుగ్గుగాఁ గ్రోలి చెలువమంది
పోషకస్థాపక ప్రోద్ధారకార్థపు
స్తన్యమున్ గ్రోలుచు ధన్యతగని
గీ. కిలకిలమనుచు నవ్వుచుఁ గేకరింత
వెట్టు చాటు పాటల నేర్చి వివిధమండ
లముల వార్షికవిహరణన్ రక్తినొందు
నాంధ్రసాహిత్య జనని! దాసోఽహ మమ్మ!
గీ. సారసారస్వతవిమర్శసారమణులఁ
బూర్వకవిసూక్తిముక్తంపుఁబుంజములును

నాఘుం కసుకన్న రచనావ్యాప్తియు నఖులుఁ
బలయు నీ మెదఁ బాడిగోటి పత్రకమహిమ. 2

గీ. రామయనకు మానసికపుత్రి రామసోద
కీలసన్న్యహాపుత్రి కెంగేలు పట్టి
సూర్యరాయ కీర్తిని జూచి చొక్కుచుండె
దేహసంబంధ మెవరికి నీకుఁ గాదు? 3

గీ. చెన్నపురి మనయాంధ్రుల కన్నెకీర్తి
కేంద్రవిస్థలి మాప్పక క్రీడసేయఁ
బలుకరేమి యాంధ్రులు మాటిపాము లగుచు
భాష రాష్ట్రవిభజనకు హేష గాదె? 4

గీ. అమ్మ! నీ నిబంధనములు వ్యాప్తి చేసి
చాలవఱకును సంపూర్తి సల్పి. తంను
సూర్యరాయని ఘంటువు శోభ దాల్చి
నీనమంగళసాత్రతన్ నిజమునిజము. 5

శా. సాహిత్యాంబుధి నోలలాడు బలి యీసద్విక్రమాదిత్యుఁ డే
రాహిత్యంబును లేకయుండి రసముల్ రాజిల్లు నాంధ్రంబునన్
దాహాయింగనవోపుకావ్యతను సంస్థాపించి లోకంబుకున్
సాహాయ్యంబును జేసి కీర్తిసరసీసారంబునన్ వెల్గెడిన్. 6

గీ. తరుణసాహిత్య వృక్షశంతనుకుమార
పరశురాములఁ బోలెడి పండితులకు
బుస్తలను జూప భాషేష్ట యుద్ధరంగ
మునఁ బఱచు.దన మొందుదు ముద్దుగాను. 7

సీ. విపమించి మెఱయుత విక్రమదేవవా
గసిధార మనశత్రుహంత్రి యగుచు
తనరుచుండుత భువి దాఁగుడుమూఁతగా
సూర్యభూపాలు నౌదార్యకాంతి

తనపట్టుఁ గుంజేటికిని గాఁక్లు మూఁడను
　　　మూర్ఖులమనములు మూఁడుఁగుఁగాత
కాశిభట్టాదివిఖ్యాతపండితసేవఁ
　　　గనుఁ గాత వన్నెలఁ దెనుఁగుతల్లి

గీ. ప్రభల సుందరరామ ధర్మసతి సార్థ
కపు విరాళంపు సద్రూప గ్రంథగృహ మి
ది కడు వెలయుతఁ గీర్తిచంద్రికల దినదిన
ప్రవృద్ధశుద్ధశశియై, నయముమీఱ.

శ్రీః.

జంధ్యాల పాపయ్యశాస్త్రి.

శ్రీకరా స్సంతు సర్వేషాం సుధాకర సుధాకరాః
మహానట జటాజూట రంగ ద్గంగాంబుశీకరాః ॥

౨

మందిరం సుందరం భూయా దాంధ్రసాహిత్యసంసదః
గుంజితైః కంజభూ సుభ్రూమంజు మంజీర శింజితైః ॥

3

జయం త్యహో అహోరాత్రం 'జయంతి' భగినీ శ్రియః
వేణీషు కవిదారాణాం వాణీషుచ విపశ్చితామ్ ॥

ప్రభల వేంకట సుబ్బమ్మగారి ప్రతివచనము.

చ. అలఘుచరిత్రులార, సముదంచితకీర్తిధురీణులార, వి
ద్దెలఁ బఠియించి మించినసుధీమణులార, హసింపఁబోక, నే
నెలమి వచించుపద్యములనెల్లవినన్ మిము వేడికొందు, న
ర్మిలి పఠియింపఁగా, సుతులు నేఁ డితరుల్ మఱి లేకపోవుటన్.

ఉ. శ్రీలకుఁ దానకంబయిన చేడియతో మునులెల్ల గొల్వఁగా
నోలి జయావహంబగుచు నొప్పుమహానగరాధివాసుఁ డై
క్రాలు ముకుందుఁ డెల్లపుడు క్రమగుణాంచితశ్రీయుతాత్మునిన్
పాలితపండితౌఘుని నృపాలకవిక్రమదేవు బ్రోచుతన్.

చ. విమలగుణోదయంబునను విద్యల నామమునన్ నృపాలతన్
అమలమతిన్ బుధాళిఁ గనునట్టి మహావిభవంబునందు వి
క్రముఁడగు భోజభూపతివిలాసము దోఁపఁగఁజేయు నీయశం
బమర దిగంతమాచుఁ జెలువారెడు విక్రమదేవభూపతీ !

చ. కవిజనమాననీయమగు గౌరవ మొప్పఁగ భూపకోటిలో
నవిరళదానపాండితి నహర్నిశముం జెలువొంది విక్రమా
ఖ్య వెలయు నిన్ సదాజయపురాఖ్యసతీతిలకంబు భర్తగాఁ
దవిలి వరించి కీర్తిగనె తథ్యము విక్రమదేవభూపతీ !

గీ. దానధారాయుతం బయ్యు ధరణిలోన
కవికులాశ్రయహార మగుఁ గరికరంబు
దానధారాయుతంబయ్యు ధరణిలోన
కవికులాశ్రయ కరము నీకరము కరము.

సీ. కవితాప్రశస్తి నన్నయ తిక్కనాదులఁ
దలపించి వెలయు సత్తముఁడ వీవ
విద్యానిధానత విక్రమభోజుల
దేవరాయల కీర్తిఁ దేలు దీవ

దానప్రశస్తి మాంధాత్రాది నృపతుల
గౌరవప్రఖ్యాతి గాంచి తీవ
ఆశ్రితత్రాణపరాయణాత్మత నెల్ల
వేళల హరికీర్తి వెలయు దీన

గీ. అట్టి నీదుయశశ్చంద్రి కాఘమై పుడమి
దిక్కులలముచు నెంతయుఁ దేజరిల్లఁ
బుడమి వర్ధిల్ల నాశీస్సు నిడెదఁ గొనుము
రాజదేవేంద్ర విక్రమరాజచంద్ర !

కృతజ్ఞత.

ఉ. అండగ నెందఱో కువలయాధిపు లాశ్రితకల్పభూజు, లా
ఖండలతుల్యధాము లధికంబగు రొక్కము లిచ్చి యాంధ్ర భూ
మండలి నీదుపూజలు సమంచితరీతి నొనర్ప, పుణ్యముల్
పండుటగాదె నాకుఁ దగువాసము నీకిటు గూర్ప భారతీ !

ఉ. ఎందఱు లేరు నీవడుగ నిచ్చెడిదాతలు, నాఁడుదాన నా
కెందును శక్తిలేదు భవదీప్సితసిద్ధి నొసర్ప నైన నీ
సుందరరామసౌధమున శాంతముగా వసియింప మెచ్చికోల్
చెందితివమ్మ నాయలుచుసేవకు వందన మమ్మ భారతీ!

ఉ. చేసినసేవ చూడఁ గడుఁ జిన్నది; వందనముల్ బుధాళికిన్
దోసము లెన్నియేని మదిఁ దోఁచుచునుండును వాని నన్నిటిన్
వీసము లెక్కసేయకుఁడు; వేడుక వాణిపదాబ్జసీమ నేఁ
జేసినపూజల న్విమలచిత్తముతోడ ననుగ్రహింపుఁడీ.

ఇట్లు.
ప్రభల వేంకటసుబ్బమ్మ.

సాంస్కృతిక ప్రదర్శనము.

(కావ్య వీక్షణము)

విద్వాన్ [illegible] వెంకటరామయ్య.

విశాలాంధ్రమహాసభలకు [illegible] నాటకకు వచ్చి నా మిత్రుం డొకఁడు ప్రదర్శనశాల [illegible] చూచితివా యని ప్రదర్శనశాల లందున [illegible] తెలియఁజేసెను ? భవనము నలవైపులను [illegible] చూచిరి. పోయి చూచితి ము; నిజమ్ము [illegible] లక్షించుచుంటే. ఓ, ఎంతమందికవులు. ఎన్నిపాత్రలు !! [illegible]!! త్వరగం బోవయ్యా! నేనిప్పుడే చూచి వచ్చితి' ననినాఁడు. కవులు, పాత్రలు అనినతోడనే నా కింత [illegible] బయలుదేరితిని. ప్రదర్శనశాలల ప్రారంభములోనే [illegible] నా కగపడినది. వెంటనే చేతులు [illegible],

ఉ. అంబ! నవాంబుజోజ్జ్వలకరాంబుజ! శారదచంద్ర చంద్రికా
డంబర చారుమూర్తి! ప్రకటస్ఫుట భూషణరత్నరోచి రా
చుంబితదిగ్విభాగ! శ్రుతిసూక్తి వివిక్త నిజప్రభావ! భా
వాంబరవీధి విశ్రుతవిహార! ననుం గృప జూడు భారతీ!

అని పఠించి బయలుదేఱితిని. "తెలుఁగుహాలు" అను శీర్షిక నన్నాకర్షించినది. అది యొక విశాల మగుకుటీరప్రాంగణము. బహిర్వేదికపై నొక మహాపురుషుఁడు హోమమునకై తయారుచేసిన గోమయపిండకుల నెండవైచి స్రుక్స్రువములు తయారుచేయుచు, దర్భలు సవరించుకొనుచు నా కగపడినాఁడు. నే నేఁగి నమస్కరించి ప్రవేశానుమతి నర్థించితిని. నీకు సూత్రార్థము వచ్చునా ? నీవు జపహోమతత్పరుఁడవేనా ! ఆంధ్రకవిత్వాదరభావుఁడవైననే నీకిందుఁ బ్రవేశము కలు

గును. ప్రదర్శనదర్శనకుతూహలినై స్వామీ! తమ చివరప్రశ్నకు మాత్రమే నేనర్హుఁడను. అని యనుమతి నంది లోని కేఁగితిని. మొదటి గదిలో నొకమహర్షి సంధ్యాకృత్యములఁ దీర్చుకొనుచుండఁగా నొక బ్రాహ్మణబాలిక యౌవనసౌందర్యోద్భాసిత దీనవదనముతో "వాఁడి మయూఖముల్ కలుగువాఁ డపరాంబుధిఁ గ్రుంకె, ధేనువుల్, నేఁడిలు సేరె నేకతమ, నిష్ఠమెయిన్ భవదగ్నిహోత్రముల్ పోఁడిమి వ్రేల్వఁగాఁ బడెనొ, బ్రొద్దును బోయెఁ గచుండునేనియున్, రాఁడు వనంబులోన మృగరాక్షస పన్నగబాధ నందెనో?" యని యడుగుచున్నది.

రెండవగదిలోని కేఁగఁగనే రాజసూయాధ్వరము జరుగుచున్నది. అందు విశేషధర్మవిధిజ్ఞుఁడు ధర్మరాజుఁడు యజ్ఞదీక్షితుఁడై "బ్రహ్మతేజమ్మును రాజతేజమును, సద్బహుభూషణాత్మ రాజతేజమ్మును విస్తరించుచు......" మూర్తమైన ధర్మమును బోలె సహోదరపరివృతుఁడై శ్రోత్రియపుసోమిదమ్మ యాజ్ఞసేని తనచెంత నుండఁ గూర్చున్నాఁడు. కాంచి, పులకాంచితదేహుఁడ నైతిని. ప్రక్కనున్నవారెవరో కాలమంతయు నిచటనేనా, యింకొకసాలకుఁ బోవలదా? యనుచుండిరి. తత్క్షణమే కుటీరము వెలువడి రెండవసాల దరిసితిని.

అది యొక విశాలగృహాంగణము. అచట వైదికలౌకికములు రెండును సమ్మేళన మొందిన ట్లున్నవి. గుమ్మముకడ నొక తేజోమూర్తి యొకకులాలలేఖకునకుఁ బద్యములు చెప్పుచు నావైపు చుఱచుఱ చూచి 'ఏమిట్లు వచ్చితి'వని ప్రశ్నించినాఁడు. మహోజ్జ్వలుఁడైన యజ్వ, సుతీక్ష్ణ ప్రతిభావంతములైన నేత్రములు. ప్రదర్శనము చూడ ననుమతి వేఁడితిని. నీకు శివకేశవుల భేదము లేదు కదా? హరిహరనాథ భక్తుఁడ వేనా నీవు? తెలుఁగుపలుకుబడుల నలవరించుకొన్నావా? నీకు రాజకీయపరిజ్ఞానము కలదా? ఏదీ? "తుదిరాజ్యమ్ము సగమ్ముగొ మ్మడవియుండుం జేరు వంచించి......' అన్వయింపుము, అనినాఁడు. ఎట్లో కించిత్ప్రతిభచే నాతని నొప్పించి భవనప్రవేశ మొనర్చి

తిని. అందొకచో నొకానొక మోహనంబగు రథముపై నొక బాలసారథి తో "బలరిపుః కిరీటకుండలములు. నుత్తరీయమును గిలిగి, తీఁగఁ దిగిచి నగతి తన తేరు మొఱయ ప్రళయభైరవ సహస్రగంధనాద గర్జనుఁడై నవాభ్యుదయంబు నందె. రాత్రి వృష్టి తోఁ గెంపు మాహాత్మ్యంపు పోల్కి తన నగవాఁడైన చక్రి ప్రేమొసటు గల్పి 'కృష్ణ్ణి రణం బోయునే తర దు కౌరవరాజ! యొకఁడనే బృహా. ఘాత్రులెల్లరు వన్న..." నను చున్నాఁడు.

రెండవగదిలోఁ బరమాత్ముఁడు రఘునందనందనుని కట్టెదుటఁ బాంచాలనందన క్రోధారుణితాక్షియై విశీర్ణకేశపాశము డాకేలఁ బూని "ఇవి దుస్ససేను వ్రేళ్ళం దవిలి, సగము సగము వ్రేష్వ్ర తక్కినయవి కౌరవులయెడ సంధిమాటలయవసరమునఁ దలఁపవలయు నచ్యుత! వీనిన్." ఇంకను రెండుమూఁడు గదులుండఁగనే శాలాంతరము దరిసి తిని. సన్నని శరీరము ప్రక్క నొక చేపాటికఱ్ఱ, చేతులో నాకులపాత్త్రము, గంటము పూని సద్భక్తిపూరితుఁడైన కవి యొకఁడు కూరుచున్నాఁడు. నుదిటిముడుతలలో నున్న భావనకు నమస్కరించితిని. "ప్రదర్శనము చూచుటకు వచ్చితివా నాయనా?" భక్తిభరితస్వాంతుఁడవైనచో లోనికిఁ బొమ్ము. కాని, యిటురా! నీవు గ్రంథములు వ్రాసితివా? వ్రాసినచో నవి సాధ్యమైనంతవఱకు భగవదంకితములే గావింపుము. సరే లోనికిఁ బొమ్మనినాఁడు.

వరుసగా సమర్పించఁబడిన యాసనములపై మహాభక్తులు ధ్రువుఁడు- కుచేలుఁడు- అంబరీషుఁడు- గజేంద్రుఁడు- ప్రహ్లాదుఁడు మొదలగు వారు నిష్ఠాగరిష్ఠులై కనుపించినారు. నమస్కరించి కక్ష్యాంతరములు దాఁటితిని. నేపథ్యమున మురళీధ్వని వినిపించినది. సుమారు పదిమంది వ్రజయువతు లుత్కంఠతో నెవ్వరినో యన్వేషించుచున్నారు. వారిలో నొకవనిత "నల్లనివాఁడు పద్మనయనంబులవాఁడు, కృపారసంబుపైఁ జల్లెడివాఁడు, మౌళిపరిసర్పిత పింఛమువాఁడు, నవ్వురా

జిల్లెడు మోమువాఁడు......... మల్లియలార! మీపొందలమాటున లేఁడుగదమ్మ? చెప్పరే?" అని ప్రార్థించుచున్నది కనుమూసి తెఱచితిని. అది యమునాతీరము. శరద్రాకానిశ. స్వచ్ఛకౌముదిలో పెంక్కండ్రాభీరయువతులమధ్య నందకిశోర షండజి కన్నిరూపులై వంశీగానముతో రాసక్రీడలు సలుపుచున్నాఁడు. జన్మ తరించినది. వీథి తిరిగి మఱొకమందిరమున కేఁగితిని. పరమవిలాసవేషముతో స్వచ్ఛమాల్యాంబరధారియై చందనచర్చాంకితదేహుఁడు, రత్నాభరణభూషితుఁడు, దర్భ వెన్నాఁడు వ్రేల లీల మాణిక్యాంగుళీయకము ధరించి కర్పూరతాంబూలచర్వణము చేయుచుఁ గూర్చున్నాఁడు. నే నేఁగి నమస్కరించితిని. వచ్చితివా, రా, ప్రదర్శనమున కేమి తే, కూర్చో, తాంబూలము వేసికొనుము. తృప్తిగా భోజనము చేసి తాంబూలచర్వణమైన తర్వాతనే యేపనియైనను, భోజన మైనదా యన్నాఁడు. నమస్తే కవిసార్వభౌమా! నీప్రసాదమువలననే సారస్వతభోక్తలు ప్రతిక్షణమును "గోక్షీరంబులతోడ మండెగలతోఁ గ్రొన్నేతితో పప్పుతో, నక్షయ్యంబగు నేరుఁబ్రాలకలమాహారంబుతో... కుక్షుల్ నిండఁగ నారగించుచునే యున్నారు. అని ప్రక్కఁ గూర్చుండి తాంబూలపుఁ బుటికకై చేసాచి ప్రశ్నించితిని. స్వామీ! తమలపాకులు ఓరుఁగల్లు సంతలోఁ గొన్నవేనా? అవి. ఔను, యా తమలపాకుమిటారిసోయగము తిలకించితివో లేదోగాని, నే వలచుట కేమి "శంకరునియంత మహాత్ముఁడు లింగరూపియై గొనకొని......" అవును. కవిరాజా! తమ విలాససంభాషణ నన్ను తుష్టుని గావించినది. తమ పలుకులలో హరచూడాహరిణాంకవక్రతయు, కాలాంతస్ఫురచ్చండికాపరుషోగ్రాఘపయోధరస్ఫుటతటీపర్యంతకాఠిన్యము ఉన్నదని నాకుఁ దెలియును. తమ 'విశ్వలోక కుటుంబి భీమేశ్వరుని' దర్శింపనిచ్చెదరా? యనెను. సరే పొమ్ము. అని కవిరాజు నాకాజ్ఞ యిచ్చినాఁడు. లోనికిఁ బోఁగానే, 'అంతఃపురాంగనలన్ గన్నుమొఱంగి... గన్నెరు కాఁదారి

ప్రాచీన సాహితీ కరగు విశ్వలోక కుటుంబి దివ్యపరివృతుండై కవి
ప్రోద్భవనిష్కారక ఫలవత్ప్రాకృతాంతరంబగు కవుల్ కామనుజమ్ము
లేకటులుగా, భిక్షాపాత్రము వ లంబించి జలకాంక్షి నారణాసినై
"మాతా స్త్రీపూజాసక్తి విద్యా" అని తెలుగువారి పారాశర్యుడు నవ్వు
వృక్షవాటికల పంక్తులకు భోజించి కొలువై వచ్చువరకు గవేర్చు
కొనెడి కోయల బ్రహ్మచారికి పనివ్రు చెప్ప సప్తికకు కలదైదగ్గి, మం
చుం గొండయనుంగు పెంచుకొనుకొని మధ్యాహ్నకాలంబున నర్పిం
చు మహాతపస్వి పాండవమధ్యముండు నొకకొక తే యుదాత్తస్వభావ
ములతో నాకను విందు చేసినారు. తృప్తినంది ప్రక్కభవనమున కేంగి
తిని—

ఆ యరంగుపై నిరువురు పురుషులు నా కగుపించినారు. వారు
పరస్పర సంభాషణానిమగ్నులై యుండుటచే శ్రవణకుతూహలినై నిలు
చుంటిని. వారిలో నొకరు ఎరిప్రతిభ నరిని, నే నుత్తరభాగమును
మాత్రమే యూహింపకుంటిని. నన్నదియే మిక్కిలి యాకర్షించినది.
తమవలె నేను పూర్వోత్తరభాగములు రెండును వినియించితినా ?
ఎట్లయినను తమరు ప్రబంధపరమేశ్వరులు ! అనుచు చేరి. ఎంతమాట
సెలవిచ్చితిరి. దానికేమిలెండు. తమరు వెన్నెలు. పాత్రపోషణాచాతురి
తమ సొమ్మని ప్రపంచమును చూచినవారందరు ననుకొనుచున్నారు
తమ భావన "తాలుకాల మెఱుంగులతోటలో విహరించు రాయంచ
కొదమతో రాయంజాలి" యన్నదని విజ్ఞజనాభిప్రాయము. అని
ప్రత్యుత్తరము నిచ్చుచున్నాండు. దగ్గర కేంగి నమస్కరించితిని. ఇరు
వురు నైక్యకంఠముతో లోనికిం బోవచ్చునన్నారు. లోనికేంగినంతనే
యింద్రుని జయించి నాక మాక్రమించి సుధర్మాసనమునైం గూరు
చుండిన నరకుండు, చిత్తరువో కనకనో యనంగ చేసిన కంబముచెంత
డాసి గండారపు బొమ్మవోలెనున్న యూర్వశి నాకగుపించినారు. నర
కుండు దివ్యకాంతాకరతాలవృంతసముదాయసమీరముసోక రాజ్య

ముం గైకొని దిగ్విజయగౌరవధన్యుఁడనై నప్పటికిని నాసభలో నీకను దోయివెన్నెలలు నిండక కోర్కులు నాకు నిండునే? యనుచున్నాఁడు. తన్నాయికానిష్ఠ యగుసూర్వాశి పుర్వ్యాలు వేడుకైన గడివోయి.నవే ముడువంగవచ్చునే? సంతనెన్నఁడో జవ్వాజ మమ్ముకొన్న గడసానిని, అని నేర్పుగా తప్పించుకోఁ జూచుచున్నది. సంభాషణ సాగెనసము కలిగించుటచే యాగభాగములు గొన నూర్వశి యాజ్ఞాపించువఱకు నుంటిని.

రెండవగదిలో మహాయోధుఁడైన యానరకాసురున కెదుట రథస్థయైన యొక యూఁచినకజ్జి వంపనిప యోరుహాలోచన హ. చేతి శార్ఙకోదండ మందుకొని శౌర్య ముట్టిపడుచుండఁగా "అరిఁజూచున్ హరిఁజూచుఁ జూచుకములం దందంద మందార కేసర మాలామకరంద బిందుసలిలస్యందంబు లందంబులై తొరఁగఁ శరాసారమున్ దర హాసామృతపూరముం గురియుచున్" గనిపించినది. ఓహోహో! ఆవీర నారి శరీరమున నరకాసురుం డేయువేగిరంపు బాణములఁ బ్రాణము లు ప్రేగంటి చూపున సిరిగొన్న సన్నగేదంగిరేకుల కన్నదమ్ములగుచు, జడగొప్పలోను నచ్చపుసజ్జకములైన విరవాదులకు వింతవిందులగుచు, బిగువుఁ జన్నులమీఁద పెనుకటంబైన చెంగులోఁ బ్రోవిరులు సంగడము లగుచు, కేలికి హరిద్వైవఁ గేలఁదాలిచిన సంపఁగి బంతికొనల జోపాప లగుచు, కుసుమశృంగారముల కెల్ల క్రొత్తసేయుచు నెనిమిది తెఱంగులై యినుమడించిన సొబగుతో నొప్పినవి. ఆహాహా! యని తనివందని మలుపు తిరిగితిని. ఢంకానగారాలు మ్రోగుచున్నవి. గజబృంహితములు వినవచ్చుచున్నవి. తల పైకెత్తి చూచితినిగదా? విజయనగర నివేశమని యున్నది. వాతావరణమంతయు మహాభాగ్యవంతముగ నున్నది. క్రింద రత్నకంబళములు, పసిఁడిపూఁగుటూయెలలు, చందిరకావివస్త్రములు, మృగమదపీటీస్థగితపరిమళములు, సౌందర్యపూరితులైన దాసికలు, మహోజ్జ్వలముగ నున్నది. దరిదాపు ఎనిమిది పది సాల లున్నవి.

తొలుత నేనొక రాజభవనముచెంత కేఁగితిని. ప్రదర్శనాధికారి మహారాజనను గర్వమైనను లేక యెల్లరకును దగ్గరగా నున్నాఁడే? యని సంతసించితిని. మహారాజా! నీవేమి వ్రాసితివి. ఆంధ్రభాషలో నీయాముక్తకు సరివచ్చునేయ్యు మఱిలేదు. నీదే యారచన. అనుచు భటుఁడు తెర తొలఁగింపఁగా లోనికిఁ బోయితిని. గుమ్మము దాఁటినంతనే పాండ్యనగరోర్వీరత్నశ్రీమంతమైన విలుబుత్తూరు రాజవీథులలో దేవతామిథునవాహనములతో నున్నపసిఁడి తేరులు, ఆరెకులుమస్నాతప్రయాతద్విజానళి పింఛీకృతశాటువులను భ్రమలతోఁ గదలింపఁగా కేదారంపుకుల్యాంతరములో దిగిపోవు బాతువులు- ఆరెకుల తెల్విోతక్కువకు నవ్వు శాలిగోపికలు- మొదలైన వెన్నెన్నో దివ్యదృశ్యములు కనిపించినవి. ఇంకను పరిక్రమింపఁగా విష్ణుచిత్తుని యింటిలో నడికిచేయిమైనను 'నాస్తిశాకబహుతా నాస్త్యుష్ణతా నాస్త్యపూపో నాస్త్యోదనసౌష్ఠవం చ కృపయా భోక్తవ్యమ్' అను వాక్యములును యామునాచార్యునితో వాదింపఁబోవ రంగనిచే నాజ్ఞాపింపఁబడిన విష్ణుచిత్తుని "గృహసమ్మార్జనమో, జలాహరణమో, శృంగారపల్యంకికా వహనంబో... ...నృహరీ! వాదములేల లేరె యితరుల్ సీలీలకుం బాత్రముల్," అను ప్రార్థనము విని సంతసముతో వెలువడి శాలాంతరము దాసితిని. డాకాలనున్న కవిగండపెండేరము గిలుకుగిలుకు మనుచుండఁగా నొక స్థూలకాయుఁడగు కవి క్షౌమవసనధారియై గుమ్మములోఁ బచారుచేయుచున్నాఁడు. ఆకాలియందెయులివు "పూఁతమెఱుంగులున్ బసరుపూపబెడంగులు నింపునింపువా, కైతల జగ్గునిగ్గువలె" గమ్మగమ్మనుచు, రాతిరియుం బవల్ మఱపురాని హాయులు తోడిచెలి యారజంపునిద్రాతతి తీపులవలెఁ దారసిలుచు... ...భారతీవధూటీకమనీయ గర్భనికటీభవదానన పర్వసాహితీ... ...ధ్వనుల వెలార్చుచున్నది. నమస్కారము తాతగారూ! ప్రదర్శనము చూడ నిచ్చెదరా? యంటిని. పో, లోనికి పో. దిక్కులు చూడకు. అచట తొండముల్

సాఁచి యంపుగు చిగుళ్లకు నిక్కుకరుల దంతచ్ఛాయ గడలుకొనఁగ ......పుడమి తిలకండుల న్యాయముగ నుండును. కాలుజాఱి పడిన నీగతి యధోగతియే. మనసు నిగ్రహించుకో. పోఁకనునుబోదియ చెంత నెవరైన మాట్లాడు కొనినట్లుండిన చాటుగా వినుము. జాగ్రత. కాలుజాఱితివో హిమవత్సర్వతమునుండి పాతాళములోఁ బడెదవు. సరే చూచి రా యని దారి నిచ్చినారు. లోని కేఁగినంతనే యెంత చిత్రమోగాని, భవనమంతయు సంకీర్తితమై 'శంకితగఱపుచు' సుర రాజు జలకేళి సవరించుచుండు మెఱిగిన చదలేఱు, కలిగి బహురత్న ద్యుతి మేదురోదర దరీభాగంబులం బొల్చుమిహికాహార్యము గనిపించి నది. సఖోవారి సేవహాకీర్తలగఁ దవాహము నాళకీటమునకు పోయి కలి గించినది. సమీపమున తిరస్కారపక్షాతపైక్య రవ మొందు నైరిణము నాకు వినిపించినది కవి పితామహుండు చెప్పిన మేరనుండియే చూచితిని. అట నొకానొక మహిమాన్వితశిరోరత్నము 'మీఁటిన విచ్చు గుబ్బచనుమిట్టల వ్రేఁగులు ఓంపవందఁగా' వాటున కింతులోర్తురె కృపారహితాత్మిక ! నీవు త్రోవ నిచ్చోట భవన్నఖాంకురము సోకె కనుఁగొనుమనుచున్నది. ఎచ్చోట ? హా శ్రీహరీ ! యని కన్నులు ముకుళించితిని. ఏ హవ్యవాహనుని కృపయో చెప్పలేనుగాని, కనులు తెఱచునప్పటికి నొకానొక మహాకవి కట్టెదుట నిల్చితిని. ఆకవి భార్యాభర్తలమధ్య తగవులు తీర్చుటలో మిక్కిలి నేర్పరియని తెలిసికొంటిని. విలువగల వస్త్రము ధరించి, జాజిపూవుల లక్క రంగుశాలువ వల్లెవాటుతో అరుఁగుపై ఠీవిగాఁ గూర్చున్నాఁడు. ఇదివఱకు నేను చూచినవారందఱు కన్నను కొంచెము పొట్టి. కాని, కొనదేఱి కోఁటేరువెట్టినట్లున్నను ముక్కు నన్ను మిక్కిలి యాకర్షించినది. పోయి నమస్కరించితిని. నన్నుఁ జూచి, యింతమంది వచ్చుచున్నారు, పోవుచున్నారు. ఒక్కరైనను తగవుపెట్టి తమాషా చూపఁగలవా రని నాకు తోఁచదు. ఆ తగినమనసులు విఱుచును– విఱిగిన మనసులు కలుపుట– ఈవిద్య

లో నీకుఁ బ్రవీణత యున్నదా? యన్నాఁడు. నేనును హేలాసంభాషణ కుపక్రమించి కవిపారిజాతమునకు నమస్కారము! ఆవిద్యలన్నియు నాకేమి చేతనగును? నేనేమి, అమ్మగారి కిరణమునకవినా? అయ్యగారి కాలివంకవాఁడనా? ఏదో తమబోంట్ల పాదసేవచేసి హృదయాబ్జమరందాస్వాదన చేయువారి రసపిపాసిని. దయచేసి, లోనికిఁ బోనిండంటిని. పరవా లేదులే. మాటయూతము బాగుగనే యున్నది. పో, పో, లోనికి పో, అని బుజము తట్టినాఁడు. వెంటనే సంతోషముతో మూఁడుబుజములై లోనికిఁ బోయితిని. అబ్బా! ఏమి యింద్రజాలమో నేను జెప్పలేనుగాని, వెనుకటిశాలలోని నగరాజదృశ్యము నాకనుల వ్రేలుచునే యున్నది. అట్లే యిదియొక శృంగారవనదృశ్యము. 'అలికులరావముల్ కిసలయాశుల కోకిల కేకి కాకలీ కలమృదునాదముల్' మాఱుమ్రోయుచున్నవి, ప్రక్కనే యొక కొలనిపొంత పూఁదేనియ వేటికాలువయొడ్డున నొకరాణి చెలికత్తెతో నుద్విగ్నయై మాటాడుచున్నది. తాను పదునాఱగాల క్షత్రియవంశసంజాత ననుగర్వమామె కున్నట్లు మాటలలో నేనూహింపఁగా స్పష్టముగా నామెయామాట పలికినది. ఎఱుంగునే పసుఁ కాపరి భావజమర్మకర్మముల్! ఎంత స్వాభిమానపూరిత వమ్మా! నీసవతులయొద్ద నీపేరైన నెత్తుటకు వీలులేదేమి? కావలె నమ్మా నీవంటివీరాంగనలు భారతదేశమునకు అనుకొనుచు ప్రక్కగదిలోనికిఁ బోయితిని.

అది స్వర్గసీమ. నందనవనపరిసరప్రదేశము. ఇచట నాసాత్రాజితియే భర్తృసహితయై ధీరయై నిలువఁబడి ఎదుట నున్ననందనవనపాలకులతో జడచుట్ట సవరించుకొనుచు సమాధాన మిచ్చుచున్నది. వినుఁడు సురేశ్వరవనపాలకులు! వార్థిఁ బొడమిన యట్టివృక్షమునకు ఇంద్రాణి యెవ్వతె? యింద్రుఁ డెవ్వఁడు!......... ఈనగంబు సత్యభామావిధేయుచేత నొడియించుకొని యేఁగుచున్నదాన. చేవ గలదేని మీశచీదేవిని, ఆమె భర్తచేత నాభర్తను గెలిపించి తీసికొనిపొమ్మని

Legitimate altimatam పంపుచున్నది. కబురందినది. అటు నాకౌకసులు, ఇటు యాదవసైన్యము పోరున కాయితమగుచున్నది. కల్పవృక్షాసవపానమత్తులగు అమృతాంధోయోధులు యదువీరులు కలిసి రణభేరి ప్రయోగించుచున్నారు. ఢాం, ఢ ఢాం.

ముందునకు దృష్టి సారించితిని. ఇంకను ఎన్నియో శాలలు, దాక్షిణాత్యనివేశనము, గోదావరీనివేశనము, అర్వాచీననివేశనము, అని యెన్నియో శీర్షిక లగపడుచున్నవి. కనులు దెఱచితిని. క్రింద పరుచుకొన్న పరుపుచుట్టలు ప్రక్కమండముపై దభాలున వైచి నా యర్ధాంగి నన్నుఁ జూచి నవ్వినది. ఓహో మొత్తముపై రాత్రినుండి యిప్పటివఱకును మూగురు సత్యభామలను దర్శించితినే యని ప్రత్యక్ష సత్యభామకు బదులు నవ్వి లోనికిఁ బోయితిని.

కళోపాసన.

మహాకవి కాశీభట్ట కృష్ణరాయశాస్త్రిగారు.

౧

సీ. మానవజన్మ సమ్మాననీయ జ్ఞాన
సుస్థాయి స్వస్థమై సొంపునింప
మానవసౌందర్య ధీనిదానంబుగా
ననురాగ మచ్ఛమై గొనబుదనియ
మానవపురుషార్థ మహిమాన్వితంబుగా
సుకృతులఁ గావించు సొబగు లుబుక
మానవదేవతాస్థానైక్యయోగమై

దానమానాదిగా రంజితం బొనర్చి
దివ్యతంత్రుల మీటుచుఁ దేటలొలుక
వీణవాయించుచున్న యా వాణి మమ్ము
మానవోద్యమములఁ గాచి మనుచుఁగాత.

౨

సీ. భారతీదేవికి హారతినిఁ బోల్కి
వింధ్యాద్రిపై జెండ వెలయుచుండ
గంగాజలంబులఁ గావేరినీటను
జలకేళి పొలుపులు సాఁగుచుండ
ఇరుదెస సామంతవరులునాఁగ సముద్ర
భూభృద్ద్వయంబుచేఁ బొదలుచుండ
లలితకళామహోల్లాసహాసములొప్ప
నల యజంతవిహార మలరుచుండ

భారతీరూప మొకపరిఁ బ్రబలుచుండ
దివ్యవాక్కులఁ దనప్రభ దెలుపుచుండ
సింహపురి సింహపీఠిగాఁ జెలఁగుచుండ
నింతలో నాంధ్రి యేమయ్యె నెచటికేఁగె ?

౩

నానారత్ననిధానభూషణమయాంధ్రక్షేత్రసంచారణా
న్యూనశ్రీవిభవంబుడంబు వెలుఁగన్ ద్యోవాహినీనీరసు
స్నానోద్ధూతసమస్తపాపనిచయస్ఫాయత్ప్రభాశోభినీ
నీవై పుణ్యమదేల చూపఁజన వాంధ్రీమాత మా కిత్తఱిన్.

౪

పలుకు ల్నిర్మలతావకీనగురుసంభావ్యంబులుంగా వఁటం
చలుగం జెల్లదు వేషభాష లవి యన్యంబు ల్విధర్మాంచితం
బు లఁటంచు న్మదిఁ గుందరాదు, విను, మామూర్ఖత్వమున్ బాపి నీ
చెలువారూపము చూడనిమ్ము కరుణాసింధూ లసద్భారతీ.

౫

పొమ్ము ల్పల్లుగఁగూర్చి చిత్రరచనా సూక్ష్మజ్ఞతాభూమిగా
సమ్మోదంబునఁ బూర్వులార్యమతులై సాక్షాజ్జగన్మాతగా
సమ్మోదించి నుతించి రంచు వినెదన్ సత్యంబకా యైనచో
నమ్మా భారతమాత రమ్ము విమలస్వాంతంబునన్ గొల్చెదన్.

౬

కలుగునె యాంధ్రికున్న యల క్రమతరోరుమధుస్రవంతికో
జ్జ్వలసురశాఖినిర్గళితసారమయ ప్రథమప్రశస్త స
త్ఫలగతమాధురీరుచిరభవ్యరుచుల్ దలపోయ నన్యభా
షల కవి యేల కల్గును నిసర్గగుణంబును మాన్పఁజెల్లునే.

౭

పల్కుపల్కును దిద్ది ప్రాణశక్తుల నించు
మాటలం దమృతంబు మట్టుపఱచి
చిటిపొటినడలలో జిగిపసందుల నేర్చి
భారతసంహితల్ పట్టఁజెప్పి
ఆటపాటలనైన నాచారశీలంబు
లెడసేయనీని కట్టడులఁదొట్టి

వ్యవహారసౌకర్య మరయఁగాఁ గఱఁదుల
నెఱజాణతన మెల్ల నీటుపఱచి
సీమవారును గర్ణాటసీమవారు
రసికు లందఱుఁ దలలూఁప నెసక మెసఁగ
నాంధ్రి నాభాష నాదేశ మమృతభూమి
యాంధ్రు లమరవరులనఁ గాదనఁ దరంబె.

౮

ఉభయభాషాలసదిభయుగోద్ధారవేఁ
గీస్యందనవిహారకేళిఁ దేలి
అచ్ఛప్రభావాచకాంచితశివకథా
కృతిసమాశ్రయపుణ్యకీర్తిఁ గాంచి
స్వాశ్రితామోదశాశ్వతసాధనాతంత్ర
విక్రమదీక్ష సద్వినుతిఁ గాంచి
మధుమధురోదారమహితవాగ్బంధుర
సత్ప్రబంధవిధానచరిత మెఱిఁగి
యున్నయాంధ్రివి నిను మించ నుర్వి లేరు
లేరు లేరని చాటి పల్కెద నిజంబు
అలిఁగి యేరేని గొణఁగిన నలుఁగనిమ్ము
తెలుఁగుతియ్యదేని యారుచి తెలియఁ దరమె.

౯

నన్నయ్యా యని పేరుసెప్పుకొని విన్నాణంబులం దిన్నిటన్
గన్నాకన్నటులెన్ననేర్చి మకరందస్వాదువాగ్జాలమె
ల్లన్నాదేయనఁ జాలుజాణ వని యుల్లంబాదు ధీరప్రభా
వౌన్నత్యంబున నిల్పికొందు నిను నే నశ్రాంత మాంధ్రీశ్వరీ.

౧౦

తిక్కన్నను దిమ్మన్నను
దిక్కోటుల నాంధ్రమధువితీర్ణప్రౌఢిన్
దక్కఁగ నేలిన జాణవు
తెక్కలి మాఁటేల యాంధ్రి - తెలుఁగుమగలకున్.

౧౧

తిక్కన్న వేడ్కయ దివ్యభారతసార
సౌరభం బాంధ్రికి సంతరించె
ఎఱ్ఱన్న విందగుఁ దొట్టు లెల్లను దీర్చి
మూర్తిత్రయఖ్యాతి మురియనిచ్చె
రేచన్న వలనానె కృతినిరూపకశాస్త్ర
చర్చల గడిదేర్చి సాఁగనిచ్చె
పోతన్న హెచ్చానె పురుషోత్తమకథార్థ
భావసర్వస్వంబు భక్తినించె
కావరమ్మదె యెవ్వ రేకరణి నన్న
నెన్న కేతేరు రాజసంపన్నవమ్మ
తేటగీతులఁ గోరిన దివ్యగతులఁ
కొదువ లేదమ్మ తిరుగు మేకొదుకు లేక.

పుష్యరాగోత్సవము

౧

ఆహిమవన్నగాంబుధి నిరంతర సర్వజగజ్జనస్తుత
శ్రీహిత కీర్తిగాన రస సింధు తరంగసమూహ డోలికా
మోహవిహారగంధవహ ముగ్ధకిశోర సమాజ పూజ ల
వ్యాహతభక్తిఁజేయునవె యాంధ్రిసమీపమునందుఁ గోకిలల్॥

౨

ఆంధ్రీమహాదేవి యానందపరబుద్ధి
    ఆలపించిన శ్రుతిమేలవించు
ఆంధ్రీపదన్యాస మందగించుచునుండ
    రాగానురాగ సంక్రాంతిఁ జూపు
ఆంధ్రీవచోమధురాంచన్మధువు లొప్ప
    కోకో ధ్వనిస్ఫూర్తిఁ గూయఁదొడఁగె
ఆంధ్రీ రసప్రశంసాతి సుందరవాద
    మమర రసాలాగ్ర మధివసించు
ఆంధ్రి ద్రావిడియనఁ బల్లవాదియగును
ఆంధ్రికి వసంత మన సంతతాత్మయగును
ఆంధ్రికి "ఉగాది"యన నిష్టమైన దగును
ఆంధ్రిపెంచిన కోకిల యట్టిదగుట॥

- ౩

సరిగమాపసగమగమసరిపదమని
మూర్ఛనా మోహనాదుల మొనయు కదిగో
పంచమారవమో స్వభావస్వరంబో
పాడుచున్నది కోకిల పాట వినుఁడు॥

౪

సహకార పల్లవోత్సాహ తాత్పర్యంబు
    గలదాటను వసంత ఫలము లిడదె
పుణ్యభూజనవాస బుద్ధివిశ్రుతిమూర్తి
    గల దాంధ్రికి వసంతబలము లిడదె

మధురస్వరాలాప మాన్యాభిమానముల్
గలదాంధ్రికి వసంతకళల నిడదె
శ్యామసుందర తనూ క్షేమస్వరూపంబు
గలదాంధ్రికి వసంత గరిమ నిడదె
ఆవసంతకోకిల యాంధ్రికను గుంజెలియొ
ఆంధ్రి కోకిలకన్నమ్మయగునోయేమొ
కోకిలాంధ్రు లేకోదరలోకులేమొ
పలుకువరుసను బిలువఁగా వచ్చుగాదె॥

౫

కాకేమి తెలుఁగువారికిఁ, బైకము కోకిలలగుంపె ప్రకృతి తలంపన్
వాకొన దేశీయుల కదె, పైకము సర్వస్వ మట్టి బంధువు గలదే॥

౬

హాహాకారమునన్ ద్రివిష్టపమునం దాఁగాయకుల్వ్యాడ స
మ్మోహప్రక్రియ 'కో' యటంచు మధుసంపూర్ణధ్వనిం గాయకుం
డై హెచ్చుంగద యాంధ్రిచేంతఁ బికరా జత్యంతమర్యాదన
ట్లూహాపోహ విచక్షణుండగుటకే నోర్తు న్నిరాతంకినై॥

౭

తొలిపలుకులకుఁగులుకు చెలువొల్కునాంధ్రికి
వందిమాగధ పికవ్రాత మదిగొ
నునుమాటలను దేటలను జాటునాంధ్రికి
నండఁ గోకిల తండ మలరుచుండ
గలపొంకముల బింకములఁ గొంక కాంధ్రికి
బికగణంబు బలంబు వెలసియుండఁ
దనకన్న నొకమిన్న గనమన్న యనుమన్న
ననుగొన్నయాంధ్రి కామని పికంబు
పట్టిదాట నేటేట నాంధ్రాళి శుభము
గోరి పంచమస్థాయిని గొల్చి ఫలము
కొమ్ము కైకొమ్ము మేకొమ్ము కొమ్మటంచు
"కో" యను వసంతవేళలఁ గోకిలమ్మ.

భావవీచీవిహారము.

చిలుకూరి పాపయ్యశాస్త్రి.

మృదుమధురభావసామగ్రి సహృదయులహృదయముల నానందపరవశముచేయును. అట్టియానందము ననుభవించుటకు వారెంతేని కృషిచేయవలసివచ్చును. రసభరితములగు పెక్కుకావ్యములను బలుమాఱు చదివి వానియందలి మేలిభావముల నెత్తుకొని మనమున హత్తుకొనఁజేయఁ జాలినశక్తి యేర్పడినఁగాని యాసహృదతయే యేర్పడదు. నాఁడుగాని సరసకవిహృదయము నెఱిఁగి యాతనిభావనాతిరేకమునెడఁ గృతజ్ఞత వెల్లడింప ననువుపడదు ఒకరీతిగ వీని నలవఱచుకొనుటలో నంతశ్రమ లేదనవచ్చును తఱచుగ సద్గ్రంథపర్యవేక్షణము, తత్సారము నాకలింపఁజాలిన సౌమనస్యము నపేక్షితములు. కావ్యనిర్మాతయగు కవి కన్ననో యింతకంటె శ్రమ మత్యధికము. తొలుతఁ గావ్యనిర్మితి కనువగుసామగ్రిని సమకూర్చుకొనవలయును. ప్రకృతి దృశ్యములఁ బ్రత్యేకదృష్టితోఁ బరికింపవలయును. భావనావిశేషముతోఁ దనమానసమున స్ఫురించిన వాని నేకాగ్రతతో నహర్నిశముఁ బరిశీలించి, వానికొక నూతనాకృతి నమర్పవలయును. కావ్యకళావిస్ఫూర్తి దొలుకాడ నాదృశ్యములఁ బ్రదర్శింపవలయును.

ఏదియో నవ్యత కలదనుకొని కవి తన యూహాకొలఁదిని గృతిని నిర్మించినను సమకాలికులగు పరిశీలకుల హృదయములకెక్కఁ జాలనిదగునేని వాని పరిశ్రమ మంతయుఁ గాలగర్భమున నణఁగియుండవలసినదియే. కవివతంసుఁ డగు భవభూతి

"ఉత్పత్స్యతే మమతు కోఽపి సమానధర్మా
కాలోహ్యయం నిరవధి ర్విపులాచ పృథ్వీ"

యని వాకొనిన రీతిని చతుస్సముద్రముద్రితమైన యీభూభాగములో అనంతమగు కాలచక్రమున కవి కడగండ్ల నెఱిఁగెడు సహృద

యుఁ డేనాఁటికైన నవతరింపకపోఁడు. కాని యంతవఱకు నెంతటి యుత్తమకావ్యమైనను ఒకప్పుడు చివికి చిందఱవందఱయై మ్రగ్గుచు నణఁగి యుండవలసినదియే. కృతియందుమాత్రము కవితాసారము కరుడుగట్టి యుండవలయును. అదియున్నచో నేనాఁటికైనను బయటికి వచ్చును.

సారాసారవివేచనము వ్యాఖ్యాతల (విమర్శకుల) శిరముపై నిలిచియుండును మల్లినాథునివంటి నిశితవిమర్శకుఁడు వివేచనభారము తన శిరమున నిడుకొని నిర్వహించినాఁడు గనుకనే కాళిదాసాదులు కవిమూర్ధన్యులై వన్నెకెక్కినారు. మల్లినాథసూరి తన వ్యాఖ్యానారంభములో

శ్లో. వాణీం కాణభుజీమజీగణ దవాసాసీచ్చ వైయాసకీ
మన్తస్తన్త్ర మరంస్త పన్నగగవీగుంఫేషు చాజాగరీత్
వాచా మాచకలద్రహస్య మఖిలం యచ్చాక్షపాదస్ఫురాం
లోకేఽభూ ద్యదుపజ్ఞమేవ విదుషాం సౌజన్యం యశః.

అని తనకుఁగల శాస్త్రపాండిత్యము నుగ్గడించినాఁడన్ననది తన యాథార్థ్యమును వెల్లడించుటకుఁగాదు. ఉత్తమకావ్య నిర్మాతలగు కవుల హృదయసారము నెఱుఁగవలయునన్న నంతటిపాండిత్యముండిననే గాని వలనుపడదని యెఱిఁగించుటకే. శ్రీహర్షుని నైషధకావ్యసారము నాకలింపవలయునన్న నాతఁడు రచించిన ఖండనఖండఖాద్యము బాగుగ నాస్వాదించినవారికేగాని తక్కొరుల కది కొఱుకఁ బడనిదియే.

ఇఁకఁ దెలుఁగు కృతులలోఁ గవిహృదయము బాగుగ నెఱుఁగవలయునన సంస్కృతవాఙ్మయమును దలస్పర్శిగఁ బరిశీలించినఁగాని వలను పడదు. శ్రీనాథునివఱకుఁగల ప్రాచీన కవులలో మేటి వారనిపించుకొన్న కవులందఱు తమ కృతులయందు సంస్కృతకవు లుపయోగించిన సరససామగ్రిని విశేషముగా వినియోగించుకొనినవారే. కావున సంస్కృతకావ్యరసాస్వాదన పరతంత్రుల కాంధ్రకవుల హృదయము

సులభముగను సుస్పష్టముగను నెఱుఁగవచ్చును. ఇట్లనుట నితరులకా కావ్యములఁ బరికింప నర్హతలేదనుట మాత్రముగాదు. సూక్ష్మదర్శులగు ధీమంతుల కొకరీతిగ మధురభావసామగ్రి వెంటనే పొడకట్టుచునే యుండును. కాని సంస్కృతభాషాపాండిత్య మలవఱుచుకొననివారికి శ్రీనాథకవిసార్వభౌముని కవితగూడ నైరస్యాపాదకమే కదా ! అందును మధురభావవీచికలకలకలముతో నొప్పారు ప్రాచీనాంధ్రభాషాకావ్యరసవారిధి సంస్కృతకావ్యమాధుర్యభరితమే గావున నందలి కృషి యెంత యధికమో యీ కృతులం దాదర మంత మెండగుచుండును. అట్లుగాకున్నచో నన్నెచోడునివంటి యుత్తమకావ్యస్రష్ట యిరువదియవ శతాబ్దివఱకు నెవ్వరికి సాక్షాత్కరింపకుండునా ? ఇంతటి యుత్తమ కవి నేప్రబంధకర్తయు వాకొననైన లేదుకదా ? ఇప్పటికి నీతని భావభరితకవిత నాస్వాదించెడివా రరుదుగదా? అయిననేమి? కావ్యము సారవంతమైనచో నేనాఁటికైన సహృదయుల హృదయములలో నాఁటుకొని తీరును. రత్నాకరమున రత్నములువోలె కావ్యమంతటిలో మధురతరభావము లటనట విరళముగనే యుండవచ్చును. వార్నిధిలో తిమినక్రఝషాదులుండుతావులవలె దురవగాహములగు పట్టు లుండకపోవు. కాని పరికరబంధమున నవలోడనముచేసినచో మేలిరత్నములు దొరకకనుబోవు. లోనికిఁజొచ్చి వలలువైచి వెదుకవలయును. కవిరాజశిఖామణి యగు నన్నెచోడుని తెలుఁగుసేత యగు కుమారసంభవమునందలి భావవీచికలలో కొలఁదికాలము వినోదించెదముగాక.

శైలరాజపుత్రి యీశ్వరునిభక్తితోఁ బూజించి, వరదుఁడగునా యహికుండలువలన వరములఁ బడయుటకై పసిఁడి తామర పూవులఁ దెచ్చినది. ఆపుష్పసంచయమున నీకవి ప్రదర్శించిన భక్త్యతిరేకము భావవైభవము ప్రశంసనీయము.

సీ. మొనలావులించి వాసన నల్లఁ బసిగొని
తేఁదేఁటిగము లెంగిలింపకుండ
నెద సూఁటిగొన వేచి సుడియుతెమ్మెరలచేఁ
బాడముపుప్పొడి పొలివోవకుండఁ
దరణికూటమున వే యురిలి పద్మినిమేన
మొలతెంచు మధుమద మొలకకుండ
మేల్కాని గోమిని మెలఁగిమై మురిసినఁ
బాదిగొన్నయుకరువు సెదరకుండఁ
గీ. దెలసి జక్కవ లొండొంటిఁ గలయుఁదారు
కలకలంబున రేకులు కదలకుండ
మున్నకొనివచ్చి గణికాసమూహితోడ
గిరిజ పూజించెఁ బసిఁడితామరల వరదు,

కు. సం. 3. 3౫౧

మొగ్గలకొనలు వికసించి వాసన నలుదెసల వ్యాపించి నంతనే పసిఁబట్టిమూఁగివచ్చు పిల్లతేంట్లుమూతులతో ముట్టియెంగిలిచేయకుండ, హృదయముకొల్లగొట్టుటకై సమయమువేచుకొని చుట్టుముట్టు మంద మారుతములచే పుప్పొడి యించుకైనను చిందఱవందఱ కాకుండ, సూర్యుఁడను పురుషునికలయికచే రాపిడినొంది పద్మిని (పద్మలతయను పద్మినీజాతిస్త్రీ) శరీరమున మకరందమను మదప్రవాహమొలికిపోకుండ లక్ష్మీదేవి మేలుకొని యటునిటు తిరుగుటచే శరీరము ఖండితమై గుబురుకొన్న కింజల్కములు చెదరిపోకుండ, చక్రవాకపక్షులు తెలివిగొని ఒకదానితో నొకటి కలిసికొనుటకై సమీపించునపుడు సేయు కలకలముచే రేకులు కందిపోకుండ, ముందుగనే లేచి, స్త్రీ సమూహముతోఁగూడి కొలనిలోని పైడితామరలఁదెచ్చి వరదుని బూజించెను.

'గోమిని' శబ్దమునకు లక్ష్మి యను నర్థము కిట్టెలు దొరగారి కన్నడ నిఘంటువునఁ గానవచ్చుచున్నది. మఱియు సంస్కృతనిఘంటు

వు నందుచు నొకచోఁగానవచ్చెను. తెలుఁగు కవులుమాత్రమీశబ్దము నంతగవాడుకొనియుండలేదు. గణికాశబ్దమును సామాన్య స్త్రీపరముగ నుపయోగించినాఁడు. 'సమూహి' యనునది సమూహమను నర్థమున నీతనికృతిలోను ఇతర శైవకవుల కృతులలోను గానవచ్చెడి వింత రూపము.

గారిచే సంపాదింపఁజేసిన పద్మమములఁ బరికించినచో నీకవికిఁ బరమేశ్వరుని యెడలఁగలఁ భక్తిభర మత్యధికమని తోఁచెడిని. పార పొచ్చెమేపాటియులేని తామరపూవుల నార్జించుటలో గారి యంతగ శ్రమపడినదో లేదోగాని యీ ప్రభువరుఁడు మాత్రము భావముల నేర్చి కూర్చుటలో మిక్కిలి కష్టించినాఁడనవచ్చును.

ఇంద్రుఁడు స్మరించినంతనే మన్మథుఁడు పయనమై యమరావతికిఁబోవునప్పటి యాతనిరాజసపుఠీవి చోద్యముగఁజూడఁదగియున్నది.

ఉ. పూవులదేరు జక్కవలు పూన వసంతుఁడుఁ దాను నెక్క, కీ
రావళి కోకిలాళి మలయానిలముం దనుఁ గొల్చి పొల్చి రాఁ
గా, వరమీనకేతనము గ్రాల, నలివ్రజశంఖకాహళా
రావములుం జెలంగ, నమరావతికిం జనుదెంచె నన్నతిన్.

కు. సం. ౪. ౩౯౦

మన్మథుఁడు దేవేంద్రుని పంపున నీశ్వరునిపై శర ప్రయోగము సేయుటకై మీఁదుమిక్కిలి లేక పలికిన విని రతీదేవి తన మనమున నీశ్వరుని మహాత్మ్యమెఱిఁగి, అతనికి నీకును నేనుఁగునకును దోమకును గల తారతమ్యమున్నదని తెలిపి వారింపఁజూచును.

చ. అతని శరాసనంబు కనకాచల, మిక్షుశరాసనంబు నీ,
కతనికి నమ్ము పాశుపత, మంటినఁ గందెడు పువ్వులమ్ము నీ,
కతఁడు పురాపహారి, విరహాతుర పాంథజనాపహారి వీ,
వతనికి నీకుహాస్తి మశకాంతర మెమ్మెయి నెన్నిచూచినన్.

కు. సం. ౪. ౪౨

అంతటితోఁబోక తనభర్తృదౌర్బల్యము నిట్టుగ్గడించినది. ఆఁడుదానను బలహీనురాలను నగు నేనొక్కింౘుక యలిగి చూచినంతనే భయముతోవడఁకెడు నీవు భయంకరాకారుఁడగు నీశ్వరుని యుగ్రలోచనములనుండి పుట్టెడిమంటల నెదురుకొని నిలుచుట యేమాత్రమేని వలను పడునా ?

గీ. ఆఁటదాన నబలనైన నే యించుక
యలిగి చూచినను భయమునఁ దలరు
దుగ్రునుగ్రలోచనోద్భూతవహ్నికి
నెదిరి నిలువ నీకు నెంతకొలఁది.

ఇంతియగాక యాతని పరికరమంతయు నిస్సారమని తెలిపి హెచ్చరించినది. బాలురు సైతము చేతఁగొని తినివైచి పిప్పిచేసి యుమిసి వైచెడు చెఱకుగడ వింటిబద్దగాఁజేతఁ దాల్చితివి. అబలాజనుల తలవెండ్రుకలలోఁ బడినను గూడ కందిపోయెడు విరిపూలు బాణములుగాఁ దలపోసితివి. చిగురుటాకునైనను గదల్పఁజాలని మందమారుతము నీకొక పెద్ద సహాయము. అబలలు బెదరించినను గూడ నాకసముఁబట్టి కరుగెత్తెడి తుమ్మెదలు చిలుకలు నీకు మూల బలము. ఏపాటి వేసఁగితాఁకిను ఎండకుఁ గందిపోయెడు వసంతుఁడు నీకుఁదగుసహాయకారి. కాకిపిల్లలతోడి జగడమేర్పడినను ఓడిపోయెడి కోకిలలు నీకుఁ బోటరిబంట్లు. ఇట్టి పరికరముతో నుగ్రునిపై దండువెడలుట నీకు తగునా ?

సీ. కొని బాలురైనను దిని పిప్పి యుమిసెడు
చెఱకు విల్లని నమ్మి చేతఁబట్టి
మెలఁతల తలవెండ్రుకలఁ బొంది కందెడు
నలరు పుష్పము లమ్ము లని తలంచి
తలిరాకునైనఁ గదల్పనోపని మంద
పవనుండు నొకపెను ప్రాపు గాఁగ

నబలలు సోఁకిన నాకాశమునఁ బాఱు
నలిమకములు మూలబలముగాఁగ
గీ. నెంత వేసవి ముట్టిన నెండఁ గమరు
ననువసంతుండు దగు సహాయుండుగాఁగఁ
గాకి పిల్లల కోడుపికములుఁ బోటు
మగలుగా నుగ్రుపైఁ బోవఁ దగునె మదన.

కు. సం. ౪. ౪౩౧

మన్మథ పరికరము నతినిస్సారముగఁ జిత్రించుటలోఁ గవికిఁగల భావనాపరిపాక మబ్బురపాటు నొదవించుచున్నది. కాని మన్మథుఁడు మాత్రమట్టి పరివారమునే గైకొని త్రినయనుని సమాధిభంగకల్యంబొనరింప సమకట్టి, తనమూలబలమునకుఁ గనుసన్న చేసినంతనే తుమ్మెదల ఝుంకారము బొంగువెదురుల మంజులధ్వానము, చిలుకల ముద్దు పల్కులు, మదించిన కోకిలల యాలాపములు, శారికల కలరవములు, నెమ్మిళ్ల కేకారవములునుగూడి యొక్కమ్మడిని మంజులగానములై చెలఁగ, వానితోఁగూడ గంధర్వగీతములును గలిసి యీశ్వరుని లతాగారము మాఱుమ్రోయునట్టు చేసినవి. ఆ ధ్వనుల నన్నిటిని భావనచే వినినచో మన చెవులు గింగురనిపించును.

చ. అలిఝుంకారముఁ గీచకస్వనముఁ గీరాలాపము ల్మత్తకో
కిల నాదంబులు శారికాస్వరములుం గేకీనినాదంబులుం
గలయన్ భోరన మంజుగానములతో గంధర్వగీతంబు ల
గ్గలమై భోరన మ్రోసె నీశ్వరులతాగారంబు ఘూర్ణిల్లఁగన్.

కు. సం. ౫. ౪౧౪

పార్వతీ విరహవినోదమునకై యొకచిత్తరువు గీలించినాఁడీకవి. తన్నిర్మితిపాటవమున నాచిత్తరువు మూర్తివంతమై పాఠకుల కెదుటఁ గానవచ్చునట్లున్నది విచిత్రసాధనంబులుగొని పలకఘట్టించి మెఱుంగిడి త్రివటించి తిట్టఁబుకోఁడికిఁదెచ్చి ఋజ్వాగతంబున రేఖనూల్కొలిపి

ప్రత్రకబింధుకనిమ్నోన్నతాపాంగ మానోన్మానంబు లలవఱచి సలక్ష ణంబుగాఁ జిత్రించి వన్నువగొలిపి కందెఱదెఱచిన—

చ. కలకల నవ్వునట్లు దమకంబునఁ గన్గవవిచ్చి భ్రూలతల్
వాలయఁగఁజూచునట్లు దనివోవఁదెమల్చియుఁ గౌఁగలింపఁ జే
తులు పచరించున ట్లుదుటితో రతికేళికి నప్పళించు న
ట్లెలమి నటించుచుండె సతి కీశ్వరురూ పెదురం బ్రసన్నమై.

కు. సం, ౫. ౫౬౮,

చిత్తరువునందలి యీశ్వరుని రూపము కలకలమని నవ్వునట్లును ప్రేమాతిశయమునఁ గన్నులు విప్పి భ్రూభంగ మొప్పఁగఁజూచునట్లును తనివిదీఱఁ గౌఁగిలించుటకయి పట్టుకొనిలాగఁ జేతులు సారించునట్లును, సంతోషముతో నెదుటఁ బ్రసన్నమై నాట్యముచేయుచునుండెను.

అట్టిరూపసౌష్ఠవమును గనుఁగొనినంత సంతయు యథార్థము గాఁదలఁచి క్రీగంటిచూపు లందమైవెలయఁ దదేకాయత్తయగుచు గౌరి మనకుఁగూడ నాచిత్తరువునం దాసక్తిఁ గూర్చుచున్నది. ఇట్టి చిత్తరువు నొక్కటి పింగళి సూరనార్యుఁడు తన ప్రభావతీప్రద్యుమ్నమునఁ జిత్రిం చియున్నాఁడు. దానినిగూడఁ గాంచెదము.

వ. అనువుడు నక్కాంత యిక్కడ నొక్కచిగురుంబొదరుటీరమి నిడిన
దాన నని యాక్షణంబ తెచ్చి నెచ్చలియుందాను నప్పలక కప్పుబా
వడ యొడలించి

చ. కలకల నవ్వినట్ల తెలికన్నుల నిక్కము చూచినట్ల తోఁ
బలుకఁ గడంగినట్ల కడుభావగభీరత లబ్బునట్ల పెం
పొలయఁ దనర్చి జీవకళయుట్టివడన్ శివ వ్రాసినట్టి యా
చెలువున కాభిముఖ్యము భజింపఁ దలంకును దాను బోటియున్.

ప్రభా. ౧. ౧౩౭

సప్తర్షు లీశ్వరుని యానతిపై హిమవంతునొద్దకుఁ బోయి పెండ్లి మాటలు పూర్తి చేసికొని తిరిగి శివునొద్దకే తెంచి యాజగన్మంగళ సౌం

దర్యవిశేషము నంతయుఁగొనియాడి యాతనికావ్యకౌశలమును నొడి గూర్చినారు. ఆప్రకరణమున ఉమాదేవి ప్రత్యంగసౌష్ఠవము నగ్గడించుచు కన్నుల నిట్లుత్ప్రేక్షించినాఁడీకవి. అందమైన పార్వతి కన్నులు యామెకీసంగతి నెఱిఁగింపఁజెవులయొద్దకుఁ బోయినవఁట. 'నీ నడుము మతి దుర్బలము. ఉరోజము లత్యున్నతములు. వాని యున్నతవలన నెదుటి భాగము మాకుఁ గానవచ్చుటలేదు. అడుగుకీసి యడుగు శిథిలమైనచోట కాలు వెలికిలఁబడినచో నడుమునకు దెబ్బతగులును. కావున వాదముఁ దడఁబడఁజేసెద మన్న నది మావలన నగు దోసము గాదు,' అని.

చ. నడుము మన, దింతిచన్నులతేనర్పున ముందరు గానరాదు, వ్రా,
కడు గిడుచోటఁ గాల్దిమలినంతన కొనుకు బింద పాయ్యెడుం
దొడఁబడఁజేయుమావలన దోసము లేదని చెప్ప డాసె నాఁ
గడుబెడఁగొందు గౌరి తెలికన్నులు వీనులు డాసి దేసినై.

కు సం. ౮. ౧౬.

తెల్లని కన్నుల విస్తృతిని ఉరోజములయున్నతిని వర్ణించుటకై యద్భుతమైన యుత్ప్రేక్ష నంగీకరించుటలో నీ కవి కవితాశిల్పము కాంచఁదగియున్నది.

మఱియు గౌరి వివాహవేదిక నలంకరించి ప్రేమరసాతిరేకమున ప్రియునిఁజూచిన చూపు లెంతటి సొంపునింపినవో కాననగు. అందమైన ముఖముపై వ్రేలుకుంతలములు, ముఖమను పద్మమునందలి పరిమళమునకై చెదరక నిలిచిన తుమ్మెదలవోలె నొప్పారఁగా, వానిఁ బోఁదోలుటకై తత్క్షణమే చేకొనిన నల్లకలువ రేకుల మాలికలోయనునట్లొప్పు క్రీగంటి చూపుల కాంతులు సొంపారఁగాఁ బార్వతి తన విభుని జూచెను.

చ॥ లలితముఖాబ్జసౌరభ విలంపటషట్పదలీలఁ గ్రాలఁ గుం
తలములు వానిఁజోపనని దండడి నేలిన నీలభాసురో

త్పలదళదామకం బనఁగ భాస్వదపాంగవిలోల దృగ్గుచ్ఛముల్
పొలయఁగఁజూచెఁ బార్వతి విభుం బ్రణయాతిరసావహంబునన్.

కు. సం. ౯. ౨౭౯.

పార్వతీ పరమేశ్వరుల వివాహ మతివైభవముగా జరిపి యా దంపతులచే జలవకేళులఁ గావింపఁజేసినాఁడు. ఆసన్ని వేశముల నత్యవధానముతో విపులముగఁ జిత్రించినాఁడు. మధురభావ సామాగ్రితో నింపి రసావేశములఁ దొలఁకింపఁజేసినాఁడు. ప్రసంగాంతరమున నందలి విశిష్టతను చవిచూడఁగలము. ప్రకృతమున ఈశ్వరుఁడు జలక్రీడకై సరోవరమున కేతేర ముందుగ నెదురుగవచ్చి స్వాగతమొసఁగి పూజ లొనర్చిన మందమారుతవిలాసము నరయుదము

సరోవరముపైనుండి వీతెంచు మందమారుతము, కదల్చుటచేఁ జెదరి వెంటవచ్చు తమ్మిరేకులు జతగూడమోడ్చిన హస్తములు కాఁగా చిన్నచిన్న తరఁగలనుండి బయలుదేఱు తుంపురులు స్వచ్ఛమైనమౌక్తి కాక్షతలుకాఁగా, రొదసేయు పలుతెరఁగుల నీటిపిట్టల కలకలము అతిశ యించు స్తోత్రపాఠధ్వనులుకాఁగా, యెఱ్ఱని నల్లని తెల్లని పద్మముల యు కలువలయు పరిళములు మేలైన సుగంధద్రవ్యములుకాఁగా, తన కాదిమూర్తియైన పరమేశ్వరునకుఁ బ్రీతితోఁ బూజలిడుటకు వచ్చున ట్లెదురుగ వచ్చి గౌరవముతో మార్గాయాసమునెల్లఁ దీర్చెను.

సీ. చెదరితోఁ బరతెంచు చెందమ్మి రేకులు
  గెడఁగొని మొగుపు కెంగేలుగాఁగ
నెలమిలేఁదరఁగల నెలయుతుంతుర్వాని
  నదమల మౌక్తికాక్షతలుగాఁగ
నులియు నానావిధజలపక్షికులకల
  రవ మించుసంస్తుతి రవముగాఁగ
జలజాతకైరవోత్పల కలహారాది

గీ. నర్థిఁ దనయాదిమూర్తికి ననిలుఁ డర్ఘ్య
లీ ముదంబున వచ్చున ట్లీశ్వరునకు
నెదురువచ్చి పథశ్రమ మెల్లఁ బాచె
గారవమున సరోవర మారుతంబు.

కు. సం. ౯. ౨౭౧.

ఇట "తుంతుర్వని" అను శబ్దమునకు తుంపర అను నర్థము కిట్టెలు దొరగారి కన్నడ నిఘంటువునఁ గలదు. (తుంతుర్వని=Small drcps of water spray).

జలక్రీడ గావించునపుడు అందు పాల్గొనిన వనితల కంటఁగట్టిన మౌగ్ధ్య మతివిస్మయావహము. గడసరియగు నొక గరిత, తన ముఖము పద్మమనుకొని మూగిన తుమ్మెదలతోఁ బెనఁగు లాడఁగ లేక ప్రక్క నున్న యొక ముద్దరాలినిజూచి 'ఓల' యని పిల్చిన నామె తన్నుఁబట్టు కొనుటకై దగ్గరకుఁ జేరఁగా, తుమ్మెదలను, యీ వచ్చిన యామెను మూఁగికొనుఁడనుచుఁ దాను మునిఁగిపోయి నేర్పరియై మఱియొకచో నవ్వుచు నిలిచెను.

వేఱొకముగ్ధ తుమ్మెదలుగూడిన పద్మము తనప్రియుని ముఖ మను తలంపుతో కరయంత్రధారల నొక్కుమ్మడిఁ జిమ్మఁగా, నామెను గని ప్రియుఁ డనురాగముతో నవ్విన, వాని మెఱుఁ గారుదంతకాంతులు వచ్చుటచూచి, యామె తనభర్త తనమీఁదికి స్వచ్ఛమైన జలధారలఁ ద్రోయుచుండె ననుకొని ముఖమును మరల్చుకొనెను.

చ॥ తనముఖ మంబుజాత మని, దండడిమూపు నళివ్రజంబుతోఁ
బెనఁగువిదగ్ధ, మ్రోల నొక బేలు పతిం గని, యోలఁబెట్టి పి
ల్చిన, నది తన్నుఁబట్ట నని చేరినఁ దేఁటుల దాని మూఁగికొం
డనుచును గ్రుంకిపోయి, చదురాలయి నవ్వుచు నిల్చె నొక్కెడన్.

కు. సం. ౯. ౨౮౭.

చ॥ అలికలితాంబుజంబు ప్రియునానన మన్వగ హస్త్రయంత్రధా
రలు మొగిఁ జేర్చుముగ్ధఁగని, రాగమునం బతి నవ్వుడుం దదు
జ్జ్వలతరదంతదీధితులు వచ్చుట గాంచి, నిజేశు పేర్చు ని
ర్మల జలధార లొక్కొ యని, మానిని దీర్చె ముఖాబ్జ మక్కడన్.

కు. సం. ౯. ౨౮౮.

ఇక వనవిహారము నతివిచిత్రముగ నడిపించినాఁ డీ ప్రభువరుఁడు. స్వాయముగ ననుభవించిన సన్నివేశములగుటచే మఱింత విశిష్టత గాన వచ్చుచున్నది. ప్రభువర్యుఁ డగుటనుగాఁబోలు తుమ్మెదల నూఁతగఁగొని **ఆయోమయ** ప్రాకారము నిర్మించినాఁడు.

వనమునందలి తరుగుల్మలతానీకంబు లొండొంటికి మీఱినట్లు నూనప్రసూన ప్రసవాభిరామంబులైన వానినుండి బయలుదేఱిన పూవు లసుగంధప్రవాహభరము దట్టమై చుట్టుముట్టి యొక్కమాఱు నలుదెసలకు వ్యాపించఁగా గుమిగూడి తుమ్మెదలా పూవుల దగ్గరకుఁ బోలేక విడిచిపో వనులేకయుండ మన్మథుఁడు తన యాయుధశాలకు ఇనుముతోఁ బ్రాకారము నిర్మించినాఁడో యనునట్లొప్పియుండెను.

ఉ॥ ఆయవనీరుహోద్గతలతాంతవినిర్గత సౌరభప్రవా
హాయతి సాంద్రమై వలితమై మొగిఁ బర్విన దాయఁబోవనుం
బాయనురాక చుట్టి మధుపవ్రజమాలిక లుండె నొప్పి పు
ష్పాయుధశాలఁ జుట్టు మరుఁ డాయసవప్రము పెట్టెనట్టిదై.

కు. సం. ౯. ౨౯౮.

ఇటులనే ముక్కుతిమ్మన తన పారిజాతాపహరణమున నొక భృంగమును పహారావానిగాఁ దిరిగించినాఁడు. హృద్యభావభరితంబగుట నాపద్యమును గూడ నిక్కడ స్మరింతము.

మ॥ ఒకభృంగంబు పరాలినీమదనతంత్రోన్మాదిఁ బ్రాణేశ్వరి
న్మకరందాసవమత్త నబ్జగృహసీమం బెట్టి తాఁబోయి సం
జకడ న్వచ్చి తదావసన్నకుళ మేజడ న్ద్వారనాళిక యా
మికుఁడో నాఁ దిరిగెం గొలంకరమకు న్మేలెంత హీనంబకో.

పారి. ౨. ౩౩.

మఱికొంతపోయి యాయెలులచే జపము చేయించినాఁడు. ఒక తుమ్మెద మిక్కిలి శుద్ధమైన మనరంబుతో మదనోత్సవము (1 వసంతోత్సవము 2. రతికేళి.) అసిరమనియు, బంధుజీవసంఘము (1. మంకెన పూవులు 2. బందుగులపోగు) చిరకాలముండునది కాదనియు విచారించి అన్నిటినిగూడ వదల్చిచి శ్రేష్ఠుండగు మహర్షివలె జపాసక్తి (1. దాసనపుఁ బూవునందాసక్తి 2. జపమునందాసక్తి)తో నిలిచెను.

క. మదనోత్సవ మధ్రువ మని
సదసములమతి బాంధుజీవసంఘం బచిరా
స్పదమని యన్నిటి నొకయలి
వదలిజపా సక్తి నిలిచె వరముని పోలెన్.

కు. సం. ౯. ౩౦౨.

శ్లేషను దలఁచుచుఁగూర్చు నలవాటీకవిరాజునకుఁ గలదు కాని ప్రకృతమున నీపద్యమునందలి శ్లేషమాత్ర మెంతయు హృద్యము గా నున్నది.

వనములో విహరింపవచ్చిన వనితల సౌందర్యమును వికాస్యము ను కడు ముద్దుగఁ జిత్రించినాఁడు. ఆ విహారమునఁ బాల్గొన్న పడఁతులు వసంతవిలాసమునఁ బూచిన మామిడికొమ్మలను దమ హస్తములను శాఖలచే నూఁదికొని నిలువ, వారి వక్షోజములు చెట్టునకు నిండి యున్న పండ్లవలె నొప్పార సొబగు నింపువారైరి

క॥ కరశాఖలఁ దరుశాఖలు
పరువడి నూఁదికొని నిలిచి పడఁతులు శోభా
కరలైరి తత్కుచంబులు
భరితంబై యున్నమ్రానఁ బండులపోలెన్.

కు. సం. ౯. ౩౧౪.

క॥ ఎనసి నిజాసితదృగ్రుచిఁ
గనుగొనఁ గప్పైన మల్లికాప్రసవంబుల్

దనరారు నల్లమల్లియ
లని కోసిరి కొందఱుత్పలాక్షులు ప్రీతిన్.

కు. సం. ౯. ౩౧౫.

కొంద ఉతలాక్షులు తమ నల్లని కన్నుల కాంతితోఁ జూచి నంతనే నల్లనైన మల్లెపూవులను గని నల్లమల్లియ లనుకొని యత్యాదరముతోఁ గోసిరి. మఱికొందఱు చెలువలు మల్లెచెట్టుపై మూఁగి క్రీడించు చిలుకల యెఱ్ఱని ముక్కులుచూచి మల్లెపండ్లనుకొని కోయ బోఁగా, చిలుక లాచెలువల చేతులు లేఁజిగుళ్లనుకొని తత్క్షణమే కొఱికిన, "నమ్మరొయ్యో యిదియొక కాటుల మల్లెచె"ట్టని కలకలము చేయుచు భయముతో బరుగెత్తినారఁట. ఎంతటి మాధుర్యమో?

చ॥ చెలువలు మల్లెమ్రానుపయిఁ జిల్కలుమూవి రమింప వాని ము
క్కులుగని మల్లెపండులని కోయఁగఁబోయిన వానిహస్తముల్
దలిరుల సావికీరములు దందడిముట్టిన ముగ్ధలందఱుం
గలఁగొనఁబాఱిరోయిదియ గాటుల మ్రానిననుచు న్భయంబునన్.

కు. సం. ౯. ౩౧౬.

చ॥ అలరులతోడ నవ్వుచు నయంబున మొగ్గలతోడ నాడుచున్
జలిరులతోడ సోలుచు మదభ్రమరంబులతోడఁ బాడుచు
న్నెలమిఁ బికాళితోడ నెలిఁగించుచుఁ జిల్కలతోడఁ బల్కుచు
న్సలి వనకేళి ల్పి రెలనాఁగలు తీఁగలతోఁ బెనంగుచున్.

కు. సం. ౯. ౩౧౯.

పువ్వులతో నవ్వుచు, మొగ్గలతో నాటలాడుచు, చిగుళ్లతో సోలిపోవుచు, కోకిలలతోఁ నెలిఁగించి పాడుచు; చిల్కలతోఁ బల్కుచు; తీఁగలతోఁ బెనఁగులాడుచు నెలనాఁగలచే నాటలాడించి భావవీచికల విహరించినాఁ డీకవి. ప్రకృతి కాంతసౌందర్యముగాంచి; మైమఱచి పాడిన యిట్టి మృదుమధుర భావగీతములు సరసహృదయముల నానంద డోలికల నూఁగులాడింపకుండునా?

భంగపాటున నెందు బ్రతు కేలయని వచ్చి
దుగ్ధాబ్ధి యీభంగిఁ దోఁచెనొక్కొ
యకలంకగతి నుంట యది తేజ మని వచ్చి
విధుబింబ మీభంగి వెలసెనొక్కొ.

గీ. కాక నిర్జరభర్తకుఁ గలుగుయశము
కూడుకొని వచ్చి యీభంగిఁ గొలిచె నొక్కొ
యనఁగ నసమానఘననిర్మలాంగకమున
నమరు నుచ్చైశ్శ్రవం బనుహయముఁ గనిరి.

ఉ. అత్తఱి నాగమాత హృదయాంబురుహంబు ప్రగాఢవిస్మయా
యత్తముగాఁగ నాకవిభునశ్వకులోత్తముఁ జూచెఁ గంకణో
దాత్తఝుళంఝుళంకరణహారివిధావిసన్నినాదకం
చత్తరహస్తపల్లవము సాచి ఖగాధిపుమాతృతల్లికిన్.

క. తదనంతరంబ నిర్మల
రదనరుచుల్ గండయుగళిఁ బ్రకటింపఁగ నా
సుదతీమణి యుపలాపా
స్పదభాషలఁ దనదుతోడిపడతిం బలికెన్.

ఉ. ఓసఖి కంటె దూరమున నున్నతురంగమరాజు చారురా
కాసితధామ మందముగఁ గ్రమకళంకము దాల్చునట్లు ము
క్తాసమకాంతి నొప్పియుఁ బదంపడి వాలముఁ గేవ నీషదో
ద్భాసిత మైననీలమణిభావనమునం దలరారె నెంతయున్.

క. నా విని కలకల నవ్వుచు
నావినతయుఁ గద్రువకు యథార్థత్వకథా
ప్రావీణ్యాగణ్యభాషల
వావిరి నిట్లనియె వదనవనజం బులరన్.

ఉ. ఉన్నతకీర్తి ధర్మసుగుణోజ్జ్వలసజ్జనకీర్తిరాశిరే
ఖ న్నుతసిర్మ్రలాంగమునఁ గన్నులపండువు సేయుచుండఁగా
నన్నున నిర్వారాశ్వమున కంగకళంక మటందు వప్ప యే
కన్నులఁ జూచి పల్కితివి క్రమ్మఱ నిప్పుడు సక్కఁ జూడుమా.

క. అనుటయుఁ గద్రువ నాచూ
పునకు న్మఱి తప్పు గలదె పొసగం గననే
రనిపలుకులు పలికెద రివి
పని లేదటుగాన చేము వన్నెద మబలా.

క. విను మాహాయపతివాలము
నను గాళిమ యున్న నీవు నాకును లేకుం
డిన నేను నీకు బానిస
తన మందుద మబ్దదశశతం బగుదాఁకన్.

వ. అనవుడుఁ దన మనం బలర నిది దగుఁ; గదియం జని చూతము పోద మనినఁ గదలక కపటవిచారసంజనిత యగు సురగజనని యిప్పటికిఁ బ్రొద్దు సాలదు; రేపకడనే వచ్చి కళ లేనిక్రమం బంతయు నిర్ణయించెదముగాని రమ్మని మాయవన్ని నాఁటి కాము ద్దియం గ్రమ్మఱించుకొని గృహంబున కరిగి యారాత్రి గూఢ మార్గంబున నిజక మార్గంబున నిజకుమారవర్గంబు నెల్లం గూడఁ బెట్టి తనసవతియుం దానును బురుహూతవారువంబు గన్న విధం బును దదీయవాలంబునందు లేనికందు ఘటించి సవతికిం జెప్పిన తెఱంగును బరస్పరదాసీత్వంబు గాఁ బన్నిదంబు సఱచిన ప్రకారం బునుం దెలియఁబలికి వెండియు.

క. ఆయశ్వవిభుని నిర్మల,
కాయంబున లేనినలుపు కల దంచు యదృ
చ్ఛాయుక్తిఁ దలఁప కాడితి
నీయుత్క్రమ మింక మీర లీఁగఁగవలయున్.

క. వాలాయముగా నాహయ
వాలంబునఁ గఱి ఘటింపవలయున్ రమణు
ల్మేలుగఁ బుత్రులఁ బడయుట
చాలుద మని తమకు హితము సలుపుటకుఁగదా.

ఆ. వె. కానినాఁడు వినతబానిసగా నాకు
వలయు నంతవట్టు తలఁపులందుఁ
గలిగి యింతప్రొద్దు కావింపుఁ డిది నన్ను
గనినతండ్రులార తనయులార.

వ. అట్లని సవతి మానిసిబానిసగా మీతల్లి సతీమతల్లి యగును సుఖం బుండు నవిన విని శేషవాసుకితక్షకప్రభృతులు రోషమతులగుచుఁ గటకటంబడి కద్రువ కిట్లనిరి.

క. ఆవినత యనఁగ నీవనఁ
గా విను మామానసములఁ గలుగదు భేదం
బావంతయు నిటు గల్లకుఁ
దావల మగుపలుకు పలుకఁ దగవే తల్లీ.

చ. జనకుఁడు వేడ్క నిద్దఱఁ బ్రశస్తముగా వరియించె నిద్దఱున్
జననులకాక వారల కసమ్మతకృత్యము సేయు భావ్యమే
కనుఁగొన మీర లిద్దఱును గశ్యపుభార్యలు నింక మేము నం
దనులము దక్షనీంద్రునకుఁ దక్కనె యివ్విధ మెన్నిభంగులన్.

ఆ. వె. జననియాజ్ఞ సేయఁజనుఁ బుత్రులకు నంచు
వినత కెగ్గుసేయ వెఱతు మేము
ధర్మమైన దూష్యకర్మయుతంబైన
నదియు కడు నధర్మ మనిరి గాన.

వ. ఇట్లందఱు నొక్కమాటయకాఁ బలుకుటయు నలుక వొడమి యాకాంత యీర్ష్యభదరుణాయమానలోచన యగుచు నిట్లనియె.

ఉ. మన్నన దక్కి యీవిషపుమాటల మామకకర్ణరంధ్రముల్
మిన్నక చూఁడి తల్లి యనుమేరఁ దలంపక దుర్వినీతిసం
పన్నుల వక్రసంచరణపండితుల న్నిను నెట్లు నేఁడుమా
కష్టకుమారు లంచు నొడికమ్ముగ నమ్ముదు నాత్మ నక్కటా.

కం. నాపని సేయని క్రూరులఁ
బాపాత్ముల సవతివలని పక్షమువారిం
గాపథవర్తుల నగుమిము
శాపమున దహించుదానఁ జటులస్ఫురణన్.

చ. వరయశుఁ డింకఁ గల్గుఁ గురువంశమునం జనమేజయుండు నాఁ
బరఁగి పరీక్షితాత్మజుఁడు పాయక యాతఁడు సర్పయాగ ము
ద్ధురమతిఁ జేయు నప్పు డతిదుస్సహతద్దహనార్చులందు సో
దరహితపుత్రపౌత్రసహితంబుగ మ్రగ్గుఁడు మీర లందఱున్.

వ. అని జనని తనయు లని మొగమోడక రోషవశతం బలికిన శాపభాషణంబులు విని జనితవిషాదు లగుచు శేషాదులు హృదయంబుల నిండారు భయంబు గలకతంబునఁ దదభిమతంబు సలుప వచ్చినగతిఁ గానిమ్మని చనిరి కర్కోటకుం డనునొక్క పన్నగుండు దురితంబునకు రోయక నిజప్రాణహితంబుగా మాతృహితంబుఁ జరించె; నంత ననంతపురస్సరు లగునురగవరు లొక్కెడఁ గూడి తమభావిమరణంబునకుఁ బరిహారంబు దడవి కానక జనకుసమీపంబునకరిగి తదీయపాదంబులకుఁ బ్రణామంబు సలిపి యాత్మవృత్తాంతంబంతయు వివరించి, విన్నవించిన నతండు వారల నోదకుండుఁ డని యిట్లనియె.

కం. హర యను రెండక్షరములు
నెరపు పడక నిలుచు నెపుడు నెవ్వరియంతః
కరణములకు నిహపరసుఖ
పరికరములు హస్తబదరభావోజ్జ్వలముల్.

సీ. గం[illegible]నాగముల [illegible]కరనఖంబులచేతఁ
[illegible]జలి వ్యా[illegible] ప్రాంతము గూల్చునట్లు
[illegible]ముల వ[illegible]ములచేతఁ
[illegible] కృశానుచయము గాల్చునట్లు
ధారా[illegible]ముల సుస్థిత[illegible]చేతఁ
[illegible] స[illegible]రుంచు మాల్చునట్లు
తిమిరసంతతులను [illegible]కిరణములచేత
మలచి స[illegible] మాన్చునట్లు
గీ. భ[illegible]భయముల నాగము[illegible]శేఖర
సుప్రవేదిక దివ్యరత్నాయమాన
విమల నిజనామ సంకీర్తనములచేత
నెలమి ఘాతేశుఁడు పాలించుచుండు.
క. ఆపన్నిశాస్త్రఘాతం
బాపత్నిఖవర్గ మాపదగిరీశధారం
బాపత్సముద్రబాడబ
మాపరమేశ్వరునిసేవ యనవరతంబున్.
వ. అట్లుగావున సమస్తభువనశరణ్యంబులుం బరమశుభాస్పదంబులు నగుచంద్రధరపదంబులు గొలిచి మహంతు సనుంతు నావుడు నురగవల్లభు లందఱుఁ గృతప్రణాములు నగుచు జనకు వీడ్కొని పరమపవిత్రంబగుసముద్రపుష్కరాంతరక్షేత్రంబున కరిగి తత్ప్రదేశంబున.
సీ. వదలక కొందఱు శ్రీశ్వరచిన్మయాకార
భావనానాంతరప్రవణు లగుచు
మానక కొందఱు శ్రీశానపావనమంత్ర
జపవిధానాజస్రనిపుణు లగుచు
మఱలక కొందఱు గిరిశపదార్చనా
కలనానిరంతరకలితు లగుచుఁ

బాయక కొందఱు భవమహిమస్తోత్ర
విరచనానవరతనిపుణు లగుచు

గీ. నిట్లు నానాప్రకారంబు నెఱపుచుండక
నందఱును భక్తియుక్తితో నర్హముగను
శివుని నొకనిన దలఁచుచుఁ జిత్రలీలఁ
జలుపఁ జొచ్చిరి తపము దుశ్చరముగాఁగ.

గీ. తలఁపులును మాటలును జేఁ
తలు శివభజనంబునంద దగులఁగఁ బెఱత్రో
వల నెందుఁ దారు దగులక
వలనొప్పుచు భూరినియతి వ్రాలుదు భోగుల్.

ఉ. ఎండకు వానకుం జలికి నెంతయుఁ గొంకక నాలుగగ్నులున్
మండఁ దదీయమధ్యమున మందిరగుంభములేనియచ్చటన్.
నిండిననీటిలోఁ గలను నిల్చి భజించిరి నిశ్చలక్రమా
ఖండితనిష్ఠతో ఫణిహారాయ ముదర్క్యనుతాభవున్ శివున్.

వ. ఇట్లు త్రికాలదుస్సహంబుగా ననేకసంవత్సరంబులు తపంబుసేయుచు వాయుభోజను లీశానపదధ్యానతత్పరమానసంబుల నుండు సమయంబున.

సీ. ఎవ్వనిరూపంబు లెల్లలోకములందుఁ
దమమయంబులుగాఁగఁ దనరుచుండు
నెవ్వనితత్త్వంబు లెల్లతేజంబులు
దమమయంబులుగాఁగఁ దనరుచుండు
నెవ్వనినామంబు లెల్లభూతంబులు
దమమయంబులుగాఁగఁ దనరుచుండు
నెవ్వనిమంత్రంబు లెల్లవేదంబులు
దమమయంబులుగాఁగఁ దనరుచుండు

సతతము ప్రత్యక్షమయ్యె నానాగులకును
నలఘుతరభక్తియుక్తికి నాత్మ నలరి
సకలనిర్జరప్రముఖసన్మకుటముకుర
దర్శనీయపదాబ్జసుందరుఁడు హరుఁడు
అత్తఱి సురగులమీఁదన్
మొత్తముగం బుష్పవర్షములు గుఱిసె సము
ద్వృత్తమకరందనంద
న్మత్తమధుపకలకలాయమానస్ఫురణన్.

ఇట్లు మహేశ్వరుం డాత్మలోచనగోచరుం డగుటయు భుజంగ పుంగవులు, ప్రియవిస్మయంబులు హృదయంబులం బొదవఁ దదీయ దివ్యచరణంబులకు నమస్కృతు లాచరించి యిట్లని స్తుతియించిరి.

జయ విగతామయ జయ య
క్షయ జయ జయ పరమభావసంశ్రయ జయ చి
న్మయజయ... ... .
జయ సన్న సన్మునీంద్ర సదమలహృదయా.

రెండురూపంబులు మెండుగా జలదనీ
హారపద వినిహితాస్తములగ
రెండు రూపంబులు మెండుగా గంధసం
వ్రజన సంపాన విశ్రాంతములగ
రెండురూపంబులు మెండుగా హవ్యప్ర
దాన పరిగ్రహాధారములగ
రెండురూపంబులు మెండుగాఁ గమనీయ
చాలనోన్మీలనా వాలములగ
నుండి విశ్వప్రపంచంబు నిండి చారు
కీర్తిరుచి నొప్పునయ్యష్టమూర్తి నిన్నుఁ

గంటి మానందసంపదఁ గంటి మిపుడు
పరమకరుణామయాపాంగ పాంశ రాంగ.

క. కరుణించు మమ్ము జననీ
ఖరశాపజ్వాలశిఖలఁ గ్రాఁగక యుండన్
శరణాగతజనసాధ్వస
హరణాదరభావ భవ మహాదేవ శివా.

వ. అని యిట్లు పెక్కుభంగులఁ బ్రస్తుతించుచున్న యురగులను బ్రసాద లక్షణంబులు గలయువీక్షణంబులం దనుపుచు నాగులతోడ మీ తపంబునకు మెచ్చి యనుగ్రహార్థంబు వచ్చితి; నింక మాతృదత్త శాపంబువలనం బరితాపంబు వలదు. తత్పరిహారణంబులుగా నా కాభరణంబులు గండు సుఖం బుండుం డని మచ్చిక నానతిచ్చి యానందసమయంబున

మ. ఫలనారంగబదంబులున్ జనునమున్ వక్షస్థలంబుం గరం
బులు గంఠంబును గర్ణయుగ్మము శిరంబు న్మిన్నుగాఁ దత్తదు
జ్జ్వలగాత్రావయవంబులం దుచితభూషల్ గాను దత్తత్ప్రిథా
ముల నాగేంద్రులఁ దాల్చె శంకరుఁడు సంమోదంబు సంధిల్లఁగన్

క. ఉరగభరణరత్నదీధితు
లురువడిఁ దనమేన ... నొరసిన పురుశం
కరుఁడునవభానుదీప్తుల
వెరసినరజతాద్రితోడిపోలుపు వహించెన్.

క. తలచుట్టుబాగు గాశివుఁ
డలవఱచినయహిపుఫణిసహస్రము గడుఁ గ
న్నులపండు(వయ్యె)ముకుటో
జ్జ్వలవిభునకు నిడినయాతపత్రముపోలెన్.

ఆంధ్రసాహిత్యపరిషత్తు - ప్రతిష్ఠాపకులు.

శ్రీ శ్రీ మహారాజా రావు వేంకటకుమారమహీపతి సూర్యారావు బహద్దరువారు
పిఠాపురము మహారాజావారు, పరిషద్వ్యవస్థాపకాధ్యక్షులు.

శ్రీ శ్రీ వేంకటగిరి మహారాజావారు.

శ్రీ శ్రీ బొబ్బిలి మహారాజావారు.

ఉద్ధారకులు.

శ్రీ రాజా వేంకటాద్రి అప్పారావు బహద్దరువారు, ఉయ్యూరు జమీందారువారు.

అధ్యక్షులు.

శ్రీ సాహిత్యవిశారద, కాశీభట్ట సుబ్బయ్యశాస్త్రి గారు

కార్యదర్శులు.

కిళాంబి రాఘవాచార్యులు గారు, ఎం. ఏ., బి. ఎల్.

వింజమూరి వెంకన్నపంతులు గారు, ఎం. ఏ., (సహాయకోశాధ్యక్షులు.)

కార్యనిర్వాహక సభాసభ్యులు.

శ్రీ దివాన్ బహద్దర్ కొమ్మిరెడ్డి సూర్యనారాయణమూర్తినాయుడు గారు,
(కోశాధ్యక్షులు.)

,, పిల్లారిశెట్టి రంగబ్రహ్మరావునాయుడు గారు.

,, కోకా శివనాథశాస్త్రి గారు

,, కొమ్మిరెడ్డి కేశవరామమూర్తినాయుడుగారు, బి. ఏ.

,, వెంకటి రామబ్రహ్మము గారు.

,, నిడుదవోలు వేంకటరావు గారు, ఎం. ఏ.

,, ఏలేశ్వరపు వెంకటరమణసుబ్బారావుగారు, బి. ఏ., బి. ఎల్.

,, ప్రతివాదిభయంకరం పార్థసారథి గారు, బి. ఏ., ఎల్. ఎల్. బి.

,, కుందూరి ఈశ్వరదత్తుగారు, బి. ఏ.

,, కేశవరపు రామరాజు గారు.

,, వేమూల శ్రీరామచంద్రకీర్తి గారు, ఎమ్. ఏ. (ఆనరరు)

,, వెంపరాల సూర్యనారాయణశాస్త్రి గారు.

శ్రీ సూర్యరాయాంధ్ర నిఘంటువు.

చతుర్థ సంపుటము.

శ్రీ పిఠాపురము మహారాజావారి ధనసహాయముచే రచియింపఁబడుచున్న పెద్దనిఘంటువులోని రాయల్ సైజు 1000 పుటలుగల ప్రథమసంపుటమును, 955 పుటలుగల రెండవసంపుటమును, 980 పుటలుగల మూఁడవసంపుటమును, 950 పుటలుగల చతుర్థసంపుటమును, ముద్రితములై విక్రయమునకు సిద్ధముగానున్నవి. ఇందు ప్రథమసంపుటమున అకారము మొదలు, ఔకారము వఱకునుగల యచ్చులాదియందుఁగల సంస్కృతాంధ్రశబ్దములన్నియుఁగలవు. రెండవసంపుటమున 'క' మొదలు 'ఙ' వఱకుఁగల శబ్దములును, తృతీయసంపుటమున 'చ' మొదలు 'తృ' వఱకుఁగల శబ్దములును, చతుర్థసంపుటమున 'తె' మొదలు 'న్స'వఱకుఁగల శబ్దములును గలవు. ఇదివఱకున్న నిఘంటువు లన్నిటికంటె సిది సర్వవిధముల నుత్తమమయినది. ఈపుస్తకమును రచియించుటకు ముద్రించుటకు విశేషద్రవ్యము పట్టినను ధనవంతులకేగాక జనసామాన్యమునకుఁ గూడ లభ్యముగా నుండవలయు ననుతలంపుతో నీ క్రింది వెలలు నిర్ణయింపఁబడినవి. ప్రథమసంపుటము సాదాప్రతి వెల రు 5 లు, మేలుప్రతి (Art Paper) రు 7 లు, ద్వితీయసంపుటము సాదాప్రతి రు 4 లు, మేలుప్రతి రు 5 లు, తృతీయసంపుటము సాదాప్రతి రు 4 లు, మేలుప్రతి రు 5 లు, చతుర్థసంపుటము సాదాప్రతి రు 4 లు, మేలుప్రతి రు 5 లును.

Printed by N Achutaramiah at the Cocanada Printing Work Cocanada, and Published by K. Raghavacharyulu, Secretary, Telug Academy, Cocanada.